దిక్సూచి

విజయ పథానికి....

మూలం

సయ్యద్ సఆదత్ హుసైని

అనువాదం

సుహైల్ అహ్మద్ ఆదిల్

ఓ అల్లాహ్ !

నేను ఒక ధర్మయోధుని విశ్వాసం
కాంక్షిస్తున్నాను.
తుఫానువల్ల లేచే సముద్ర కెరటాలకు
అభిముఖంగా విరిగిన నౌకను నిర్భీతిగా
నడిపించటానికై సమ్మతం తెలిపే గుండె
కోరుతున్నాను.
ఓడిపోయి, లొంగిపోయే భావన కూడా
రానటువంటి మనోస్థయిర్యాన్ని ప్రసాదించమని
అర్థిస్తున్నాను.
ప్రాపంచిక తోడ్పాటు లేకున్నా అన్ని విధాలా
తోడ్పాట్లు దూరమయిపోయినప్పటికీ
విడిపోని తోడ్పాటు కోరుతున్నాను.
ఏ శక్తి నా ఆశయాన్నుండి
విడదీయలేని దృఢసంకల్పం
కోరుతున్నాను.

- మౌలానా సయ్యద్ అబుల్ ఆలా మౌదుదీ (రహ్మా)

ప్రచురణకర్త మాట

'దిక్సూచి - విజయపథానికి' ప్రముఖంగా నవయువకులకు, కాలేజీ విద్యార్థులకు మార్గదర్శక పుస్తకం. రచయిత జనాబ్ ఎస్.ఎమ్. సాదత్ హుసైనీ ఇస్లామీ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి. ఆశయాలను, అనుభవాలను మేళవించి ఈ పుస్తకం రచించారు. చదువరులకు ఈ పుస్తకం స్ఫూర్తిదాయకమని ఆశిస్తున్నాము.

అబ్బాదుల్లా
డైరెక్టర్
తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిష్టర్డ్)

విషయసూచిక

TELUGU ISLAMIC PUBLICATIONS TRUST(Regd.)

HYDERABAD

Sandesha Bhavanam, Lakkadkot, Chatta Bazar,
Hyderabad - 500 002. (A.P. India)
Ph: 040-24564583 Fax: 040-24576237

MISSION : Extend Islamic Dawah to the 100 million Telugu speaking people of Andhra Pradesh and migrants spread globally.

OBJECTIVES : ★ Awaken people's conscience ★ Cherish communal harmony ★ Eradicate social evils ★ Protect the dignity of women ★ Endeavour to reform the society. ★ Promote moral based journalism ★ Achieve justice in all fileds of human activity. ★ Manage Mobile Library (Kanti Rekha) * Train Journalists in Telugu School of Journalism & Mass Communications * Training Telugu Writers and Translators * Undertake Job Works in Printing * Built up a reference Library for Journalists.

ACHIEVEMENTS

1. Published 143 Islamic titles in Telugu language including the meaning of the Holy Quran.
2. Geeturai - A Telugu Islamic Weekly published regularly which has wide readership. It is authentic to convey Islamic point of view on socio, economic, religious & political aspects and a bridge to build up communal harmony.
3. An Offset Press (20"x 30" size) functions for all publications.
4. Telugu Islamic Journalism work shops are conducted.
5. Dawah workers are regularly trained to meet our demands for peaceful for its various offices xco-existence.
6. Owns building with necessary accommodation
7. A Book Shop on wheels function to have sale of books and publicity.
8. Postal Library has access for books. More than 11,000 have registered to have the benefit of Postal Library.
9. Website www. teluguislamiclit.org facilitating more than 10000 visotors a month.
10. A programme for Dawah Work among the elites is organised to remove misapprehansions about Islam and bring in closer understanding to Muslims and Islam.

అనంత కరుణామయుడైన అల్లాహ్ పేరుతో

తొలి పలుకులు

వాస్తవానికి ఈ పుస్తకం రఫీఖె- మంజిల్ మాసపత్రిక మార్చి 1999 నుండి నవంబర్ 2000 మధ్య కాలంలో "తంజీమి లెక్చర్ సీరిస్" అనే శీర్షికతో వెలువడిన వ్యాసాల సమాహారం. ఈ వ్యాసాలు ప్రత్యేకించి ఎస్.ఐ.ఓ. ఆఫ్ ఇండియా, దాని సంస్థాగత అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్రాయబడ్డాయి. కాని చాలా మటుకు ఇస్లామి ఉద్యమానికంతటికీ సంబంధించిన కొన్ని చర్చలు కూడా ఇందులో ఉన్నాయి.

వ్యాసాల ప్రచురణాకాలంలో వీటికి గ్రంథరూపం ఇవ్వాలన్న కోరిక పాఠకుల తరఫునుండి వెలిబుచ్చబడింది. వీటిపై వివరంగా మరోసారి పరికించాలని, రఫీఖె-మంజిల్‌లో స్థలాభావం వల్ల ముద్రించబడి ఎన్నో చర్చలను ఈ ముద్రణలో చేర్చాలీ అన్న ఉద్దేశ్యం కలిగింది. కొన్ని నిరంతర సంస్థాగత కార్యకలాపాలలో నిమగ్నత, ఇంకా 2001 సంవత్సరంలో పరిస్థితుల హంగామా కారణంగా పుట్టుకొచ్చే నిత్యనూతన సమస్యలు, అంశాలు ఇందుకు పఠనం, పరిశీలన కోసం అవకాశం ఇవ్వలేదు. కనుక వ్యాసాలు వాటి అసలు రూపంలోనే ముద్రించబడుతున్నాయి. మున్ముందు అవకాశం లభిస్తే మరోసారి సరిచూచి మార్పులు, చేర్పులు చేయబడతాయి.

భారతదేశ ఇస్లామీ ఉద్యమానికి స్వదేశంలో ఎదురైన పరిస్థితికి ఉదాహరణ ఇస్లామీయ చరిత్రలో అతికష్టంగానే లభిస్తుంది. ఈ దేశం ఇస్లామీ సంస్కృతీ నాగ రికతల ముఖ్యకేంద్రం కూడా. ఇక్కడి ముస్లింలు మైనారిటీలోనే ఉన్నారు. ప్రపంచంలోనే ద్వితీయ అతి పెద్ద ఇస్లామీ జనాభా సంస్కరణ, దాని సమస్యల పరిష్కారం కూడా ఇక్కడి ఉద్యమ బాధ్యత, ఇంకా ప్రపంచంలో రెండవ అతి పెద్ద ముస్లిం జనాభా ఎదుట ఇస్లాం సందేశకార్య గురుతరబాధ్యత కూడా దాని

భుజస్కంధాలపైనే ఉంది. ఇంకా ఈ దేశం, ఇక్కడి ఇస్లామీయ సమాజం కూడా అనేక సంక్లిష్టమైన కనీవినీ ఎరుగని వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నాయి. భౌగోళిక, నాగరిక, భాషా, మత విబేధాలు ఈ సమస్యను మరింత జటిలం చేశాయి. సమస్యలు ఎంత సంకటమైనవో వాటి పరిష్కార ప్రయత్నాల అవశ్యకత కూడా అంతే వైవిధ్యమైనది. కొన్ని సందర్భాలలో పరస్పర సంఘర్షణ కలవి కూడానూ. ఈ కారణాల ఫలితంగా ఎన్నో రంగాలకు వ్యాపించి ఉన్న కార్యభారానికి భారతదేశ ఇస్లామి ఉద్యమం బాధ్యత వహించవలసి వచ్చింది. ఉద్యమవిజయం, పురోగతి ఈ రంగాలన్నింటిలో సమతూలనంతో కూడిన ప్రయత్నాలపై ఆధారపడి ఉంది. అందుచేత భారతదేశ ఇస్లామీ ఉద్యమం ఎదుట వేగం ఆచరణా విధానాలను సంబంధించి ఛాలెంజ్‌లతో పాటు వివిధ కార్యక్రమాలను ఒకేసారి సమతూలనంతో అది నిర్వర్తించాల్సి ఉంది. ఇంకా ఈ పనులకు సంబంధించిన వివిధ విభిన్న అవసరాల హక్కును ఒకేసారి నెరవేర్చవలసిన ఛాలెంజ్ కూడా ఉంది.

ఇది బహుకష్టమూ సంక్లిష్టమూ అయిన ఛాలెంజ్. కాని భారతదేశంలో ఇస్లామి ఉద్యమ విజయం కోసం ఈ ఛాలెంజ్‌నే సరైన విధంగా ఎదుర్కోవడం అవసరం. ఇందుకోసం నాయకత్వస్థాయిలో నిర్ణయం గైకోనడం మరియు వ్యూహనిర్ణయం అమలు పరచడం, సక్రమ సమతూలనం, ఎంత అవసరమో ఒక్కొక్క కార్యకర్తలో సమతూలనం కల స్వభావం జనింపజేయడమూ అంతే అవసరం. ఈ సమతూలనం వాస్తవానికి మన సంస్థాగత సంస్కృతిలోని విభాగమే.

ఎస్.ఐ.ఓ. ఆఫ్ ఇండియా ఈ వ్యవహారంలో ఒక గొప్పపాత్ర వహించాల్సి ఉంది. భవిష్యత్ కార్యకర్తలు, ఉద్యమ నేతలు చాలా మటుకు దీని ఒడిలోనే ఎదుగుతున్నారు. ఎస్.ఐ.ఓ. సంస్థాగత సంస్కృతి భవిష్యత్తులో ఉద్యమ వాతావరణాన్ని ఉద్యమ సంస్కృతికి ప్రాతినిధ్యం వహిస్తుంది. దీని పథం భవిష్యత్త్ ఉద్యమ పథం. దీని సామూహిక మనస్తత్వం, భవిష్యత్ ఉద్యమ సామూహిక మనస్తత్వం. ఈ విధంగా ఎస్.ఐ.ఓ.ఆఫ్. ఇండియా సంస్థాగత వాతావరణంలో సరైన సంస్కృతిక సరైన ఆచారాలు, వృద్ధి చెందటంపై కొంతవరకు ఉద్యమభవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇంకా ఉద్యమానికి సంబంధించిన సమగ్ర వ్యూహానికి చెందిన ఎంతో ముఖ్యమైన ప్రాథమిక భాగం ఎస్.ఐ.ఓ.కు అప్పగించబడింది. అది విద్యార్థులలో పని చేయాల్సి ఉంది. ఇస్లామి ఉద్యమానికి పనికొచ్చే మానవ వనరుల్ని సిద్ధం చేయాల్సి ఉంది. మానవ వనరుల ప్రాథమిక వనరులు అంటే విద్యాసంస్థలను సరైన విధంగా ప్రభావితం చేయావలసి ఉంది.

ఉద్యమం యొక్క దీర్ఘకాలిక వ్యూహ విజయం అధికంగా ఈ ప్రాథమిక కార్యాన్ని సరైన విధంగా నిర్వర్తించటంపై ఆధారపడి ఉంది. ఎంతగా కేంద్రీకరించి, ఎంత ప్రభావవంతమైన విధానంతో ఎస్.ఐ.ఓ. ఈ పని నిర్వహిస్తే భవిష్యత్తులో ఉద్యమ విజయం పురోగమన అవకాశాలు ఉజ్వలంగా ఉంటాయి.

కనుక ఎస్.ఐ.ఓ. ఒక వైపు ఉద్యమస్వభావం దాని సమగ్ర వ్యూహం అందుకు కావలసిన సమతూలనంతో సానుకూలమై మరో వైపు ప్రత్యేకతతో ఈ ప్రాథమిక కార్యం దాని అవసరాలు, అవశ్యకతలతో సానుకూలంకాగల సంస్థాగత సంస్కృతిని వృద్ధిపరచాలి. విద్యార్థి సంస్థ అయిన కారణంగా ఈ పని ఎస్.ఐ.ఓ. కు అప్పగించబడింది. ఈ సంస్థ సామూహిక స్వభావంతో తమ ఉద్యమం, దాని వ్యూహం, దాని ఆలోచనపట్ల వైముఖ్యం కూడా నష్టదాయకమే. ఇంకా విద్యార్థుల కేంద్రీకరణతో సంబంధం గల కార్యాలు వాటి అవశ్యకతల పట్ల వైముఖ్యం కూడా అదే విధంగా నష్టదాయకం.

సంస్థలో వాటి సంస్కృతికి గొప్ప ప్రాముఖ్యత ఉంటుంది. జాతులకు సంస్కృతి ఉన్నట్లే సంస్థలూ, జమాఅత్‌లకూ తమ-తమ సంస్కృతి ఉంటుంది. లక్ష్యాలు, విధానం, పాలసీ, భావనలతో పాటు సంస్కృతి కూడా సంస్థకు గుర్తింపు అవుతుంది. సంస్థ ఆశాయాలు, లక్ష్యాలు, పాలసీ, విధానం, నిర్ణీత తీర్మానాలతో పాటు సంస్థకు చెందిన వ్యక్తుల స్వభావం సంస్థ ఆచారాలు, ఈ భాగాలన్నీ కలసి సంస్థాగత సంస్కృతిని రూపొందిస్తాయి. ఈ కారణాలలో లక్ష్యాలు, విధానం, పాలసీ, తీర్మానాలు అయితే సక్రమంగా నిర్ణీతమై వ్రాతరూపంలో ఉంటాయి. కాని స్వభావాలు, విధానాలు, ఆచారాలు, నిర్ణీతమై ఉండవు. వాటి వివరణ, స్పష్టతలకోసం సంస్థాగత సాహిత్యం కూడా ఏదీ ఉండదు. ఏదైనా సర్క్యులర్, ఆదేశం, ద్వారా అవి నిర్ణయింపబడువు. తరచుగా ఇవి చాపకింద నీరులా పురోగతి చెందుతాయి. ఇలా అనుభూతికందని ధోరణిలో ఒకరి నుండి మరొకరికి, ఒకతరాన్నుండి మరొక తరానికి చేతులు మారుతూ ఉంటాయి. అయితే సంస్థ, దాని కార్యసాధనపై సంస్కృతిలోని ఈ రెండవ భాగం కూడా తగిన ప్రభావం చూపుతుంది. గమ్యం వైపు వేగంగా పురోగమించడానికి సంస్థాగత సంస్కృతి సంపూర్ణంగా సంస్థ ఆలోచన, లక్ష్యాలు, విధానాలతో సానుకూలంగా కావడం అవసరం.

ఇంకా అందులో కావలసిన మంచి ప్రత్యేకతలు అన్ని ఉండాలి. అందుకోసం పాలసీ మరియు తీర్మానాలు, సక్రమమైనదిశలో ఉండటం ఎంత అవసరమో సంస్థలో మంచి ఆచరణలను పెంపొందించడం, అ ప్రశంసనీయమైన ఆచారాలను

చైతన్యవంతమైన ప్రయత్నాలతో అంతం చేయడం అంతే అవసరం. ఇదే విధంగా సంస్థ, సంస్థకు చెందిన వ్యక్తుల సామూహిక స్వభావ నిర్మాణం కూడా ఈ విధంగా ఉండాలనే దీని పర్యవసానంగా సంస్థ లక్ష్యాల సాధన కూడా సులభమయ్యేలా ఉండాలి.

ప్రశంసనీయమైన ఆచారాల అభివృద్ధి, సామూహిక సక్రమ స్వభావ నిర్మాణం ఈ రెండు పనులూ చెతన్యంతో కూడిన ప్రయత్నాన్ని ఆశిస్తాయి. ఇందుకోసం ఏ విధంగా అనుభూతికి అందే నిర్ణీత అంశాలు ప్రోగ్రాములు, జనాభాలెక్కలు, ఖర్చు వగైరా..... అప్పుడప్పుడు ఈ విధంగా తనిఖీ చేయబడతాయో అదే విధంగా సంస్థ ఆచారాలు వగైరాల తనిఖీ జరుగుతూ ఉండాలి. అనుభూతికి అందే నిర్ణీతమైన అంశాల తనిఖీ సులభమే, కాని అనుభూతికి అందని, నిర్ణీతం కాని అంశాలను నిరోధించడం కూడా కష్టమే. వాటి తనిఖీ కూడా కష్టమే. ఈ ఆలోచనే ఈ వ్యాసాలు పరంపరకు అక్షరరూపం ఇవ్వడానికి ప్రేరణ అయ్యింది. వ్యాసకర్త సంస్థాగత సంస్కృతిలోని కొన్ని ముఖ్య భాగాలపై తన అభిప్రాయాలను సంస్థ ఉద్యమకార్యకర్తలు, మేధావులు, విజ్ఞులకు సమర్పించే ప్రయత్నించేవారు. ఈ అభిప్రాయాలపై బహిరంగ చర్చ, స్వేచ్ఛాయుతమైన సమీక్ష చేయాలన్న కోరిక వ్యాసాల పరంపర ముద్రించబడుతున్న కాలంలో వెలుబుచ్చబడుతూ ఉండేవి. ఈ సందర్భంగా తిరిగి పునరుత్తం చేయబడుతుంది. వ్యాసాల పఠనం సందర్భంగా ఎస్.ఐ.ఓ. దాని సంస్థలోని ఈ వ్యాసాలు, వ్రాయబడ్డ కాలాన్ని దృష్టిలో ఉంచుకోవడం అవసరం.

నా గురువుల, పూర్వపు అధ్యక్షులు, తదితర పెద్దలకు కృతజ్ఞతలు. వ్యాసాలు, వ్రాయడంలో వివిధ రూపాలలో వారి వల్ల ప్రయోజనం పొందటం జరిగింది. దీనితో పాటు రఫీఖె-మంజిల్ పాఠకులకు ఈ పరంపరను ఇంతకాలం కొనసాగించడానికి ప్రేరణ అయ్యింది. ఇప్పుడు ఈ పుస్తక ముద్రణకు ఆధారమయ్యింది.

అల్లాహ్ మనకు తోడ్పడుగాక!!!

వస్సలాం....

సయ్యద్ సఆదత్ హుసైని

న్యూఢిల్లీ

13, జనవరి 2002.

నా మాట

ఎస్.ఐ.ఓ. ఒక విద్యార్థి సంస్థ. ముస్లింలు, ముస్లిమేతరులలో బహు ప్రాచుర్యం పొందిన సంస్థ. ప్రత్యేకంగా భారతదేశ ముస్లిం విద్యార్థులు, యువకులు తమ సంస్కరణకోసం బారులు తీరి ఈ సంస్థతో ముడి పడుతూఉన్నారు. అలా ముస్లిమేతర విద్యార్థులు కూడా సంస్థవల్ల ప్రయోజనం పొందుతూఉన్నారు. యావత్తు భారతదేశంలో వేలు, లక్షల సంఖ్యలో విద్యార్థులు, యువకులు సంస్థకు చేరువవుతూఉన్నారు. ఈ విషయం ఒక (ఇస్లామీయ) ఉద్యమ సంస్థకు ఎంతో సంతోషదాయకం. కాని సంస్థకు చేరువవుతున్న విద్యార్థులను, యువకులను సంస్కరించి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దటానికి సంస్థ నిర్విరామంగా కృషి సలపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యంపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఆశయాల దృష్ట్యా ఇటు సంస్థ ఉనికి ప్రశ్నార్థకంగా మారిపోతుంది. అటు ఈ నిర్లక్ష్యానికి దైవానికి జవాబు చెప్పుకోవాల్సి ఉంటుంది.

సంస్థకు చేరువవుతున్న విద్యార్థులు, యువకులను సరైన మార్గంలో సంస్కరించేందుకు సంస్థ చిత్తశుద్ధితో కృషి సలుపుతూ ఉంది. యువకులను, విద్యార్థులను లెక్చర్లు-ఇజ్తిమాలు, సింపోజియం-సెమినార్‌లు, డిబేట్-టేబుల్‌టాక్‌లు, గేయాలు-ఉపన్యాసాలు మొదలగు వాటి ద్వారా సరైన పంథాలో నడిచేలా చేయడానికి అహోరాత్రులు ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. ఈ ప్రయత్నంలో భాగంగా సిద్ధం చేయబడింది ఈ పుస్తకం. సంస్థకు చేరువయిన అసోసియేట్ నుండి జమాఅతె ఇస్లామీహింద్ కార్యకర్తల దాకా మరియు దైవ వచన సమున్నతి కోసం పాటుపడే ప్రతి యోధునికి ఉపయోగపడే పుస్తకమిది. ఎస్.ఐ.ఓ. మాజీ జాతీయాధ్యక్షులు బ్రాదర్ సయ్యద్ సఆదత్ హుసైనీగారు సంస్థకు చేరువవుతున్న విద్యార్థి లోకాన్ని సరైన పంథాలో సంస్కరించేందుకు, అన్ని విధాలా వారిని సమున్నతంగా తీర్చిదిద్దేందుకు, ఎంతగానో పరిశ్రమించి, పరిశోధించి ఉర్దూలో "సంగ్-హాయె-మేల్" పేరుతో ఈ పుస్తకాన్ని రూపొందించారు.

శీర్షికలో చెప్పినట్లుగా ఈ పుస్తకం జీవనపథాన్ని సరైన మార్గంలో ఉంచేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. సంస్థకు చేరువైనా ప్రతి విద్యార్థి ఇటు వైయక్తికంగా ఎదగడానికి, తన వ్యక్తిత్వాన్ని వికాసింప జేసుకోవడానికి, అటు సమూహిక జీవనప్రవంతిలో తన వంతు కర్తవ్యాన్ని నేరవేర్చుకోవడానికి చక్కటి మార్గదర్శనం చూపుతుంది ఈ పుస్తకం. పుస్తక విషయసూచికను పరిశీలించినట్లైతే అందులో ఇస్లామీయ దృక్పథంలో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన టాపిక్‌లు, ఇస్లామీయ సంస్థలో ఉండాల్సిన సామూహిక లక్షణాలను వివరిస్తూ మరికొన్ని టాపిక్‌లు వివరంగా ఉన్నాయి. మొత్తానికి ఈ పుస్తకం, ఇటు సంస్థ సంబంధీకులకు అటు సంస్థకు ఎంతో అవసరం. కాగా జమాఅతె -ఇస్లామీహింద్ కార్యకర్తలకు కూడా ఇది మహాదానుగ్రహమవుతుందంటే అందులో ఏమాత్రం అతిశయోక్తి లేదు. సంస్థకు, సంస్థ సంబంధీకులకు ఇంతగా అవసరమున్న ఈ పుస్తకం ఎంతో ముందు అనువదించాల్సి ఉంది. కాని కొన్ని అనివార్యకారణాల వల్ల ఈ పని జరగలేదు. అల్లాహ్ దయవల్ల నేడు ఈ పుస్తకం (తెలుగులో అనువదించబడి) మీ చేతుల్లో ఉంది. బ్రాదర్ సుహైల్ అహ్మద్ ఆదిల్ గారు ఈ పుస్తకాన్ని బహుచక్కగా తెనుగీకరించడానికి ప్రయత్నించారు. అనుభవరాహిత్యంవల్ల ఇందులో కొన్ని తప్పులు ఉండనే ఉంటాయి. మరి పాఠకులు తప్పులను ఎత్తిచూపితే మలిముద్రణల్లో సవరించుకోంటాం.

అల్లాహ్ మనందరికి యుక్తి వివేకాలను, ఆయన మార్గంలో శ్రమించే, కృషి చేసే సద్బుద్ధిని ప్రసాదించి విజయపథంలో నడిపించాలని ప్రార్థిస్తూ.... (ఆమీన్)

- సయ్యద్ తన్వీరుల్ హఖ్

10-12-2006

హైదరాబాద్

రాష్ట్ర అధ్యక్షులు

యస్.ఐ.ఓ. ఆంధ్రప్రదేశ్ జోన్

1

సృజనాత్మకత, నవీనత

ఇస్లామీ ఉద్యమంలో సృజనాత్మకత (క్రియేటివిటి) మరియు నవీనతల ఆవశ్యకత గురించి వివరించాల్సిన అవసరం లేదు. మన ఉద్యమం ప్రారంభం నుండే ధర్మాన్ని ఆధునీకరించాలన్న పిలుపునిచ్చింది. భావసారూప్యత అవసరాన్ని, ప్రాముఖ్యతని ఎత్తి చూపింది. ప్రాచీనతను అంటి పెట్టుకోవడం, ఆధునికతకు భయపడటం వల్ల కలిగే నష్టాలను స్పష్టం చేసింది. ఆలోచనల్లో, ఆచరణల్లో నవీనత, అపురూపత కోరడం మన ఉద్యమం ప్రత్యేకతగా ఉండింది. అపురూపత, నవీనత విప్లవ ఉద్యమాలకే కాక ప్రతి మానవ సముదాయానికీ అవసరమే. మార్పుని అభిలషించడం మానవ నైజంలోనే ఉంది. ఒకే పోలిక, ఒకే విధానం అంటే చాలా ఇబ్బంది కలుగుతుంది. మానవుడు పశువుల్లా ఒకే అభిరుచి గల ఆహారాన్ని వినియోగించలేడు. శాశ్వతంగా ఒకేచోట వుండలేడు. ఒకే రకమయిన దుస్తులూ ధరించలేడు. అతడు మార్పును కోరుకుంటాడు. మార్పులోనే సుందరత, అందచందాలు, జీవితంలో సంచలనత అనుభవిస్తాడు. మనిషిలోని ఈ మార్పు కోరే నైజం కారణంగా మానవ సమాజం శాశ్వత పురోభివృద్ధి వైపు పయనిస్తుంది. పరిస్థితులు అవసరాలుగా మారుతాయి. అవసరాలు కోరికలుగా మారతాయి. ఆలోచించే, అర్థం చేసుకునే వైనాలు, అలవాట్లు మారుతాయి. స్వభావం, పోకడలు మారుతాయి. శాశ్వత పురోభివృద్ధి వైపు, చలించే దిశలు వున్న వాతావరణంలో ఎవరయినా పురాతన, అలవాటయిపోయిన భావాలకు పదజాలానికి అంటిపెట్టుకుని ఉన్నట్లయితే సమాజంతో అతని సంబంధం తెగిపోతుంది. అతను వెనుకబడి ఉంటాడు. అతనికీ తన చుట్టు ప్రక్కలకు మధ్య ఎడల దూరం ఏర్పడి పోతుంది. జాతులకు పోటీగా జాతుల పోటీదారులు (Competitors) అందరూ కొత్త మార్గాలూ,

పుంతలని అన్వేషిస్తూ, అవలంబిస్తూ ఉండటం వలన ఒక సముదాయానికి నవీనత, సృజనాత్మకతలు ఎంతయినా అవసరం. అందరూ కాలప్రవాహంలో తమను సహారస్యపూరితం చేసుకునే ప్రయత్నంలో నిమగ్నమయి ఉంటారు. కనుక సృజనాత్మకత, నవీనతల సామర్థ్యం విజయవంతంగా పురోగమించడానికి తప్పనిసరి షరతు అయిపోతుంది. ఈ కారణంచేతనే ప్రపంచంలో విజయవంతమయిన మానవ సముదాయాలలో ఆలోచన,ఆచరణల్లో నవీనత మరియు సృజనాత్మకతా సామర్థ్యం ముఖ్యగుణం అయిపోయింది. వారు కొత్త మార్గాలు, నిత్యనూతన విధానాల అన్వేషణలో శాశ్వతంగా నిమగ్నులయి ఉంటారు. కాలగమనంలోని మార్పులపై లోతైన దృష్టి కలిగి వుంటారు. కాలానుగుణ మార్పులకు తగినట్లుగా తమలో మార్పులు చేసుకుంటారు. వారిలో సమకాలీన మార్పులను గ్రహించే, స్వయంగా మారే సామర్థ్యం ఉంటుంది. మార్పు అనేది వారిలో సులభమయిన, సహజమయిన చర్య అవుతుంది. ఈ ఆచరణ వ్యాకులపాటు లేక విచ్ఛిన్నత కారణంగా జరగదు. సృజనాత్మక భావనలు, నవీనత, ఆధునికతలకు వారు భయపడరు. పైగా అందుకు స్వాగతిస్తారు కూడా. దాని అన్వేషణలో ఎల్లప్పుడూ నిమగ్నమయి వుంటారు. తద్భిన్నంగా ఓటమి, పతనం పాలయిన లేక పతనం చెందుతున్న మానవ సమూహాల ఒక ప్రత్యేకత, వారికి మార్పు, నవీనత పట్ల భయం, విసుగు వుంటుంది. సాధారణంగా వారు బహిరంగంగా మార్పును వ్యతిరేకించేవారుగా వుండరు. కొన్ని సమయాల్లో మాటల్లోనూ, చేతల్లోనూ మార్పు, నవీనత ధ్వజ వాహకులుగానూ వుంటారు. కాని క్రియాత్మకంగా కొత్త మార్గాలనూ, నూతన భావాలనూ, విధానాలనూ స్వాగతించరు. పురాతన ఆచారాలు, అలవాట్లకు భిన్నంగా ఆలోచించడం, ఆచరించడం వారికి అసాధ్యం. ఒకవేళ వారు మార్పుగానీ, నవీనతను గానీ, సైద్ధాంతికంగా సిద్ధపడినప్పటికీ వారి సామూహిక మనస్తత్వం ఆ మార్పును ఆచరణాత్మకంగా స్వీకరించదు. వారి మనుషులు మార్పులకనుగుణంగా తమను మలచుకోరు. ఆధునిక, అపురూప నిర్ణయాలు కాగితాలకు అలంకార ప్రాయమయి ఉండిపోతాయే తప్ప, ఆచరణాత్మక రూపం దాల్చవు. ఇస్లామీ ఉద్యమం ఒక విప్లవాత్మక ఉద్యమం అవుతుంది. అది మానవులకు మార్గదర్శ కత్వం, కాలానికి నాయకత్వం బాధ్యతను నిర్వర్తించగోరుతుంది. జీవితంలోని ప్రతి కోణంలోనూ చర్చించగోరుతోంది. ఆ విశాలత, సమగ్రత, నాయకత్వం, మార్గదర్శకత్వం వహిస్తానన్న వాదన కోరేది. అది ప్రపంచ వర్గాలన్నింటికన్నా

ఎక్కువగా చలించే దిశగా పయనించాలి. కాలానుగుణ మార్పుల విషయంలో అత్యంత ఆతురత కలదయి ఉండాలి. అతి చిన్న మార్పుకు సంబంధించిన భావన, గ్రహణ వుండాలి.

పాజిటివ్ మార్పులకు తోడ్పడటమే గాక వాటిపై పట్టు సాధించాలి. అటువంటి సహజమయిన పాజిటివ్ మార్పులకు సంబంధించిన జ్ఞానం కలిగి వుండాలి. ఈ కారణం చేతనే ఇస్లాం కూడా సృజనాత్మకత, నవీనతలకు అవకాశం మిగిల్చింది. దానిని ప్రోత్సహించింది కూడానూ. ఖుర్ఆన్, సున్నత్‌ల పరిధిలో ఇజ్తెహాద్‌కు సంబంధించిన శిక్షణ తాకీదు ఇస్లాం యొక్క ఈ స్వభావాన్నే ప్రతిబింబిస్తుంది. దైవ ప్రవక్త (స) ఇరవైమూడు ఏళ్ళ ముక్తసరి కాలంలో దశల వారీగా సమస్యల దృష్ట్యా తన వ్యూహంలో మార్పులు చేశారు. కందకపు యుద్ధం వంటి అలవాటు లేని యుద్ధ విధానాన్నీ అవలంబించారు. బదర్ ఖైదీలకు అపూర్వమయిన ఫిదియా పరిహారాన్ని సూచించారు. ఆ ఖైదీలు నిరక్షరాస్యులకు విద్యాబోధన చేయడమే పరిహారంగా నిర్ణయించారు. దైవప్రవక్త (స) జనింపచేసిన స్వభావం కారణంగానే సహాబాలు, ఇస్లామీ ముజాహిదీన్‌లు ఆ కాలంలో వేగంగా జరిగే మార్పులను అధిగమించగల అసాధారణ యోగ్యత కలిగి ఉండేవారు. హజ్రత్ ఉమర్ (రజి) ఖలీఫాగా ఉన్న కాలం నాటి అసంఖ్యాక తీర్పులు సృజనాతకత, నవీనతలకు నిలువుటద్దాలు. మన యుగపు ప్రత్యేకత దాని వేగమే. ప్రజల మనోమస్తిష్కాలలో, ఆలోచనల్లో, అభిరుచుల్లో, అలవాట్లలో, ఆచారవ్యవహారాలలో అత్యంత వేగంగా మార్పులు సంభవిస్తున్నాయి. గతంలో మార్పులు శతాబ్దాలలో సంభవించగా ఇప్పుడు సంవత్సరాలలో సంభవిస్తున్నాయి. ఈ స్పీడు యుగంలో సృజనాత్మకత, నవీనతల అవశ్యకత ఎన్నో రెట్లు పెరిగిపోయింది. ఈ కారణాల వల్లనే ఇప్పుడు సృజనాత్మకత, నవీనత ప్రపంచం అంతటా చర్చలూ వాదాలకూ ముఖ్యవేదిక అయిపోయింది. ఈ సామర్థ్యం, సంస్కృతిని పుట్టించే దిశగా ప్రజలు తమ తమ సముదాయాల్లో పూర్తిగా శ్రద్ధ చూపుతున్నారు. ఈ గుణాలను తమ సామూహిక సంస్కృతిలో పెంపొందించే సామర్థ్యం కలిగించడం, మేనేజ్‌మెంట్ ట్రెనింగ్‌లోని ముఖ్య భాగం అయిపోయింది. ఈ టాపిక్ పై పుస్తకాలు హాట్‌కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. ఇంకా శాశ్వత ట్రెనింగ్ కోర్సులూ నడవ బడుతున్నాయి. కంపెనీలు కొత్త ఐడియాలు పొందటానికి, నవీనతా వాతావరణం ఏర్పరచటానికి సాధ్యమయిన ప్రయత్నాలన్నీ చేస్తున్నాయి. ఈ క్రింది ఉదహరణల ద్వారా ఆధునిక ప్రపంచం మార్పు, నవీనతల కోసం ఎటువంటి ప్రయత్నాలు చేస్తుందో స్పష్టం అవుతుంది.

1. సోనీ కార్పొరేషన్ తన నిర్వాహక సమస్యల్ని ప్రక్కన పెట్టి, డిజైనర్లు అందరినీ నేరుగా చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్‌ను (కంపెనీ అధినేత కలుసుకొని ఆయనకు క్రొత్త ఐడియాలను వివరించాలని కోరింది.

2. న్యూకర్ కార్పొరేషన్ ప్లాంటు స్థాయిలో ప్రజలకు వారు క్రొత్త టెక్నిక్‌లను ఆలోచించి వాటిని నిస్సంకోచంగా అవలంబించే స్వేచ్ఛనిచ్చింది.

3. బాడీ షాప్ అధినేత మాటల్లో కేవలం ఇన్నోవేటివ్ విధానాల కోసం ఆయన తన కంపెనీలో ఒక విధమయిన సెక్షన్ స్థాపించాడు.

4. సిలికాన్ వ్యాలీలోని అనేక కంపెనీలు ఐదు నిమిషాల సూత్రాన్ని అవలంబించాయి. దాని ప్రకారం ప్రతి ఉద్యోగితో అవసరమయిన మార్పులను సూచించవలసిందిగా చెప్పబడుతుంది. అతడి సూచన తరువాత మొదటి అయిదు నిమిషాలు ఈ సూచన గురించి కేవలం పాజిటివ్ రియాక్షన్ మాత్రమే సమర్పించ బడుతుంది. ఆ తరువాత దాని గురించి స్వేచ్ఛగా చర్చ జరుగుతుంది.

ఎస్.ఐ.ఓ. ఒక విద్యార్థి ఉద్యమం. విద్యార్థులు సమాజంలో అందరికంటే యాక్టివ్‌గా ప్రతిస్పందించే వర్గం. ప్రతి కొత్త మార్పును అందరికన్నా ముందు విద్యార్థులే స్వీకరిస్తారు. ప్రతి కొత్త ఫ్యాషన్‌నూ ముందుగా వారే అవలంబిస్తారు. ప్రతి కొత్త పోకడ ముందుగా వారిలోనే ప్రసిద్ధి చెందుతుంది. కాబట్టి విద్యార్థుల ఉద్యమం (నిజభావంలో) మరింత స్పందించే, నవీనతను అభిమానించే, కొత్త వేదికల్ని మార్గాలను అన్వేషించే మార్పుల‌నుగుణంగా తనను ఏకీభవించే సామర్థ్యం గలదయి ఉండాలి. కనుక అవసరాలు , డిమాండ్లకు తగ్గట్టుగా అప్పటికప్పుడు, మార్పులు, ఆధునీకత, నవీనత ఎప్పుడూ క్రొత్త మార్గాలను అన్వేషించడం మన ఉద్యమ సంస్కృతిలో ముఖ్య ప్రత్యేకత కావాలి. ఆధునికత పేరుతో విచ్చలవిడితనం వుండకూడదు. ప్రతికొత్త వస్తువును గుడ్డిగా అనుసరించకూడదు. ప్రతిపాత వస్తువుతో విబేధం, అనవసరద్వేషం ఉండ కూడదు. ప్రత్యేకించి ప్రాథమిక భావనలు, సిద్ధాంతాల పట్ల విముఖత ఉండకూడదు. ఈ జాగ్రత్తల్ని గట్టిగా దృష్టిలో ఉంచాలి. కాని ద్వితీయ స్థాయి, అప్రధానమయిన వ్యవహారాలు, ఆచారాలు, సాంప్రదాయాలు, పని చేసే విధానాలు, ఒనరులు ఇంకా అప్రధానమయిన

తాత్కాలిక వస్తువుల పట్ల వాటికి దూరంగా , వాటి మార్పుల వల్ల మనసుకు కష్టం కలిగే విధంగా, అంత ప్రేమ కూడా ఉండకూడదు. ఈ సంస్కృతిని ఎలా సాధించగలం? మన సామూహిక స్వభావం ఈ దిశగా ఎలా అభివృద్ధి చెందాలి? అనే విషయాలలో కొన్ని ముఖ్యమైన విషయాలు క్రింద పొందపరచబడుతున్నాయి.

అన్నింటికన్నా ముందు మనం మన చుట్టు ప్రక్కల వచ్చే మార్పుల విషయంలో త్వరగా స్పందించాలి. ప్రపంచలో ఏం జరుగుతుంది? ప్రజల ప్రాధాన్యతలలో ఎటువంటి మార్పు జరుగుతుంది? వారి ఆలోచనల్లో ఎటువంటి మార్పులు వస్తున్నాయి? ఏయే ఉద్యమాలు పని చేస్తున్నాయి.? ఏం చేస్తున్నాయి? ఏ విధానాన్ని అవలంబిస్తున్నాయి.? ప్రజలు వేటిని ఇష్టపడుతున్నారు? ఏమంటే ఇష్టపడరు? వారి అవసరాలలో జరుగుతున్న మార్పులు ఏమిటి? ఈ ప్రశ్నలన్నింటి విషయంలో మనం వీలయినంత ఎక్కువగా స్పందించాలి. అత్యంత వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో ప్రతిక్షణం ఏమి జరుగుతుందో మనం తెలుసుకోవాలి. తెలుసుకోవడమే గాక మార్పులను గురించిన భావన, స్పష్టమయిన పరిజ్ఞానం, స్పృహ ఉండాలి. ఈ పరిజ్ఞానం, ఈ స్పృహ మనకు సంబంధించిన ప్రాంతానికీ సంబంధించినదీ కావాలి. గ్లోబల్ వాచ్‌కు సంబంధించినదీ కావాలి. ఒక సృజనాత్మక మేధస్సు త్వరగా స్పందిస్తుంది. ఇతర పరిశోధనలను బాగా ఎరిగి ఉంటుంది. దాని దృష్టి అపూర్వంగా ఉంటుంది. ఈ గుణాలు మనలో పెంపొందించుకొనే ప్రయత్నం చేయాలి.

● **ప్రశ్నించే స్వభావం :-** ఈ విషయంలో రెండవ అవసరం మనం ప్రతి విషయం గురించి స్వయంగా ప్రశ్నించుకునే స్వభావం కలిగి ఉండాలి. ఖుర్‌ఆన్ హదీసుల ప్రత్యేక ఆదేశాలు తప్ప ప్రతి వస్తువూ మారగలదు. ప్రతి దాని గురించి ప్రశ్నించుకో వచ్చు. అవి మన సిద్ధాంతాలు, సూత్రాలు కావచ్చు లేక కార్యాచరణలూ, విధానాలూ కావచ్చు, ఆచారాలు గాని, పోకడలు గానీ, ఒనరులుగానీ, సమర్పించే విధానం గానీ, ప్రతి దాని గురించి అవి ఎందుకు అవలంబించబడ్డాయో మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. దీనివల్ల ప్రయోజనాలు ఏవి? మనకు లాభాలు ఎక్కువ కలుగుతున్నాయా? నష్టాలా? ప్రశ్నించే, దీర్ఘంగా ఆలోచించే స్వభావం, ఖుర్‌ఆన్ సృష్టించిన స్వభావం. ఖుర్‌ఆన్ అనేక చోట్ల ఆలోచించడాన్ని స్వాగతించింది. తౌహీద్ (దేవుని ఏకత్వం), రిసాలత్ (దైవదౌత్యం), ఆఖిరత్ (పరలోకం), వంటి ప్రాథమిక విశ్వాసాలపై కూడా స్వయంగా ప్రశ్నలు లేవనెత్తింది. వాటికి సంతృప్తికర సమాధానాలు ఇచ్చింది. ప్రతి ఆదేశానికి సంబంధించి మేధో పరమైన వివరణ ఇచ్చింది. దాని

ఉద్దేశ్యం ఖుర్ఆన్, హదీసుకు వెలుపల ఉన్న ఏ విషయాన్నయినా మనం శ్రద్ధాసక్తుల అంశంగా చేయాలి. వీక్లీ ప్రోగ్రాముల్లో ఈ అంశాలే ఎందుకు ఉండాలి? కాన్ఫరెన్స్‌యే ఎందుకు చేయాలి.? ఈ ఉపన్యాస ధోరణి సరయినదేనా? సందేశప్రచారానికి ఇంకా ఏమయిన ఇతర పద్ధతులు ఉన్నాయా? ప్రతి విషయంలో మనం మనల్ని ప్రశ్నించుకునే అలవాటు చేసుకోవాలి.

● **ఉత్తమ ప్రత్యామ్నాయ అన్వేషణ:-** మన అనుభవం, ప్రశ్నల వెలుగులో ఇది ఉత్తమ ప్రత్యామ్నాయం కాగలదా? అన్న విషయం పరిశీలించాలి. ప్రతి విషయంలో అది ఎంత పురాతనమయిన విషయమయినా, దానికి ఎంత లోతయిన ఆచారస్థాయి లభించినదయినా దాన్ని అవలంబించే ముందు ఇంతకన్నా ఉత్తమ ప్రత్యామ్నాయం ఏదయినా ఉందా? ఉపన్యాసానికి ఏదయినా ఉత్తమ ప్రత్యామ్నాయం ఉందా? అని ఆలోచించుకోవాలి. ఈ మాస్ కమ్యూనికేషన్ యుగంలో ఒక పెద్ద ప్రజా కాన్ఫరెన్స్ అవసరమా? లేక దానికి ఉత్తమ ప్రత్నామ్నాయం ఉందా? ప్రస్తుత సందేశ ప్రచార విధానాల తప్ప మరేదయినా శ్రేష్టమైన విధానం ఉందా? శిక్షణ, సంస్కరణల పద్ధతులకంటే ఉత్తమయిన మరే పద్ధతులేమైనా ఉన్నాయా? ప్రజలను ప్రభావితం చేసే మరింత దగ్గర చేర్చే మరేమయినా మార్గాలున్నాయా? మనం ఈ ప్రశ్నలన్నింటి విషయంలో ఎటువంటి గిరి గీసుకోకుండా (రిజర్వేషన్ లేకుండా) బహిరంగ వాతావరణంలో శ్రద్ధగా పరికించాలి. నాకు మాజీ స్టేట్ ప్రెసిండెంట్ జనాబ్ మొహియొద్దీన్ గారి మాట ఎప్పుడూ గుర్తుకు వస్తుంటుంది. మన పాలసీ మరియు ప్రోగ్రాం ఆచరణాపరంగా వ్రాయబడింది తప్ప, ఆలోచనా పరంగా వ్రాయబడలేదు. ఇవి క్రియాత్మక కార్యాల విషయంలో మార్గదర్శకత్వం వహిస్తుంది. పైగా ఆ కార్యాలకు నిర్ణీత హద్దుల పరిధి నిర్ణయిస్తుంది. ఆలోచించే, శ్రద్ధవహించే ఆచరణపై ఎలాంటి నిబంధనలు పెట్టదు. కనుక నిర్ణయించబడిన అంశాలను మనం ఆచరణాత్మక జీవితంలో పాటించాలి. కాని మేధస్సు, ఆలోచనల ద్వారాల్ని ఎప్పుడు తెరిచే ఉంచాలి.

● సంస్థాగత వాతావరణంలో నూతన భావాలు ఐడియాలను అవి తగిన హద్దుల్లో ఉన్నట్లయితే సహృదయంతో వాటిని స్వాగతించాలి. ప్రతి ఒక్కరికీ ఆలోచించే, కొత్త ఉపాయాలను స్ఫురించే అవకాశం లభించాలి. తగిన సూచన అయితే దాన్ని స్వీకరించాలి. కాని శ్రద్ధాసక్తులతో ఆలోచించే, సూచనయిచ్చే

ప్రక్రియకు ప్రోత్సాహం లభించాలి. ఒక సాధారణ అసోసియేట్‌కు కేంద్ర సలహా మండలకీ, సంస్థ అధ్యక్షుడికి సలహా యివ్వగలిగే నూతన మార్గాలు పరచే అవకాశం కల్పించాలి. అవకాశం ఇవ్వడం అంటే కేవలం చట్టపరంగా అవకాశం కల్పించటం కాదు. యువకులు శ్రద్ధగా ఆలోచించే, తమ ఆలోచనల సారాంశాన్ని నిర్మొహమాటంగా చెప్పే వాతావరణం ఏర్పరచాలి. ఈ మార్గంలో ఏదీ అడ్డంకి కారాదు. తమ సూచనను ఎవరూ పట్టించుకోరని, అది అపహాస్యానికి వేదిక అవుతుందేమోనన్న శంక వారికి కలగకూడదు. ఇంకా ఆ వాతావరణం ఆచారాల పాటింపులలో కఠినమయింది కనుక ఇటువంటి సూచనను ఆమోదించే అవకాశం లేదన్న భయం కూడా వారిలో ఉండకూడదు. మన సంస్థలో మంచి మాట సహృదయంతో స్వీకరించబడుతుందని, ఒకవేళ తిరస్కరించబడితే అది ఆచారాల ప్రాతిపదికగా తిరస్కరించబడుతుందని లేక నిజంగానే ఏవయినా ఒత్తిళ్ళు, నిస్సహాయతల కారణంగానే అన్న నమ్మకం యువకులకు కలిగాలి.

పై నుంచి క్రింది దాకా, క్రింది నుంచి పై వరకు కమ్యూనికేషన్ పటిష్టంగా ఉండాలి. ఇది కమ్యూనికేషన్ సూత్రం. అంటే పై నుంచి క్రిందికి పాలసీ, ఆదేశాలు, ప్రణాళికలు వగైరా చేరకముందే క్రింది నుండి పై వైపుకు ప్రజల సూచనలు, భావాలు, అనుభూతులు, సలహాలు చేరాలి. మన దగ్గర ఉన్న అన్ని స్థాయిలలోని నాయకులు ఈ స్థితిని స్ఫూర్తితో, సౌమనస్య పూర్వకంగా తప్పకచేయ ప్రయత్నించాలి. సంస్థకు చెందిన ప్రతి వ్యక్తి పాలు పంచుకున్నప్పుడే ఈ విషయాలకు సంబంధించిన నూతన మార్గాల అన్వేషణ సాధ్యమవుతుంది.

● ఒక సముదాయంలో ఆలోచనా ప్రక్రియలు అన్ని రకాల వ్యక్తులు పాల్గొన్నప్పుడే పరిపూర్ణతకు చేరువవుతాయి. అనుభవజ్ఞులూ, సీనియర్‌లూ, క్రొత్తగా వచ్చిన యువకులు కూడా ఈ ప్రక్రియలో పాల్గొనాలి. చిల్డ్రన్ సర్కిల్ నుండి ఇప్పుడిపుడే బయటికి వచ్చిన ఒక యువ అసోసియేట్‌కూ ఈ ప్రక్రియలో డైరెక్ట్‌గా లేక ఇన్‌డైరెక్ట్‌గా పాల్గొనే అవకాశం లభించాలి. అన్ని రకాల అలవాటయిన వస్తువుల ప్రభావాన్ని, నవయువక మేధ మాత్రమే ఎక్కువ ఆలోచన, భావాలలో అపురూపతను ప్రదర్శించగలదు. దానిని ప్రోత్సహించాలి. అనుభవజ్ఞులు తమ అనుభవాల ప్రాతిపదికగా ఆలోచించాలి. నవయువకులు తమ తాజా మైండ్‌తోనూ

ఆలోచించాలి. కేంద్ర కార్యవర్గం వారు కేంద్రస్థాయిలో, స్థానికులు కేవలం స్థానిక తత్సంబంధ వాస్తవాల్ని ప్రాతిపదికగా చేసుకుని ఆలోచించాలి. విద్యార్థులు, విద్యాసంస్థల వాతావరణం నేపథ్యంలో ఆలోచించాలి. వ్యాపారస్తులు పాదరస గుణం కల ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలోచించాలి. ఇలా వివిధ వర్గాలవారు వివిధ వైనాలుగా ఆలోచించే ప్రక్రియ చేపట్టి, ఆ వివిధ ఆలోచనల్ని తగిన విధంగా పోల్చిచూబితే శ్రేష్టమయిన, పరిపూర్ణమయిన ఫలితం వచ్చే అవకాశం ఉంది.

● ఈ సందర్భంగా అన్నింటికన్నా ముఖ్య విషయం ఆలోచించే, అయిడియాలతో అపురూప నిర్ణయాలు తీసుకోవడం మాత్రమే కాక మనం మార్పులను స్వీరించే, మార్పులతో సామరస్యం పాటించే సామర్థ్యం జనింపచేయటం కూడా అవసరం. నా అల్పమయిన ఉద్దేశ్యం ప్రకారం సామూహిక వర్గాలకు అన్నింటికన్నా గొప్ప పరీక్షాసమయం, వారు కొత్త విధానాలను ఆలోచిస్తారు. దానికి కట్టుబడి నిర్ణయాలు కూడా తీసుకుంటారు. కాని దాని ప్రాతిపదికపై తమ స్వభావాన్ని మార్చుకోవడం, అలవాటయిన పద్ధతుల్ని వదలి కొత్త పద్ధతుల్ని వేగంగా అవలంబించడం వారికి కష్టమయిపోతుంది. సంస్థలో సందేశం మరియు పరస్పర సంబంధాల కోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీల ప్రభావం, ప్రయోజానాన్ని ఎవరు తిరస్కరిస్తారు? కాని ఆచరణాత్మకంగా, సర్వసాధారణంగా ఈ మార్గాలను ఉపయోగించే దిశగా, తమ ప్రొఫెషన్ లేదా విద్యార్జన సందర్భంగా దానితో ముందు నుంచే అనుసంధింపబడి ఉన్నవారే శ్రద్ధవహిస్తారు. నిజాముల్ ఉస్రా శ్రేష్టమయిన ప్రోగ్రాం కాదని ఎవరు చెప్పగలరు? అయితే దానికి క్రియాత్మకరూపం ఇవ్వడంలో ఎదురయ్యే ఇబ్బందులు అందరికీ తెలిసినవే. చలిస్తూవుండడం విప్లవాత్మక స్వభావపు ప్రత్యేక లక్షణం. మార్పుల్ని అవలంబిం చడం, మార్పుకు గురయిన పరిస్థితుల కనుగుణంగా తనను మలచుకోవడంలో దానికి ఎటువంటి ఇబ్బంది లేదు. కొత్త పరిస్థితులలో ప్రసంగరీతిలో, మార్పులు తేవలసిన అవసరం ఉంది. కొన్ని దినాలలోనే దాని ప్రసంగధోరణి మారిపోతుంది. ఇంటర్నెట్ ఉపయోగించాలనిపిస్తుంది. కొద్ది కాలంలోనే అది దానికి అలవాటు పడిపోతుంది. అది ఏర్పాట్లు వ్యవస్థ గురించి చదివి ఆకర్షణకు గురవుతుంది. వెంటనే దాని మేనేజ్‌మెంట్ స్టయిల్ మారిపోతుంది. అలవాటయిన పద్ధతుల్ని మానుకోవడానికి అది సంశయించదు. అలవాట్లు, సకారాత్మక (పాజిటివ్) మరియు ఉత్తమ మార్పు మార్గంలో అవరోధం కావద్దు.

మార్పులను స్వీకరించే స్వభావం మన సంస్థ యొక్క సామూహిక స్వభావం కావాలి. మనం ఏ మార్పును నిర్ణయించినా,అది శ్రేష్టంగా సర్వసాధారణం అయిపోవాలి. దానిని అనుసరించి యువకుల ఆలోచనలు, అలవాట్లు, ధోరణులు మారిపోవాలి.

● ఈ సందర్భంగా చివరి మాట ఏమిటంటే మన ప్రయోగాల్ని ప్రోత్సహించాలి. నిత్యనూతన విధానాల వల్ల ఒకవేళ సంతృప్తి లభించకపోయినా, ప్రయోగం చేయడం వల్ల వాటిల్లే నష్టమేముంది? విద్యార్థి దశ అంటే ప్రయోగాలు చేసే దశ. మన సంస్థ కొన్ని విషయాలలో ఇస్లామీ ఉద్యమానికి ప్రయోగశాలగా పనిచేసే పాత్ర వహించాలి. మనం కొత్త ప్రయోగాలు చేయాలి. విఫలమయితే దాన్నుండి గుణపాఠం నేర్చుకోవాలి. సఫలమయితే దైవానికి కృతజ్ఞతలు తెలియజెప్పుకోవాలి. ఈ ప్రయోగాలను ఇస్లామీ ఉద్యమానికి బదిలీ చేయాలి. ప్రయోగాలు విఫలం కావడం వల్ల భయపడకూడదు. ఏమీ చేయకుండా ఒకే చోట కూర్చునేవారు పడిపోవడంగానీ, ఎదురు దెబ్బ తినడంగానీ, ప్రమాదానికి గురికావడంగానీ నేర్చుకోలేరు. వారు ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేరు. వారిలో రిస్కు తీసుకునే అవకాశం శూన్యం. బ్రహ్మాండమయిన విజయాల చరిత్రలో ఏవో కొన్ని వైఫల్యాలు కూడా దాగి వుంటాయి అన్నది నిష్టుర సత్యం. కాబట్టి అనవసర భయం, అతి జాగ్రత్తలు మనిషికి బ్రహ్మాండమయిన విజయాల నుండి దూరం చేస్తాయి. అందుచేత పెద్ద పెద్ద కంపెనీలు తమ మెనిఫెస్టో (Manifesto) లో, కార్యకర్తలకు కొత్త ప్రయోగాలకోసం వైఫల్యం చెందే స్వేచ్ఛ ఉందని వ్రాస్తాయి. కనుక వైఫల్యం చెందే స్వేచ్ఛ కూడా మనం, మన మిత్రులకు ఇవ్వాలి. తద్వారా ఉత్తమమయిన కొత్త ప్రయోగాలు జరుగుతూ ఉండాలి.

2

విశాల దృక్పథం మరియు సమభావన

నాగరిక, అభివృద్ధి చెందిన జాతుల ఒక ముఖ్య ప్రత్యేకత ఏమిటంటే అవి సమభావనను కలిగి ఉంటాయి. వారి దృష్టిలో విశాలత్వము ఉంటుంది. ప్రతి ఒక్కరికీ తన అభిప్రాయాన్ని ఏర్పరచుకునే స్వేచ్ఛ, దాన్ని ప్రకటించే స్వాతంత్రము, అవకాశాలు ఉంటాయి. అభిప్రాయబేధాలు చీలికకు దారితీయవు. విభేధాలు ఉన్నప్పటికీ సమైక్యంగా ఉండే కిటుకు వారికి తెలుసు. ఇందుకు వ్యతిరేకంగా పతనావస్థకు చేరుకున్న జాతులు తీవ్రవాద స్వభావం కలిగి ఉంటాయి. అభిప్రాయంలో అతి చిన్న విభేదం తీవ్ర గందరగోళానికీ, పరస్పరం తలబాదుకునే రూపంలో వ్యక్తమవుతుంది. ప్రతి ఒక్కడూ తన మాట నెగ్గాలనుకుంటాడు. అది తప్ప మిగతా ఎవరిమాట అయినా త్రోసిరాజన దగ్గదిగా భావిస్తాడు. ఈ గీటురాయి పై మనం భారతీయ ఇస్లామియ సమాజాన్ని పరీక్షిస్తే అతి విచారకమైన స్థితి ఎదురుపడుతోంది. అతి సాధరణ విభేదాలు ఇస్లామియ సమాజాన్ని శాఖలుగా విభజించాయి. మస్లక్ (అభిమతం), వర్గ, జమాఅత్, సైద్ధాంతిక, ప్రాంతీయ, వంశ వైషమ్యాలు ఆలోచనా ద్వారాలను మూసివేసాయి. సౌమనస్యంతో, గాంభీర్యంతో విబేధించే కళ మనకు తెలియదు. అభిప్రాయాల మామూలు విభేదం కూడా అనేక మార్గాల గుండాపోయి అంతం అవుతుంది. మనల్ని సమైక్యంగా వుంచడానికి నూటికి నూరుశాతం మేధసౌమనస్యం అవసరం. అది మొత్తం మీద ఈ సంఘటనల భూమి మీద సాధ్యం కాదు. ప్రసిద్ధ పాకిస్తానీ పాత్రికేయుడు అబ్దుల్ కరీం ఆబిద్ తన తాజా గ్రంథం "నిస్ఫ్ సదీకా సఫర్" (అర్ధశతాబ్ద యాత్ర) మొదటి భాగంలో స్వాతంత్రానికి మునుపు ఉన్న భారత దేశాన్ని పరిశీలించాడు. తన పుస్తకంలో ఆయన ఇలా అంటున్నారు: ఒకవైపు హిందువులు ఒకే సమయంలో తమ ఇంటి గోడలపై నేతాజీ సుభాష్ చంద్రబోస్, జాతిపిత మహాత్మాగాంధీల

చిత్రపటాలను బక్తి శ్రద్ధలతో తగిలించేవారు. నిజానికి ఆ ఇద్దరు నాయకుల మధ్య తీవ్ర విభేదాలు ఉండేవి. కాగా ముస్లింల పరిస్థితి ఎలా ఉందంటే ముస్లింలీగ్ మీద అభిమానం ఉన్నవాడు కాంగ్రెస్‌కు చెందిన ముస్లిం నాయకుని పేరు కూడా వినడానికి సిద్ధపడడు. అలాగే కాంగ్రెస్ మీద గౌరవం ఉన్నవాడు ముస్లింలీగ్‌కు చెందిన మరో ముస్లిం నాయకుని మొహం కూడా చూడటాన్ని సహించడు.

ఇదే పరిస్థితి ఈనాడు కూడా ఉంది. ప్రజాస్వామ్యం ప్రపంచమంతటా రాజ్యమేలుతున్న ఈ యుగంలో ఆధునిక విద్యలు ఆలోచనా విధానంలో విశాలత్వం సృష్టించాయి. ప్రపంచం ఆరోగ్యవంతమయిన అభిప్రాయభేదం మరియు అభిప్రాయ తీవ్రవిబేధాలు ఉన్నప్పటికీ కలిసి మెలసి ఉండే కళను నేర్చుకుంది. మరి మనమా చిన్న చిన్న విషయాల కారణంగా ఈనాడు వేర్వేరు అరలలో విభజించబడి ఉన్నాం. విభజించబడుతూ ఉన్నాం.

వాస్తవానికి ప్రజాస్వామ్యపాలన, ఆరోగ్యవంతమయిన అభిప్రాయభేధ స్వభావం ఇస్లాం సృష్టితమే. ఇస్లాం అరేబియాకు చెందిన తగవుల మారి యుద్ధపిపాసులు, అనాగరికులయిన తెగవారిని ఏకీకృతం చేసింది. దైవ ప్రవక్త (స) అనుచరుల మధ్య ఎన్నో అభిప్రాయబేధాలుండేవి. కొన్ని బేధాలు తీవ్రస్థాయిలో ఉండేవి. ఉదాహరణకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ (రజి) ఫలఖ్ సూరా మరియు అన్-నాస్ సూరాలు దివ్యఖుర్ఆన్‌లోని భాగాలు కావని పట్టుబట్టేవారు. సహాబా(రజి)ల అతి పెద్ద సంఖ్య ఈ సూరాలు దివ్యఖుర్ఆన్‌లోని భాగాలుగా అంగీకరించేవారు. అయినప్పటికీ అభిప్రాయభేదం పెద్దదీ, (ప్రాధమికమయినదయిన ప్పటికీ) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ (రజి) పై కుఫ్ర్ (దైవతిరస్కారి) అన్న 'ఫత్వా' విధించబడడం కాని, అభిప్రాయాన్ని పునాదిగా వేసుకుని మరోవర్గం ఉనికిలోకి రావటంగానీ, వారి జ్ఞానం వల్ల లబ్ధిపొందటంలో ఎటువంటి అడ్డంకీ కాలేదు. నలుగురు ఇమాముల మధ్య తీవ్ర అభిప్రాయభేదాలుండేవి. కాని అటువంటి భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఒకరినొకరు గౌరవించుకునేవారు, శ్లాఘించుకునేవారు కూడానూ. ఇది ఇస్లాం ఇచ్చిన శిక్షణ. వారు అభిప్రాయభేదాన్ని విశ్వాసం, తిరస్కారాల సమస్యగా చేసుకోలేదు. అభిప్రాయాల్లో భేదం ఉన్నప్పటికీ ఒకరి అభిప్రాయాన్ని మరొకరు గౌరవించేవారు.

ఐకమత్యం, సంఘీభావం గురించి దివ్యఖుర్ఆన్, హదీసులలో స్పష్టమైయిన బోధనలు, సాహాబాల (రజి) ఆదర్శజీవితాలు ఎదుట ఉన్నా ఇస్లామీయ సమాజ ప్రస్తుత సామూహిక స్వభావం అత్యంత విచారకరంగా ఉంది. విచారపడటం కన్నా ఈ పరిస్థితిని మార్చడానికి సౌమనస్య పూరితమైన కృషి కొరవడింది.

ఈ దిశగా సహజంగానే మొదటి అవసరం స్వయంగా మన (ఎస్.ఐ.ఓ. తో అనుబంధం ఉన్నవారి) స్వభావం సక్రమంగా ఉండాలి. కనుక మన ఉద్యమ సంస్కృతి యొక్క తప్పనిసరి ప్రత్యేకత విశాల దృక్పథం, సమభావన కావాలి. ప్రాథమిక సూత్రాల విషయంలో మనం నిస్సందేహంగా తణుకూ బెణుకూ లేకుండా వుండాలి. కాని ద్వితీయ శ్రేణి విషయంలో మన ఉద్యమ వాతావరణం సమభావన, భావస్వేచ్ఛతో కూడినదయి ఉండాలి. అంతర్గతంగా కూడా అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించే, భావాల మార్పిడికి, ఆరోగ్యవంతమయిన అభిప్రాయభేదానికి సౌమనస్య వాతావరణం ఉండాలి. బాహ్యపరంగా కూడా ఇతరులతో సంబంధాల విషయంలో మన ధోరణి ఇస్లామీయ సమభావనకు, ఇస్లామీయ న్యాయానికి, సమతూకానికి సాదృశ్యంగా ఉండాలి. అభిప్రాయాల విభేదం మనసు, ఆలోచనలకు సంబంధించినది. దీనిని బుద్ధి, ఆలోచనలకు పరిమితం చేసేందుకు మనం అలవాటు పడాలి. ఈ విభేదం హృదయానికి, ఉద్రేకాలకు తావునివ్వకుండా మనం కృషిచేయాలి. అభిప్రాయానికి సంబంధించి తీవ్రాతి తీవ్ర భేదం ఉన్నప్పటికీ ప్రేమ, గౌరవం, అభిమానాలు మనసులో నింపుకోవడం ఒక గొప్ప మానవతాగుణం. ఇస్లామీ ఉద్యమానికి అనుబంధమైన వారికి ఈ గుణం తప్పనిసరి గుణం.

అభిప్రాయాల్లో, స్వభావంలో ఒకవేళ విభేదం ఉంటే ఒకటికన్నా ఎక్కువ అభిప్రాయాలు వ్యక్తమయినప్పుడు మన పరిస్థితి ఏమిటి? మన ఉద్యమ సంస్కృతిలో ఈ విషయంలో ఎటువంటి ప్రత్యేకతలు ఉండాలి? ఆ అంశాలకు సంబంధించి కొన్ని ముఖ్యమైన పాయింట్లు ఈ క్రింద ఇవ్వబడుతున్నాయి.

1. అభిప్రాయ భేదం యొక్క మొదటి రంగం సాధారణంగా మన ఉద్యమంలోని అంతర్గత రంగమయి ఉంటుంది. అల్లాహ్ ప్రపంచంలో ఏ రెండు ముఖాలను ఒకే పోలికతో పుట్టించలేదు. అదే విధంగా రెండు మేధస్సులు, రెండు స్వభావాలు కూడా సంపూర్ణంగా ఒకేలా చేయలేదు. ఆలోచన, బుద్ధిపరంగా స్వభావంలోనూ ఎంతో దగ్గరగా ఉండేవారు కూడా ఎన్నో విషయాలలో వేర్వేరు అభిప్రాయాలు

కలిగి ఉంటారు. కనుక ఏదయినా పెద్ద సంస్థలో ఆలోచన, లక్ష్యం, పాలసీ ఒక్కటే అయినా అన్ని విషయాలలో అందరి అభిప్రాయం ఒక్కటే కావడం అనేది అసాధ్యం.

ఏదయినా విషయంలో మనలో ఒకటి కన్నా ఎక్కువ అభిప్రాయాలు వ్యక్తం అయినపుడు (అది చిన్న,చిన్న క్రిందస్థాయి విషయాలయినా లేక ప్రాథమిక పాలసీకి సంబంధించిన ప్రాథమిక వ్యవహారం అయినా) మన ధోరణి ఎలా ఉండాలి? ఈ ప్రశ్న, దాని జవాబు మనకు క్రొత్తవేమీ కావు. ఈ అంశంపై లిటరేచర్‌లో మనలో చాలా చదివాం. మన శిక్షణా ప్రోగ్రాంలోనూ సామూహికతా మర్యాద కోవలో ఈ అంశం తరచూ చర్చకు వస్తూ ఉంటుంది. దైవకృపవలన క్రియాత్మకంగా కూడా ఈ విషయంలో మన సంస్థ, మన ఉద్యమవాతావరణం ఒక ఆదర్శవాతావరణం. మేము ఇస్లాం అవలంబించే మర్యాదల్ని శక్తిమేరకు అవలంబించే యత్నం చేస్తాము.

ఈ సందర్భంగా మొదటి మాట, ప్రజల్లో స్వేచ్ఛగా ఆలోచించే స్వేచ్ఛ ఉండాలి. ఖుర్‌ఆన్ హదీసుల స్పష్టమయిన బోధనల (అందరూ ఏకీభవించే) హద్దుల్లో ప్రజలకు, శ్రద్ధాసక్తులతో ఆలోచించేందుకు పూర్తి స్వేచ్ఛ ఉండాలి. అంతేగాక ఆరోగ్యవంతమయిన వాతావరణంలో వాదోపవాదాలు, సంభాషణ స్వేచ్ఛ కూడా ఉండాలి. ఆరోగ్య వంతమయిన వాతావరణంలో సంభాషణ అంటే సంభాషణలో గెలుపూ, ఓటముల పట్ల ఉత్సాహం కాక సరయిన ఫలితాన్ని రాబట్టుకునే విశ్వసనీయ ప్రయత్నం కావాలి. సంతృప్తికరమయిన ఆధారాలను విని, వివిధ అభిప్రాయాల్ని అంగీకరించడంలో జాగు చేయకూడదు. అవసరం అయితే భేదాభిప్రాయం వున్నప్పటికీ, భేదాభిప్రాయంతోనే చర్చను ముగించే సామర్థ్యం ఉండాలి. మహాప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: "మనిషి విశ్వాసం పై ఉంటూ వాదోపవాదాలను విడిచే శక్తి లేనంతవరకూ విశ్వాసంపై స్థిరంగా ఉండజాలడు" వాదన అనేది గట్టి ఆధారాలతో ఉండాలి.

వాదోపవాదాలు ఉత్తమ రీతిలో చేయండి. (అన్‌నహ్ల్ :125)

(పరిహాసం నిందారోపణ, ఎగతాళి, అయోగ్య పదప్రయోగం తదితర తుచ్ఛ మయిన చర్యలకు దూరంగా ఉండటం మొదలగునవి...)

ఇదే విధంగా వాదోపవాదాల తరువాత సామూహిక తీర్మానం ఏదయినా చేయబడినపుడు అందరూ దానికి కట్టుబడి ఉండాలి. కేవలం చట్టపరంగా కాకుండా

మానసికంగా కూడానూ. నిర్ణయం పట్ల భేదాభిప్రాయం అయితే ఉండవచ్చు. కాని క్రియాత్మకంగా దాన్ని పాటించడంలో అందరూ సహృదయంతో పాల్గొనడం మొదలగునవి.

2. ఆలోచనల్లో విభేదంతో పాటు సంస్థలోని అంతర్గత వాతావరణానికి సంబంధించి మరోరంగం, స్వభావాలు మనస్తత్వాల విభేదం. ప్రతి మనిషికీ ఆలోచించడంలో తనదైన శైలి ఉంటుంది. వివిధ వ్యవహారాల్లో, సమయాల్లో తనదంటూ ఒక అభిప్రాయం ఉంటుంది. ఇదే విధంగా ఆచరణా, ఆచరణా రంగంలో తనదైన ధోరణి, ప్రజలతో వ్యవహరించే విషయంలో తనదైన విధానం ఉంటుంది. మన సంస్థాగత వాతావరణంలో మనస్తత్వాల విభేదంలోనూ సమృద్ధమయిన రాయితీ ఉండాలి. ఒకరి అమితవేగం అయితే మరొకరిది ఎంతో మందగమనం. ఒకరి స్వభావంలో కోపం, కొందరిలో కాస్తంత అశ్రద్ధ, ఒకరిలో కలుపుగోలు తనం, సహృదయం, మరొకరిలో ఏకాంతాన్ని కోరే తత్వం, ఒకరిలో చాలా సిస్టమెటిక్‌గా ఉండే స్వభావం, మరొకరిలో ఆ గుణం లేకపోవడం ఇలా ఎన్నో విభేదాలు మానవుల నైజంలో ఉంటాయి. ఏదయినా వైఖరి ప్రత్యేక (ఖుర్‌ఆన్, సున్నత్) ఆదేశానికి వ్యతిరేకం కాకపోతే, అందులో ఎటువంటి నైతిక చెడు లేకపోతే, ఆ స్వభావాలన్నింటి విషయంలో రాయితీకి అవకాశం ఉంటుంది. క్రియాత్మక, వాస్తవాల ప్రపంచంలోనూ వీటన్నింటికి అవకాశం ఉంటుంది. సహాబా (రజి)లలోనూ ఈ స్వభావాలన్నీ ఉండేవి. ఈనాడు కూడా ప్రపంచంలోని అభివృద్ధి చెందిన వ్యక్తుల జాబితా తయారు చేసినట్లయితే వారిలోనూ ఈ స్వభావాలన్నీ కనబడతాయి. దీని అర్థం, అన్ని రకాల మనస్తత్వాలు గలవారికి ప్రపంచంలో (ఇహలోకంలోనూ), పరలోకంలోనూ విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. షరతు ఏమంటే మనిషి ప్రయత్నం చేయాలి. తీవ్రకృషి బాధ్యత నెరవేర్చాలి. పరిస్థితి ఇలా ఉన్నపుడు మనం ఏ స్వభావాన్నీ వ్యతిరేకించడం లేదా దాన్ని సహించడానికి స్థిరపడకపోవడానికి కారణం అంటూ లేదు. బలహీనతల సంస్కరణకు ప్రయత్నం జరగాలి. అయితే సంస్కరణతో పాటు వాటికీ తగిన మినహాయింపు అవసరమే. సాధారణంగా ఈ విభేదాలన్నింటికీ ఒక పెద్ద కారణం మానవుల చిత్త ప్రవృత్తాలలోని వైవిధ్యమే. ప్రపంచంలో వివిధ మనస్తత్వాలు ఉండటం సహజం. ప్రతి ఒక్కరికీ తమ స్వభావంలో సహజ ప్రత్యేకత కలిగిఉండే హక్కు ఉందన్న వాస్తవాల్ని ప్రతి ఒక్కరూ గ్రహిస్తే మన విభేదాలలో ఒక పెద్ద భాగం దానికదే సమసిపోతుంది.

స్వభావంతోపాటు ప్రతి ఒక్కరికీ ఒక ధోరణి ఉంటుంది. సమస్యల్ని పరిష్కరించడంలో, పనుల్ని నిర్వర్తించడంలో తమదైన ఆచరణా విధానం ఉంటుంది. ఒకడు కఠినవైఖరి సూత్రాలకు కట్టుబడే నిర్వాహకుడు అయితే మరొకడు మృదువైఖరి, ప్రేమాదరాలతో పనిచేసే స్వభావి. కొందరు చక్కని విధానంతో సిస్టమేటిక్‌గా పని చేసేందుకు, పనులు నిర్వహించేందుకు ఇష్టపడతారు. మరికొందరి స్వభావం ఇందుకు అనుగుణంగా ఉండదు.

నూతన (Modern Management) మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన విజ్ఞానం కూడా పనుల్ని నిర్వర్తించే అనేక విధానాల్ని స్వీకరించింది. అనుకూలం సూత్రం (Principle of Flexibility) మేనేజ్‌మెంట్‌లోని ఒక ముఖ్య సూత్రం. ప్రపంచంలోని విజయపథగాములయిన కంపెనీలు సాధారణంగా వివిధ పద్ధతులలో (Style) స్టయిల్‌గా పనుల్ని నిర్వర్తించే స్వేచ్ఛ తమ కార్యకర్తలకు ఇస్తున్నాయి.

మనం గనక ఒకరిని మనకిష్టమయిన పద్ధతిని అవలంబించమని కోరితే, మనం నిర్ణయించిన స్థాయి ప్రకారం పని చేయమని కోరితే ఇది ఎంత మాత్రం సాధ్యం కాదు. మన ఈ కోరిక సమభావనకు వ్యతిరేకం. మనం ఇతరులకు మంచి సలహా ఇవ్వగలం. ఏ వైఖరిని మనం తప్పుగా , నష్టదాయకంగా భావిస్తున్నామో దానిని మార్చడానికి మనం ఆధారాలతో కూడిన సంభాషణ జరుపగలం, అంతేగాని మన విధానాన్ని బలవంతంగా ఇతరులపై రుద్దనూలేం. మనమిష్టపడే విధానాన్ని కాదనక మరో విధానాన్ని అవలంబించినంత మాత్రాన వారిని అనర్హులుగా ప్రకటించలేం. అంటే దీని అర్థం సామూహిక విధానాన్నీ, వైఖరినీ అవలంబించే ఏ నిర్ణయమూ జరుగలేదని కాదు. కొన్ని సూత్రాలు, నిబంధనావళి సామూహికంగా వ్యవస్థాపరంగా నిర్ణయించబడతాయి. ఈ విధానం ప్రతి సామూహిక కార్యానికి అవసరం. ఇంకా నిర్ణయించబడిన అంశాల పాటింపు అది మన స్వభావానికి సరిపడినా, సరిపడకపోయినా ప్రతి ఒక్కరూ విధిగా చేయాలి. ఇక్కడ ప్రత్యేక ఆదేశాలు, నిర్ణయిం చబడిన సూత్రాలు, నిబంధనల పరిధిలోపల ప్రజల మధ్య స్వభావాలు పనిచేసే విధానాలలో విభేదం గురించి చర్చించబడుతుంది. నా అభిప్రాయంలో మన ఉద్యమ సంస్కృతిలో ఈ విభేదాల అవకాశం, మినహాయింపులూ ఉండాలి. ధర్మబద్ధమైన ప్రతి విధానాన్ని ప్రోత్సహించాలి. అన్నిరకాల మనస్తత్వాల మనుషుల్ని సహృదయంతో స్వీకరించే కళ సామూహికంగా మనకు తెలిసి ఉండాలి.

3. విభేదాల మూడవ రంగం సభాపరంగా ఫికహ్‌పరంగా, ధర్మంలో ద్వితీయస్థాయి విభేదాల రంగం. ఇస్లాం ధర్మం చలనం గల ఒక ధర్మం. అన్ని కాలాలు అన్ని రకాల పరిస్థితులకోసం వచ్చిన ధర్మం. ఇది నేటికీ పద్నాలుగువందల ఏళ్ళకు పూర్వం నాటి వాతావరణం కోసమూ ఉండింది. నేటి నుండి వేలాది ఏళ్ళ తరువాత కాలానికీ (అంతిమదినం సంభవించేంత వరకూ) ఉంటుంది. ఆఫ్రికాలోని ఏదయినా వెనుకబడిన సమాజం కోసము, అమెరికా సంయుక్త రాష్ట్రాల కోసము కూడా వచ్చిన ధర్మం. ఇటువంటి చురుకైన ధర్మంలోని అన్ని భాగాలు సవివరంగా వివరించబడజాలవు. ఈ కారణం చేత అల్లాహ్ ఖుర్‌ఆన్, హదీసులలో కొన్ని విషయాలు సూత్రబద్ధంగా వివరించాడు. ద్వితీయ స్థాయి విషయాలలో ప్రజలకు పరిశీలించే, ఇజ్తిహాద్ చేసే స్వేచ్ఛ ఇచ్చాడు. తప్పుడు ఇజ్తిహాద్ (అవసరమైన జ్ఞానం, సక్రమ సంకల్పంతో ఉంటే) దానికి కూడా పుణ్యం లభిస్తుందని వాగ్దానం కూడా చేశాడు.

ఈ పరిస్థితి ఉత్పన్నమైనప్పుడు ద్వితీయ స్థాయి ఆదేశాలలో ఒకటికి మించి అభిప్రాయాలు ఉండటం సహజం. అందుచేత అనేకమయిన ద్వితీయ స్థాయి విషయాలలో ఆది నుండే ఇస్లామీయ పండితుల (ఉలేమాల) మధ్య ఒకటికి మించి అభిప్రాయాలు వుంటూ వచ్చాయి. ఒక ఆదర్శ ఇస్లామీ సమాజంలో అన్ని అభిప్రాయాల కోసమూ ఒకే రకమయిన గౌరవం ఉంటూ వచ్చింది.

ప్రస్తుత కాలంలో ఫికహ్‌కు సంబంధించిన విభేదాల రంగం వివిధ మస్లక్‌లు. ఉదాహరణ హనఫీ, షాఫయీ, హన్బలీ, అహ్లెహదీస్ మొదలగునవి. రెండవరంగం ఆధునిక పరిస్థితులు, సమస్యల దృష్ట్యా విద్వాంసులు ధార్మిక ఆదేశాలను బోధించే ప్రయత్నం చేసినప్పుడు వారి మధ్య ఒకటికి మించిన అభిప్రాయాలు చోటు చేసుకున్నాయి. కనుక ఫోటో సమస్య, దుస్తుల సమస్య, గడ్డం సమస్య, టోపీ సమస్య, మ్యూజిక్ సమస్య, పరదా సమస్య, ఇంకా ఇలాంటి ఎన్నో సమస్యల విషయంలో ఆధునిక విద్వాంసుల మధ్య ఒకటికి మించిన అభిప్రాయాలు పొడసూపుతున్నాయి.

ఈ విభేదాల విషయంలో మన ధోరణి సహాబా(రజి) ధోరణి లాంటిదై ఉండాలి. అంటే మీరు ఏ మస్లక్, ఏ అభిప్రాయంతో సంతృప్తి చెందారో, ఆ మస్లక్ (అభి

మతం) ను మీ వ్యక్తిగత జీవితంలో దాన్ని అవలంబించాలి. మీరు విద్యావంతులయితే ఆ అభిప్రాయాన్ని బలపరుస్తూ, అవసరమయిన విధంగా సంభాషించగలరు. కాని, వ్యతిరేక అభిప్రాయాన్ని కూడా మీరు అదే విధంగా గౌరవించాలి. ఎవరైనా వ్యతిరేక అభిప్రాయాన్ని అవలంబించి ఉండి ఉంటే వారి ఆచరణా ధోరణిని ధర్మవిరుద్ధమైనదిగా, తఖ్వాకు విరుద్ధమైనదిగా భావించకూడదు. అనాగరికత్వమూ సంకుచిత దృష్టిగా నమ్మకం కలిగించకూడదు. ఏదైనా అభిప్రాయాన్ని అవలంబించడం సంకుచిత దృష్టి కాజాలదు. అయితే ఆ అభిప్రాయానికి హద్దుకు మించి మొండివైఖరి చూపించడం, ఇతర అభిప్రాయాలను తప్పుగా ధర్మవ్యతిరేకంగా తఖ్వాకు వ్యతిరేకంగా భావించడం తప్పకుండా సంకుచిత దృష్టియే. దీని అర్థం ధర్మం విషయంలో నిత్యం కొత్త కొత్త ఊహగానాలను మనం ప్రోత్సహించాలని ఎంత మాత్రం కాదు. ఏదైనా వ్యవహారంలో ఇస్లామీ ప్రపంచంలో ధృవీకరించబడిన ఉలేమాల మధ్య ఒకటికి మించిన అభిప్రాయాలు ఉన్నట్లయితే మనం ప్రతి అభిప్రాయాన్ని గౌరవించడం నేర్చుకోవాలి.

సామూహిక విషయాలలో స్పష్టమయిన ఆదేశాల ప్రకారం రుజువు కాబడిన ఫరాయెజ్ (విధులు)ల గురించి మనం పట్టుపట్టాలి. నొక్కి చెప్పాలి. నవాఫిల్ (నఫిల్ ఆరాధనలు) మరియు తదితర ద్వితీయ స్థాయి విషయాలను ప్రోత్సహించే వాతావరణం తప్పకుండా ఉండాల్సిందే. కాని ఇది సామూహిక వ్యవహారాలకు పునాది కాకూడదు. ఇదే ధర్మం సారము. ఈ స్పిరిట్‌ను మనలో అభివృద్ధిచేసుకోవడం మనకు తప్పనిసరి.

4. విభేదాల నాలుగవ రంగం బాహ్యారంగం. అంటే ఇతర జమాఅత్‌తో, ఉద్యమాలతో మన వైఖరి ఎలా ఉండాలి. "హజ్రత్ సుఫ్యాన్ సౌరీ" గారి గురువు హజ్రత్ అమర్ బిన్ మజహ్ సమక్షంలో ఒక మనిషి వచ్చాడు. ఆయన ముస్లిముల మధ్య విభేదాలతో విసుగెత్తిపోయాడు. అతనితో అమర్ (రజి) ఇలా ప్రశ్నించారు. "ముహమ్మద్ (స) దైవదౌత్యం విషయంలో ఏ వర్గానికయినా విభేదం ఉందా? ఖుర్‌ఆన్ దైవ గ్రంథం అన్న విషయంలో ఎవరికైనా బేధాభిప్రాయం ఉందా? ఐదుపూటల నమాజ్ ఫర్జ్ (విధి) అవడంలో, రమజాన్ ఉపవాసాలు, జకాత్, హజ్‌లు విధి అన్న విషయంలో బేధాభిప్రాయం ఉందా? చివరగా అమర్ (రహ్మాలై) అన్నారు. " చూడు! ముస్లింలందరిలో ఏకాభిప్రాయం గల వాటినే దృఢంగా పట్టుకో వాటి

స్థాయి (ముహ్కమాత్) ఆదేశాల స్థాయి, బేధాభిప్రాయం గల సమస్యల స్థాయి ముతషాబిహాత్ (విశ్వసించదగ్గ) విషయాల స్థాయి. వాటి వెనుక అంతగా పడకు"

ఇది సమతూకంగల దృక్పథం. దీనిని మన పెద్దలు అవలంబించారు. ఈ దేశంలో ఎన్నో ధార్మిక సంస్థలు పనిచేస్తున్నాయి. ఎన్నో విషయాలలో మనకూ, వారికీ దృక్పథంలో, ఆచరణా విధానంలో విభిన్నత ఉంది. ఈ విభేదం అవాంఛనీయం కాదు. మనం సక్రమం అని భావించిన విషయాన్ని, దృక్పథాన్ని ఆరోగ్యవంతమయిన వాతావరణంలో ప్రజలకు స్పష్టంచేసే ప్రయత్నమూ చేస్తాం. అంతే కానీ మన పరిధికి బయట ఉన్నదంతా అజ్ఞానం అనీ, మా వెంట ఉన్నవారికే స్వర్గం లభిస్తుందనీ భావించడం, మీరు అవలంబించిన దృక్పథం మీరు అనుసరించిన జమాఅత్ ప్రాతిపదికన స్వర్గనరకాల నిర్ణయం జరగదు. ఈ నిర్ణయానికి పునాది మీ విశ్వాసం ఎంత పటిష్టమైనదై ఉండిందో? మీరు సక్రమం అని భావించి అవలంబించిన దృక్పథం ప్రకారం చిత్తశుద్ధితో ఆచరణాత్మక కృషి ఎంతవరకు చేశారు. ఆ విషయంలో మీరు ఎంతవరకు మీ హక్కును నెరవేర్చారు అన్నదే ప్రశ్న. ఈ విషయంలో మొదటి అవసరం మనం అందర్నీ సత్యంపై ఉన్నవారుగా భావించాలి. చిన్న చిన్న భేదాలను ధర్మాధర్మాల తేడాగా భావించ కూడదు. చిత్తశుద్ధితో పనిచేస్తున్న వారందరూ, ధార్మిక జమాఅత్‌ల వారూ, సత్యంపై ఉన్నవారి దృక్పథానికి ప్రపంచంలోని ఎవరో ఒక విద్వాంసుని సమర్థన గలవారు అందరూ మనసోదరులే.

రెండో ముఖ్యవిషయం, మనం వారితో సంభాషణ, వాదోపవాదాలు వారిపై విమర్శ. మన దృక్పథాన్ని వివరించడంలో సమతూలనం పాటించాలి. ఇందుకోసం అన్నింటికన్నా సులభసూత్రం దైవ ప్రవక్త (స) పవిత్ర హదీసు "నీవు నీకోసం ఇష్టపడిన దానినే నీ సోదరునికోసం ఇష్టపడు." కాబట్టి మీరు మీ నాయకుల (వారు మనకూ గౌరవనీయులే) పట్ల కూడా అమర్యాద పూర్వకంగా వ్యవహరించడాన్ని పాల్పడకండి. మనం మన విషయంలో వ్యక్తిగత తప్పిదాలనూ, సామూహిక తప్పిదాలలోనూ విచక్షణ చూపినట్లే, వారి విషయంలోనూ మీరు కొందరు వ్యక్తుల తప్పిదాలను పూర్తి జమాఅత్ పై రుద్దటానికి ప్రయత్నించకండి. ఎగతాళి, సైగలు, అయోగ్యమయిన వాక్యాలు, అసభ్య పదజాలం మొదలగునవి

మనం మన సామూహిక వాతావరణంలో యిష్టపడని విధంగానే వారి విషయంలోనూ అయిష్టకరంగా భావించాలి. ఇక విమర్శించేటప్పుడు సమతూలనం, మధ్యేమార్గం అవలంబించాలి. తప్పు అనేది ఏ స్థాయిలో ఉంటే అదే స్థాయిలో వివరించాలి. అతిశయోక్తి విడనాడాలి. రాజకీయపార్టీల లాగా ఆవగింజంత దాన్ని పర్వతం అంత చెయ్య ప్రయత్నించకండి. అంతేగాక విమర్శిస్తూ మనం మన నిస్సహాయతల్ని సమస్యలు, అడ్డంకులు, ఉపాయశాలితత్వం మొదలగువాటిని మన దృష్టిలో పెటుకున్నట్లే వారి విషయంలోనూ చేయండి. ఏదయిన ఆచరణ లేదా దృక్పథాన్ని విమర్శించేముందు ఈ దృక్పథం ఎందుకు ఎటువంటి పరిస్థితుల్లో అవలంబించబడిందో, దీనికి అనుకూలంగా వారి వద్ద ఎటువంటి ఋజువులు ఉన్నాయో తెలుసుకునే ప్రయత్నం చెయ్యండి. తీసుకోబడిన ఒక చర్యను విమర్శించేముందు అది ఏ పరిస్థితులలో ఎటువంటి నిస్సహాయ స్థితులలో తీసుకోబడిన చర్యో అర్థం చేసుకోండి.

ఇంకా ఖుర్‌ఆన్ ఆదేశాల ప్రకారం దుశ్శంకలకు దూరంగా ఉండండి. అతిగా అనుమానించడం మానుకోండి. కొన్ని అనుమానాలు పాపాలు అవుతాయి. మంచి అనుమానం కలిగి ఉండండి. వీలయినంత మంచి అనుమానం కలిగి ఉండండి. వాస్తవమేమిటో ఆరాతీయకుండా విషయమేమిటో వ్యాపింపజేయకండి. దాన్ని విశ్వసించకండి. ఇస్లాం వ్యభిచారానికి వంద కొరడా దెబ్బలు శిక్షగా విధిస్తే, సరయిన ఆధారం సాక్ష్యం లేకుండా నిందారోపణ చేసినందుకు ఎనభైకొరడా దెబ్బలు శిక్ష విధించింది. అంటే ఒక నేరం ఘోరమైన నేరం అయినప్పుడు ఎవరిపై నైనా సాక్ష్యాధారాలు లేకుండా నిందారోపణ చేయడమూ ఘోరమైన నేరమే. ఈ వాస్తవం మన దృష్టిలో ఉండాలి. ఈ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజలతో మీ సంబంధం, ప్రేమ సోదరభావంతో కూడిన సంబంధం కావాలి. భేదాభిప్రాయంతో కూడిన సంభాషణ కూడా ఆరోగ్యవంతమయిన వాతావరణంలో జరగాలి. ఎటువంటి వాతావరణంలో మనం సలహామండలి సమావేశాలు జరుపుతామో సరిగ్గా అటువంటి వాతావరణంలోనే విభేదాలకు సంబంధించి చర్చించాలి.

మరి మనం జమాఅత్‌లనూ "సంస్థల్ని పేరు ప్రకటిస్తూ విమర్శించడాన్ని మానుకోవాలి. మనం తప్పుడు ఆచరణను, తప్పుడు సిద్ధాంతాన్ని విమర్శించాలి. (అందులోనూ గేళిచేసే, పరిహసించే ధోరణి మానుకోవాలి." (సామనస్యధోరణి ఉపయోగించాలి) ఈ విషయంలో మనసుల్ని మరల్చాలి తప్ప, వారి సంస్థల్ని

నేరుగా విమర్శకు గురిచేయకూడదు. ఇంకా విభేదం ఉన్న మాటలకు విమర్శతో పాటు మనం (వారి) సేవల్ని కూడా గౌరవించాలి. వాటికి విలువ ఇవ్వాలి. వాటి విలువలను గుర్తించే స్వభావాన్ని మనలో రగుల్కొల్పాలి.

ఖుర్ఆన్ ఆదేశం ప్రకారం "పుణ్యం, సత్కార్యాల విషయాలలో పరస్పరం సహకరించుకోండి, పాపకార్యాలలో సహకరించుకోకండి" పుణ్యం సత్కార్యాల విషయాలలో మనం ఇతరులకు సహకరించాలి. దానితో పాటు మనం పరస్పరం ఏకీభవించే విషయంలో కూడా సహకారం అందించుకోవాలి. మన దుర్వ్యవహారణకు ఇతరుల అజ్ఞానం ధర్మబద్ధతగల కారణం కాజాలదు. ఇక ఇతరులు మీపై తప్పుడు నిందారోపణచేస్తే, మీ పనులలో అవరోధాలు ఏర్పరిస్తే, మిమ్మల్ని వేధిస్తే, మీకు పాజిటివ్ విధానంలో రక్షణ పొందే హక్కు తప్పకుండా ఉంటుంది. కాని మీరు జవాబుగా వారితోనూ అదే వైఖరి అవలంబించే హక్కును ఇస్లాం కనీసంగా నయినా ప్రసాదించదు. మరి మీరయితే సంస్కరణ కోసం ఉనికిలోకి వచ్చారు. కదా! వ్యతిరేక భావనకు చికిత్స వ్యతిరేకభావనతో ఎంత మాత్రం జరగదు కదా!

సంక్షిప్తంగా చెప్పాలంటే మన ఉద్యమవాతావరణం సమభావన, ఆధునిక ఆలోచనలతో నిండి ఉండాలి. అభిప్రాయాలూ, మనస్తత్వాల విభేదానికి పూర్తి అవకాశం మినహాయింపులు ఉండాలి. మన సంబంధ బాంధవ్యాలు ఇస్లామీ సమభావనకు ప్రత్యక్షరూపాలుగా ఉండాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో సౌమనస్య, నిర్ణీత విభేదం ఉండవచ్చు. కాని భేదాభిప్రాయం అల్లకల్లోలానికి, విభేదాలకు ఎట్టి పరిస్థితులలోనూ కారణం కాకూడుదు.

3

సాధారణ విద్యార్థులతో సంబంధాలు

గత అధ్యాయంలో విశాలదృష్టి సమభావన అన్న అంశంపై చర్చ జరిగింది. సమభావన గురించి చర్చ జరిగినప్పుడు సాధారణ విద్యార్థులను (అంటే ముస్లిమేతర విద్యార్థులను) విస్మరించలేము. ఈ క్రింది భాగంలో సాధారణ విద్యార్థులతో మన సంబంధాలు ఎలా ఉండాలి? వారిపట్ల మన ధోరణి ఎలా ఉండాలి? వారి పట్ల సమభావన ఏ స్వరూపం అవలంబించాలి? అనే విషయం చర్చించబడుతుంది. భారతదేశంలో ధర్మసంస్థాపనకోసం వైయక్తిక ఆచరణలో భాగంగా, ఇందులో అన్నింటికీ మించి సందేశ కార్యక్రమం ప్రముఖపాత్ర వహించవలసి ఉంటుదన్న విషయంలో దాదాపు ఏకాభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. ఈ కారణం చేతనే ఇస్లామీయ ఉద్యమం సందేశ ప్రచార రంగాన్ని తన వివరణల కోసం అతిముఖ్య కేంద్రంగా పేర్కొంది. ఏస్.ఐ.ఓ కూడా ఇటువంటి వైయుక్తితో ఏకీభవించాలి. ఎస్.ఐ.ఓ. కూడా ఈ ముఖ్య కార్యక్రమంలో తన వంతు పాత్ర నిర్వహించాలి. కనుక మేము కూడా ఈ పనిని మన పాలసీ మరియు ప్రోగ్రాంలో తగిన ప్రాముఖ్యతతో పాటు చేర్చాము. సందేశకార్య సాఫల్యానికి అనేక రంగాలలో విస్తృతమయిన కార్యాచరణ చాలా అవసరం. ఇందులో ఒక ముఖ్య రంగం స్వయంగా ముస్లింల స్వభావం, వారి మనస్తత్వం. ముస్లింలు ఏళ్ళ తరబడి ఈ దేశాన్ని పాలించారు. పరిపాలన అంతరించిన తరువాత సుధీర్ఘకాలం వరకూ వివిధ కారణాల వల్ల ఇక్కడి మెజారిటీ జనాభాలోని ఒక భాగంతో వారికి జగడం వుండింది. వారి మనస్సూ, ఆలోచనలపై ప్రభావం వేసే విజ్ఞానం, సిద్ధాంతాలు (ప్రత్యేకించి ఇస్లామీ ఫిఖ) కేవలం ముస్లిం సమాజాలలో రూపు దిద్దుకున్నాయి. తరువాత ఆధునిక యుగంలో జాతీయవాద సిద్ధాంతాలు, వాటి ప్రాతిపదికన రూపొందించబడిన ద్వేషం, వైశమ్యాలకూ వారు గురయ్యారు. దానికి ప్రభావితులూ

అయ్యారు. అన్యాయాలూ, తొలగించబడటాల చరిత్ర కూడా వారితో సంబంధం ఏర్పరచుకుంది. అందుకు ప్రతీకారభావన కూడా వారిలో చోటు చేసుకుని ఉంది. ఈ పరిస్థితులన్నీ భారతీయముస్లింలపై వేసిన ప్రభావం ఫలితంగా ఎన్నో నకారాత్మక ప్రత్యేకతలు కూడా వారిలో పొడసూపాయి. ఈ ప్రత్యేకతల ఫలితంగా ముస్లింల గుర్తింపు సందేశ ప్రదాతల, మానవతా శ్రేయోభిలాషుల వర్గమని కాక, ఈ దేశంలోని మెజారిటీ వర్గాలలో ఒకటిగా తన ప్రయోజనాలకోసం కార్యరంగంలో ఉన్న వర్గంగా గుర్తించబడింది. ఇంకా తన చుట్టూ గిరి గీసుకుని, సమాజ స్రవంతి నుండి వేరయి వున్నదిగా గుర్తింపు పొందింది. ఈ తప్పుడు గుర్తింపుకు ఇస్లాం వ్యతిరేకశక్తులు తమ అపార ప్రచార సాధనాలతో చేసిన దుష్ప్రచారమే కారణం. అయితే మొత్తం మీద మన వైఖరిలోని బలహీనతలు కూడా ఇందుకోసం ఏదో ఒక స్థాయిలో కారణం అన్న విషయాన్ని త్రోసిపుచ్చలేం. మరి, ఇటువంటి గుర్తింపుతో సందేశ ప్రచారకార్యం చేయడం కష్టతరమే. కాబట్టి సందేశ ప్రచార కార్యక్రమ విజయానికి ఇటువంటి గుర్తింపు కారణం అయిన ఆ నకారాత్మక (నెగెటివ్) ప్రత్యేకతల్ని కూడా దూరం చేయాల్సి ఉంటుంది. మనం (అంటే ఎస్.ఐ.ఓ. వాళ్ళం) కూడా ఈ సమాజం నుండే వచ్చాం. ఈ సమాజంలో కనబడుతున్న మంచీ, చెడులన్నింటినీ మన వెంట తెచ్చుకున్నాం. ఇస్లామీయ ఉద్యమం యొక్క విలక్షణమయిన ఆలోచన ఇంకా దాని శిక్షణ కొనసాగుతున్నప్పటికీ వీటిలోని కొన్ని బలహీనతలు వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ మనలో కనబడుతున్నాయి. సందేశ ప్రచారకార్యం విజయవంతం కావడానికి తొలిమెట్టు, మనలోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా తన యొక్క మరియు సామూహికంగా మనమందరం కూడా ఉద్యమ సంస్కృతిని పరిశీలించాలి. ఒకవేళ ఇటువంటి బలహీనతలు ఎక్కడయినా దృష్టికి వస్తే వాటి సంస్కరణ పట్ల శ్రద్ధవహించాలి. మన గుర్తింపు కేవలం ముస్లిం విద్యార్థి సంఘంగా ఎంత మాత్రం ఉండరాదు. ఇటువంటి సంస్థకూ కేవలం ముస్లింల వ్యవహారాలతో సంబందం, ఆసక్తి, కనబరచే సంస్థగానూ కనిపించకూడదు. ఇస్లాంను ఒక ఆలోచనా విధానంగా, ఇస్లాం సిద్ధాంతాలపై నమ్మకంగల సంస్థగా, దాని వైపు ఆహ్వానించే సంస్థగా, క్రియాత్మకంగా సర్వమానవుల శ్రేయోభిలాషిగల సంస్థగా గుర్తింపు పొందాలి. వర్ణ, వంశ, జాతి, వర్గ, భాషా, ప్రాంతీయ విచక్షణ పాటించక అందరూ విద్యార్థుల యువకుల కోసం ఆలోచిస్తుంది, కృషి చేస్తుంది, అన్న పేరు పొందాలి. ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమయిన విషయాలు క్రింద పేర్కొనబడుతున్నాయి.

1. ఇందుకోసం సంబంధబాంధవ్యాలు ప్రప్రథమంగా అవసరం. మన నిరాహమాటంతో కూడిన సంబంధాలు కేవలం ముస్లిం విద్యార్థులతోనే ఉంటే మన చుట్టూ ఉండేవారిలో నూరుశాతం ముస్లింలే ఉంటే ఈ పరిస్థితి దానికదే మనరూపాన్ని ఏర్పరుస్తుంది. ఈ రూపంలో మనం సందేశ ప్రచార కార్యం చేపట్టడం ఆచరణాత్మకంగా అసాధ్యం కాకపోయినా అత్యంత క్లిష్టతరమైనదే. వివిధ చారిత్రక కారణాల వల్ల నేటికీ ముస్లిం, ముస్లిమేతర విద్యార్థులలో చాలా చోట్ల దగ్గరిసంబంధాలు కొరవడ్డాయి. ఒకవేళ సంబంధాలు ఉన్నా అవి ధార్మిక స్పృహలేని ముస్లిం విద్యార్థులతోనే. ధార్మికమయిన విద్యార్థులు, ధార్మికత వైపు మొగ్గు చూపేవారు ధార్మికులయిన కుటుంబాల నుండి వచ్చినవారే. వీరు నేటికీ ముస్లిం విద్యార్థులతోనే స్నేహాన్ని అభిలషిస్తారు. సందేశ ప్రచార కార్యానికి ఈ పరిస్థితిని మార్చడం అవసరం. సంబంధబాంధవ్యాలు అంటే కేవలం హలో అంటే హలో కాదు. సామూహిక సంబంధాలు అంటే సత్యసంబంధాలు. అంటే స్నేహం, ఆత్మీయతలు నిర్మొహమాటంతో కూడినవయి ఉండాలి. దీనిని మనం మన పాలసీలో భాగంగా చేశాము. ఈ దిశగా మన వాళ్ళందరి శ్రద్ధనూ మరల్చాం. ఈ దిశగా మరింత వేగంతో పురోగమించాల్సిన అవసరం ఉంది.

మనతో సంబంధం ఏర్పడిన వారిలో, మనలో నిర్మొహమాటంగా మెలిగే వారి మిత్రులలో పెద్ద సంఖ్య ముస్లిమేతర విద్యార్థులదే కావాలి. వారి సహచర్యంతో, వారి టైమింగ్స్‌లో తగినంత కాలం గడపాలి. నిర్మొహమాటంగల మిత్రులయిన కారణంగా మన ఆసక్తులు, కార్యకలాపాల విషయంలో ఏదో ఒక స్థాయిలో ఏదో ఒక దశలో సంబంధం వారికీ ఉండాలి. కనుక వారు కూడా అప్పుడప్పుడు మన సంస్థ కార్యక్రమాలకూ హాజరవ్వాలి. మన ద్వారా సంస్థలోని ఇతరులకూ వారు పరిచయం కావాలి. మన వెంట వారు ఆఫీసుకు రావాలి. ఈ విధంగా మన ఆఫీసుకీ, మన ప్రోగ్రాంలకు వచ్చేవారిలో వారిదీ పెద్దసంఖ్య కావాలి. వారు (లిటరేచర్) ఏమీ చదివి ఉండకపోయినా, వారు మన విశ్వాసాలు, మన సంస్కృతీ విలువలు, మన నైతిక సిద్ధాంతాలు తెలుసుకోగలిగి నంతగా వాటి ప్రభావాన్ని స్వీకరించినంత దగ్గరవ్వాలి.

2. మన వ్యక్తిగత, సామూహిక కార్యకలాపాల ద్వారా మనం కేవలం ముస్లింల ప్రయోజనాల ధ్వజవాహకులం అన్న అభిప్రాయాన్ని వారిలో కలిగించరాదు. ఈ దేశంలో దురదృష్టవశాత్తు కొన్ని పరిస్థితులు నిస్సహాయతల్ని సృష్టించిన కారణంగా తరచూ ముస్లింల ఉద్యమాలు, ముస్లింల సమస్యల పరిష్కారం దిశగా

వుండిపోయాయి. దేశంలో సాధారణ నిర్మాణ, అభివృద్ధిలో వ్యక్తిగత స్థాయిలో అసాధారణపాత్ర నిర్వహించనప్పటికీ సామూహిక స్థాయిలో ముస్లింలు ఈ పాత్రలో మెప్పించ లేకపోయారు. ఈ పరిస్థితివల్ల ఏర్పడిన నష్టాలను కూడా మనం పరిష్కరించుకోవలసి ఉంది. మనం గనక ముస్లింల వ్యవహారాలలో అసాధారణ రీతిలో స్పందిస్తూ, (ముస్లిమేతర) సామాన్య విద్యార్థుల వ్యవహారాలలో స్తబ్దత వహించినట్లయితే మనం ముస్లింల ప్రయోజనాలకు మాత్రమే ధ్వజవాహకులమన్న అభిప్రాయం ఏర్పడటం సహజమే. మనం ముస్లింలపై జరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అయితే ఎంతో గట్టిగా నినదిస్తాం. కాని దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలను పట్టించుకోము. విద్యావ్యాప్తి విషయాలలో (ముస్లింల తరఫునుండి) మనకు కలత కలుగుతుంది. కాని సాధారణ విద్యార్థులకు నష్టంకలిగించే విద్యావిధానాల విషయంలో ఎటువంటి ఆసక్తి కనబరచకపోవడం, మన పత్రికా ప్రకటనల్లో అధికభాగం ముస్లింల అంశాలు చోటుచేసుకోవడం, మన వ్యక్తిగత మరియు సాంప్రదాయేతర చర్చల్లో సాధారణంగా ఈ దేశ ముస్లింలు లేక ప్రపంచ ముస్లింలకు సంబంధించిన అంశాలే చోటుచేసుకోవడం. సాధారణంగా దేశం మొత్తానికి సంబంధించిన విషయాలకు మన ఎజెండాలో ఎటువంటి చోటూ లేకపోవడం.... మొదలగునవి. ఈ రూపాలన్నీ పై చెప్పిన అభిప్రాయాలనే కలిగిస్తాయి. ఇస్లాం మనకు సర్వమానవులనూ ప్రేమించే బోధన చేస్తుంది. అన్ని రకాల దౌర్జన్యం, అన్యాయం (అది ఎవరికి వ్యతిరేకంగా అయినా) పట్ల ద్వేషం వహిస్తుంది. మనం కారుణ్యామూర్తి ముహమ్మద్ (స) ఉమ్మత్‌కు చెందిన వారం. కనుక మనం ప్రపంచమంతటికీ కారుణ్య ప్రదాతలము కావాలి.

ఇస్లామియ చరిత్ర ఇటువంటి వేలాది సంఘటనలతో నిండి ఉంది. ముస్లింలు కేవలం ముస్లిమేతరులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం తమ ప్రాణాలనే అర్పించిన సందర్భాలూ ఎన్నో ఉన్నాయి. స్పెయిన్ తీరంలో తమ పడవల్ని సైతం తగులబెట్టి తారిక్ బిన్ జియాద్ (రహ్మలై) చేసిన సైనికదాడి కేవలం ఒక క్రైస్తవ బాలిక పిలుపు మేరకే జరిగింది. ఎందుకంటే ఫ్లోరిడా అనే ఆ క్రైస్తవ అమ్మాయిని క్రైస్తవ చక్రవర్తి మానభంగం చేశాడు కాబట్టి.

కనుక మనం పత్రికా ప్రకటన చేయగోరినపుడు ముస్లింలతో సహా దేశం మొత్తానికి ప్రాముఖ్యత గల సమస్యల విషయంలో స్టేట్‌మెంట్ ఇవ్వాలి. మనం నినదించాలను కున్నప్పుడు దేశంలోని అన్ని ముఖ్య సమస్యల విషయంలో నినదించాలి. దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిరసన ప్రకటించవలసి వస్తే, అన్ని రకాల

దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పిలుపునివ్వాలి. మనం సామూహికంగా కేవలం ముస్లిం సంస్థలతోనే సంబంధాలు పెట్టకూడదు. కేవలం ముస్లింలతో సంబంధంకల ఫోరమ్స్‌లోనే మనం ప్రాతినిధ్యం కలిగి ఉండక అన్ని రకాల ఫోరమ్స్‌తో ఉండాలి. మనం ముస్లింలతో సంబంధం ఉన్న సభలూ, సమావేశాలలో మాత్రమే పాల్గొనకుండా అన్ని రకాల ప్రయోజనకరమయిన ప్రోగ్రాంలలో పాల్గొనాలి. ఇందుకోసం మనం చురుకయిన పాత్ర వహించేందుకు ముందుకు రావాలి. తడబాట్లు, సిగ్గరితనం, దూరం చేసుకోవాలి. మనం మన స్వభావాన్ని అన్ని రకాల సంఘటనలను అవగాహన చేసుకునేలా తీర్చిదిద్దుకోవాలి. దీనికి భిన్నంగా మనం దేశ నిర్మాణాత్మక అభివృద్ధి వ్యవహారాల పట్ల ఏమరపాటు వహిస్తే, ఇటు ఉమ్మత్ స్వభావమూ మారదు. అటు మనం మన సందేశ ప్రచార స్థాయినీ ఒప్పించలేము.

3. ఈ సందర్భంగా మూడవ మాట, మనం అన్ని రకాల వైషమ్యాలూ, ద్వేషాలూ, దురభిమానాలకు దూరంగా ఉండాలి. మన మాటల్లో మన వ్యవహారణలో ఇటువంటి అభిప్రాయాన్ని కలిగించే ఎటువంటి జాడ కించిత్తయినా ఉండరాదు. కారుణ్యమూర్తి మహాప్రవక్త (స) తెచ్చిన ధర్మం విద్వేషాన్ని ఎంతమాత్రం సహించదు. ఈ ధర్మానికి ధ్వజవాహకులయిన వారి స్వభావాల్లో విద్వేషం అనేది అసలే ఉండకూడదు. మనవాళ్ళు మరియు పరాయి వాళ్ళు అనే పారిభాషాపదం, పరాయివాళ్ళు హక్కుదారులయినప్పటికీ అందుకు వ్యతిరేకంగా మనవాళ్ళకు ప్రాధాన్యం ఇవ్వడం, ఇవ్వడానికి ప్రోత్సహించడం, మనవాళ్ళ తప్పుడు ధోరణి, తప్పుడు పోకడలను కూడా కేవలం ఆవేశం ప్రాతిపదికగా కొమ్ము కాయడం, దాన్ని తమ అహానికి సంబంధించిన సమస్యగా చేసుకోవడం, ప్రతి విషయంలోనూ సిద్ధాంతాల ప్రాతిపదికన ఆలోచించేబదులు ఈ వ్యవహారం మనవాళ్ళదా, పరాయి వాళ్ళదా అన్న ప్రాతిపదికపై ఆలోచించే స్వభావం ఇటువంటి దృశ్యాలన్నీ నిత్యజీవితంలో మనం మన సమాజంలో చూస్తూ ఉంటాం.

విద్వేషం లేకపోవడం అంటే మనం అందరితోనూ సత్సంబంధాలు ఏర్పరచుకోవాలి. మనలోని సేవాభావం అందరి కోసమూ ఉండాలి. మన ఆప్యాయతలు సర్వసామాన్యం కావాలి. మనం గనక ఒకరికి ప్రయోజనం కలిగించే స్థాయిలో ఉంటే తొలుత హక్కుదారులకు ప్రయోజనం కలిగించాలి. మనం మన సమాజ అభివృద్ధి, శ్రేయస్సు కోసం కృషి చేయాలి. అయితే అవి ఇతరుల ధర్మబద్ధమయిన హక్కులకు వెలగట్టడం ఎంతమాత్రం కాకూడదు. ఈ జాగ్రత్తను దృష్టిలో తప్పక పెట్టుకోవాలి. "ఒక జాతిపై వైరం న్యాయాన్నుండి మరల్చేటంతగా

మిమ్మల్ని రెచ్చగొట్టకూడదు. న్యాయం చెయ్యండి. అది తఖ్వాకు అత్యంత చేరువయినది" ఇది దివ్యఖుర్‌ఆన్ యొక్క విస్పష్ట సూత్రం. ఈ సూత్రాన్ని అడుగడుగునా సమర్థించకుండా మనం ముస్లిమేతరుల నిజమయిన శ్రేయోభిలాషులమని, మన సందేశం దానికోసం మన ఆహ్వానం కేవలం వారికోసమే అని మన చిత్తశుద్ధి వారి విజయానికి తీవ్ర ఆకాంక్ష యొక్క ఫలితమే, అన్న భావన వారిలో కల్పించలేం.

4. మరొక అవసరం కూడా ఉంది. మనం ప్రతి విషయంలోనూ అనవసరంగా ముస్లింలను తప్పుడు విధంగా సమర్థించకూడదు. మనం వారిని పిలవవలసింది ముస్లింల వైపు కాదు, ఇస్లాం వైపు పిలవాలి. వారిని ముస్లింలు వ్యతిరేకతకు పాల్పడ్డ సూత్రాలవైపుకూ ఆహ్వానించాలి. ఆ సూత్రాల సత్యతపై మీరు మీ సంభోధితుల్ని, వాటిపై మీరు రాజీపడటానికి స్థిరపడకపోయినప్పుడే పిలవాలి. ముస్లింల విజయం కన్నా మీకు ఇస్లామీ సూత్రాల విజయం ప్రియతమం కావాలి. ఒప్పందానికి కట్టుబడటం ఇస్లామీ సూత్రం. మీరు ఒకవైపు ఆ సూత్రాన్ని వివరించి, మరోవైపు ఆ సూత్రానికి వ్యతిరేకంగా ఉన్న ఎటువంటి వైఖరినయినా తప్పుగా భావించాలి. తప్పని ప్రకటించాలి. కనుక ఒప్పందాన్ని ఒక ముస్లిం వ్యతిరేకించినా అందుకు మీ వైఖరి అతన్ని రక్షించడం కాక, తీవ్ర విమర్శ, అభిశంసింపదగినదిగా ఉండాలి. ఇస్లాం స్త్రీలకు ఎన్నో హక్కులను ప్రసాదించింది. మీరు గనక పాశ్చాత్య సమాజ పోకడల్ని తీవ్రంగా విమర్శిస్తే ఇస్లామీ సిద్ధాంతాల వాస్తవికతను, ధర్మబద్ధతను స్పష్టం చేయాలి. కాని ఇదే ఇస్లామీ సిద్ధాంతాలను మీ సమాజం బహిరంగంగా జవదాటుతుంటే మీరు మౌనంగా నిష్క్రియాపూర్వంగా వ్యవహరించినా లేక దానిని వ్యతిరేకించక పోయినా, మీరు చూపే గట్టి ఆధారాలను కేవలం మీ సమాజ రక్షణ కోసం నోటి దురుసుతనంగా భావించబడుతోంది. మీ చిత్తశుద్ధి అనుమానాస్పదం కావడాన్ని మీరు గమనిస్తూ ఉంటారు. మీరు ఒకవైపు పాశ్చాత్యుల వల్ల స్త్రీ లింగ వివక్షకు, ఆమెను వివస్త్రంగా చేసే పరిస్థితిని కూడా విమర్శించి , ముస్లింల తరపున స్త్రీకి ఆర్థికహక్కులు ఇవ్వకపోవడాన్ని, ఆమెను విద్యకు దూరం చేయడం వంటి వైఖరులను బహిరంగంగా తప్పు పట్టాలి. గుండాయిజం, అక్రమ ప్రయోజనం, అమాయకపౌరులకు నష్టం కలిగించే ప్రయత్నం, ఎన్నికలలో అక్రమాలు...ఇంకా ఇటువంటి ఇతర వికృత చేష్టలు ఎవరివల్ల జరిగినా దాన్ని మనం బహిరంగంగా విమర్శించాలి మరీ. ఇదే విధంగా ముస్లిమేతర వ్యక్తులు, ముస్లిం వ్యక్తులు, ఇంకా ముస్లిమేతర సమాజం మరియు ముస్లిం

సమాజంల మధ్య జగడం వేగినప్పుడు తప్పుచేస్తే వారిని నిలదీయాలి. వారి దుర్వ్యవహరణను బహిరంగంగా అభిశంసించాలి. ఈ విషయంలో ఏ విధంగానూ పక్షపాతం, ద్వేషంతో వ్యవహరించకూడదు. ఈ విషయం మన గౌరవాన్ని మంటగలపడమేగాక మనం ధ్వజవాహకత్వం వహిస్తున్న సిద్ధాంతాన్ని సంశయాత్మకం చేసివేస్తుంది.

ఇస్లాం మనకు బోధించే న్యాయం, ధర్మాత ధోరణి బహుక్లిష్టతరమైనది. ఇంకా భారతదేశంలోని ప్రస్తుత పరిస్థితుల్లో అడుగడుగునా మత సంఘర్షణలు, మతద్వేష వాతావరణం ఉంది. ప్రజల మధ్య చిచ్చురేపే, వారిని రెచ్చగొట్టే ప్రయత్నాలు నిరంతరం జరుగుతూ ఉంటాయి. ఈ ధోరణి మరింత సహించరానిదై ఉంటుంది. మనిషికి తన తప్పు ఒప్పుకోవడం ఎంత కష్టమో, అంతకన్నా కష్టం మనం ముస్లిం సమాజ సామూహిక పోకడల తప్పును ఒప్పుకోవడం, ఇందుకోసం మన ఉద్రేకాలపై అసాధారణ అదుపు (కంట్రోల్) అవసరం. ఏదిఏమయినా ఇది ఇస్లాం హితోపదేశం. ఇంకా ఈ దేశంలో ధర్మసంస్థాపనాలక్ష్యాలలోని ఒక ముఖ్య అవసరం. కనుక ఈ వైఖరి మనకు ఐచ్ఛికం (Optional) కాదు తప్పనిసరి (Compulsory) అయిన వైఖరి.

5. మరో విషయం ముస్లిమేతరులతో సంబంధాలు, వారితో సంభాషణలు, చర్చల విషయంలో మనం ఇస్లాం యొక్క సైద్ధాంతిక సందేశానికీ, ముస్లింల స్థానిక సంస్కృతి, వారి అలవాట్లను వేరుచేయాలి. ఇస్లాం సంస్కృతీ రూపకల్పనకు, పురోభివృద్ధికీ సైద్ధాంతిక మార్గదర్శకత్వం చేసింది. అందుకోసం విశాలతరమయిన ప్రాతిపదికలను అందజేసింది. కాని ఈ సైద్ధాంతిక మార్గదర్శకత్వం విశాలతల ప్రాతిపదికల పరిధిలోని, ద్వితీయ స్థాయి విషయాలలో వివిధ ప్రత్యామ్నాయ పోకడలలో ఏదో ఒక పోడకను అవలంబించే స్వేచ్ఛను తన అనుయాయులకు ఇచ్చింది ఇస్లాం. కనుక ముస్లింల ప్రత్యేక అలవాట్లెన్నో కేవలం ముబాహ్ (శాస్త్రీయ) స్థాయికి చెందినవై ఉన్నాయి. మనమూ వాటిని అవలంబించవచ్చు. అంతేగాని మనం ఇతరుల్ని అనవసరంగా ఆ అలవాట్ల వైపు ఆహ్వానించడం, దాని సమర్థనలో మన శక్తియుక్తుల్ని వినియోగించవలసిన అవసరం లేదు. ఒకసారి ప్రయాణ సందర్భంగా నేను ఒక ముస్లిం, ముస్లిమేతరుని సంభాషణ విన్నాను. ప్రతిరోజు స్నానం చేయాలని ముస్లిమేతరుడు వివరించగోరుతున్నాడు. ముస్లింలు రోజూ స్నానం చెయ్యరు. ఈ ధోరణి సరయినది కాదు. వాస్తవానికి ఈ విషయం ముస్లింలందరి విషయంలో నిజం కాకపోయినా, ఏదో ఒక ప్రాంతపు ముస్లింలో

ఈ అలవాటు ఉండవచ్చు. కనీసం ఇస్లాంకు ఈ అలవాటుతో ఎలాంటి సంబంధం లేదు. కాని ఒక ముస్లిం మహానుభావుడు ఈ అలవాటును సమర్ధించడం చూసి దిగ్భ్రమ చెందాను. ఇందుకు అతడు ఆధారాలు కూడా పేర్కొంటున్నాడు. పైగా ఇదేదో ధర్మాధర్మాల విచక్షణ అయినట్లు, ఇంకా సరయిన మాటల్లో చెప్పాలంటే, అతడు దీన్ని ధర్మరక్షణ, అధర్మ ఖండన సమస్యగా పరిగణిస్తూ వాదిస్తున్నాడు. దుస్తుల సమస్య, (ముబాహ్ విషయాల పరిధిలో) తినే-త్రాగే వివిధ అలవాట్ల సమస్య, జీవన విధానం, భాషా సమస్య ఇంకా ఎన్నెన్నో ఇటువంటి సమస్యలలో మన వైఖరి మనకు నచ్చిన ప్రత్యామ్నాయాలను అవలంబించే, ఇతర ప్రత్నామ్నాయాలను గౌరవించే విధంగా ఉండాలి. ఈ అంశాన్ని వాదోపవాదాల అంశంగా గాని, సామూహిక ఉధ్యమాల అంశంగా గాని చేసుకోరాదు. ప్రతి చిన్న విషయానికీ వాదులాట, ఇతరుల వైఖరులను విమర్శించటం వ్యతిరేకుల్లో పంతం మంకుపట్టు జనింపజేస్తాయి. వేర్పాటుభావాన్ని పుట్టిస్తాయి. మామూలు విషయంలో ప్రాకులాట, అందుకు సమర్ధించడం ఫలితంగా మన అసలు విలక్షణత, మన అసలు సైద్ధాంతికస్థాయిలు మాయమయిపోతాయి. కనుక మన ఆధారాల జోరు, మన వ్యక్తిగత సామూహిక ఉద్యమాలు, మన సంభాషణలు, చర్చలు ఇస్లామీ సిద్ధాంతాలకోసం జరగాలి. అణచివేసే ప్రయత్నం, విమర్శలలో జోరు, ఇస్లాం నిషేధించిన, చేయకూడదన్న పనుల విషయంలో జరగాలి. ముబాహ్ (సముచిత) మరియు ధార్మిక అంశాల పరిధిలో వివిధ ఆచరణలు జరుగుతూ ఉంటే అన్ని రూపాలనూ ఒకే విధంగా గౌరవించాలి.

సందేశ కార్యక్రమానికి పక్షపాత రహితమైన వాస్తవాలపై శ్రద్ధ తీసుకోబడే వాతావరణం మనకు కావాలి. ప్రజాస్వామ్య వాతావరణంలో సహృద్భావ సంభాషణ, చర్చలు జరగాలి. సామనస్యంగా అసూయ, ఈర్ష్యలేకుండా సత్యతవైపు శ్రద్ధ వహించాలి. వాస్తవాలను అంగీకరించడంలో మత సంఘర్షణ, సమాజాల మధ్య సంఘర్షణ, అసూయాద్వేషాలు అవరోధం కాకూడదు. మన సైద్ధాంతిక సందేశానికి మతం రంగు పూయకూడదు. దానికి అపార్ధమూ కల్పించకూడదు. మన గుర్తింపు కేవలం జాతి, వర్గ లేక సాంస్కృతిక పరంగా కాక సూత్రబద్ధమయిన, సైద్ధాంతికమయినదై ఉండాలి. ఇటువంటి వాతావరణం సృష్టించడం కోసం మనం ఎంతో ఓర్పుతో పనిచేయాల్సి ఉంటుంది. మన అలవాట్లు, వైఖరులను ఎన్నింటినో మార్చుకోవలసి ఉంటుంది.

4

స్థిరనైజం - నియమబద్ధత

కొన్ని యూనిట్ల విషయంలో అక్కడి యాక్టివిటీస్‌లలో సుస్థిరత (Stability) లేదన్న సమస్య తరుచూ ఎదురవుతూ ఉంటుంది. ఒక్కోసారి కార్యకలాపాల్లో పొంగు వచ్చేస్తుంది. పని బాగా జరుగుతుంది. రాత్రింబవళ్ళూ, పగలూ సాయంత్రం కృషి జరుగుతుంది. ఈ నూనుగుమీసాల కుర్రాళ్ళు త్వరలోనే ఏదో పెద్ద మార్పును తీసుకురాబోతున్నారన్న భావన కలుగుతుంది. తిరిగి అదే విధంగా ఒక్కోసారిగా వ్యవహారం చల్లబడిపోతుంది. కార్యకలాపాలు మందగించిపోతూ ఘనీభవన స్థితికి చేరుకుంటాయి. జనం తన ఇల్లూవాకిలీ దైనందిన కార్యకలాపాల్లో మునిగిపోతారు. ఇటువంటి కదలిక, కార్యోన్ముఖం, నిర్లిప్తత, నిష్క్రియతల చక్రభ్రమణం వ్యక్తుల, యూనిట్ల అనుభవంలోకి వస్తుంది. ప్రజలు శాశ్వతంగా యాక్టివ్‌గా ఉన్నట్లు అనిపిస్తుంది. కాని స్థిరస్వభావంతో ఏ పని పూర్తిచేయరు. ఒక పని ప్రారంభిస్తారు. బాగా కష్టపడతారు. ఒక దశకు చేరుకుంటారు. హఠాత్తుగా మరోపని ఎదురైతే దాన్నీ ప్రారంభిస్తారు. మొదటి పని మానివేయడమో లేక రెండవపని భారం వల్ల దాని పట్ల ఏమరపాటు వహించడమో జరుగుతుంది. ఈ విధంగా పనులు జరుగుతుంటాయి. కాని అందులో సక్రమత, శాశ్వత పురోగమనాలు లుప్తమవుతాయి. చలనం, క్రియాపర్వతాల చక్రభ్రమణాల సందర్భంగా ఎదురయిన లాభాలు సమీకరించబడవు. నిష్క్రియత, నిర్లిప్తతల నడుమ జరిగిన నష్టాలను భర్తీచేసుకోవడం జరగదు. ఇటువంటి యూనిట్ల విషయంలో క్రమశిక్షణా రాహిత్య రోగం సర్వసామాన్యమయినట్లుగా కానవస్తుంది. వ్యవస్థ, సిద్ధాంతాల పట్ల గౌరవభావం లోపిస్తుంది. ప్రణాళికాబద్ధమయిన కృషికి బదులుగా ఆవేశంతో కూడిన ఆచరణ, నిరాకరణల వాతావరణం ఏర్పడుతుంది. పని జరుగుతుంది. ప్రయత్నాలూ

జరుగుతాయి. కాని ఆ పనిలో సంబంధం, క్రమత్వం వుండవు. ఫలితంగా ఆ పని ఫలప్రదంగా ఉండదు. ఈ నాటి ఈ భాగంలో ఈ రెండు గుణాలు.. అంటే....క్రమం తప్పకుండా శాశ్వతంగా పనిచేయటం, నియమప్రియత్వం, డిసిప్లిన్ ల గురించి కొన్ని ముఖ్యవిషయాలు మీ ముందు ఉంచాలి.

1. స్వభావంలో అస్థిరత పతనానికి గురిఅయిన జాతుల నిదర్శనాలలోని ఒక నిదర్శనం. అభివృద్ధి చెందిన జాతుల జీవితచరిత్రను పరికించినట్లయితే... వారు స్థిరసంకల్పంతో, నిరంతరం ఎడతెగని కృషి చేయడానికి అలవాటు పడ్డవారనీ, వ్యక్తిగత, సామూహిక క్రమశిక్షణ వారి జీవితాల్లో ఉండేదనీ, నియమబద్ధత, చట్టం, నియమాల పట్ల గౌరవం వారి ముఖ్య సామూహిక గుణమనీ తెలుస్తుంది. వారు ఆలోచించి మరీ ప్లానింగ్ చేసేవారు. దీర్ఘకాలిక ప్రణాళికలో ఓర్పుతో, అంటిపెట్టుకొని ప్రణాళికను పూర్తి చేయడంలో నిమగ్నమయ్యేవారు. సంవత్సరాల తరబడి, మరికొన్ని సందర్భాలలో తరాలుగా పూర్తిసహనంతో, నిలకడతో నిర్ణీత క్రమంలో తనపనిలో నిమగ్నులయ్యేవారు. అత్యవసర పరిస్థితులు వారి జీవితాల్లోనూ ఉండేవి. అత్యవసర పరిస్థితుల్ని వారు ఎంతో నేర్పుతో విజయవంతంగా ఎదుర్కొనేవారు. అయినా వారు తిరిగి తమ శాశ్వత కార్యక్రమాలలో నిమగ్నులయ్యేవారు. వారి అథ్లెట్స్ (క్రిడాకారులు) జీవితాంతం పూర్తి శిక్షణతో, దీక్షతో ఏకాగ్రతతో ప్రతిరోజు ఎనిమిదేసి ఏడేసి గంటల పాటు ప్రాక్టీస్ చేసేవారు. సంవత్సరాల తరబడి అభ్యాసం తరువాత ఒలంపిక్స్‌లో పాల్గొని పసిడిపతాకాలు సాధించేవారు. వారి సైంటిస్టులు పూర్తిగా మనస్సు లగ్నం చేసి ఐహిక ప్రపంచాన్ని మరచి అహోరాత్రులు ప్రణాళికలపై కృషి చేస్తారు. ఎన్నోతరాలు ఫలితాలు కళ్ళారా చూడకుండానే గడిచిపోతాయి. చివరికి ఒక తరం వారికి అవకాశం లభించి అంగారకునిపై "పాథ్ ఫైండర్"ను పంపగలిగారు. జపాన్‌కూడా ఇదేవిధంగా ఎటువంటి ఆర్భాటం చేయకుండా నిరంతర కృషిచేసి ఇండస్ట్రియల్ సూపర్ పవర్‌గా తయారయ్యింది. ఇదేవిధమయిన నిరంతర ఎడతెగని కృషి వల్ల ఇస్రాయీల్ వ్యవసాయరంగంలో ప్రపంచ పితామహునిగా వాసికెక్కింది. అమెరికన్‌లు సర్వతోముఖంగా అగ్రస్థానానికి చేరడంలోని రహస్యం కూడా ఇదే. తద్భిన్నంగా పతనమయిన లేదా పతనావస్థకు చేరుకున్నజాతులు ఎటువంటి శాశ్వత ప్రేరణ, నిర్ణీత టార్గెట్‌ల కోసం ఉద్యమించవు. తాత్కాలిక హడావిడి ప్రేరణలు వారిని తాత్కాలికంగా చైతన్యవంతం చేస్తాయి. సమస్యలు ప్రాణాలమీదికి వచ్చిన తరువాత వారు ప్రయత్నాలు చేస్తారు. వారి

ప్రయత్నాలు కేవలం రక్షణ, తాత్కాలిక పరిస్థితులు ప్రతికూలత ఫలితంగా జరుగుతాయి. ప్రతిరోజు ఉదయించే సూర్యుడు వారికి ఎంతో కొంత ప్రగతిని (పురోగతిని) ప్రసాదించిపెడతాడు. వారు ప్రతిరోజు పనిచేసే (Dead line) వారిని చేరుకునేందుకు అలవాటుపడరు. వారి కార్యకలాపాల ధర్మామీటరులోని పాదరసం, కనిష్ట-గరిష్ట స్థాయిల మధ్య నిరంతరం పెరుగుతూ, తరుగుతూ ఉంటుంది. కల్లోలం జరిగినప్పుడు వీరి అంజుమన్‌లు,కమిటీలు సంచుగొందులతో కళకళలాడుతాయి. కొద్ది కాలానికి నిష్క్రియాప్రయత్నపు కెరటం వారిని మరోసారి కప్పివేస్తుంది. ప్రభుత్వం ఏదయినా అసమంజసమయిన నిర్ణయం తీసుకున్నప్పుడు బారులు కొద్దీ నేతలు పుట్టుకు వస్తారు. వ్యవహారం చల్లబడగానే మైదానాలు ఖాళీ అయిపోతాయి. సమాజంలో నెలకొని ఉన్న ఈ ధోరణిని ప్రతి ఒక్కరూ గ్రహిస్తారు. కనీసం ఇస్లామీ ఉద్యమంతో అనుబంధం కల మన సున్నిత స్వభావం గల మిత్రులు దీనిని తప్పక గ్రహిస్తారు. ఇది వాస్తవం. దీన్ని సంస్కరించవలసిన అవసరం ఉంది.

కాని ఇక్కడ గుర్తింపజేయడంలోని ఉద్దేశ్యం, మన ఉద్యమంలో శాశ్వత ప్రయోజనకార్యాల ధోరణి ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ఈ ధోరణి మనవాళ్ళలో కూడా కానవస్తుంది. ఉద్యమాల సందర్భంగానే మన సందేశ కార్యక్రమాలు జరుగుతాయని ఎన్నోచోట్ల ఆరోపణ వినవస్తుంది. కాన్ఫరెన్స్ నిర్వహించదలచు కున్నప్పుడే ఆయా ప్రదేశాలలో సంస్థను పరిచయం చేయడం జరుగుతుంది. పుస్తకపఠనం చేయించడానికి శిక్షణా సమావేశం జరపడం అవసరం. ఖుర్‌ఆన్ పఠనం చేయించడానికి దర్సెఖుర్‌ఆన్ ఇవ్వవలసిన బాధ్యత మీద పడుతుంది. ఏదైనా పెద్ద ఖర్చు ఎదురయినప్పుడే విరాళాల సేకరణ (Fund Raising) జరుగుతుంది. ఈ దృశ్యాలన్నీ పైన తెలిపిన భయంకర రోగానికి లక్షణాలు. వాస్తవమేమిటంటే (దీని గురించి ఈ సందర్భంగా ఇంతకు ముందు కూడా సూచించడం జరిగింది). ఆచరణాత్మక ప్రపంచంలో శాశ్వతమైనవీ, అప్పటికప్పుడు చేయవలసినవీ రెండు రకాల పనులూ అవసరమే. అప్పటికప్పుడు చేయవలసి వచ్చిన హంగామా పనులు అప్పటి అవసరాన్ని పూర్తిచేసి శాశ్వత కార్యాల అమలుకు ప్రేరణకల్పిస్తాయి. మార్గాలు సుగమం చేస్తాయి. సందేశ ఉద్యమాలలో మనం ఆర్భాటంగా, వేగవంతమయిన పనుల ద్వారా సందేశ కార్యక్రమాలను అమలు చేస్తాం. వాస్తవానికి ఇవి మన సందేశ స్ఫూర్తిని ఉద్దేశింపజేస్తాయి. కార్యా

చరణరంగంలో శాశ్వతంగా పని చేయడానికి వాతావరణాన్ని సానుకూల పరుస్తాయి. వాతావరణాన్ని చక్కదిద్దుతాయి. కాన్ఫరెన్స్, క్యాంప్ ఇతర కార్యక్రమాల విషయమూ ఇంతే. కాని మనం కాన్ఫరెన్స్ వరకే పరిమితమయి ఉండిపోతే మనం శాశ్వత పురోగమనం సాధించలేకపోవడమే కాక కాన్ఫరెన్స్, ఉద్యమం సందర్భంగా జరిపిన కృషిని నిష్ఫలం చేసివేస్తాము. వ్యర్థం చేసుకుంటాము.

ఇస్లామీ షరీఅత్ కూడా శాశ్వత కార్యాలకు ప్రాముఖ్యత నిచ్చింది. అతి చిన్నవే అయినా శాశ్వతంగా చేయబడే ఆచరణ అల్లాహ్‌కు ఇష్టం. నమాజ్ ద్వారా స్థిరనిశ్చయంతో ఎడతెగక, రోజూ పనిచేసే శిక్షణ ఇవ్వబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనయినా నమాజ్ ఫర్జ్ (విధి)గా చేయబడింది. రోజా (ఉపవాసం), జకాత్ (విధిదానం) విషయమూ ఇంతే. దివ్యఖుర్‌ఆన్ పఠనం విషయంలోనూ ముక్తసరిగానే అయినా ప్రతిరోజు పఠించమన్న హితబోధ చేయబడింది. ఒక విశ్వాసి అయిన దాసుడు యావజ్జీవితం అల్లాహ్‌కు విధేయత పాటించాలి. ప్రతిక్షణం దైవదాస్యంలో గడపాలి. ఈ విధంగా ఇస్లామీ స్వభావం తాత్కాలిక, హడావిడి పనులతో కూడినది కాదు. శ్వాశ్వతమైన పనులతో కూడినది అని తెలుస్తుంది. ఒకదాని వెంట ఒకటిగా, క్రమంతప్పక కంటీన్యూగా తమ బాధ్యతలను నిర్వర్తించే స్వభావం ఇస్లాం ప్రసాదితమే అని కూడా బోధపడుతుంది. అయినప్పటికీ ఇస్లాం శాశ్వతపనుల కోసం మార్గాలను సుగమం చేసే తాత్కాలిక కార్యాలను కూడా ఇచ్చింది. ఇందుకు చక్కని ఉదాహరణ రమజాన్ మాసం. రమజాన్ మాసంలో ఆరాధనలకు పుణ్యాం డెబ్భై రెట్లు పెంచబడింది. ముస్లింలందరూ సామూహిక ఆరాధనలకు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోమని తాకీదు చేయబడింది. ఈ విధంగా ముస్లింలు ఈ మాసంలో పుణ్యాల విషయంలో ఆపేక్షతో, పుణ్యకార్యాలతో విశేషంగా లీనమయిపోతారు. రమజాన్ మాసంలో ఆరాధనల్లో బాగా నిమగ్నులవడం ద్వారా, సాధారణ దినాల కోసం ఆరాధనల పట్ల ఆసక్తి పెంపొందించుకోవడం, పుణ్యకార్యాలను అలవాటు చేసుకొనే ప్రయత్నాలు చేస్తారు. అంటే ఉద్యమపరమయిన కార్యాల ద్వారా శాశ్వతకార్యాలకు బలం చేకూర్చబడుతుంది. ఈ పద్ధతిని మాడ్రన్ అడ్మినిస్ట్రేషన్ (Modern Administration)లో అవలంబించడం జరుగుతుంది. డైలీ వర్క్‌షీట్, డైలీ డెడ్‌లైన్స్, టార్గెట్స్, డైలీ ప్రోగ్రెస్, రిపోర్టు వగైరాలు రోజువారీ, శాశ్వత కార్యాలు తప్పక చేయడానికి సాధనమవుతాయి. స్థిరనిశ్చయంతో పనులను నిర్వర్తిం చేందుకు సక్రమమయిన శిక్షణ మేనేజర్లకు ఇప్పించడం జరుగుతుంది. ఇందుకోసం అనేక

పుస్తకాలు బజారులో అందుబాటులో ఉన్నాయి. పర్సనల్ మేనేజ్‌మెంట్‌లోని ఒక ముఖ్య భాగం ఏమంటే మనిషి దీర్ఘకాలిక లక్ష్యాల దృష్ట్యా, దీర్ఘకాలిక ప్రణాళికతో నిరంతర కృషి చేయాలి. వీటన్నింటికి తోడు కంపెనీలు తాత్కాలిక ఉద్యమాలు కూడా చేపడతాయి. సేల్స్‌ను పెంచడానికి ప్రత్యేక వారోత్సవాలు, మాసాలు నిర్వహిస్తాయి. టోటల్ క్వాలిటీడే, టోటల్ క్వాలిటీ వీక్‌లు ఏర్పాటు చేస్తాయి. టోటల్ ప్రొడక్షన్ డే, టోటల్ ప్రొడక్షన్ వీక్‌లు నిర్వహిస్తాయి. వీటన్నింటి ద్వారా నిరంతర కార్యవేగం పెంచడం, బద్ధతను దూరం చేయడం వగైరా ఉద్దేశిం చబడతాయి. ముక్తసరిగా చెప్పాలంటే అసలు విషయం కార్యం. దానికే అసలు ప్రాముఖ్యత ఉంది. ఇది ఫలితాల సాధనకు కారకమవుతుంది. కాని శాశ్వత కార్యాలలో వాడి, వేడి పుట్టించి వేగవంతం చేయడానికి, బద్ధతను దూరం చేయడానికి. ఇంకా అవకాశాలు కల్పించడానికి తాత్కాలిక ఉద్యమాలు కూడా ప్రయోజనకరం కాగలవు. కాని ఆ ఉద్యమాల ఉద్దేశ్యం మనం కేవలం తాత్కాలిక మరియు అప్పటికప్పుడు పరిస్థితులలోనే పనిచేయడం అనుకుంటే, అవి ఎన్నటికీ ఫలప్రదంగా నిరూపించబడవు. పైగా నష్టదాయకమవుతుంది కూడానూ. కాబట్టి మన సంస్థ సాంస్కృతిక, శాశ్వత కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఉండాలి. సందేశ ప్రచార కార్యక్రమం ప్రతిరోజు జరుగుతూ ఉండాలి. దావతీ ప్రోగ్రాములు (సందేశాత్మక సమావేశాలు) నిరంతరం, నియమబద్ధంగా జరుగుతూ ఉండాలి. వీక్లీ ప్రోగ్రాములకు ఎన్నడూ అంతరాయం కలుగకూడదు. నిజాముల్ ఉస్రా క్రియాశూన్యం కాకూడదు. (ద్రాక్షపళ్ళు పుల్లనివి (అందకపోతే) కావు. మనం అందుకునేలా ఎగిరే యోగ్యతను పెంచుకోవడం అవసరం). ముస్లిం విద్యార్థులు, యువకులు సంతృప్తికర వేగంతో మన బృంధంలో ప్రతివారం, ప్రతినెలా వస్తూవుంటారు. అప్పటికప్పుడు చేపట్టే కార్యక్రమాలకు వారు ఏకీభవించిన మేరకే ప్రాముఖ్యత నివ్వాలి. వారి లక్ష్యం అయిన పనులనే వారిచేత చేయించాలి. అంటే... శాశ్వత కార్యక్రమాలను బలోపేతం చేసే కార్యక్రమాలు.

2. నియమబద్ధత కూడా ఒక ఉన్నతమైన మానవ లక్షణం. ఈ లక్షణం అభివృద్ధి చెందిన జాతుల యొక్క ప్రత్యేక లక్షణం. నియమబద్ధత లోపించడం పతన లక్షణాలలో ఒక లక్షణం. మనం సామూహిక కార్యకలాపాలను రూపొందించు కోడానికి కొన్ని సూత్రాలను తయారు చేసుకోవాలని కొన్ని చట్టాలు రూపొందించు కోవాలని ప్రపంచంలోని ప్రతి సముదాయం కోరుకుంటుంది. సిద్ధాంతాల, చట్టాల

విషయంలో సాధారణంగా మూడు విధాల మానవధోరణులు కనబడతాయి.

- సిద్ధాంతాలలో ఎటువంటి ఆకర్షణ లేకపోవడం, కఠిన నియమబద్ధత, సరిగ్గా చెప్పాలంటే నియమాలకు బానిస (Red Tapism) కావడం.
- నియమబద్ధత లేకపోవడం, సాధారణ పరిస్థితులలో కూడా నియమోల్లంఘన.
- నియమాల వినహాయింపు, తప్పనిసరి పరిస్థితులలో అత్యవసరమయిన ఆకర్షణతో, సాధారణ పరిస్థితులలో నియమాలను కఠినంగా పాటించడం ఒకవేళ ఒక నియమం కొత్త పరిస్థితులతో ఏకీభవించలేని పక్షంలో మొదటి నియమాన్ని మార్చడం, తరువాత వైఖరిని మార్చడం.

ఇందులో మొదటి రెండు ధోరణులు నకారాత్మకమైనవి. ఇది సామూహిక తత్వానికి నష్టదాయకాలు. ఎటువంటి నియమాలు లేకపోయి లేదా నియమాలు ఉన్నా ఎటువంటి మినహాయింపు లేకపోయినట్లయితే ఆ సాముహికత ఒక సంస్థ, వర్గం అనిపించుకోదు. ఇటువంటి సంస్థ ఒక సామూహిక మూక అవుతుందేమోకాని సంఘటితమయిన ఒక జమాఅత్ కాజాలదు. ఇటువంటి సామూహికత వల్ల సామూహికతా ప్రయోజనాలుగా చెప్పబడే ప్రయోజనాలూ కూడా ఒనగూడవు. అదేవిధంగా నియమాల ఆరాధన జరిగేచోట ఇంకా మానవనిర్మిత సిద్ధాంతాలను కూడా 'దైవ సందేశానికి' ఇచ్చే స్థానం ఇవ్వబడేచోట కూడా ఏ పని సులభంగా జరగదు. ఇటువంటి సంస్థలు తమ సిద్ధాంతాల బరువుకి క్రుంగిపోతాయి.

మూడవ ధోరణి ఇస్లాం యొక్క సమతుల్య ధోరణికి ప్రతీక. పాజిటివ్ అప్రోచ్‌కు, సక్సెస్‌కు పునాదినిచ్చే ధోరణి. ప్రపంచంలో విజేతలైన జాతులలోనూ ఇదే ధోరణి మనకు కానవస్తుంది. కనుక మీరు అభివృద్ధి చెందిన ఏ దేశానికి వెళ్ళినా అక్కడ ట్రాఫిక్‌కు సంబంధించిన మామూలు నిబంధనలను గౌరవించడం, మున్సిపాలిటీ చట్టాలను గౌరవించడం ఇంకా మొత్తంమీద చట్టం రాజ్యమేలు తుండడాన్ని చూస్తారు. అన్నిరకాల నిబంధనల్ని ప్రజలు ఎటువంటి బాహ్యాపరమయిన ఒత్తిడిలేకుండా కేవలం తమ వ్యక్తిగత క్రమశిక్షణతో గౌరవిస్తారు. వాటిని పాటిస్తారు. అందుకు భిన్నంగా వెనుకబడిన దేశాలు, వెనుకబడిన సమాజాలలో నియమాలను

ఉల్లంఘించే జాడ్యం, చట్టాన్ని కాపాడేవారిలోనే కాక చట్టాన్ని రూపొందించే వారిలోనే సర్వసమాన్యం అయిపోతుంది.

పై చెప్పినట్లుగా ఈ మూడవ ధోరణియే ఇస్లాంకు అత్యంత ప్రీతిదాయక మయిన ధోరణి. ఇది ఇస్లాం స్వభావం కూడానూ. ఇస్లాం ధర్మం ప్రపంచంలోని ఏ మతంకన్నా అధిక వివరంగా స్పష్టతతో సంపూర్ణజీవిత చట్టాన్ని ఇచ్చింది. ముస్లిం అంటేనే ఈ చట్టాన్ని పాటించేవాడు (విధేయుడు). దానితోపాటు 'ఇజ్తెహాద్'కు అవకాశం మిగిల్చింది. ఇంకా అసాధారణ పరిస్థితులలో రాయితీలు కూడా ఇచ్చింది. ప్రయాణంలో ఉపవాసం మినహాయించబడింది. నమాజు కూడా ముక్తసరి చేయబడింది. వ్యాధికి గురయిన వారికి ఎన్నో మినహాయింపులు ఉన్నాయి. అఖరికి తప్పనిసరి పరిస్థితులలో హరామ్ (నిషిద్ధ) వస్తువులు తినడం వరకూ అనుమతిం చబడింది.

"ఫమనిజ్‌తుర్ర గైరా బాగీవ్వలా ఆది ఫలా ఇస్‌మ అలైహి" కాని సాధారణ పరిస్థితులలో జీవిత పార్శ్వాలన్నింటి అనుసంధానానికి మార్గదర్శక సూత్రాలు ఉండనేవున్నాయి. వాటిని పాటించడం తప్పనిసరి. ఈ విధంగా ఒక ముస్లిం సూత్ర నిర్మాణం, విధింపు విషయాలలో వాస్తవ ప్రియత్వం, ఆచరణా ప్రియత్వం మరియు వాటిని పాటించే విషయంలో అమితంగా నియమబద్ధుడూ, క్రమశిక్షణకు కట్టుబడినవాడు అవుతాడు. మనం మన సంస్థ నడవడానికి ఎన్నో సూత్రాలను రూపొందించుకున్నాం. వీక్లీ ప్రోగ్రాములు, ఇంకా ఇతర ముఖ్యసమావేశాలలో పాల్గొనడం తప్పనిసరి గావించడం, విరాళాలను ప్రోగుచేసేందుకు నియమాలు, నాయకుని (అమీర్) పట్ల విధేయత. క్రమశిక్షణకు సంబంధించిన సూత్రాలు, సందేశ ప్రచారంలో తప్పనిసరిగా పాల్గొనడం వగైరా...వగైరా...మన సంస్థాగత సంస్కృతిలో ప్రగాఢమైన నియమబద్ధత వ్యక్తం కావాలి. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల ప్రజలకన్నా ఎంతో ఎక్కువగా మనం నిబంధనలూ, చట్టాలను గౌరవించేవారముగా, వాటిని పాటించేవారము కావాలి. అర్.ఎస్.ఎస్.కు చెందిన ఒక స్వయంసేవకుడు ఇలా అంటాడు: "చావు మాత్రమే నాకు శాఖకు వెళ్ళకుండా ఆపగలిగేది." ఇస్లాం ప్రేమికులు ఇంతకన్నా ఉత్తమమయిన శిక్షణా ప్రమాణాన్ని ప్రదర్శించాలి.

అల్‌హమ్‌దులిల్లాహ్! మన సంస్థ, మన ఉద్యమంలు ఈ దృష్ట్యా దేశంలో విశిష్టస్థాయిని కలిగి ఉన్నాయి. ప్రత్యేకించి విద్యార్థిసంస్థలలో మనం డిసిప్లిన్, సక్రమత, నియమబద్ధతల దృష్ట్యా ఒక ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పాం.

ఒక అసాధారణ ఉదాహరణ ఇచ్చాం. ఈ విధంగా మనం దేశంలోని విద్యార్థి సంస్థలలో ఒక సర్వతోముఖమయిన కార్యక్రమాన్ని సంయమనంతో, స్థిర సంకల్పంతో ఆచరణలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాము. ఈ విధంగా కూడా మనం అగ్రగణ్యులం. మన కార్యక్రమాలు తాత్కాలికమయినవీ, అప్పటికప్పుడు తలపెట్టినవిగా కాక ప్రణాళికా బద్ధంగా అహర్నిశలూ కృషిచేస్తూ ఉన్నాం. ఇందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. మొత్తం మీద కొన్ని సందర్భాలలో కొందరు మన సహచరులు, యూనిట్ల తరఫున ఈ విషయంలో ఆదర్శనీయ ధోరణి ప్రదర్శించలేదన్న వాస్తవాన్ని కూడా త్రోసిపుచ్చలేం. ఈ పరిస్థితి గనక మరింత పెరిగితే దాని ప్రభావం మన ప్రత్యేక గుర్తింపును దెబ్బతీస్తుంది. మనం మన ప్రత్యేకతను ప్రతిస్థాయిలో ప్రతిచోట నిలబెట్టుకోవడమేగాక దాన్ని మరింత వృద్ధి చేసుకొనే కృషి చేయాలి. ఈ విషయంలో బలహీనత కనబడేచోట, దాని సంస్కరణకు ఈ క్రింది సలహాలు ఇవ్వబడుతున్నాయి.

1. అన్నింటికన్నా మొదటి అవసరం, దీని అవసరాన్ని గుర్తెరగడం. మన సంస్థాగత సంస్కృతిలో అందరికీ క్రమశిక్షణ, నియమబద్ధత,క్రమం ప్రకారం ఎడతెగని కార్యకలాపాల ఆవశ్యకతకు సంబంధించి స్ఫూర్తిని కలిగించడానికి తగిన ఏర్పాట్లు ఉండాలి. ప్రతి అసోసియేట్, ప్రతి మెంబరుకూ తానొక నియమబద్ధ సంస్థతో సంబంధం కలిగి ఉన్నాడనీ, అది ఒక సంఘటితమయిన క్రమశిక్షణ గల సంస్థ అనీ, మనదేశంలోని ఇతర సంస్థలకన్నా దీని వైఖరి చాలా భిన్నమయిందనీ చక్కగా స్పష్టంకావాలి. ఇంకా క్రమశిక్షణ, నియమబద్ధత సంస్థయొక్క అవసరం కాదనీ, అది షరీఅత్ పరమైన బాధ్యత అని కూడా గ్రహించాలి. (అమీర్) నాయకునికి విధేయత షరీఅత్ పరమైన ఆదేశము. ఇస్లాం స్వభావం సక్రమత, నియమ బద్ధతలతో కూడినది. ఈ లక్ష్యం కోసం పలుమార్లు దీని అవశ్యకత, ప్రాముఖ్య తలను మాటలతోనూ గుర్తెరిగింపచేయాలి. నాయకులు, సంస్థలోని ప్రభావం పలుకుబడిగలవారు తమ ఆచరణలు, ఉదాహరణల ఆదర్శంలో కూడా ఈ స్వభావాన్ని పెంపొందింపచేయడంలో చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుండాలి.

2. ఈ వ్యాసాల పరంపరలో పలుమార్లు ప్రస్తావించబడిన రెండవ విషయం, లోతయిన ప్రణాళికా రచన. ప్రతిస్థాయిలో సవివరమయిన ప్రణాళిక. ప్రణాళి కారచన షెడ్యూలు, డెడ్‌లైన్స్‌తో పాటు ఉండాలి. ప్రణాళికా రచన కేవలం టెక్నికల్, మెకానికల్ ఆచరణ కాదు. ఇంకా కొన్ని తెల్లకాగితాలను నలుపు చేయడం ఎంత మాత్రం కాదు. ప్రణాళిక అంటే ఒక పూర్తి స్వభావం, ఒక ఆచరణా విధానం. మనం షెడ్యూళ్ళు, డెడ్‌లైన్స్, టార్గెట్‌లతో పనిచేసే స్వభావాన్ని మనలో పెంపొందించు కోవాలి. చాలా చోట్లు ప్లానింగ్, షెడ్యూల్స్, టార్గెట్స్ వగైరాలను నిర్ణయించుకునే ప్రక్రియ అయితే అమలుపరుచబడుతుంది. కాని అది మన సమూహం పనిచేసే తీరుపై ప్రభావం చూపలేకపోతుంది. డెడ్‌లైన్స్‌తో పాటు పని చేసే స్వభావం అంటే షెడ్యూళ్ళు, డెడ్‌లైన్స్ మన మధ్య తరచుగా చర్చించబడుతూ ఉండాలి. డెడ్‌లైన్ సమీపిస్తున్న కొద్దీ మనలో ఆరాటం అసాధారణంగా పెరిగిపోవాలి. ఎట్టి పరిస్థితిలోనూ డెడ్‌లైన్‌కు లోపల, షెడ్యూలు ప్రకారం పనులు నిర్వహించే తహతహ పూర్తి యంత్రాంగంలో స్పష్టంగా గుర్తింపబడాలి. వగైరా....

3. మూడవది దృఢమైన సంకల్పబలం. ఇది లేకుండా ప్రపంచంలో అతి చిన్న పనికూడా అసాధ్యం. ఎవరెస్ట్ అధిరోహణ, అంగారకుడిపై పాథ్ ఫైండర్ చేరిక, చంద్రునిపై మానవులు అడుగిడటం, సంభ్రమకరమయిన ఈ సంఘటనలన్నీ అసాధారణ సంకల్పబలం ఫలితాలే. మన సంకల్పబలం ఉక్కులాంటి ధృఢ నిశ్చయం, వీరయోధుని (ముజాహిద్) దీక్షలకు ప్రతిరూపం కావాలి. కష్టతరమైన కార్యాలను అసాధ్యం అని భావించేవారు, అప్పగించబడిన పనిని తిరస్కారంతో స్వాగతించేవారు ప్రపంచంలో అతి సాధారణమూ, అల్పమూ అయిన మార్పును కూడా తేలేకపోతారు. మనం వ్యక్తిగతంగాను, సామూహికంగానూ దృఢనిర్ణయాలు తీసుకొని ఆ నిర్ణయాల ప్రకారం పూర్తిగా అమలు పరచడానికి అలవాటు పడాలి.

4. ఒకవేళ ఏదైనా ఒక చోట అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ తాత్కాలికమైన, అప్పటికప్పుడు చేయవలసిన హడావిడి పనుల ధోరణియే ఉండి వుంటే అక్కడ బాగా ఆలోచించి, మనం కొంత కాలం వరకూ తాత్కాలిక కార్యకలాపాలనూ నిలిపివేద్దాం. శాశ్వత కార్యకలాపాల పైనే శ్రద్ధను కేంద్రీకరిద్దాం. అన్న 'రిస్కీ డిసిషన్' కూడా తీసుకోవచ్చు.

5. వ్యవస్థను ప్రభావవంతం చేయడానికి శిక్షలూ, పరిహారాలూ విధించే ఏర్పాటు ఉండాలి. వాటి ఉదాహరణలు మనకు దైవప్రవక్త (సఅసం) సంప్రదాయంలోనూ లభిస్తాయి. ఉదాహరణకు ఇజ్తిమాలో అనుమతిలేకుండా ఆలస్యంగా వచ్చేవారు జుర్మానా చెల్లించాలి... వగైరాలను మనమందరం కలసి నిర్ణయించవచ్చు.

6. చివరి విషయం మన ప్రక్షాళనా సమావేశాలు, వీక్లీ ప్రోగ్రాములు ఏర్పాటు ఎఫెక్టివ్‌గా ఉండాలి. ఇది ఎంతో ముఖ్య ఇన్‌స్టిట్యూషన్. ఈ ఇన్‌స్టిట్యూషన్ విజయంపై మన సంస్థ విజయం ఆధారపడి ఉంది. వీక్లీ సమావేశాలలో శాశ్వత కార్యక్రమాలకు సంబంధించిన సవివరమయిన రిపోర్ట్ (Detail Report) ప్రతి ఒక్కరినుండి వినాలి. దానిపై విశ్లేషణ, వ్యాఖ్యానం చేసే అవకాశముండాలి. ఈ విధంగా ఈ సంస్థ శాశ్వత కార్యక్రమాలవైపు అందరినీ సావధానపరచేందుకు దీనిని వేగవంతం సఫలీకృతం చేసేందుకు ఉత్తమసాధనం కావాలి. చివరగా గమనార్హమయిన ముఖ్యవిషయం, మానవుల్లో అన్ని రకాల వ్యక్తులూ ఉన్నారు. మనం అన్నివిధాలా ప్రయత్నించినప్పటికీ కొందరు బలహీనులు మనవద్ద ఈ ప్రమాణానికి చేరుకోలేకపోతారు. వారు బలహీన మనస్కులు అయిన కారణంగా కేవలం తాత్కాలిక కార్యక్రమాలలోనే పాల్గొనగలుగుతారు. ఇటువంటి వారు మన అసోసియేట్‌లుగా ఉంటారు. మనం వారిని సంస్కరించే ప్రయత్నమూ చేస్తూ వుంటాం. ఈలోపు వారిని మూలధనంగా భావిస్తూ వారిని పూర్తిగా గౌరవిస్తూ మనకు పనికొచ్చేంత మేరా వారితో పని చేయించాలి.

5

స్పీడు - సామర్థ్యం

'ఎ' అనేది ఒక యూనిట్ పేరు.' ఇక్కడ నలుగురు మెంబర్లు, ఎనిమిది మంది అసోసియేట్‌లు ఉన్నారు. నలుగురు మెంబర్లు క్రియాశీలురే. ఆ నలుగురూ క్రమం తప్పకుండా 'వీక్లీ ప్రోగ్రామ్'కు హాజరౌతారు. ఇజ్తిమాలో తౌబా, ఆలి ఇమ్రాన్, హజ్ సూరాల ప్రముఖ ఆయతుల పారాయణం జరుగుతుంది. వీరు ఒక లైబ్రరీని నిర్వహిస్తారు. ఇక దినపత్రిక, కొన్ని గ్రంథాలతో ఆ లైబ్రరీ కలకలలాడుతూ ఉంటుంది. 'వీక్లీ ప్రోగ్రాం'లో నలుగురు మెంబర్లతో పాటు, ఐదారుగురు అసోసియేట్‌లు కూడా హాజరవుతారు. ప్రతిరోజు వీదందరూ ఆఫీసుకొచ్చి పత్రికలు చదవటంతోపాటు దేశకాల పరిస్థితులపై సవివరమైన సంభాషణ జరుపుతూ ఉంటారు. ఉద్యమం, సంస్థాగత పరిస్థితులు, గతం, వర్తమానం,భవిష్యత్తుల పరిశీలన, భారతదేశంలో ఉద్యమం, ధర్మసంస్థాపన కోసం వ్యూహరచన గురించి వేడివేడి చర్చలు జరుపుతూ ఉంటారు. గత ఎనిమిదేళ్ళుగా యూనిట్‌లో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. మెంబర్లు కూడా పాతవారే, చేయబడే కార్యాలు కూడా పాతవే. పార్లమెంటులో రెండు స్థానాలు గల బి.జె.పి. ఇటీవల బలం పుంజుకొని అధికార పీఠానికి చేరుకుంది. ప్రపంచంలోని ఎన్నో దేశాలు మూడవ ప్రపంచపు తరతరాల వెనుకబడినతనాన్నుండి అభివృద్ధి సాధించి పారిశ్రామికరంగంలో అత్యున్నత స్థానం వరకూ చేరుకున్నాయి. ఒకప్పుడు హోటల్లలో కప్పులు కడిగేవారు. ఇప్పుడు స్వయంగా 'టీ' స్టాల్స్‌ను నెలకొల్పుకున్నారు. పదవతరగతి చదివే చిన్నారి 'టీపు' ఎం.బి.బి.ఎస్. డిగ్రి పూర్తిచేసి గౌరవనీయ డాక్టరైపోయాడు. కానీ మన యూనిట్ పరిస్థితి నలుగురు మెంబర్లు, ఎనిమిది మంది అసోసియేట్‌లు, ఒక లైబ్రరీ అందులో ఒక పత్రికను మించి పురోగమించలేకపోయింది.

సూత్రప్రాయంగా చెప్పాలంటే ఆ యూనిట్ క్రియాశీల (Active) యూనిట్‌గానూ పరిగణించబడుతుంది. అందులోని మెంబర్లందరూ దైవకృపవల్ల క్రియాశీలురుగానూ మెలుగుతున్నారు. ఈ విధంగా పనిచేసే వారికి తమను 'ఉద్యమం'గా చెప్పుకునే హక్కు ఉందా? అన్నదే ప్రశ్న. ఒక కొత్త వ్యక్తి వీరి సమావేశాలలో పాల్గొన్నట్లయితే ధర్మసంస్థాపన, సమాజ సంపూర్ణ సంస్కరణ, విద్యాసంస్థలలో విప్లవం, అంతర్జాతీయ శక్తులపై విజయం వంటి ఎంతో ఉన్నతమైన ప్రణాళికలను గురించి వింటాడు. మరి ఆచరణాత్మకంగా వారి కృషి, సంవత్సరాల తరబడి పని చేస్తున్నప్పటికీ ఒక్కడుగు కూడా ముందడుగు వేయలేకపోవడాన్ని గమనించినట్లయితే అతడు కేవలం ఆ వ్యక్తుల నుండే గాక ఆ యూనిట్ నుండి, చివరకు ఉద్యమ ఆలోచనా విధానానికే దూరం అవుతాడు. లైబ్రరీలో కూర్చుని సంభాషించుకునే మన సభ్యుల ఉన్నత వాదనల్లో, రోడ్డు ప్రక్కన పడుకుని మన్‌మోహన్ తరువాత ప్రజలు తననే ప్రధానిగా ఎన్నుకోబోతున్నారనే పిచ్చివాడి ప్రేలాపనలో ఎలాంటి తేడా కానరాదు.

'ఉద్యమం' అనే పదం 'కదలిక'తో ఏర్పడింది. దాని భావార్థంలో చలనం చేరి ఉంది. ఉద్యమమంటే ఒక స్పష్టమైన ఆశయం, గమ్యం. ఉండి ఆ గమ్యం వైపునకు ఆగకుండా నిరంతరం చలించేశక్తి. కేవలం చలనం మాత్రమే ఉంటే చాలదు. ముందుకు సాగటం కూడా అవసరం. ఒక వస్తువు పూర్తి శక్తితో నిర్ణీతబిందువు వద్ద ఉండి తిరుగుతూ (భ్రమిస్తూ) ఉంటే దాని స్థానభ్రంశం (DISPLACE MENT) శూన్యమని ఫిజిక్స్ విద్యార్థులకు (PHYSICS STUDENTS) తెలుసు. ఇదేవిధంగా ఒక వస్తువు ఒక నిర్ణీత స్థానం నుండి బయలుదేరి, తిరిగి అదే స్థానానికి చేరితే, ఆ వస్తువు చలనంలో ఉన్నప్పటికీ దాని స్థానభ్రంశం (గమనదూరం) శూన్యమే అవుతుంది. భౌతికశాస్త్ర పరిభాషలో చలనమంటే (VELOCITY) గమ్యంవైపుకు ఆగకుండా జరుగుతూ ఉండటం. అయితే భౌతిక శాస్త్ర పరిభాషలో వేగం కూడా చలనం ప్రాతిపదికనే లెక్కించబడుతుంది. ఒక ఉద్యమం అయిన దృష్ట్యా మనకు కేవలం పని ముఖ్యం కాదు. ఫలవంతమైన పని కావాలి. వేగం మాత్రమే కాదు, ఆ వేగంలో కూడా క్రమంగా పెరుగుదల త్వరణం- (ACCELERATION) అవసరం. ఈ కారణంగానే ఖుర్‌ఆన్, హదీసుల్లో మనకు నిరంతర ఆచరణ గురించి ఆదేశం లభిస్తుంది.

"లియబ్లువకుమ్ అయ్యుకుమ్ అహ్సను అమలా" (ముల్క్ :2)

(మీలో మంచి పనులు చేసేవారెవరో పరీక్షించి చూద్దామని)

ఈ ఆయతులో మనం నిరంతరం పని చేయాలన్న ఆదేశం ఉంది. అంటే....ప్రళయకాలం వచ్చినప్పటికీ కృషి చేయడం మాత్రం ఆపవద్దు.

"తొందరపాటు వారించబడింది, సహనం పాటించండి"

అన్న ఖురానీ ఆయతులను మననత్తన ఊహకు కారణంగా చూపే ప్రయత్నం చేస్తూ ఉంటాం. ఇది పొరపాటు. వేగంగా ముందడుగు వేయటం, అసహనానికి గాని, తొందరపాటు తనానికి గాని పర్యాయపదం కాదు. అధైర్యం, నిరాశలకు కారణభూతమయ్యే తొందరపాటును లేక తప్పుడు అంచనాలకు, వినాశకర నిర్ణయాలకు కారణభూతమయ్యే తొందరపాటు ఖుర్ఆన్‌లో వారించబడింది. తొందరపాటుకు లొనై మోయలేని భారాన్ని నెత్తిన వేసుకొన్నట్లుయితే, మనిషి కొంతదూరం ప్రయాణించి, ఆయాసపడి, భారాన్ని వదిలించుకుని విశ్రమించడమో... లేక అవమానానికి కారణమయ్యే తప్పుడు నిర్ణయాలను తీసుకోవడమో.... లేక కొంతదూరం వెళ్ళి అంతమయ్యే మార్గాలవైపు పరుగులు తీయడమో.... లేక మూర్ఖత్వపు తోందరపాటు వల్ల మనిషి నిరాశకు గురికావడమో అయితే నిస్సందేహంగా ఈ తోందరపాటు హదీసు పరిభాషలో శైతానీచర్యయే. నిరంతరం పరిశ్రమిస్తూ, పనివేగాన్ని పెంచాలన్న కోరిక అక్షేపణీయం కాదు, పైగా అభిలషిణీయం కూడానూ.

"ఫఫిర్రూ ఇలల్లాహ్"

(దైవం వైపు పరుగిడండి.) (జారియాత్:50)

ఈ ఆయాతులో దైవం వైపు పరుగిడమని ఆజ్ఞాపించబడింది.

"ఇన్ఫిరూ ఖిఫాఫ(వ సిఖాలా" (తౌబా-41)

(బయలు దేరండి తెలికగానైనా సరే, బరువుగానైనా సరే)

"సాబిఖూ ఇలా మగ్ఫిరతిమ్ మిర్రబ్బికుమ్,

(మీ ప్రభువు క్షమాభిక్ష వైపునకు పరుగెత్తండి) (అల్-హదీద్-21)

ఈ సూక్తిలో ప్రయత్నం చేసే హక్కును నెరవేర్చమని ఆజ్ఞాపిచంబడింది.

"వ జాహిదూ ఫిల్లాహి హఖ్ఖ జిహాదిహీ" (హజ్-78)

(అల్లాహ్ మార్గంలో జిహాద్ చెయ్యండి. జిహాద్ చెయ్యవలసినవిధంగా)

ఈ ఆయతులో కేవలం కృషిచేసే హక్కును నెరవేర్చమని ఆదేశించబడింది.

మహాప్రవక్త (సఅసం) అరబ్బు భూభాగంలో చేపట్టిన సర్వతోముఖ విప్లవం నిస్సందేహంగా మానవ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన విప్లవం అని ముస్లిం-ముస్లిమేతర చరిత్రకారుల ఏకగ్రీవాభిప్రాయం. మార్గదర్శక ఖలీఫాల కాలంలో ఇస్లామీ సామ్రాజ్యంలో జరిగిన విస్తరణ కూడా అద్వితీయ చరిత్రలో అత్యంత వేగవంతమైన విస్తరణా కార్యక్రమాలలో ఒకటి. ఖాలిద్ బిన్ వలీద్ (రజి) వారి ఎందరో రాయబారులు చూపిన వేగాన్ని గురించి చదివిన 'చరిత్ర విద్యార్థులు' నేటికీ ముక్కుమీద వేలేసుకుంటారు.

వేగంలో తీవ్రత, పనిలో అసాధారణ సామర్థ్యం అభివృద్ధి చెందిన యుగంలో ముస్లింలలో ప్రస్ఫుటమైన ప్రత్యేకతలలో ఒకటి. వారు నావల్ని కాల్చేసేవారు. నదులను కూడా గుర్రాలపై దాటిపోయేవారు. దాటిపోలేని ఏడారుల ప్రాణాంతక వాతావరణంలో సైతం నిర్భీతితో ప్రవేశించేవారు. కాని తమ వేగాన్ని ఏమాత్రం తగ్గించడానికి సిద్ధపడేవారు కాదు. ఇది దీక్షగల జాతి ప్రత్యేకత. ఈ యుగంలో కూడా అభివృద్ధి శిఖరాల అవరోహణా చరిత్ర సృష్టించిన రాజ్యాల, ఉద్యమాల ప్రస్ఫుట ప్రత్యేకతల్లో వారి స్పీడు-సామర్థ్యం కూడా ఒకటి. జపాన్‌నే ఉదాహరణగా తీసుకోండి. రెండవ ప్రపంచంలో అమెరికా వేసిన బాంబువల్ల కాలి బూడిదైన హిరోషిమా, నాగసాకీల శిథిలాల నుండి అది తన ప్రయాణాన్ని ప్రారంభించింది. కేవలం పదీ-పన్నెండు సంవత్సరాలలో శీఘ్రగతిన అభివృద్ధి చెంది అరవైవ దశకం ఆరంభంలోనే జపాన్ పారిశ్రామిక, కళారంగాలలో ప్రపంచమంతటికీ సుపరిచితమై ప్రసిద్ధిగాంచింది. యూదుల ఉద్యమాన్ని కూడా ఉదాహరణగా తీసుకోవచ్చు. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాల మధ్య లక్ష్యసాధనకోసం ప్రపంచ వేగంలో వారు ముందడుగు వేశారు. తిరిగి రెండవ ప్రపంచ యుద్ధం తరువాత యుద్ధాలు, సంఘర్షణల వాతావరణంలో వారు (ఇస్రాయీల్) సాధించిన అత్యంత వేగవంతమైన అభివృద్ధి ప్రత్యేకించి 'ఆధునిక వ్యవసాయరంగంలో' నాయకత్వ స్థాయికి ఎదిగిన

వైనం అందరూ ఎరిగినదే. తద్భిన్నంగా వ్యక్తుల సామర్థ్యం తగ్గిపోవుట, వేగం మందగించుట పతనంలోని ప్రత్యేకతల్లో ఒకటి. పతనదిశలో పురోగతి చెందినవారు నాలుగడుగులు ప్రాకి అలసిపోతారు. ఎక్కువగా శ్రమించామని భావిస్తారు. ఒకడు చేసే పనిని పదిమంది కూడా కలసి చేస్తారు. అయినప్పటికీ పని పూర్తికాదు. వారి మాటలు ఎక్కువైపోతాయి, కర్మలు బహుతక్కువై పోతాయి. వీరు ఇతరులపై, తమ సామాజిక వ్యవస్థపై, నిర్వహణపై విమర్శలు-సమీక్షలు చేస్తూ, వాదోపవాదాల్లో ఎంతసమయం వెచ్చిస్తారో. అందులో ఒక్క శాతం సమయం కూడా ప్రయోజనాత్మక పనులకు వెచ్చించరు. ప్రతి ఒక్కరూ బద్ధకం, వేగం తగ్గడానికి మిగితావారందరూ బాధ్యులని, తాము విప్లవాత్మకభావాల ధ్వజవాహకులమని భావిస్తారు. కాని బహుకొద్ది మంది మాత్రమే ఈ విప్లవాత్మక భావాలలో నుండి ఒక్కభావననే ఆచరణాత్మకరూపం ఇవ్వడానికి సమాయత్తమైన వారై ఉంటారు.

పతనంలోని ఈ హీనమైన ప్రత్యేకత ముస్లిం సమాజంలో కూడా ఉందని గ్రహించిన అల్లామా యూసుఫ్-అల్-ఖర్‌దావీ (రహ్మలై) గారు ఇలా వ్రాస్తున్నారు.

"ఇస్లాం అంటే క్రియాత్మక ఆరాధన మరియు తీవ్రకృషి. ఆ ఆచరణ ధర్మం కోసం అయినా, ప్రపంచం కోసం అయినా ఉండాలి. అయితే సంకల్పం మాత్రం సరైనదై ఉండాలి. అల్లాహ్ విధించిన హద్దులకు కట్టుబడి ఉండాలి. ముస్లిం సమాజం జాతులన్నింటిలో కెల్ల తక్కువ పనిచేసే జాతిగా, కబుర్లు చెప్పే, వాదనలకు దిగేజాతిగా ఉందని విచారంతో చెప్పవలసి వస్తుంది. వాస్తవానికి మనం కబుర్లు చెప్పేది ఎక్కువ. కర్మలు చేసేది తక్కువ. మనం గానుగెద్దులా ఒకేచోట చక్కర్లు కొడుతూ ఉంటాం. మంచి-మంచి మాటలు చెప్పడానికే అలవాటు పడ్డాం, కాని మంచి పనులు చేయడానికి మాత్రం అలవాటు పడలేదు. మనం కేవలం మాటలే చెబుతూ ఉంటాం, ఇతరులు (మన మాటల ప్రకారం) పనిచేస్తారని ఆశిస్తూ ఉంటారు. వాస్తవమేమంటే మనకు మాటలు కూడా అవసరమే, కాని అవి ఎక్కువైతే మాత్రం అభిషంసనీయం కాదు."

(ఖరాబీ కహాసై-పేజి 14,15)

ప్రపంచంలోని చైతన్యవంతమైన ప్రతి సామూహిక వ్యవస్థ (అది జాతియైన, సమాజం లేక ఉద్యమమైనా, ఒక సంస్థ లేక కంపెని అయినా) తమ సంబంధీకుల శక్తీ సామర్థ్యాలపై, పనివేగం పై సునిషిత దృష్టి ఉంచుతుంది. అది కేవలం వనరుల

ద్వారా కలిగే విజయాలతో రొటీన్ కార్యక్రమాలు నిర్వహించి సంతృప్తి చెందక, గమ్యం వైపు ఎంతవైపుకు ముందుకు సాగుతున్నామో అని నిరంతరం శ్రమిస్తూ ఉంటుంది. సామర్థ్యాలను, వేగాలను పరిశీలించి, పనిని అవలోకించి, దానిని పెంచే విషయంలో అసంఖ్యాక పద్ధతులు "మేనేజ్‌మెంట్ సైన్స్" (Management Science) లో ప్రస్తావించబడ్డాయి. ఒక విధంగా చెప్పాలంటే "సామర్థ్యం" ఆధునిక నిర్వహణ ముఖ్యసూత్రాలలో ఒకటి.

ఒక విప్లవాత్మక ఉద్యమం దృష్ట్యా సాధించిన ఘనకార్యముల స్పీడు లేదా మరింత సరైన మాటల్లో చెప్పాలంటే ఆశయాల సాధన దిశగా ఎంత వేగంగా ముందడుగు వేస్తున్నామో గమనించడం, ఇంకా ఆ వేగాన్ని పెంచడానికి సామరస్యంతో ప్రయత్నించడం మనకెంతో అవసరం. మన సంస్థాగత సంస్కృతిలో ఒక ముఖ్య ప్రత్యేకత ఇక్కడ శాశ్వతంగా ఆధికస్య-అధికం అనేకోరికలు విలవిల్లాడడం కావాలి. వేగం కొద్దిపాటిగా మందగించినట్లయితే మన సభ్యులందరి ప్రాణాలు గిలగిలలాడసాగి తిరిగి వారు పూర్తి శక్తితో ఉద్యమించాలి. దూరాలు అధిగమించబడుతూ ఉండాలి. గమ్యాలు దాటుతూ ఉండాలి. ప్రతిఒక్కరూ ఉద్యమానికి వీలైనంత సమయం ఇవ్వడానికి ప్రయత్నిస్తూ ఉండాలి. ఉద్యమం కోసం ప్రతిఒక్కరూ రోజు తన సామర్థ్యంలో ఎంత భాగం వినియోగించగలడో, వినియోగించాలి. రేపు మరింత ఎక్కువగా వినియోగించాలనే ఆలోచనతో ప్రక్కమీదవాలాలి.

ఈ సందర్భంలో ఎంతో ముఖ్యమైన సలహాలు కొన్ని ఇవ్వబడుతున్నాయి. నా దృష్టిలో ఇందుకోసం మనం మనలో ఆచరణాత్మక స్వభావం కలిగి ఉండటం, పటిష్టమైన పనులు చేపట్టే స్వభావం కలిగి ఉండటం మొదటి అవసరం. ఆవేశపూరితంగా వ్యవహరించే బదులు బుద్ధీ, తర్కం ఉపయోగించి వ్యవహరించడం అవలంబించాలి. ఇందుకోసం కొన్ని విషయాలను మనం నిర్ణయించుకోవాలి. కొన్ని కట్టుబాట్లను కూడా స్వయంపై విధించుకోవాలి. మనం క్రియాశీలక ప్రయోజనం గల విషయాల గురించే చర్చించాలి. ఇతరుల ఈ విషయాన్నుండి క్రియాశీలక స్ఫూర్తి పొందటం స్పష్టంగా కనబడుతూ ఉంటే లేక మీరే స్వయంగా ఈ విషయంలో ఆచరించే యోగ్యత కలిగి ఉండాలి. ఏ పనులనైతే మీరు సమర్థవంతంగా చేయగలుగుతారో వాటిపైనే సంభాషించుకోండి. మీకు సంబంధం

లేని పనులు, మీలో పనిని నిర్వర్తించే శక్తి-సామర్థ్యాలు మీలోనే లేనప్పుడు, ఆ విషయాలపై వాదోపవాదాలు మీ సమయాన్ని వృధా చేయకుండా, మీ స్వభావానికి కూడా చెడుగు చేస్తాయి. ఆచరణ విముఖత, నిష్ప్రయోజనమైన వాదోపవాదాల ద్వారా మానసిక విశృంఖత్వపు పోకడ జనింపజేస్తుంది. ఈ పోకడలు జనించిన మనిషి ఆచరణారంగంలో ఎందుకూ పనికిరాడు. ఏ పనులు చేసే సామర్థ్యం అయితే మనలో లేదో వాటి విషయంలో వ్యర్థమైన వాదోపవాదాలు దైవానికి ఎంతో అయిష్టకరమైనవి.

"యా అయ్యుహల్లజీన ఆమనూ లిమ తఖూలూన మాలా తఫ్అలూన్, కబుర ముఖ్తన్ ఇందల్లాహి అన్తఖూలూ మాలా తఫ్అలూన్" (సఫ్-2,3)

"విశ్వాసులారా! మీరు చేయని విషయాన్ని చేస్తాము అని చెబుతారెందుకు? మీరు చేయని దానిని చేస్తాము అని చెప్పటం అల్లాహ్ దృష్టిలో అత్యంత అప్రియమైన విషయం."

ప్రఖ్యాత ఇస్లామీయ విద్వాంసులు మౌలానా సయ్యద్ అబుల్-అలా-మౌదూదీ (రహ్మాలై)గారు ఈ ఆయతు వివరిస్తూ ఇలా వ్రాశారు. "ఒక నిజమైన ముస్లిం మాటల్లో, చేతల్లో పొంతన ఉండాలి. చెప్పిన దాన్ని చేసి చూపాలి, చేసే సంకల్పం, ధైర్యం లేకుంటే ఆ విషయం నోటితోనూ పలకకూడదు. మహాప్రవక్త (సఅసం), ఆయన సహచరుల ముఖ్యమైన ప్రత్యేకతేమిటంటే వారు ఎంతో కార్యశీలురు. తక్కువగా మాట్లాడేవారు-పనులు ఎక్కువగా చేసేవారు. ఇరవైమూడు సంవత్సరాల దైవదౌత్య జీవితంలో మహాప్రవక్త (సఅసం) మొత్తం సంభాషణ (కేవలం వ్యక్తిగత, ప్రయివేటు సంభాషణ, నిర్మొహమాటపు సంభాషణతో సహా) చర్చలు, ప్రసంగాల రికార్డు కేవలం కొన్ని పేజీల పుస్తకం (హదీసు పుస్తకం) పై ఆధారపడి ఉండటం అబ్బురపరచే విషయం. ఇందులో కూడా అధిక భాగం దైవ ప్రవక్త (సఅసం) అలవాట్లు, ఆచరణలు, అనుచరణలు కళ్ళారా చూచిన దైవప్రవక్త (సఅసం) ఆచరణలు-అలవాట్ల గురించినవే. మరోపెద్ద భాగంలో కొన్ని విషయాలు పదే-పదే రిపీట్ అయ్యాయి. తద్భిన్నంగా ఆయన ఆచరణలో పెట్టిన అసంఖ్యాక ప్రయత్నాలు, ఆ వైనం ఎలా ఉందంటే ఇరవైమూడు సంవత్సరాల అతిస్వల్ప వ్యవధిలో ఆయన (సఅసం) మానవజీవిత చరిత్రలోనే మహోన్నత విప్లవం సాధించారు.

రెండవ విషయం ప్రతిఒక్కడూ తాను ఏం చేస్తున్నాడో? ఉద్యమం తనకు

ఇచ్చినదానిలో ఎంతవరకు తిరిగి చెల్లించ గలుగుతున్నాడో? నిరంతరం గమనిస్తూ ఉండాలి. లేక మరింత సరైన మాటల్లో చెప్పాలంటే ఉద్యమం అతని కోసం ఖర్చు చేస్తున్న దానికీ అతడెంత లాభాన్ని చేకూర్చుతున్నాడో గమనిస్తూ ఉండాలి. ఈ పరిశీలన ప్రతిరోజూ చేసుకుంటూ ఉండాలి. ఉద్యమానికి ప్రతిరోజూ ఎంతో కొంత ఇచ్చే ప్రయత్నం చేయాలి. మన ప్రయత్నాల ద్వారా ఉద్యమం ప్రతిరోజూ కొన్ని అడుగులైనా ముందుకు సాగాలి. ఉద్యమంకోసం ఫలితం, గమ్యంవైపు సాగుదల పరంగా మనం ప్రతిక్షణం ప్రయోజకారి కావాలి.

ఇంకా ప్రతి ఒక్కరూ తన శక్తి-యుక్తుల్ని, యోగ్యతలను పరిపూర్ణంగా వినియోగిస్తున్నాడా? అతని వేగం అతని సామర్థ్యానికి తగ్గట్టుగా సరైన నిష్పత్తిలో ఉందా? సాటి ఉద్యమాలలో అతని ప్రత్యర్థి పనిచేస్తున్న వేగానికి సమానమైన వేగంతో అతడు పని చేస్తున్నాడా? అతని సామర్థ్యం ప్రపంచంలోని ప్రయోజన కారులైన వారి సగటు సామర్థ్యానికి కనీసం సమానంగా ఉందా? అని కూడా చూసుకోవాలి.

ప్రస్తుతం మన ఉద్యమం ఉన్న దశను బట్టి దాని దృష్టిలో ప్రాథమిక కర్తవ్యం వ్యక్తుల శిక్షణా కార్యక్రమం. ప్రతిరోజు ఎంతమంది జీవితాలలో మార్పుతెచ్చే ప్రయత్నం చేస్తున్నారు? ఎంతమంది జీవితాల్లో ఎంతమేరకు మార్పురావడానికి కారకులవుతున్నారు? ఎన్ని నెలల్లో ఒక మనిషికి ధర్మానికి సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయగలుగుతున్నారు? ఎన్ని నెలల్లో ఒక అసోసియేట్‌ను తయారుచేస్తున్నారు? ఎన్ని నెలల్లో ఒక విద్యార్థిని మెంబర్‌గా చేస్తున్నారు?.... ప్రతిఒక్కరూ చూసుకోవాలి. తమ పూర్తి ఉద్యమ జీవితంలో ఒక్క వ్యక్తినికూడా మార్చలేకపోయిన ఎందరో మెంబర్ల గురించి నాకు తెలుసు. ఒక వేళవారు ప్రయత్నం చేసినా, ఫలితాలు లభించకపోతే అది వేరే విషయం. మరి ఇలాంటి మెంబర్ల ఉనికి వల్ల సంస్థకు ఒనగూడేదేమిటి? వ్యక్తులను తీర్చిదిద్దటమే కాకుండా ఇంకెన్నో పనులు మన దృష్టిలో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమతమ యోగ్యతను గుర్తించాలి. మరి ఆ యోగ్యత వల్ల ఉద్యమానికి ఏ మేరకు ఆచరణాత్మక ప్రయోగం చేకూర్చుతున్నారో పరిశీలించుకోవాలి. వ్యక్తులే కాకుండా యూనిట్లు కూడా తమ తీరూ-తెన్నులను బేరీజు వేసుకోవాలి. తమ వేగాన్ని నిర్ధారించుకోవాలి. గమ్యదిశలో ఎంత దూరం ప్రయాణించామో, ఆశించిన ఫలితాలు రాబట్టగలుగుతున్నామా? లేదా? కూడా

చూడాలి. అంటే పర్యవేక్షణా విధానం అవలంబించాలి. "మేనెజ్‌మెంట్" పరిభాషలో చెప్పబడే "ఆశయాల ద్వారా నిర్వహణ" (Management by Objectives) అన్న విధానాన్ని అవలంబించాలి. ఆశయాలను ముందుంచుకొని స్వల్పకాలిక ప్రణాళికలు రూపొందించుకోవాలి. గమ్యదిశవైపు పయనాన్ని నిర్ధారించుకునేందుకు కొలమానాలను (Parameters) కూడా రూపొందించుకోవాలి. దాని ఆధారంగా ప్రతి వ్యక్తి సేవలు, పూర్తి సంస్థ యొక్క పనితీరును పరిశీలించుకుంటూ ఉండాలి. కేవలం వనరులపైనే దృష్టి ఉంచకూడదు. లక్ష్యాలు, గమ్యం పై కూడా దృష్టి ఉంచాలి. కొన్ని వనరులను ఉపయోగించి, కొన్ని రోటిన్ కార్యక్రమాలు అమలుపరచి, నిర్వహణ వ్యవస్థ సక్రమంగా నిర్వహించి సంతృప్తి పడకుండా, లక్ష్యం ఏ మేరకు సిద్ధించిందో చూడాలి. ఎస్.ఐ.ఓ. ఆశయాల దృష్ట్యా వేగాన్ని ఈ క్రింది ప్రాతిపదికల ఆధారంగా పరిశీలించవచ్చు

- ❒ అసోసియేట్‌ల వృద్ధిరేటు.
- ❒ ధర్మ పరిజ్ఞానం లేని విద్యార్థులను ధార్మిక స్పృహ కలవారిగా మరియు ధర్మాన్ననుసరించే విద్యార్థులుగా మార్చిన రేటు.
- ❒ వివిధ రంగాలలో ప్రతిభావంతులను తయారుచేసిన రేటు.
- ❒ ముస్లిమేతర విద్యార్థులకు వాస్తవ రూపంలో ఇస్లాంను పరిచయం చేసిన రేటు.
- ❒ విద్యా సంస్థల నుండి చెడును పూర్తిగా అంతం చేసిన రేటు.

ఇదే విధంగా విద్య, చిల్డ్రన్ సర్కిల్‌ల విషయాలలో కూడా ఇలాంటి ప్రాతి పదికలను నిర్ధారించుకోవచ్చు. ఈ ప్రాతిపదికలకనుగుణంగా అభివృద్ధి జరుగుతూ ఉంటే... ఈ అభివృద్ధిరేటు ఉత్థానదిశలో ఉంటే సరి! లేకుంటే మీరెన్ని 'ఇజ్తిమా'లు నిర్వహించినా, ఎన్ని ఆఫీసులు తెరచి ఎన్ని చర్చలు జరుపుకున్నా, మీ అర్థంలేని కార్యాలవల్ల 'అధర్మం' ఒక్కడుగు వెనుకకు జరగడం కానీ, 'ధర్మం' ఒక్కడుగు ముందుకెళ్ళడంగానీ జరగవు.

ప్రియ మిత్రులారా! కాలం వేగంగా పయనిస్తుంది. ఇరవై ఒకటో శతాబ్దంలో సంవత్సరం, నెల, వారాలు కాలానికి ప్రమాణాలు కాక మైక్రోసెకను (సెకనులో

పది లక్షవ వంతు), నానోసెకను(సెకనులో మిలియన్‌వ వంతు), పీకోసెకను (సెకనులో వేయ్యి మిలియన్‌వ వంతు)లు కాలానికి ప్రమాణాలు అవుతున్నాయి. ఇటువంటి యుగంలో ఫలితాలపై దృష్టి సారించకుండా, నత్తనడక పయనంతో, క్రియాత్మక పనులు చేపట్టకుండా కేవలం పనికి మాలిన సంభాషణల ద్వారా 'విప్లవం' తేడానికి ప్రయత్నిస్తే.... కాలం మమ్మల్ని నలగద్రొక్కి మనకు తెలియకుండానే వేల మైళ్ళు ముందుకు సాగిపోతుంది.

6

ప్రావీణ్యం

ఒక అపరిచిత విద్యార్థి సంస్థకు పరిచయమౌతాడు. ఎంతో ఆసక్తితో అతడు "వీక్లీ ప్రోగ్రాం" లో పాల్గొనడానికి వస్తాడు. సభాస్థలి వద్ద సమయానికి అతనికెవ్వరూ కనిపించరు. పదిహేను నిమిషాల తరువాత ఒక్కొక్కరు రావటం మొదలెడతారు. ఇరవైనిమిషాల తరువాత కార్పెట్‌ను వెతకడం ప్రారంభిస్తారు. ఎలాగో ఓ కార్పెట్‌ని వెతికి తీస్తారు. ఎన్నాళ్లనుంచో దుమ్ములోపడి ఉన్న కార్పెట్ అది. చివరకు దాని దుమ్ము దులిపి నేలపై పరచటం జరుగుతుంది. ముస్తాబై సభకు వచ్చిన వారు ఇబ్బంది పడుతూనే దానిపై కూర్చుంటారు. అంతలోనే మరో హడావిడి ! అందరూ కలిసి ప్రోగ్రాం కాపీ వెతకటం ప్రారంభిస్తారు. ప్రోగ్రాం ఏమిటో ఎవరికీ తెలీదు. సభ నిర్వాహకులు అప్పటికీ రాలేదు. నలభై నిమిషాల తరువాత ప్రోగ్రాం ప్రారంభమవుతుంది. ఖుర్‌ఆన్ పారాయణం చేసే వ్యక్తి మొదటి వచనాన్నే తప్పుగా పఠిస్తాడు. తర్జుమాలో కూడా ఎన్నో ఉచ్చారణ దోషాలు దొర్లుతూ ఉంటాయి. ఇరవై నిమిషాల కార్యక్రమం నలభైనిమిషాల వరకు సాగుతుంది. వెంటనే మరో ఉపన్యాసం ప్రారంభమవుతుంది. ఇప్పటికీ వినీ-వినీ విసుగెత్తిన పాతపాటలన్నీ అందులో ఉంటాయి. బోరుకొట్టించే ఉపన్యాస తీరువల్ల ప్రేక్షకులు మరింతగా విసుగెత్తిపోతారు. ఎవరేమనుకుంటారోనని సభనుండి బయటికి వెళ్ళక అక్కడే ఉండి ఏదో ఆలోచిస్తూ కూర్చుంటారు ప్రేక్షకులు. ఈ తతంగాన్ని జాగ్రత్తగా గమనిస్తున్న ఆ అపరిచిత వ్యక్తి అచటి నుండి వెళ్ళిపోతాడు.

ఇంతలోనే అతనికి ఇంకో ప్రోగ్రాం గురించి తెలుస్తుంది. అతి త్వరలోనే ఒక "క్యాంప్" జరగనుందని అతనికి తెలుస్తుంది. ఆ "క్యాంప్"లో పాల్గొనేందుకు అతడు

బయలుదేరుతాడు. ఇవ్వబడిన అడ్రస్ దొరక్క ఇక్కట్లపాలై చివరకు సభాస్థలికి చేరుకుంటాడు. అక్కడ విశ్రాంతి కొరకు అతనికి కెటాయించబడిన గదిలో అర్థనామందం ధూళి పేరుకుని ఉంది. స్నానాల గదులు అనేకం ఉన్నాయి. కాని నీటి సరఫరా ఒక్కదానిలో లేదు. ఇక్కడ కూడా ప్రోగ్రాం అలస్యంగా ప్రారంభమైంది. నిర్వాహకులు ఎవ్వరూ సమయానికి రాలేదు. ప్రారంభోపన్యాసం అర్థం కానట్టుగా ఉండింది. మధ్యలో మైక్ కూడా ఎన్నోసార్లు అంతరాయం కలిగించింది. వక్తలు తమకు కెటాయించిన సమయాలకు మించి ప్రసంగించటం వల్ల సభ అర్థగంట ఆలస్యంగా ముగిసింది. అందరూ మధ్యాహ్న భోజనం కోసం అరుదెంచారు. భోజనం ఇంకా తయారు కలేదని తెలిసింది. కాలయాపన కోసం నేను కొన్ని పుస్తకాల్లో తలదూర్చాను. అవి సంస్థ సాహిత్య పుస్తకాలు. అందులో ఒక ఫోల్డర్ (కరపత్రం) కనిపించింది. నాణ్యమైన ముద్రణేకాని అసంబంధ్ధమైన రంగుల ఎంపిక, కళావిహీనమైన 'ఆర్ట్ వర్క్'ల' ద్వారా ఆ ఫోల్డర్ రూపొందించబడింది. పైగా భాషాపరంగా ఎన్నోదోషాలు, ముద్రణాదోషాలు అందులో ఉన్నాయి. అంతలోనే భోజనంతయారై వచ్చింది. నోరూరించే ఆ వంటకం అందరికి సరిపోలేదు. కొద్దిమంది తినగానే అయిపోయింది. మళ్లీ వంట చేయాల్సివచ్చింది. ఫలితంగా రెండవ ప్రోగ్రాం మరోగంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఇంటికి తిరిగి వెళ్తుండగా "యూనిట్ ప్రసిడెంట్" గారు పరీక్షల్లో ఫేలయ్యారని తెలిసింది. ఇళ్ళకు వెళ్లేముందు కొద్దిసేపు ఆఫీసులో విశ్రాంతి తీసుకుందామని అనుకొని అక్కడికి వెళ్ళాను. అక్కడికి వెళ్ళేసరికి తాళం చెవులు ఎవరి దెగ్గరున్నాయో తెలీదు. అరగంట వెదికి చివరకు తాళం విరగొట్టాను. తలుపులు తెరిచేసరికి చిందరవందరగా పడిఉన్న కుర్చీలు, దుమ్ముపేరుకుని ఉన్న 'టేబుల్' దర్శనమిచ్చాయి. దుమ్ముదులిపి కుర్చీలపై కూర్చున్నాను. టేబుల్ పై అస్తవ్యస్తంగా ఉన్న కాగితాలు, నోటివరకు నిండి బయటికి తొంగిచూచేట్లుగా కనిపించిన 'డస్ట్‌బిన్' లోని చెత్త మరింత విసుగును పుట్టించాయి. ఈ వాతావరణాన్ని చూచిన ఆ అపరిచిత వ్యక్తి ఇంటికి వెళ్ళిపోయాడు. కొద్దిసేపు ఆలోచించి తల విదిల్చాడు. "ఈ అధునాతన యుగంలో ఈ అసమర్థులు ఏ పనీ చెయ్యలేరు." అన్న నిర్ణయానికి వచ్చి తనదైన లోకంలో లీనమయిపోయాడు.

అనుదినం మనం నిర్వహించే కార్యక్రమాలలో ఉండే లోపాలను ఈ కథనం ద్వారా మీకు తెలుపడం జరిగింది. వివిధ సందర్భాలలో బహిర్గతమయ్యే లోటుపాట్లను మీరు గమనించి ఉంటారు. ఈ లోపాలన్నింటికీ కారణం మన సంస్థ సభ్యులలో "నాణ్యతకు సంబంధించిన అవగాహనాలేమి?" ఉండటమేనని తెలుస్తోంది. ఈ అంశం (నాణ్యత) పై కొన్ని ముఖ్య విషయాలు గమనించవలసి ఉంది.

● నాణ్యత (Quality) అంటే....

ఒక వస్తువు (ఫోల్డర్, మ్యాగజైన్...) లేదా ఒక పని (ఇజ్తిమా, క్యాంప్....) నాణ్యతగలదని అనిపించుకోవడానికి, సంబంధిత ఆశయాల ప్రాప్తికై ఉద్దేశించిన సుగుణాలన్నీ అందులో ఉండాలి.

ఈ విధంగా ఒక ప్రోగ్రాం (ఇజ్తిమా) నాణ్యతతోకూడినదని అనడానికి అందులో ఈ విషయాలు ఉండాలి.

- ❑ ప్రోగ్రాం సమయానికి ప్రారంభం కావాలి.
- ❑ ఉపన్యాసాలు మనసుపై చెరగని ముద్రవేసేవిగా ఉండాలి.
- ❑ సరైన టాపిక్ (విషయాలు)లను ఎన్నుకోవాలి.
- ❑ ఇవ్వబడిన సమయంలోనే ఉపన్యాసాలు ముగించాలి.
- ❑ సభ్యులు తమకు కెటాయించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలి.
- ❑ ప్రేక్షకులందరూ సంతృప్తిచెంది, తిరిగి వెళ్ళేటప్పుడు ఏదో పొందామన్న సంతోషం వారిలో వ్యక్తమయ్యేలా కార్యక్రమాలను రూపకల్పన చేయాలి.

● ఒక 'ఫోల్డర్' లేదా 'మ్యాగజైన్' నాణ్యవంతమైనదిగా ఉండాలంటే.... అందులో ఈ క్రింది విషయాలు ఉండేలా చూడాలి.

- ❑ సరైన టాపిక్ (విషయాలు)లను ఎన్నుకోవాలి.
- ❑ ప్రసంగాలు, ప్రసంగకర్తల వివరాలు అందులో ఉండాలి.

- ❑ సరైన గెటప్ వచ్చేట్లుగా రంగుల ఎంపిక చేయాలి.

● ఒక కరపత్రం ప్రమాణబద్ధమైనదనడానికి....

- ❑ దాని భాషాశైలి, వ్యాకరణం, విషయం సరైనవిగా ఉండాలి.
- ❑ ముద్రణ అకర్షవంతంగా ఉండాలి.
- ❑ అచ్చుతప్పులు ఉండకూడదు.

● ఒక యూనిట్ ప్రభావంతమైనది అంటే దాని మతలబు ఇది.

- ❑ సంవత్సరం పాటు చేపట్టే కార్యకపలాపాల ద్వారా వారు సాధ్యమైనంత ఎక్కువ మందిని ప్రభావితం చేయాలి.
- ❑ ఆశయసాధనతో అనుదినం ముందడుగు వేస్తూ ఉండాలి.

"నాణ్యత" అనేది ఆశయాలతో ముడిపడి ఉంది. ఆశయాలను విస్మరించి నాణ్యతను అందుకోలేము. ఒక వస్తువు నాణ్యతతో కూడినదై ఉందా? లేదా? అన్న విషయాన్ని పసిగట్టాలంటే అందులో దశలవారిగా ఈ క్రింది విషయాలను పరిక్షించాలి.

- ❑ ఆ వస్తువు (లేదా పని) ఆశయాలు, లక్ష్యాలు ఏమిటో నిర్ధారించాలి.
- ❑ ఆ వస్తువు (లేదా పని) లో ఉండాల్సిన ప్రత్యేకతలేమిటో చూడాలి.
- ❑ ఆ వసువు (లేదా పని)లో మీరు నిర్ధారించిన ప్రత్యేకతలు ఏమేరకు ఉన్నాయో చూడండి.

ఉదాహరణకు వారానికోసారి జరిగే 'ఇజ్తిమా'ను తీసుకోండి. దాని ఆశయాలు ఈ విధంగా ఉండాలి.

● ఆశయం

- ❑ ఇజ్తిమాలో హాజరైన విద్యార్థుల సర్వతోముఖ సంస్కరణ.
- ❑ కనీసం యాభైమంది విద్యార్థులలో ఇస్లాం పట్ల సరైన అవగాహనను

నూరిపోయటం. ఇస్లామీయ ఆశయాలకనుగుణంగా వారిని క్రియాశీలురుగా మలచటం.

● ప్రత్యేకతలు

- ❑ ఇజ్తిమా కోసం రూపొందిచబడే ప్రోగ్రాం అన్ని విధాల ప్రభావవంతంగా, ఆసక్తికరంగా ఉండాలి. పాల్గొన్నవారు నాలుగు కాలాలపాటు గుర్తుంచుకునేలా ఉండాలి ప్రోగ్రాం.
- ❑ అందుకోసం దాదాపు రెండొందల మంది విద్యార్థులను కలుసుకోవాలి. ఇజ్తిమాకోసం వారిని ఆహ్వానించాలి.
- ❑ ప్రోగ్రాం సమయానికి ప్రారంభం కావాలి.
- ❑ కెటాయించిన సమయాల్లోనే ఉపన్యాసాలు ముగించాలి.
- ❑ స్టేజి, స్పీకర్, కుర్చీలు వేయడం మొదలగు పనులను ముందే పూర్తి చేసుకోవాలి.
- ❑ నిర్వాహకులందరూ ఓ అరగంట ముందే హాజరుకావాలి.
- ❑ ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరికీ ఆహ్వానం పలకాలి.
- ❑ ప్రసంగించబోయే విషయాలపై ప్రసంగకర్తలందరూ పూర్తిగా తయారైరావాలి...

● నాణ్యత యొక్క ప్రాముఖ్యత

ఆశయ సాధన కోసం కేవలం చెమటోడ్చి శ్రమిస్తే చాలదు. ఆ శ్రమ నాణ్యతతో కూడినదై ఉండాలి. ఆశయాలను సాధించాలంటే నాణ్యతతో కూడిన పనులు చేయాలి. ప్రామాణికమైన పనులు, ఆశయాలను త్వరగా సాధించటానికి దోహదపడతాయి. నాణ్యవంతమైన పనుల వల్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. నాణ్యమైన పనుల వల్ల మీ శక్తీయుక్తులు,మీ వనరులు వృధాకావు. దీనికి వ్యతిరేకంగా నాణ్యత లోపించిన పనులు ఆశయసాధన తగ్గించటమే గాకుండ

ఒక్కొక్కసారి ఆశయాలనుండి కూడా దూరం చేస్తాయి. నాణ్యతలోపించిన పనుల వల్ల నమ్మకం వమ్మవుతుంది. ప్రజలు మన నుండి దూరమవుతారు. ప్రతిష్ఠ దెబ్బతింటుంది. శక్తీయుక్తులు, వనరులు కూడా వృథా అవుతాయి.

నేటియుగంలో 'నాణ్యతకు' ఎనలేని ప్రాధాన్యత ఉంది. ప్రతి పనిలో 'నాణ్యత' పరికించబడుతుంది. ప్రాశ్చాత్యదేశాలలో ఆడపడుచులకు వంటగది, ఇంటినిర్వహణలలో "క్వాలిటీ మేనేజ్‌మెంట్" (నాణ్యత నిర్వహణ)లో ట్రైనింగ్ ఇవ్వబడుతుంది. నాణ్యతే ప్రాశ్చత్యదేశాల విజయరహస్యం. మేము విద్యార్థులుగా ఉన్నప్పుడు, అమెరికాలో ప్రచురితమైన ఇంజనీరింగ్ పుస్తకాలలో ఒక్క అచ్చుతప్పైనా వెతకాలని షరతులు పెట్టుకునేవాళ్ళము. కాని అందులో ఒక్క తప్పు కూడా తీయలేక పోయేవారము. ఈ నాటి మన పుస్తకాలలో అనేక తప్పులు ఉంటాయి. కాని ప్రాశ్చాత్యపుస్తకాలలో ఎంతగావించినా ఒక్కతప్పు దొరికేది కాదు. ప్రపంచవ్యాప్తంగా పనిచేసే క్రిష్టియన్ మిషనరీలుగానివ్వండి, భారతదేశంలో సంఘ పరివార్ క్రమవికాసం కానివ్వండి - వాటి రహస్యం ఈ క్వాలిటీయే. వారి ప్రతిభానైపుణ్యాలు, వారి సంస్థల నాణ్యత, వారి ప్రచురణల నాణ్యతయే వారిని ప్రసిద్ధికెక్కేలా చేసింది. ఇస్లాంలో కూడా 'క్వాలిటీ'కు ఎనలేని ప్రాముఖ్యత ఉంది. పరిశుద్ధతకు సంబంధించిన నియమాలు, వుజూలో నింపాది, నమాజ్‌లో ఏకాగ్రత, ఉపవాసంలో నోటిని అదుపులో పెట్టుకోవడం, ధర్మసమ్మత సంపాదన, వాణిజ్యానికి సంబంధించిన స్పష్టమైన నియమాలు, ఖుర్ఆన్ పారాయణంలో క్రమబద్ధత-ఇత్యాదివన్ని 'క్వాలిటీ'ని దృష్టిలో ఉంచుకొని చెప్పబడినవే. దివ్యఖుర్ఆన్ లో ఇలా ఉంది.

"అది మా గ్రంథం అవునో, కాదో అని మీకు సందేహం ఉన్నట్లయితే దాని వంటి ఒక్క సూరానైనా మీరు వ్రాసి తీసుకురండి. అల్లాహ్ తప్ప మీ సహచరులందరినీ పిలుచుకోండి."(అల్ బఖర:23) చేయబడిన ఛాలెంజ్, హదీసులోని ఉన్నతమైన భాష, సహాబాల చారిత్రాత్మక ధర్మజ్ఞానం మొదలగునవన్నీ నాణ్యతను మేలుకొలిపెందుకే ఉన్నాయి. అందుకే సంస్థాగత సంస్కృతిలో మనం చేపట్టే ప్రతి పని, ప్రతి వస్తువు నాణ్యవంతమైనదిగా ఉంచడానికి ప్రాముఖ్యత నివ్వాలి.

● నాణ్యతకు సంబంధించి సరికొత్త భావనలు

నాణ్యతతో కూడిన పనులు చేయటం, నాణ్యత నెలకొల్పడం, నాణ్యత నిర్వహణ ఇవన్నీ ఈ ఆధునికయుగంలో ఒక ప్రక్రియగా పరిణమించింది. దీనికి సంబంధించి అనేక సిద్ధాంతాలు ఉన్నాయి. దృక్పథాలు ఉన్నాయి. వాటిని చాటిచెప్పే వేలాది పుస్తకాలు వ్రాయబడ్డాయి. ప్రజలకు నాణ్యత నిర్వహణపై శిక్షణకూడా ఇవ్వబడుతుంది. కంపెనీలలో నాణ్యత కాపాడే (Quality Managment) ప్రత్యేకవిభాగాలు నెలకొల్పబడ్డాయి. 'క్వాలిటీ మేనేజ్‌మెంట్' (నాణ్యత నిర్వహణ)పై సరికొత్త భావనొకటి సంచలనం సృష్టించింది.

అదే 'జీరో డిఫెక్ట్' (Zero Defect) భావన. దీనిని ఫిలిఫ్ క్రాస్-బై 1961లో ప్రతిపాదించాడు. అందులో అతడిలా అభిప్రాయపడ్డాడు :

"సాధారణంగా మానవుల వల్ల జరిగే తప్పులు ఏకాగ్రత లోపం వల్లనే జరుగుతాయి. కాని విషయ పరిజ్ఞానం లోపించడం వల్ల కాదు. ఎప్పుడైతే మనం తప్పును అనివార్యంగా భావిస్తామో, అప్పుడే ఏకాగ్రత లోపిస్తుంది. ఒకవేళ మనం ఏకాగ్రతతో పని ప్రారంభిస్తే మొదటి దశలోనే అనేక లోపాలను దూరం చేసుకోగలుగుతాము. మనలో ప్రతి ఒక్కరూ ఉత్తమదిశలో (మెరుగైన దిశలో) పయనిస్తూ, విజయం ఒక 'యాత్ర'లాంటిదని, 'గమ్యం' మాత్రం కాదని తెలుసుకోవాలి."

మనం అప్రమత్తంగా ఉండే విషయాల్లో తప్పులు ఎంతమాత్రం దొర్లవని 'క్రాస్-బై' (Cross By) తేల్చిచెప్పాడు. మనం బ్యాంకు నుండి డబ్బు తీసుకునేటప్పుడు తక్కువ డబ్బుతీసుకుని బైటికి రావటంగాని, దారిలో నడుస్తూ మనం ఇతరుల ఇంట్లో జొరబడటంగాని జరగవు కదా! అని అతను అన్నాడు.

'జీరో డిఫెక్ట్' భావన వల్ల విశదమయ్యేదేమిటంటే సంస్థలోని ప్రతివ్యక్తి చిత్తశుద్ధితో, పూర్తి ఏకాగ్రతతో ప్రామాణికమైన పని చేయాలి. మనిషి తన వ్యక్తిగత వ్యవహారాలలో ఎంత అప్రమత్తంగా ఉంటాడో, సామూహిక వ్యవహారాల్లో కూడా అంతే అప్రమత్తంగా ఉండాలి. 'జీరో డిఫెక్ట్' భావన సంస్థకు సంబంధించిందని 'క్రాస్-బై' తెలియజేశాడు. ప్రతివ్యక్తి ప్రామాణికమైన పని చేసేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించటమే "జీరో డిఫెక్ట్" భావన ప్రధానాంశం.

అంటే ఎనిమిది గంటలకు ట్రైన్ ఎక్కాల్సిన వ్యక్తి, ఎనిమిదిన్నరకు స్టేషన్‌కు చేరుకుంటే... అతని గురించి మీరేమంటారు. అతన్ని మూర్ఖుని కింద జమకడతారు కదా! మరి అదేవిధంగా, పది గంటలకు ప్రోగ్రామ్ ప్రారంభమవుతుందని తెలిసికూడా పదిన్నరకు సభాస్థలికి చేరుకునేవ్యక్తిని కూడా మూర్ఖుడనే అనాలి కదా! మూడు గంటలలో పూర్తి చేయాల్సిన ప్రశ్నా పత్రంలోని మొదటి ప్రశ్నకే రెండు గంటల సమయాన్ని కేటాయిస్తే, అర్ధగంటలో ఉపన్యాసం ముగించాల్సిన వ్యక్తి ఇరవైనిమిషాల టైము ఉపోద్ఘాతానికే వెచ్చిస్తే అలాంటి వారు కూడా...

● పద్ధతులు

పరిస్థితులుల ఈ స్వరూపాన్ని సృష్టించడమెలా? మనం చేసే ప్రతి పని ప్రామాణికమైందిగా ఉండాలంటే ఏం చేయాలి? ఇందుకోసం దిగువ సలహాలు పాటించండి.

1. నాణ్యత విషయంలో మొదటి షరతు ఏమంటే, దాని నాణ్యత విషయంలో మనమందరం దృఢ వైఖరిని అవలంబించాలి. మన సభ్యులందరూ, ప్రత్యేకంగా అధికారులందరూ ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. అందుకోసం శ్రమించాలి కూడానూ. నాణ్యతకు విరుద్ధంగా ఏదైనా వ్యవహారం జరిగితే అది వారికి బాధ కలిగించాలి. ఫోల్డర్‌లలో తప్పులు దొర్లినా, ప్రోగ్రాములు అలస్యంగా ప్రారంభమైనా, ఉపన్యాసం ప్రభావవంతంగా లేకున్నా, రూపొందించిన కార్యాచరణలో లోపాలు ఉన్నా.... ఈ సంఘటనలు నిద్రాహారాలను మాన్పించాలి. ఖుర్రమ్ మురాద్ (రహ్మాలై) వ్రాసిన రెండు పుస్తకాల ముద్రణలో కొన్ని తప్పులు ఉండిపోయాయి. ఆయన ఈ సంఘటనపై ప్రొఫెసర్ ఖుర్షీద్ అహ్మద్‌కు ఒక ఉత్తరం వ్రాశారు. ఆ ఉత్తరంలోని ఒక్కోవాక్యాన్ని బట్టి, పుస్తకంలో దొర్లిన తప్పుల పట్ల ఖుర్రమ్ మురాద్ (రహ్మాలై) ఎంతగా కలతచెందారో అర్థమవుతోంది. ఆ ఉత్తరంలో ఆయన ఇలా వ్రాస్తున్నారు. "ఎంతోకాలం నిరీక్షించిన తరువాత ఎంతో శ్రమించి పిల్లలకోసం నాలుగు పుస్తకాలు తెచ్చాను. ముద్రణ, ఆర్ట్‌వర్క్ మొదలగువన్నీ బాగున్నాయి. కాని అచ్చుతప్పులు ఉండిపోయాయి. టైటిల్ వెనుక 'ప్రాఫెట్' (Prophet) కు బదులు 'ఫాపెట్' (Pophet) అని, పుస్తకంలోపల 'మై'(My) కు బదులు 'బై' (By) అని ఉంది. పుస్తకం గురించి నన్నెంతమంది పొగిడినా, ఈ పాటితప్పులవల్ల నా మనస్సు విరిగిపోయింది. వెన్ను విరిగినట్లయింది. "ఓ దేవా! నేనేం తప్పుచేశాను? ఏ పాపం చేశాననీ నాకీ

శిక్ష? అని దైవాన్ని వేడుకున్నాను. దాని వల్ల పేరు ప్రతిష్టలు దెబ్బతిన్నాయి. ముఖంచాటేసుకొని ఉన్నాను." పై సంఘటన వల్ల ద్యోతకమయ్యేదేమిటంటే నాణ్యత విషయంలో ఈ పాటి బాధ్యతా భావన అవసరం.

2. రెండోవిషయమేమంటే నాణ్యత విషయంలో మీరు ఎంతమాత్రం రాజీ పడవద్దు. నాణ్యత విషయంలో మీరు ఒకమారు రాజీపడితే లోపభూయిష్టకార్యాలకు ద్వారాలు తెరుచుకున్నట్లేనని మీరు గుర్తుంచుకోండి. నాణ్యత విషయంలో మీకు కొంత నష్టం వాటిల్లినా దానిని భరించుకోండి. నా సంస్థాగత జీవితంలో జరిగిన సంఘటన ఇది. ఒకమారు మేము 'సందేశ ప్రధానమైన ఉద్యమం' చేపట్టినప్పుడు దానికోసం 'స్టిక్కర్లు' ముద్రించాం. సాధారణంగా కంటికి కనబడని విధంగా అందులో ఒక తప్పు బయట పడింది. ధర్మజ్ఞానంలో సునిశిత దృష్టి గలవారే ఆ తప్పును వెలికితీయగలరు. ఉద్యమం ప్రారంభమయ్యేందుకు కేవలం ఒకరోజు మాత్రమే ఉంది. అధికసంఖ్యలో 'స్టిక్కర్లు' ముద్రితమై వచ్చాయి. ఈ 'స్టిక్కర్లు' నిలిపివేయాలని రాష్ట్ర అధ్యక్షులవారు నిర్ణయించారు. ఈ సంఘటన నాపై వేసినముద్ర ఇప్పటివరకూ చెరగలేదు. దాని ప్రభవం కూడా ఇప్పటికీ ఉంది. చూడడానికి రాష్ట్ర అధ్యక్షులవారు తీసుకున్న ఈ నిర్ణయంలో కొంత ఆర్థిక నష్టం వాటిల్లింది. పైగా మేము 'స్టిక్కర్లు' లేకుండానే ఉద్యమాన్ని చేపట్టాము. వాస్తవానికి ఈ నిర్ణయం వల్ల లాభమే కలిగింది. ఒకవైపు విద్యావంతులలో మా గౌరవం పెరగగా, రెండవవైపు ఆ నిర్ణయంలో పాల్గొన్న మాకందరికీ నాణ్యత యొక్క ప్రాముఖ్యత పట్ల సరైన అవగాహన కలిగింది. ఆ సంఘటన ప్రభావం మాపై ఇప్పటికీ ఉంది.

నాణ్యత విషయంలో సరైన అవగాహన లేకపోవడం, వెనకబడినతనానికి, పరిణతి చెందని మేధస్సుకు నిదర్శనం. జంతువులలో నాణ్యతపట్ల ఎలాంటి అవగాహన ఉండదు. ఇది కేవలం మానవుల ప్రత్యేకతే. మానవ జాతుల ప్రగతికి ఇదే సంకేతం.

3. మూడవ విషయమేమంటే 'నాణ్యత' ఆవశ్యకతను వివరిస్తూ మీ సంబంధీకులందరినీ జాగృతం చేయండి. వారికి నాణ్యతా ప్రాముఖ్యాన్ని తెలుపండి. నాణ్యవంతమైన ప్రోగ్రాములను, సభలను, సమావేశాలను ఏ విధంగా నిర్వహించాలో దానిపై లెక్చర్లు ఇవ్వండి. నాణ్యతకు విరుద్ధంగా ఏదైనా పని జరిగితే వెంటనే నోటీసు ఇవ్వండి. చేసిన తప్పును ఎత్తి చూపండి. నాణ్యమైన పనుల గురించి

తాకీదు చేస్తూ ఉండండి. ప్రజలలో నాణ్యతకు సంబంధించి సరైన అవగాహన వచ్చేటట్లు ప్రయత్నించండి. లోపభూయిష్ట పనులను నేర్పుతో ఏరి పారేయండి. నేను మహారాష్ట్రలో 'న్యూస్‌లెటర్ ' సంపాదకునిగా నియుక్తమైనప్పుడు నా సంపాదకత్వంలో న్యూస్‌లెటర్ మొదటి సంచిక ప్రచురితమైవచ్చింది. అందులో అనేక తప్పులు ఉన్నాయి. ఇది నా తొలి ప్రయత్నం వల్ల వచ్చిన న్యూస్‌లెటర్. ఈ లెటర్ తయారీలో రాష్ట్రఅధ్యక్షులవారు కూడా తగిన విధంగా ప్రోత్సహించారు. అందులో తప్పులు దొర్లినా ఏమనలేదు. కాని తప్పులున్న ఈ న్యూస్‌లెటర్ ను మాత్రం మనం విడుదల చేయలేమని నిక్కచ్చిగా చెప్పారు. పెద్ద-పెద్ద పత్రికల్లో కూడా కొన్ని తప్పులు ఉండనే ఉంటాయి.వాటిని ఇంత సీరియస్‌గా తీసుకోనవసరం లేదు. కాని ఈ లెటర్‌ను వెలువరింప చేసేందుకు నేను సకలయత్నాలూ చేశాను. కాని ఆయన తన నిర్ణయానికే కట్టుబడి ఉన్నారు. పైగా ఆయన రాత్రంతా మాతో పాటు కూర్చొని దాదాపు రెండు వేల కాపీలను సవరించారు. ఆ సంఘటన తరువాత నేను అచ్చుతప్పులు (ముద్రణ) విషయంలో అప్రమత్తంగా ఉంటాను. ఇతరులను జాగృతపరచేందుకు ఇది కూడా ఒక పద్ధతే. కంపెనీలలో ఉద్యోగులను జాగృతం చేసేందుకు కొన్ని ప్రత్యేక రోజులను 'క్వాలిటీడే' లేదా "ఉన్నత క్వాలిటీ దినోత్సవం"(Highest Quality Day) గా జరుపుకుంటారు. ఉదాహరణకు మనమెల్లప్పుడూ సమయపాలనను పాటించాలనుకోండి. ఈ వారంలో ఉపన్యాసాలు, ప్రోగ్రాములు, ఒక్క సెకను కూడా ఆలస్యం కావని నిర్ణయించు కోండి. న్యూస్‌లెటర్‌లో ఒక్క తప్పుకూడా ఉండదనీ, రమజాన్ నెలలో మారిచ్చే ఖుర్‌ఆన్ పఠనాకార్యక్రమంలో ఎవరూ ఒక చిన్న తప్పును కూడా తీయలేరని నిశ్చయించుకోండి. ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టడం వల్ల నాణ్యత పట్ల అవగాహన పెంపొందుతుంది. నాణ్యత మాధుర్యాన్ని అందరూ అస్వాదించ గలుగుతారు.

4. పనులను ప్రారంభించేముందు సరైన వ్యూహరచన చేసుకోండి. నాణ్యమైన పనులు చేయాలంటే వ్యూహరచన మొట్టమొదటి షరతు. సంక్షిప్త కార్యాచరణ, క్లుప్తకార్యాచరణలు కూడా చేపట్టండి. ప్రతి చిన్న పాటి విషయంలో కూడా ముందుగానే నిర్ధారితమై ఉండాలి. స్పష్టంగా ఉండాలి. ఏం చేయాలో? ఎప్పుడు చేయాలో? ఎలా చేయాలో? మొదలగు వివరాలన్నింటినీ ముందుగానే నిర్ణయించుకోండి. మీరు చేపట్టేపనిలో ఒక్కభాగం కూడా అస్పష్టంగా ఉండకూడదు.

ఎవరు చేస్తారు? ఎలా చేస్తారు? ఎప్పటివరకు చేస్తారు? ఎంతకు చేస్తారు? మొదలగునవన్నీ స్పష్టంగా ఉండాలి.

5. చేయబోయే పనులకు లక్ష్యాలను నిర్ధారించండి, (స్పష్టమైన లక్ష్యాలు) ఎంతకాలంలో పని పూర్తి చేయాలో, దానికి సమయం నిర్ధారించండి. ప్రతి పని విషయంలో దాని లక్ష్యమేమిటో, ఆ పని ఎవరు చేయాలో, ఎంతకాలంలో చేయాలో కూడా నిర్ణయించుకోండి. దానిని అక్షరాలా ఆచరణలో పెట్టండి. ఏదైనా పని ప్రారంభించేముందు దానికి సంబంధించిన పాక్షిక పనులను సాధ్యమైనంతవరకు ముందే చేసుకోండి. అప్పుడే మీరు నాణ్యమైన పనిని చేపట్టగలుగుతారు.

6. సింహావలోకనం చేస్తూ ఉండండి. ప్రతి పెద్ద పని తరువాత, ప్రాజెక్టు పూర్తయిన తరువాత, వారానికోసారి జరిగే ఇజ్తిమా తరువాత, క్యాంప్ తరువాత, ఉపన్యాసం తరువాత, ఫోల్డర్ ప్రింటై వచ్చిన తరువాత ఈ అవలోకనం జరగాలి. ఈ సందర్భంలో మెతక మైఖరినవలంబించకండి. తప్పులను అందరిముందు ఉంచండి. సూటిగా విమర్శించండి. అయితే ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎదుటివారిని కించపరచకండి. జాగ్రత్తగా ఉండండి. అంటే తప్పులు ఎవరికి తెలియపరచవద్దని, వాస్తవమేమిటో బయటపడవద్దని అర్థం ఎంతమాత్రం కాదు. తప్పులలో ఒక్కొక్క విషయం గురించి క్లుప్తంగా చర్చించండి. తప్పులను నోట్ చేయండి. తప్పులు ఏవిధంగా దూరం చేయాలో ఆలోచించండి. తప్పులు దొర్లటానికి బాధ్యులెవరో గుర్తించండి. తప్పులను ఏవిధంగా దూరం చేయాలో, ఇతరులపై దాని ప్రభావమేవిధంగా పడుతుందో, దాన్ని దూరంచేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో అన్వేషించండి.

మీరు చేసే అవలోకనం నిజమైనదై ఉంటే దానివల్ల ముందు జరగబోయే పనులు నాణ్యమైనవిగా ఉంటాయి. పనిచేసే వాని అనుభవమూ పెరుగుతుంది. పైగా సభ్యులందరిలో నాణ్యమైన పనులు చేపట్టే సామర్థ్యమూ పెరుగుతుంది.

7. పని చేపట్టేందుకు తగిన కార్యదక్షత మీవద్ద లేకుంటే, మీరు సమర్థవంతుల సహాయం పొందండి. మీరు తెలుగులో మంచి రచయిత కాకపోయినా ఫోల్డర్ ముద్రించే ముందు ఒక రచయితకు చూపించండి. 'దర్సెఖుర్ఆన్' (ఖుర్ఆన్

పారాయణం) ఇచ్చే ముందు ఒక 'ఖారీ'కి ఒకసారి వినిపించండి. ప్రసంగాల విషయంలో ప్రముఖ వక్తలను సంప్రదిస్తూ ఉండండి.

● ఇవి నాణ్యతకు శత్రువులు

నాణ్యతకు అనేక శత్రువులు ఉన్నాయి. ఈ శత్రువుల పట్ల జాగ్రత్తగా ఉండండి.

1. బాధ్యతా భావన కొరత

మీ సభ్యులలో బాధ్యతారాహిత్యులు ఉంటే, వారు నాణ్యతకు శత్రువు ల్లాంటి వారు. వారిలో బాధ్యతా భావనను పెంపొందించండి.

2. అంకిత భావం లోపించడం:

కార్యనిర్వహణ పట్ల అంకిత భావంలోపిస్తే అది నాణ్యతను చెరపట్టిస్తుంది. కార్యనిర్వహణ సమయంలో సభ్యులందరూ ఏకాగ్రతను పాటించాలి.

1. వస్తువుల (విషయాల) అస్పష్టత

ప్రతి పని స్పష్టంగా ఉండాలి. చేయబోయే పనేమిటో స్పష్టంగా ఉండాలి. పనిచేసేవాడు పనిని స్పష్టంగా చేయాలి. ఎంత సమయంలో చేయాలో అదీ స్పష్టంగా తెలియాలి.

2. నియమాల ఉల్లంఘన

నిర్ధారించబడిన నియమాలు లేదా నిర్ధారించబడని నియమాలు రెండింటినీ అల్ప-అధిక తేడాల్లేకుండా అందరూ పాటించాలి. నియమాల ఉల్లంఘనకూడా నాణ్యతకు శత్రువులాంటిది.

3. స్వల్పకాలిక ఫలితాలపై శ్రద్ధవహించుట

దీర్ఘకాలిక ఫలితాలు కాకుండా, స్వల్పకాలిక ఫలితాలను మనం ప్రాముఖ్యా న్నిస్తాం. ఈ వైఖరివల్ల కూడా 'క్వాలిటి' దెబ్బతింటుంది. ఒక కాన్ఫరెన్స్ సందర్భంగా

మేము 'క్యాసెట్' తయారుచేయాలని నిర్ణయించాం. కాని క్యాసెట్ తయారీకి చాలా సమయం కావాలి. మావద్ద అంత సమయం లేదు. తక్కువ సమయంలో ఒకమంచి క్యాసెట్‌ను తయారుచేయడం దాదాపు అసంభవం. అప్పుడు మాలోని కొందరు "లేదని అనడంకన్నా, ఏదో ఒకటి తయారు చేసుకుంటే పోతుందిగదా!" అని అన్నారు. అప్పుడు ఎస్.ఐ.ఓ. మాజీ అధ్యక్షులు జనాబ్ అమీనుల్ హసన్ గారు క్యాసెట్ తయారుచేయదలచుకుంటే నాణ్యమైన క్యాసెట్ తయారుచేయండి, లేకుంటే మానేయండి అని తేల్చి చెప్పారు. ఇందులో మొదటి వారికి స్వల్పకాలిక లాభం చేకూరితే దీర్ఘకాలిక నష్టం వాటిల్లుతుంది. కాని రెండవ వారికి స్వల్పకాలిక నష్టం జరిగినా దీర్ఘకాలిక లాభం లభిస్తుంది.

4. గౌరవ మర్యాదల కొరత

ప్రతి పనికి కొన్ని గౌరవమర్యాదలు ఉంటాయి. వాటిని దృష్టిలో ఉంచుకొని ఆ పనిని చేయాలి.

5. ఆత్మపరిశీలనా కొరత

ఆత్మపరిశీలనా సదస్సులు జరగకపోవడం లేదా ఒకవేళ జరిగినా స్థూలదృష్టితో లాంఛన ప్రాయంగా జరగడం అని దీని అర్థం. ఈ రెండు విధానాలు నాణ్యతకు శత్రువుల్లాంటివే.

6. నాణ్యత అవగాహనాలేమి

ఉన్నతాధికారులు నాణ్యత విషయంలో అశ్రద్ధవహిస్తే, నాణ్యతను పురిగొల్పే చింతన వారిలో లేకుంటే అక్కడ నాణ్యత ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోతుంది మరీ!

7. ప్లానింగ్‌లో లోపాలు

ప్లానింగ్ చేయలేకపోవడం, వ్యూహరచన చేసేటప్పుడు తత్సంబంధిత విషయాలన్నింటినీ బేరీజు వేయలేకపోవటం, పాక్షికంగా పథకం వేసి చేతులు దులుపుకోవటం, విషయం లోతుల్లోకి పోకుండా ఉండటం, అన్ని కోణాలనుంచి కీడు ఎంచకపోవడం - ఇవన్నీ లోపభూయిష్టమైన ప్లానింగ్‌కి నిదర్శనాలు.

8. సమయపాలనను పాటించకపోవటం

ఇవ్వబడిన సమయానికి పని ప్రారంభించకపోవటం, నిర్ధారిత సమయానికి హాజరుకాకుండా ఉండటం, కెటాయించబడిన సమయంలో పని ముగించక పోవడం.... మొదలగునవి. పైగా నాణ్యతను, సమయాన్ని వృధా చేసేవాడిని - సమయమే వృధా చేసి వేస్తుంది అని ప్రవక్త (స) అన్నారు కూడా.

9. వాగ్దానభంగం

హజ్రత్ ఉమర్ (రజి) ఒక ఖైదీని మరణశిక్ష నుండి ముక్తి ప్రసాదించారు. ఎందుకంటే అతడు తనకివ్వబడిన కప్పులోని నీటిని తాగేంత వరకు తన్ను చంపవద్దని హజ్రత్ ఉమర్ (రజి)తో వాగ్దానం చేయించుకున్నాడు. తరువాత అతడు ఆ నీటిని పారవేశాడు. వాగ్దాన పాలన ఇస్లాం మౌలికాశం. ఎవరికన్నా ఏదైనా వాగ్దానం చేసినా, ఫలానా తేదీకల్లా, ఫలానా పనిని చేస్తానని మాటిచ్చినా, దాన్ని నిర్ధారిత సమయానికి నెరవేర్చాలి. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మనిషి పౌరుషానికి ప్రతీక. దీనివల్ల వ్యక్తిత్వం ఇనుమడిస్తుంది. వాగ్దానభంగం 'క్వాలిటీ'కి శత్రువుగా పరిణమిస్తుంది.

10. సంకల్పబలం లోపించటం

'నాణ్యత' సమర్థవంతులైన మానవుల ముఖ్యలక్షణం. వారు తాము తీసుకున్న నిర్ణయాల పట్ల నిలకడగా ఉంటారు. అనుకున్నది సాధించటంలో, ఆశయాలు నెరవేర్చటంలో వారు సిద్ధహస్తులు. వారి ధృఢసంకల్పాల్ని సడలించడం ఎవరితరం కాదు. బలహీన నిర్ణయాలు తీసుకొనేవారు, సంకల్పబలం లోపించినవారు, తమ నిర్ణయాలను పూటకోసారి మార్చుతూ ఉంటారు. వారి ఏ పనికూడా సమర్థవంతంగా చేయలేరు. ఇలాంటివారు 'నాణ్యత'కు బద్ధశత్రువులు. మన సభ్యుల్లో ఈ వైఖరి ఉంటే తొలుత దాన్ని మార్చేందుకు ప్రయత్నించండి. 'నాణ్యత' ఆధునికయుగపు ప్రత్యేకత. మెరుగైన ఫలితాలు సాధించాలంటే 'నాణ్యత' అవసరం. లక్ష్యం వైపు త్వరగా పయనించేందుకు, లక్ష్యసాధనావేగాన్ని పెంచేందుకు నాణ్యత ఎంతో దోహదపడుతుంది. నాణ్యత విశ్వాసాన్ని పెంచుతుంది. నాణ్యత ఇస్లామీ బోధనా సారాంశం. అంతేకాదు నాణ్యత మన సంస్కృతిలో అంతర్భాగం. మీ నాణ్యతలో లోపముంటే దాన్ని దూరం చేసుకునేందుకు ప్రతిన బూనండి. దృఢసంకల్పంతో ముందడుగు వేయండి.

7

ప్రజాసంబంధాలు

పేరొందిన ఒక వాణిజ్య సంస్థ తమ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రచురించిన పాఠ్యపుస్తకం మొదటి పేజీపై **"కొనుగోలుదారులను దైవంగా భావించండి."** అని వ్రాసి ఉంది. నిస్సందేహంగా ఈ వాక్యం బహు దైవారాధనతో కూడుకున్నది. కాని ఆధునిక యుగంలో కొనుగోలుదారులకు గల ప్రాధాన్యత ఏమిటో దీని ద్వారా తెలిసివస్తోంది. వాణిజ్యరంగంలో ప్రసిద్ధిచెందిన ప్రధాన సంస్థలు తమ ఉద్యోగులకు....

- ❐ ఆఫీసుకు విచ్చేసిన వారితో ఎలా మెలగాలి?
- ❐ వారిని సంతృప్త పరచడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- ❐ ఒకవేళ వారు కోపోద్రిక్తులైతే ఏ విధంగా సముదాయించాలి?
- ❐ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు, ఆఫీసుకువచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానాలిచ్చేటప్పుడు ఎలాంటి పదజాలం ఉపయోగించాలి?

మొదలగువాటి గురించి అనుదినం శిక్షణ ఇస్తూ ఉంటాయి. నేటి ఈ అధునిక యుగంలో ప్రజా సంబంధాలకు ఎనలేని ప్రాముఖ్యత ఉంది. ఈ సంబంధాలపైనే వాణిజ్యసంస్థల పురోభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

ముస్లింలు, ముస్లిమేతరులతో మనమేర్పరచుకునే సంబంధాలు, ఒక వాణిజ్య సంస్థ తన కష్టమర్లతో ఏర్పరచుకునే సంబంధాలకంటే ఉన్నతమైనవి. నిజానికి ఒక విశ్వాసి జీవితం శాంతికి ప్రతిరూపం. ఇతరులను నరకాగ్నినుండి కాపాడటమే

అతని జీవితధ్యేయం. సాధారణంగా ఒక సేల్స్‌మెన్ ప్రదర్శించే హావభావాలు, చిరుమందహాసం కృత్రిమమైనవి ఉండవచ్చు. కాని ఒక సత్యసందేశ ప్రదాత చిందించే చిరునవ్వు అతని హృదయాంతరాలనుండి కట్టలు త్రెంచుకుని వచ్చే ప్రేమకు ప్రతిరూపం. నేటి వాణిజ్య సంస్థలు "కష్టమరే దేవుడు " అన్న సూత్రాన్ని అవలంబించడంలో తలమునకలై ఉన్నాయి. కాని మనతో సంబంధం ఏర్పరచు కున్న ప్రతి విధ్యార్థి ముస్లిం అయినా, ముస్లిమేతరుడయినా మనం దైవసన్నిధిలో చేరేందుకు స్వర్గ ప్రవేశం లభించేందుకు కారకుడవుతాడు అని మనం విశ్వసిస్తాం. వినయవిధేయతలు, ప్రేమానురాగాలతో కూడిన మన పరస్పర సంబంధాలు, ప్రాపంచిక వాణిజ్యసంస్థలు ప్రదర్శించే సంబంధాలకంటే ఉన్నతమైనవి. ప్రారంభంలో శీఘ్రగతిన విస్తరించడానికి కారణం, అప్పటిముస్లింలు నిష్కల్మషమనస్సుతో ప్రజాసంబంధాలు పెంపొందించుకోవటం, కలుపుగోలుతనాన్ని కలిగి ఉండటమే. వారు ప్రజల హృదయాలను జయించడంలో సిద్ధహస్తులు. ఇతరులను తమలో ఇముడ్చుకోవటంలో ఆరితేరినవారు. ఈ విషయంలో మహాప్రవక్త (సఅసం) సాటిలేని మేటి. ఒకమారు ఆయన (సఅసం)ను కలుసుకున్న వాడు ఆయన అభిమాని అయిపోయేవాడు.

● సంఘమా? లేదా ఉద్యమమా?

స్వార్థపూరితమైన సంబంధాలకు అవధులు ఉండవు. మనం పంచిపెట్టే ప్రేమ పరిమళధారలు జనులందరికీ చెందాలి. మానవులందరూ దాన్ని తనివితీరా ఆస్వాదించాలి. మనం ప్రదర్శించే ప్రేమానురాగాల పరిధి ఒకవేళ పరిమితంగా ఉంటే, మనం కేవలం ఒక ఆదర్శప్రాయమైన జట్టుగా, బలమైన గ్రూపుగా మెలగ గలమే గాని ఇతరులనంతగా ప్రభావితం చేయలేము. పైగా కుదించు కుపోతాము కూడానూ. మనమీవిధంగా కుదించుకుపోవడం వల్ల ఉద్యమానికి అపారనష్టం వాటిల్లుతుంది. ఒక సంఘం లేదా ఒక మండలి ఒకే రకమైన మనస్తత్వం గల కొంత మంది సభ్యుల సమూహం. వారి మనోభావాలు ఒకే విధంగా ఉంటాయి. వారి ఇష్టయిష్టాలు, అభిరుచులతో కూడా సారూప్యత ఉంటుంది. అందుకే వారెల్లప్పుడు కలసి ఉంటారు. సంఘంగా ఏర్పడతారు. ఆ సంఘంలోని సభ్యులు ఒండొకరికి విందులిచ్చుకుంటారు. తీరిక సమయాల్లో కలిసి కాలక్షేపం చేస్తారు. ఒక క్రొత్తవ్యక్తి ఈ గ్రూపులో సులభంగా చేరలేకపోతాడు. మానసికంగా అతనికెన్నో

అడ్డంకులు ఎదురౌతాయి. ఆ సంఘంలోని సభ్యులు తమ సంఘంలో చేరదలచు కునేవారికి కఠినమైన నియమనిబంధనలైతే విధించరు గాని కొత్త వ్యక్తిని ఇట్టే ఆకట్టుకోలేకపోతారు. ఎందుకంటే వాళ్ళది ఓ వింత ప్రపంచం! వారి ఇష్టాయిష్టాలే వేరు. అభిరుచులు వేరు. క్రొత్త వ్యక్తులతో వారు చర్చించేది కూడా వీటిపైనే. అందుచేత ఈ భావజాలంలో కొత్తవారు తమను 'అకామడేట్' చేసుకోలేకపోతారు. ఒకవేళ సంఘంలో చేరినా అంటీ అంటనట్లుగా ఉండిపోతాడు.

ఈ విధంగా తమకాసక్తికరమైన వ్యసనాలలో నిమగ్నమైఉంటూ, బయటి ప్రపంచంతో ఎలాంటి సంబంధం లేకుండా తమదైన శైలిలో జీవనం గడిపే ఒక సంఘం పుట్టుకు వస్తుంది. కాని ఒక ఉద్యమం తీరుతెన్నులు ఈ విధంగా ఉండవు. అది ప్రజల మధ్య, ప్రజలకోసం, ప్రజలకు చేరువలో ఉంటుంది. ఉద్యమకారులు పరస్పరం సంఘటితజట్టుగా కనిపించినప్పటికీ ప్రజలకు దూరంగా ఉండరు. పైగా ప్రజా బాహుళ్యంలోకి చొచ్చుకుపోతారు. వారు పరస్పరం కట్టుదిట్టమైన సంస్థాగత బంధాలలో బంధింపబడి ఉంటారు. వారి మధ్య కొనసాగే అపూర్వమైన ప్రేమాను రాగాలు, అనుబంధ బాంధవ్యాలు వారి (సంస్థ సభ్యుల) వరకే పరిమితమై ఉండవు. అవి ప్రజా జీవితాల్లోనూ ప్రదర్శితమవుతూ ఉంటాయి. వారి సంబంధాలు విశాల మైనవిగా ఉంటాయి. వారు ఉద్యమ కార్యకర్తలతో పాటు ఇతరులతో కూడా మెరుగైన సంబంధాలు కలిగి ఉంటారు. వారు ఎల్లప్పుడు ప్రజాసేవలో నిమగ్నమై ఉంటారు. ప్రజల హృదయాలను జయించే ప్రయత్నంలో ఉంటారు. ఆ విధంగా వారు తమ ఉద్యమ పరిధిని పెంచుకుంటూ పోతారు. వారితో సావాసం చేసేందుకు, వారి సభలలో పాల్గొనేందుకు ఎవరూ వెనుకాడరు. వారి దర్బారులు 'ప్రజాదర్బారులు'గా వారి సభలు, 'బహిరంగ సభలు'గా ఉంటాయి. మన సంస్థ సంస్కృతి ఒక 'క్లబ్బు సంస్కృతి'గా, ఉండాలా? లేక ఉద్యమ సంస్కృతిగా ఉండాలా? అన్న ప్రశ్న చాలా కీలకమైంది. దిగువనీయబడిన ప్రశ్నలు-జవాబుల వల్ల ఈ కీలక ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది.

1. మన ఆఫీసుకు వచ్చేవారిలో మన సంస్థతో ముడిపడి ఉన్నవారే ఉన్నారా? లేదా సాధారణ యువకులు కూడా ఉన్నారా?
2. మసీదు నుండి బయటకు వచ్చిన తరువాత మనం కేవలం సంస్థ సంబంధీకులతోనే కరచాలనం చేస్తూ వారితోనే ముచ్చటిస్తున్నామా? లేదా ఇతరులతో కూడానా?

3. విందు, విహారాల్లో మనం కేవలం మనవాళ్ళతోనే కలసిమెలసి ఉంటున్నామా? లేదా సాధారణ విద్యార్థులతో కూడానా?
4. మనింటికి వచ్చేవారితో మన సంస్థ సభ్యులే ఉన్నారా? లేదా సాధారణ ప్రజలు కూడా ఉన్నారా?
5. మన ఆఫీసుకు విచ్చేసే క్రొత్తవ్యక్తితో మనం బాధ్యతాయూతంగా వ్యవహరిస్తున్నామా? లేదా లాంఛనంగా మాట్లాడి మన పనిలో నిమగ్నమై పోతున్నామా?
6. సంస్థతో సంబంధ మేర్పరచుకున్నప్పటి నుంచి మన సంబంధాలు మన కుటుంబీకులతో, మన బంధువులతో, మన ఇరుగు పొరుగు వారితో, స్నేహితులతో, ఇతర సంస్థలతో బలపడ్డాయా? లేదా క్షీణించాయా?
7. మనం కేవలం సంస్థతో ముడిపడి ఉన్న వ్యక్తులతో మాత్రమే కలిసి ఉంటామని, ఇతరులకు ఎలాంటి విలువ ఇవ్వటంలేదని మన బంధువులు, ఇరుగుపొరుగువారు ఫిర్యాదు చేసే పరిస్థితి ఏర్పడిందా?
8. కాలెజీలో (బోధనా తరగతుల మినహా) మనమెంత సమయాన్ని వృధా చేస్తున్నాం? కాలేజీలో ఎంత మంది విద్యార్థులతో మనం 'ఫ్రీ'గా ఉంటున్నాం? కాలేజీలో జరిగే ఇతర కార్యక్రమాలలో మన పాత్ర ఏమిటి?
9. మన సంస్థతో సంబంధమున్న వ్యక్తి వేరే ప్రాంతం నుండి మన ప్రాంతానికి వస్తే అతడు త్వరగా సంస్థతో బంధమేర్పరచుకుంటున్నాడా? లేదా మనతో కలిసి ఉండేందుకు అతను ఏమైనా ఇబ్బంది పడుతున్నాడా?

మన సంస్థ వాతావరణం, మన సంస్థాగత సంస్కృతులు ఉద్యమాలకూపిరిలుదే విధంగా ఉండవలె. ఉద్యమాలతో వ్యక్తులకు ఎనలేని సంబంధం ఉంది. వారి వ్యక్తిత్వాలు అమూల్యమైనవి. ఒకసారి మన దరికి చేరినవాడు మేధోపరంగా, క్రియాత్మకంగా మన వెంట ఉన్నా? లేకున్నా? అతని మనసు మాత్రం మన వెన్నంటే ఉండాలి. మన వద్ద వచ్చేవారికి మనం ప్రేమానురాగాలు, అనురాగ ఆప్యాయాతలను పంచిపెట్టాలి. మనతో కలిసిన తరువాత అతను సంతృప్తి చెందాలి. మన సభలలో పాల్గొనాలని అతనికి ఉత్సుకత ఉండాలి. మన అఫీసులో అతను గడిపే క్షణాలు అతని మనసుపై చెరగని ముద్ర వేయాలి.

ఈ విధంగా జరగాలంటే మనమేం చేయాలి? దీనికి సంబంధించి కొన్ని సూచనలను పాటించటం అత్యవసరం.

● మన ఆఫీసులు

అనేక ప్రాంతాలలో మన కార్యాలయాలు ఉన్నాయి. మన సంస్థ సభ్యులు పరస్పరం కలుసుకునేందుకు, ప్రజలలో పటిష్టమైన సంబంధాలు ఏర్పరచు కునేందుకు ఈ ఆఫీసులు ఎంతగానో దోహదపడతాయి. మన ఆఫీసులను పబ్లిక్ ఆఫీసులుగా చేయడం ఎంతైనా అవసరం.

1. విద్యార్థులు సులభంగా చేరుకోగలిగే ప్రదేశాలలో, ప్రధానసెంటర్ల వద్ద ఆఫీసులను స్థాపించండి.
2. ఆఫీసుల్లో అనుదినం క్రొత్త విద్యార్థులను పిలిపించండి. వారు అక్కడ వచ్చేలా ప్రోత్సహించండి.
3. క్రొత్త విద్యార్థులెవరైనా ఆఫీసుకు వస్తే వారికి మనస్ఫూర్తిగా స్వాగతం పలకండి. వారిని కలుసుకున్నందుకు మీరెంతో సంతోషం కలిగినట్లుగా ప్రవర్తించండి. నగుమోముతో పలకరించండి. వారికి సీటు ఇవ్వండి. తియ్యని మాటలతో వారితో ముచ్చటించండి.
4. ముఖ్యమైన మీటింగులు జరిగేటప్పుడు ఆఫీసు తలుపులు మూసి ఉంచండి. సమావేశాలు జరిగే సమయంలో క్రొత్తవారెవరైనా వస్తే, మీ సంభాషణను ఆపి అతన్ని పలకరించండి. అతని ఇష్టాయిష్టాలను గురించి అతనికి నచ్చిన విషయాలను గురించి చర్చించండి.
5. అతడేమైనా తెలుసుకోదలచుకుంటే అతనితో పూర్తిగా సహకరించండి. అతడు, తాను తెలుసుకోదలచుకున్న విషయాన్ని మొహమాటపడకుండా అడిగేందుకు అతనికి సహకరించండి.
6. ఎదుటివాని స్థాయికి తగ్గట్టుగా మాట్లాడటానికి ప్రయత్నించండి. అంతగా చదువుకోని వ్యక్తి ముందు తార్కిక విషయాల గురించి చర్చించడం, బాగా చదువుకున్న వ్యక్తి ముందు అతిసాధారణ విషయాలు ఉంచడం ఎంత మాత్రం భావ్యంకాదు. ఇలాంటి పొరపాట్లు చేయకండి. సహజమైన

పద్ధతిని అవలంబించండి. మీ ఆఫీసుకు వచ్చిన వ్యక్తిస్థాయిని, స్థోమతను, మనస్తత్వాన్ని, అభిరుచులను పసిగట్టి మరీ మాట్లాడండి.

అల్లామా ఇక్బాల్ (రహ్మాలై) వద్దకు వచ్చిన వారిలో ఒకవేళ న్యాయమూర్తులుంటే వారు ఆయనతో శాసనాల గురించి చర్చించేవారు. ముస్లిం మత పెద్దలెవరైనా వస్తే ఖుర్‌ఆన్, హదీసులపై దృష్టిసారించేవారు. మరి పహిల్వానులు ఎవరైనా వస్తే మల్లయుద్ధం,కుస్తీపోటీల గురించి సంభాషణ జరిగేది.

7. అవసరనిమిత్తం ఎవరైనా మీ ఆఫీసుకు వస్తే అతని అవసరాన్ని తీర్చ ప్రయత్నించండి లేని పక్షంలో మర్యాదపూర్వకంగానే 'సారీ' (Sorry) అని చెప్పండి. అతను చెప్పేది పూర్తిగా వినండి. సరైన మార్గదర్శకత్వం చేయండి. మొహమాటపడకుండా 'చేయలేనని' చెప్పేయండి. అతనితో సంస్కారవంతంగా మెలగండి.

8. గతంలో మీకు కీడు కలిగించిన వారు, మీకు నచ్చని వారెవరైనా మీ ఆఫీసుకు వస్తే అతనిపట్ల కూడా మీరు ఉదారవైఖరినే కనబరచండి. అతనితో సత్సంబంధమేర్పరచుకోండి. అతని యెడల అత్యుత్తమంగా మెలగండి.

"మీ యొక్క ఈ మంచితనం వల్ల మీకు బద్ధశత్రువుగా ఉన్న ఆ వ్యక్తి మీ స్నేహితునిగా మారిపోవటం మీరు చూస్తారు."
(హామీమ్ సజ్దహ్ :34)

9. వీలైతే వారికి 'టీ' ఆఫర్ చేయండి లేదా కనీసం ఒక మంచి మాటనయినా పలకండి.

10. ఆఫీసుకు వచ్చే ప్రతిఒక్కరినీ ఎంటర్‌టైన్ చేయటం కష్టంకావచ్చు. అయినప్పటికీ ఒక్కోసారి ఈ ఏర్పాట్లు అవసరమవుతాయి. ఇందుకు తగిన వాతావరణాన్ని సృష్టించండి.

● టెలిఫోను, ఉత్తరాల ద్వారా

మన ఆఫీసులో అనేకచోట్ల టెలిఫోన్ సౌకర్యాలు ఉన్నాయి. ఇతరులతో మాట్లాడేందుకు, మెరుగైన సంబంధాలనేర్పరచుకునేందుకు మనం ఈ సౌకర్యాల్ని ఉపయోగించుకోవాలి. ఈ నేపథ్యంలో క్రింది విషయాలను గుర్తుంచుకోవాలి.

1. మన టెలిఫోన్ నెంబర్లను బాగా పబ్లిసిటి చేయండి. విద్యార్థులు యువ కులకు మన టెలఫోన్ నెంబర్లు తెలిసి ఉండాలి.

2. టెలిఫోన్ డైరెక్టరీలో సైతం మన ఆఫీసు పేరుతో టెలిఫోన్ నంబర్లు (ఎల్లోపేజెస్‌లో) నమోదయ్యేలా చూడండి.

3. టెలిఫోన్ మ్రోగినప్పుడు "అస్సలాము అలైకుమ్" అని సంభాషణ ప్రారంభించండి. మీ సంభాషణాతీరు ఎంతో మృదువుగా, మనస్సును ఆకట్టుకునేలా ఉండాలి.

4. మృదువైన శైలిలో మాట్లాడండి. టెలిఫోన్‌పై మీరు జరిపే సంభాషణాతీరుపై మీ సంబంధాలు మెరుగుపడటంగానీ, క్షీణించటం గానీ జరుగుతాయి. (అనేక వాణిజ్య సంస్థలలో ఇందుకోసం ట్రైనింగ్ కూడా ఇవ్వబడుతుంది) ఎస్.ఐ.ఓ టెలిఫోన్లపై మాట్లాడేవారు కరకుగా మాట్లాడటం గానీ, అసభ్యకర పదజాలాలు ఉపయోగించటం గానీ చేయరాదు. ఈ మేరకు సభ్యులను తాకీదు చేయాలి.

5. 'రాంగ్ కాల్' వస్తే, మృదువైఖరితో అది తప్పు అని తెలియజేయండి.

6. మీ కోసం ఫోన్ వస్తే మీరే మాట్లాడండి. అడిగిన దానికి ఉత్తమరీతిలో సమాధానమివ్వండి. తెలియని విషయాలేమైనా ఉంటే సుతిమెత్తగా 'సారీ' అని చెప్పేయండి.

7. ఇతరులకోసం ఏదైనా మెసేజ్ (సందేశం) ఉంటే, దాన్ని వారి వద్దకు చేరవేయండి లేదా ఆ పని మీ వల్ల కాదని వినమ్రతతో చెప్పేయండి. వాగ్దానం చేసిన తరువాత ఎలాగైనా దానిని నెరవేర్చండి. దానికోసం మెసేజ్‌స్లిప్స్, మెసేజ్ బుక్స్ లాంటివి పెడితే మరీ మంచిది.

8. ఫోన్ పై సమాధానమివ్వడం కనీస నైతిక ధర్మం అన్న సంగతిని మరువకండి. ఎవరికోసమైన ఫోన్ వస్తే ఆ సమయంలో అతనక్కడ లేకుంటే, అతను వచ్చిన వెంటనే ఫలానా వ్యక్తి నుంచి ఫోన్ వచ్చిందని తెలియజేయండి.

9. ఆఫీసు పని చేసే సమయాలు అందరికీ తెలిసి ఉండాలి. ఆఫీసు సమయాల్లో ఫోన్ రిసీవ్ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయండి.

10. మీరు కూడా ఇతరులకు ఫోన్ చేస్తూ ఉండండి. అత్యవసర సమయాల్లోనే కాకుండా సాధారణంగా యోగక్షేమాలు తెలుసుకునేందుకు కూడా ఫోన్ చేయండి. సంతోషసమయాల్లో, వేడుకలు జరుపుకునేటప్పుడు శుభాకాంక్షలు తెలియజేస్తూ మరీ ఫోన్ చేయండి. అనారోగ్యానికి గురైన వారిని పరామర్శించేందుకు కూడా ఫోన్ చేయండి. సలహా సంప్రదింపులు కోసం కూడా అప్పుడప్పుడు ఫోన్ చేస్తూ ఉండండి. ఇవన్నీ సంబంధాల మెరుగు దలకు దోహదపడే సాధనాలు.

11. మీరు సరైన సమయంలోనే ఫోన్ చేయండి. రాత్రి సమయాల్లో, పరుగడుపునే ఫోన్ చేయకండి. ఫోన్ పై క్లుప్తంగా, ముఖ్యవిషయాలు మాత్రమే మాట్లాడండి. ఫోన్ చేసి ఇబ్బంది పెట్టినందుకు మన్నించమని కోరండి. ధన్యవాదాలు తెలియజేయండి. టెలిఫోన్ మాత్రమే కాకుండా, ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా సంబంధాలు పెంపుదలకు దోహదపడతాయి. ఉత్తరాలు వ్రాసేటప్పుటు ఈ క్రింది విషయాలను గుర్తుంచుకోండి.

- ❑ ఆఫీసుకు వచ్చిన ప్రతి ఉత్తరానికి తప్పకుండా సమాధానమివ్వండి.
- ❑ ఉత్తరంలో ఏదైనా డిమాండు ఉంటే దాన్ని పూర్తిచేయండి. లేదా క్షమాపణకోరుకోండి.
- ❑ ఉత్తరంలో ముఖ్యవిషయాలేమీ లేనప్పటికీ ఉత్తరాలకు సమాధానాలు మాత్రం వ్రాయండి. ఉత్తరం ద్వారా ఆహ్వాన పత్రం పంపించిన వానికి కూడా సమాధానమివ్వండి.
- ❑ ఎవరైనా ఏదైనా వస్తువును పంపిస్తే, ఆ వస్తువు అందిందనీ రసీదు వ్రాసి మరీ పంపించండి. లేదా ఉత్తరం వ్రాయండి.

ఉత్తరాలకు సమాధానమివ్వకపోవడం దుర్వర్తనకు, అనాగరికతకు, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఈ ధోరణి సూచించేదేమిటి? ఒక వ్యక్తి మీతో ఏదో విన్నవించుకోడానికి వస్తే, మీరు ముఖంచాటేసి సమాధానమివ్వడమే కదా!

● సభలు - సమావేశాలు

ప్రజాసంబంధాలను పెంపొందించుకోవటంలో సభలు-సమావేశాలు ఎంతో ప్రముఖ పాత్రవహిస్తాయి. ఈ సభలు మనం నిర్వహించేవికావచ్చు, ఇతరులు నిర్వహించేవీ కావచ్చు, ఈ సమావేశాలు వ్యక్తిగత స్థాయిలోనూ జరగవచ్చు, సంస్థాగతమైనవీ కావచ్చు. ఇలాంటి సమావేశాలకు మీరూ ప్రాధాన్యత ఇవ్వండి. వాటిలో పాల్గొనండి. ఆ సమావేశాలకు ఇస్లామీయ దృక్పథాన్నివ్వడానికి ప్రయత్నించండి. వాటి ద్వారా సందేశ ప్రచార కార్యక్రమం చేపట్టండి. మహాప్రవక్త (సఅసం) చేపట్టిన సందేశ ప్రచార ఉద్యమంలో సభలు-సమావేశాలు ప్రముఖ పాత్ర వహించాయి. ఆయన (సఅసం) సభలకు, సమావేశాలకు, ప్రజాకేంద్రాలకు వెళ్ళేవారు. ఆయన (సఅసం) తాను చేపట్టిన సందేశ ప్రధానమైన ఉద్యమానికి 'ఉక్కాస్' అనే అంగడిని ఉపయోగించుకున్నారని తెలుస్తోంది.

1. మన ఇజ్తిమాలో (సభలలో) ప్రజలందరూ పాల్గొనేలా చేయండి. దానికోసం కార్యాచరణను రూపొందించండి. ప్రత్యేకశ్రద్ధ తీసుకొని తగిన విధంగా శ్రమించండి.

2. మనం నిర్వహించే సంప్రదాయేతర సభలు కేవలం మన సభ్యుల వరకు మాత్రమే పరిమితం కాకూడదు. ఇలాంటి సభల్లో సాధారణ ప్రజలను సైతం వెంటబెట్టుకొని కూర్చోండి. క్రొత్త విద్యార్థులకోసం మీ సమావేశద్వారాలను ఎల్లప్పుడు తెరచి ఉంచండి. మీరు అరుదెంచిన ప్రతిచోట మీ సంబంధీకులతో పాటు సాధారణ విద్యార్థులు కూడా వచ్చేటట్లు తగిన వాతావరణం సృష్టించండి.

3. ప్రజాసదస్సులలో తప్పకుండా పాల్గొనండి. సభ అయినా సమావేశమయినా, ఏదేని విషయమై మీటింగ్ అయినా, సెమినార్ అయినా మనలోని కొందరు తప్పకుండా ప్రాతినిధ్యం వహించాలి. ముఖ్యంగా విద్యార్థులతో ముడిపడి

ఉన్న సదస్సులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో విడుకుండి. ఇతర విద్యార్థిసంస్థల ప్రోగ్రాములలో కూడా పాల్గొనండి. కాలేజీలో జరిగే వివిధ కార్యక్రమాలలో తప్పని సరిగా పాల్గొనండి.

4. ఇలాంటి సమావేశాలకు పూర్తిగా సన్నద్ధులై వెళ్ళండి. ప్రేక్షకులందరిలో కలసిపోండి. ప్రభావవంతంగా మాట్లాడండి. సమావేశం ముగిసిన తరువాత కూడా ఇతరులతో కాస్సేపు ముచ్చటించండి.

5. వివాహవేడుకలు, ఇతర విందులు కూడా ప్రజాసంబంధాలు మెరుగు పరచడంలో ప్రత్యేకవారధిగా తోడ్పడతాయి. మీరు గనక అలాంటి విందులకు వెళితే కేవలం మీ సభ్యుల మధ్యనే ఉండకండి. సాధారణ ప్రజల మధ్య ఉండండి. ఇలాంటి సభలలో కూడా మన సభ్యులు నలుగు రున్నా, వారంతా ఒకేచోట గుమిగూడి తాము మాత్రమే మాట్లాడుకోవడం అంతగా మంచిదికాదు.

● మసీదులలో

మసీదులు ముస్లింల ప్రధానకేంద్రాలు. ముస్లిం సమాజంలో మసీదులకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. ప్రజాసంబంధాలు ఏర్పరుచుకోవటంలో ఇవి ప్రముఖ పాత్ర వహిస్తుంది.

1. నమాజ్ చేసిన తరువాత జనులను పలకరించండి. మస్జిద్ బయట విద్యార్థులతో కాసేపు మాట్లాడండి. వెళ్ళేటప్పుడు ఎవరినైనా ఇంటికి తీసుకొని వెళ్ళండి. ఫజ్ర్ లేదా అస్ర్ నమాజ్‌ల తరువాత ఎవరితోనైనా కలసి 'టీ' త్రాగడానికి వెళ్ళండి.

2. అనేక మసీదుల్లో ఫజ్ర్ లేదా అస్ర్ నమాజ్‌ల తరువాత ఖుర్‌ఆన్ పారాయణ సభలు, హదీసు వ్యాఖ్యాన సమావేశాలు జరుగుతూ ఉంటాయి. ఇలాంటి సమావేశాలు ఎవ్వరూ నిర్వహించినా వాటిలో పాల్గొనండి.

3. ఇతరులు నిర్వహించే సభల్లో, సమావేశాల్లో అప్పుడప్పుడూ పాల్గొంటూ ఉండండి. మంచిని ప్రోత్సహిచండి. సత్కార్యాలలో సహకరించండి. ఒకవేళ

మీరు నేరుగా (ఆచరణాత్మకంగా) సహకరించడం సాధ్యంకాదనుకుంటే, మంచి సలహానైనా ఇవ్వండి. కనీసం మంచి మాటలైనా చెప్పండి. మీరెల్లప్పుడూ సత్యాన్ని ప్రేమిస్తారని, సత్కార్యాలలో ఆసక్తి కనబరుస్తారన్న భావం ఎదుటి వారిలో కలిగేలా మసలుకోండి.

● సంస్థ కోసం

1. మీటింగ్‌లు, సభలలాంటి సంస్థాగత కార్యక్రమాలలో (సంస్థ సంబంధీకుల వరకు మాత్రమే పరిమితమై ఉండే కార్యక్రమాలు) పొద్దస్తమానం నిమగ్నమై ఉంటే ప్రజలతో మన సంబంధాలు క్షీణిస్తాయి. మనం చేపట్టే కార్యక్రమాలలో అంతర్గత కార్యక్రమాలు అధికంగా ఉంటే బయటి ప్రపంచంతో మన సంబంధం బలహీనపడిపోతుంది.

2. మీటింగులను, సంస్థాగత కార్యక్రమాలను సాధ్యమైనంత వరకూ తగ్గించండి. బయటి ప్రపంచంతో సంబంధాన్ని పెంచుకోండి. అంతర్గత, బాహ్య కార్యక్రమాల మధ్య సమతుల్యం ఉండేలా జాగ్రత్త పడండి. ఒక వారంలో మనం చేపట్టిన కార్యక్రమాలలో ఎంతసమయం సంస్థాగత (అంతర్గత) కార్యక్రమాలకు (సభలు, సమావేశాలు, ఆఫీసు పనులు) వెచ్చించామో, బయటి కార్యక్రమాలకు ఎంత సమయం కేటాయించామో ఆత్మావలోకనం చేసుకోండి. నా దృష్టిలో ఒక యూనిట్‌లో మనం చేపట్టే కార్యక్రమాలలో ప్రజలతో సంబంధముండే కార్యక్రమాలకు 75 శాతం సమయాన్ని, సంస్థాగత కార్యకలాపాలకు 25 శాతం సమయాన్ని వెచ్చించాలి.

3. సభలలో మనం మాట్లాడేతీరు, మనం ఎంపిక చేసుకున్న అంశాలు, విషయాన్ని విడమరచి చెప్పడానికి మనం వాడే భాష, విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఉండాలి. సాహిత్యానికి సంబంధించిన ప్రత్యేక పదజాలాలను పదే-పదే ఉపయోగించటం, దానికి సంబంధించిన విషయాలనే ఎన్నుకోవటం, ఉద్యమాలలో ఉద్యమాలు, సంస్థలపేర్లను పదే-పదే ప్రస్తావించటం, బోరుకొట్టించే ఉపన్యాసతీరు...మొదలగువాటి వల్ల మన

ఉపన్యాసాలు నిరర్థకమైపోతాయి. మీ ఉపన్యాసాల పట్ల ప్రజల్లో ఆసక్తి తగ్గుతుంది. మీ సభల్లో కూర్చునేందుకు వారు అయిష్టత వ్యక్తం చేస్తారు. ఒకసారి వస్తే మళ్లీ రావడానికి వెనకాడతారు. తెలుగులో ఉపన్య సించేట ప్పుడు గ్రాంధికభాషను, సంస్కృతపదజాలాలను ఉపయోగించే అలవా టును మానుకోండి. సామాన్యజనులు మాట్లాడే భాషలోనే విషయాన్ని వివరించండి.

4. మీ ఉపన్యాసాలు ప్రజలను రెచ్చగొట్టేవిగా ఉండకూడదు. మానవ జీవితంలో భావాలు, భావోద్రేకాలకు ప్రాధాన్యం ఉందన్నది మాత్రం వాస్తవమే. అయితే ఒక వ్యక్తి నిర్ణయాలు తీసుకోనేటప్పుడు హేతువు ఆధారంగా నిర్ణయాలు తీసుకోడు. అతని నిర్ణయాలపై ఎంతో కొంత భావావేశాల ప్రభావం కూడా ఉంటుంది. ఉద్రేక పూరిత ఉపన్యాసాలు విని ప్రజలు భావవెల్లువలో కొట్టుకుపోకూడదు. అలా అని మీ ఉపన్యాసాల వల్ల ప్రజలు విసుగుచెంది మీ దరికి రాని స్థితికూడా ఏర్పడరాదు. మీరు ప్రజా ఉద్యమాన్ని నడిపే కార్యకర్తలు. మీ ఉపన్యాసాలు ప్రజల మనోమస్తిష్కాలకు పదును పెట్టేవై ఉండాలి. మీరు ఒకే సమయంలో హేతుబద్ధంగా మాట్లాడడంతో పాటు ప్రజల భావాలు, భావనలను కూడా జాగరూకపరచాలి.

5. సంస్థద్వారాలను ఇతరులకోసం ఎల్లప్పుడూ తెరచి ఉంచండి. వీలయినంత ఎక్కువ మందిని చేరదీయండి. సంస్థలో చేరేందుకు వారిని ప్రేరేపించండి. వారు అసోసియేట్ అయ్యేందుకు ప్రోత్సహించండి. 'ప్రమాణాలను' పట్టు కుని వ్రేళాడుతూ ఉండే మన యూనిట్‌లు మరీ కుంచించుకుపోతాయి. ఈ విషయంలో కొంత పారదర్శకత, సడలింపుల వైఖరి అవసరమని మరువకండి.

6. ముస్లిం విద్యార్థులందరూ మనవారేనని భావించండి. వారి శిక్షణ కోసం సన్నాహాలు చేయండి. సంస్థతో ముడిపడి ఉన్న ముస్లిం మెంబర్లు, అసోసియేట్‌లే గాకుండా ముస్లిం యువకులందరూ మీ సోదరులే. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దటం మీ బాధ్యత.

7. ప్రాధాన్యత నివ్వవలసింది వ్యక్తికి కాదు. వ్యక్తులకు మరియు ముస్లిం సమాజానికి అన్న విషయాన్ని జ్ఞాపకముంచుకోండి. యావత్తు ముస్లిం సమాజం సంగఠితమైలేదు. అంచేత సంగఠితమై పని చేయడానికి మనం ఒక సంస్థగా ఏర్పడవలసి వచ్చింది. వాస్తవానికి ముస్లిం సమాజ సభ్యులంతా మన సోదరులే. ఇప్పుడు వారందరినీ కూడగట్టడం మన బాధ్యత.

● చివరి మాట

కొన్ని సంస్థలను విజయవంతంగా నడుపుకోవడం లేదా కొన్ని ప్రజాపనులు చేపట్టి మనసును సంతృప్తి పరచటం మన ఉద్దేశ్యం ఎంతమాత్రం కాకూడదు. సొసైటీలు, సంఘాలు పరిమిత ఆశయాలతో పనిచేస్తాయి. మనది ఓ జీవన ఉద్యమం. సమాజాన్ని సర్వతోముఖంగా సంస్కరించటం కోసం విద్యార్థులను తయారు చేయడం మన లక్ష్యం. ఈ కార్యాన్ని నెరవేర్చేందుకు ప్రజలతో మెరుగైన సంబంధాలేర్పరచుకోవడం ఎంతైనా అవసరం. ఒకవేళ మనం సాధారణ విద్యార్థులను విడిచిపెట్టి కొద్దిమంది విద్యార్థులతో ఒక సంఘాన్నేర్పరచుకుంటే, అప్పుడు మన సంబంధాలు, కార్యకలాపాలు, ప్రజాభిమానాలు కేవలం ఆ కొద్దిమంది విద్యార్థుల వరకే పరిమితమై ఉంటాయి. దీనివల్ల మనం ఒక సంతోషజనక వాతావరణాన్ని పొందిన వారవుతాము. మన మనస్తత్వాలతో సారూప్యతనొందే వ్యక్తుల సముదాయం కూడా అక్కడ ఉద్భవిస్తుంది. రాత్రింబవళ్ళు మనం, మనకవసరమైన విషయాలపై చర్చించి, మనకు నచ్చిన కొన్ని కార్యక్రమాలను నెరవేర్చి, ఆనందభరితులైపోతాము. మంచివారి సహచర్యం వల్ల, మంచి సమావేశాల వల్ల మన వ్యక్తిత్వం ఇనుమడించవచ్చు. మన జీవితం దానివల్ల సరైన దిశలో పడవచ్చు. అంతవరకూ బాగానే ఉంది. కాని దీనివల్ల సమాజంలో ఆశించిన విస్తృతమార్పు జరగదు. మనం ఆశించిన మార్పు రావాలంటే మనం సంఘటితం కావాలి. మనలో క్రియాశీలత ఉండాలి. పైగా విధ్యార్థి జగత్తుతో విస్తృత ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పాలి. విద్యార్థులతో సంబంధాలు చేపట్టేందుకు క్రియాత్మక ప్రణాళిక చేపట్టాలి. అందులో మనలో ఒక్కొక్కరూ మన వ్యక్తిగత అలావాట్లను కొన్నింటిని మార్చుకోవలసి ఉంటుంది. కొన్ని క్రొత్త పద్ధతులను అలవరచుకోవాలి. పైగా సంస్థ అంతర్గత వ్యవస్థలో కూడా కొన్ని పురాతనరీతులను మార్చి వాటిస్థానంలో మంచి సాంప్రదాయాలను నెలకొల్పవలసి ఉంటుంది.

8

మంచి పనుల్లో సహకారం - భాగస్వామ్యం

సంఘానికి, ఉద్యమానికి మధ్యగల వ్యత్యాసం గురించిన చర్చ ఈ వ్యాస పరంపరలో అనేకచోట్ల జరిగింది. ప్రస్తుత కాలపు వివిధ ఉద్యమాల చరిత్ర పఠనం వల్ల మరో ముఖ్య వ్యత్యాసం స్పష్టమవుతోంది. కూటమి కార్యోన్ముఖం అవుతుంది. అనేక మంచి వ్యక్తులకు నాయకత్వం అందజేస్తుంది. ఉద్యమం కేవలం వ్యక్తులకే నాయకత్వం వహించదు. కూటములు, సంస్థలు, జమాఅత్‌లకూ నాయకత్వం వహిస్తుంది. వాటి దిశ నిర్దేశనంలో ప్రభావం చూపుతుంది. వాటి గమనవేగంపై ప్రభావం చూపుతుంది. వాటికి మార్గదర్శకత్వం కూడా చేస్తుంది. ఇంకా వాటిని క్రియాశీలకతో మరింత పనిచేసేలా తయారుచేస్తుంది.

ప్రస్తుత కాలంలోని సైద్ధాంతిక సంస్థలు అనేకం. సంస్థలు, సమాజాలు, జమాఅత్‌లు, కూటములు ఒక సమూహానికి నాయకత్వం వహిస్తూ కనిపిస్తాయి. ఈ సమూహంలో ఉద్యమస్ఫూర్తి, స్వభావాలు, సిద్ధాంతాలతో ఏకీభావం గల సంస్థలూ చేరివుంటాయి. సంపూర్ణ ఏకీభావం లేనివీ చేరివుంటాయి. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విషయాలలో ఉద్యమంతో ఏకీభావించవు. కాని ఉమ్మడి వ్యవహారాలలో సహకారం, భాగస్వామ్యాల వాతావరణం కల్పించే ఉద్యమం వాటిని తనవెంట తీసుకొంటుంది. ఈ విధంగా సువిశాల మానవ వనరుల్ని తన లక్ష్యంకోసం వినియోగిస్తుంది.

మన దేశంలో సంఘ్‌పరివార్ మరియు కమ్యూనిస్టు ఉద్యమాలు ఇందుకు సజీవ సాక్ష్యలు. ఈ రెండు ఉద్యమాలు చిన్నా-పెద్ద అనేక సమాజాలు సంస్థలను తమ తరపున స్థాపించుకుని వున్నాయి. అనేక మందిలో ఉమ్మడి వ్యవహారాలు,

సహకారం, ఏకీభావంతో ముందుకు సాగే ప్రయత్నంలో నిమగ్నమైఉన్నాయి. సామాజిక ఉద్యమాలు, మీడియా దానికి సంబంధించిన సంస్థలు, సేవాసంస్థలు, పరిశోధనా సంస్థలపై పట్టుసాధించి వాటిని తమలక్ష్యాల కోసం ఎంత వరకూ ఉపయోగించుకోవచ్చో అంతవరకూ ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నాయి.

మనదీ ఒక ఉద్యమమే. ఒక విద్యార్థి ఉద్యమం. అంటే విద్యార్థుల సైద్ధాంతిక ఆలోచనా ఉద్యమం. దాని లక్ష్యం విద్యార్థి సోదరులను ఒక సర్వతోముఖ మార్పుకోసం తయారుచేయడం, ఒప్పించడం. ఈ లక్ష్యం కోసం మనం విద్యార్థులు, యువకులను వీలయినంత ఎక్కువగా మనవైపు మరల్చి, వారి ఆలోచనా సరళిని సంస్కరించి, వారిని మనలక్ష్యాల కోసం చైతన్యవంతుల్ని చేయడం అవసరం అయినట్లే, మన సంస్థాగత పరిధికి వెలుపల విస్తరించి ఉన్న అపార విద్యార్థి ప్రపంచాన్ని కూడా మనం ఎంతవరకు మన లక్ష్యంకోసం వినియోగించగలమో, వినియోగించడమూ అవసరమే. ఈ విశాల విద్యార్థి ప్రపంచంలో విద్యార్థులూ చేరివున్నారు. ఇంకా విద్యార్థుల చిన్నా -పెద్దా సంస్థలు, సమాజాలు, క్లబ్బులూ, కూటములు ఇంకా నాన్ ఫార్మల్ గ్రూపులు కూడా చేరివున్నాయి. మనం ప్రతి విద్యార్థికి అతను సక్రమంగా మనతో అటాచ్ (Attach) అయి సంస్థలక్ష్యాల కోసం పాటుపడేలా అతడికి శిక్షణ ఇచ్చి అతనిలో భావసారూప్యత కలిగేలా మనం నిరంతర ప్రయత్నం చేస్తూ ఉండాలి. ఏ విద్యార్థుల విషయంలో మన ఈ ప్రయత్నం విజయవంతమైతే వారు మన ఉద్యమంలో భాగంగా, మన అసలు శక్తిగా రూపొందగలరు. కాని దేశంలోని కోట్లాదిమంది విద్యార్థులపై ఈ ప్రయత్నం మొదటిదశలోనే విజయవంతం కాజాలదు. మన సంస్థ పరిధులకు బయట ఉన్న విద్యార్థుల అపూర్వవాహినిని విస్మరించడం సరైన వ్యూహం కాజాలదు. మనం వారిని ఎలా వినియోగించగలమో ఆలోచించాలి. నిస్సందేహంగా మీరు సిద్ధాంతపరంగా వ్యతిరేకులు. మన పెద్దల గౌరవానికి భంగకరంగా ప్రవర్తిస్తారు. మనపై రకరకాల ఆరోపణలు చేస్తారు. మరోవిధంగా చెప్పాలంటే మీరు ఇస్లాం, మరియు ముస్లింలకే వ్యతిరేకులు. దోపిడి, నాస్తికత్వం ధ్వజవాహకులు, ఇస్లాం మరియు ముస్లిం వ్యతిరేకతా పతాకాన్ని చేపట్టినవారు. అయినప్పటికీ ఈ మహాశక్తిని ఏదో ఒక లక్ష్యం కోసం వినియోగించగల మార్గమేమైనా ఉందా? అని మనం ఆలోచించాలి.

మనం ముస్లింలలో విద్యావ్యాప్తి చేయదలచుకున్నాం. ముస్లిం విద్యార్థులకు సహాయపడదలచుకున్నాం. వారి విద్యా ప్రమాణాన్ని ఉన్నతం చేయకోరుతున్నాం. మీకు మా సిద్ధాంతాల పట్ల వ్యతిరేకత ఉంటే సరే! మీరు మా సంస్థకు చేరువకాకండి, కాని పై చెప్పిన పనులన్ని మీరు అంగీకరిస్తారు. రండి! మనం కలిసిమెలిసే ఈ పనిని చేసే మార్గం అన్వేశిద్దాం, అని మనం ముస్లిం విద్యార్థులతో చెప్పలేమా?

మనం విద్యాసంస్థలలో నైతిక చెడుగులను అంతం చేయగోరుతున్నాం. మతతత్వాన్ని అంతం చేయాలనుకుంటున్నాం. ఉత్తమ విద్యావాతావరణాన్ని, చక్కని విద్యా వ్యవస్థను కోరుతున్నాం. మీరు నాస్తికులు కావచ్చు. మీకు ఇస్లాం పట్ల వ్యతిరేకత ఉండవచ్చు. కాని పై చెప్పిన పనుల్ని మేమూ కోరుతున్నాం, మీరూ కోరుతున్నారు. కనుక మనమందరం ఈ పనిని కలిసిచేద్దాం రండి! అని ముస్లిమేతర విద్యార్థులతో మనం చెప్పగలం.

ఇక మనతో సంపూర్ణంగా ఏకీభవించేవారు మన లక్ష్యాలన్నింటిలో మనతో సహకరిస్తారు కాని మన పనులతో, లక్ష్యాలతో, ఉద్దేశ్యాలతో ఏకీభవించని వారి విషయంలో మన వ్యూహం, వారు మన లక్ష్యాలన్నింటితో ఏకీభవింపచేయగలిగే ప్రయత్నాన్ని మనం చాకచక్యంగా కొనసాగించాలి. ఈ వ్యవధిలో సమతూలనం పాటిస్తూ వారు మన లక్ష్యంతో ఏమేరకు ఏకీభవించానా, దాన్ని సాధించడం కోసం వారి శక్తి యుక్తుల్ని, యోగ్యతల్ని వినియోగించుకుంటూ ఉండాలి.

ఈ వ్యూహం వల్ల రెండు లాభాలున్నాయి. ఒక పెద్దలాభమేమంటే మనకు అసంఖ్యాక మానవ సముదాయం, భౌతికవనరులు మన పనికోసం లభిస్తాయి. కోట్లాది విద్యార్థుల అపారశక్తిని ఏదో ఒకస్థాయిలో మన లక్ష్యాల కోసం వినియోగించగలం. ఈ అపార శక్తిలో, మనలోకూడా లేని శక్తి-సామర్థ్యాలు ఉండవచ్చు. ఇది మనకు అనుచితంగా లభించే గొప్ప పెట్టుబడి.

రెండో ప్రయోజనం, ఈ సాకుతో మనకు సాధారణ విద్యార్థుల (ముస్లిం, ముస్లిమేతరులు)లో కలివిడి అయ్యే, వారికి చేరువయ్యే అవకాశం లభిస్తుంది. విద్యార్థిలోకానికి మనం దగ్గరయ్యే అవకాశం లభిస్తుంది.

సంబంధాలు మెరుగుపడడానికి ఒక మార్గం, వివిధ గ్రూపుల నుండి వివిధ వ్యక్తులు తరచుగా ఏదో ఒక లక్ష్యం కోసం (ఈ లక్ష్యం సందేశత్మకమూ కావచ్చు) పరస్పరం కలుసుకొని అభిప్రాయాలు వెల్లడించవచ్చు. రెండవ మార్గం విద్యార్థుల ఉమ్మడి లక్ష్యంకోసం కలసి పనిచేయాలి. ఈ వ్యవధిలో సహచరుల స్థాయిలో వారి మధ్య సంబంధ బాంధవ్యాలు ఉండాలి. దగ్గరి సంబంధాల ఈ రెండవ మార్గం ఎక్కువ ప్రభావంగలది. ఫలితాన్నిచ్చేది అనే విషయాన్ని అందరూ అంగీకరిస్తారు. సాధారణంగా మనం ఇలాంటి సంబంధాన్ని మన కార్యకర్తలు, సంస్థ, ఉద్యమాలతో కలిగి ఉండం. వాస్తవానికి ప్రజాసంబంధాల పెంపుదలకు మొదటి మార్గం అనుకూలంగా ఉంటుంది. కాని మనం చర్చించబడిన వ్యూహం ద్వారా మనం ప్రజలతో కూడా ఈ రెండవ మార్గంలో చూపిన విధంగా సంబంధాలు ఏర్పరచుకోవచ్చు.

ఇలా చేసినట్లయితే ప్రజల (ప్రజలంటే విద్యార్థులు, విద్యావంతులు లేదా సాధారణ ప్రజలు) పై మన ప్రభావం పెరుగుతుంది. మనం కొద్ది మందితో కూడిన ఉద్యమం గాక ప్రజా ఉద్యమంగా రూపొందగలం. ప్రజలు మనకు చేరువై మనల్ని గురించి తెలుసుకుంటారు. మన గురించి ఏవిధమైన అపోహలకు ఆస్కారం ఉండదు. మానసికపరివర్తనా కార్యం సులభతరమవుతుంది.

తద్భిన్నంగా మనం కేవలం మనవంటి స్వభావమే కలవారు, మనతో కలసిమెలసి ఉండే వారితో కూడిన ముక్తసరి వర్గంతోనే పనిచేసేందుకు అలవాటుపడితే, ప్రజలు మొదటే సంపూర్తిగా ఏకీభవించాలి, ఆ తరువాతే వారి సహకారం తీసుకోవాలి లేక వారు మన లక్ష్యాల కోసం పనికొస్తారు అన్న వైఖరి అవలంబించినట్లయితే అటువంటి పక్షంలో మనకు పనికివచ్చే ప్రయోజనవాదులయ్యే అపారవనరుల్ని వృధా అయ్యేందుకు కారణభూతమవుతాము.ఇంకా ప్రజలకు దూరంగా వేరైపోతాము.

కనుక మన ఉద్యమ సంస్కృతి యొక్క ప్రత్యేకత ఇలానూ ఉండాలి. ఇచటి బహిరంగ వాతావరణం, ప్రతిఒక్కరినీ వెంటబెట్టుకొని నడిచేతత్వం, ఉమ్మడి వ్యవహారాల్లో సహకారం, ఏకీభావస్వభావాలు పెద్దఎత్తున జనాకర్షణకు కారణభూతమవుతాయి. తండోపతండాలుగా ప్రజలు మనవెంట భుజం-భుజం కలిపి పనిచేసేందుకు ముందుకు వస్తారు. కోట్లాది వ్యక్తులు కూడా మనలో

చేరడానికి ముందుకు వస్తారు. ఇంకా దేశంలోని వాడ-వాడనా వందలాది సంస్థలూ, సంఘాలూ కమిటీలు కూడా ఉమ్మడి లక్ష్యాలు, ఉమ్మడికార్యం అనే స్లోగన్ (నినాదం)తో మనల్ని చేరుకుంటాయి.

మనం మన లక్ష్యాలకోసం, మన లక్ష్యాలకనుగుణంగా మంచి పనుల్లో సహకరిస్తాం, సహకారం తీసుకుంటాం కూడా. మన సంస్థయొక్క పాలసీ పరిధి ఇదే. ఇంకా అప్పుడప్పుడు ఆ దిశగా వివిధ పద్ధతుల ద్వారా సావధానపరచడం జరుగుతోంది. కాని ఇంతజరిగినప్పటికీ మన చుట్టూ ఉన్న వాతావరణం ఇంకానూ ఏర్పడలేదు, అని నా అభిప్రాయం. ఈ వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ క్రింది అంశాలపై శ్రద్ధవహించాల్సి ఉంటుంది.

● ఆలోచనల్లో, ఆచరణల్లో సమతూలనం

ఈ సందర్భంగా మొదటి విషయం మనోపరివర్తన, పని (Action) లో తగిన సమతూకం ఉండాలి. మనది ఒక సర్వతోముఖమైన ఉద్యమం. మన ఆలోచనకు గొప్ప ప్రాముఖ్యత ఉందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. కాని మనోపరివర్తన చేయడం ఒక్కటే మన పని కాదు. మన ముస్లింలలో విద్యాజాగరణా కార్యాన్ని కేవలం మన ఆలోచనా ప్రచారం కోసం చేయడం లేదు. ఈ కార్యం స్వయంగా కూడా అభిశంసనీయమే. విద్యార్థుల సేవ, వారి సమస్యల పరిష్కారం మనం చేయవలసిన పనే. విద్యావ్యవస్థ, విద్యాసంస్థల సంస్కరణ మనం నిర్ణయించుకున్న లక్ష్యాలలో ఒక లక్ష్యం. సమావేశాలు, ఉపన్యాసాలు, లిటరేచర్ పంపకం మాత్రమే మన ప్రాథమిక కార్యం అయితే ఇంకా రెండవ పని అప్పటికప్పుడు మన ఎజండాలో చేరితో, అప్పుడు వారి వల్ల ఏదైనా ఆలోచనా పరమైన ప్రయోజనం ఆశించడం జరిగితే, ఏ పనుల వల్ల మనకు వ్యక్తులు దొరకరో లేదా వారి మనోపరివర్తన జరగకపోతే (ఆ పని మన ప్రాథమిక లక్ష్యాలకు సంబంధించినదయినా) దాన్ని విడిచిపెట్టాలి, అన్నది ఆలోచనా విధానమైతే ఈ పరిస్థితి సమతూలనారాహిత్యానికి నిదర్శనం.

ఆలోచనలో ఇటువంటి సమతూలనంలేని పట్టుదల ఫలితంగా మనం కేవలం ఒక 'అకాడమిక్ ఉద్యమం' (Academic Organization) గా రూపొందుతాం. మన ఆలోచనలు మనకు, ప్రజలకు మధ్య అడ్డుగోడలైపోతాయి. అభిప్రాయబేధంలో

ప్రజలు మనతో పాటు చేర్చుకోవడం అసంభవమయిపోతుంది. ఈ ధోరణి మన ఆలోచనా ప్రచారానికి ఆటంకం అయిపోతుంది.

ఏ సమాజంలోనైనా లోతైన సిద్ధాంతాలు, ఆలోచనల పఠనం, జ్ఞానం ఒక ముక్తసరి మైనారిటీకి మాత్రమే సాధ్యం. సాధారణ ప్రజలు వ్యక్తిత్వాల ప్రభావం లేక పనుల ప్రాతిపదికన కలసిపోతారు. ఇంకాఈ పని చేస్తూనే ఆలోచనా పరమైన ప్రాథమిక శక్తులతో పరిచయమై ప్రభావితులవుతారు. కనుక విద్యార్థుల సేవ వారి సమస్యల పరిష్కారం, చెడుగుల అంతం, ముస్లింలలో విద్యాజాగరణ వగైరా... మొదలగు విషయాలలో శ్రద్ధవహించాలి. ఇంకా ఈ పని స్వతసిద్ధంగానే మన సెంటర్ అఫ్ ప్రయారిటీస్" కావాలి. అంతేగాని భావనల ప్రచారసాధన స్థాయిలో ద్వితీయశ్రేణిని లేదా పాక్షికశ్రేణిని అవలంబించకూడదు.

పనులు, ఫలితాల పరిశీలన సందర్భంగా ఎంతమంది మనతో ఏకీభవించారో, ఎంత మంది మన సంస్థలో చేరారో అన్న పరిశీలనతో పాటు ఎంత మంది ముస్లింలు అక్షరాస్యులయ్యారు, వారిలోని ఏమే దోషాలు దూరమయ్యాయో, విద్యార్థుల ఏయే సమస్యలు పరిష్కారింపబడ్డయో అన్న విషయాలు కూడా పరిశీలనలో రావాలి.

● వివిధ ఉపసంఘాలు, కమిటీల స్థాపన

మన సంస్థ మరో అడుగుముందుకు వేసి విద్యాసంస్థలు, వాడలలో వివిధ ఉపసంఘాలు, సంస్థలు, క్లబ్బులు, కమిటీల స్థాపనదిశగా పురోగమించాలి. మనతో నూటికి నూరుశాతం ఏకీభవించేవారు సంస్థలో సక్రమంగా అనుసంధానమవుతారు. కాని ఒకట్రెండు విషయాలలో మాత్రమే మనతో ఏకీభవించేవారిని 'సింగిల్ పాయింట్ సొసైటి, డబుల్ పాయింట్ సంఘాల' ద్వారా సంఘటితం చేయవచ్చు.

ఈ మిఖాతిలో మనం కేంద్రస్థాయి నుండి ఎకాడమిక్ ఫోరమ్‌ల ఏర్పాటువైపు పురోగమించాం. కేంద్రస్థాయిలో 'ఐడియల్ ఫోరమ్ పర్ ఇండియన్ టెక్నొక్రాట్స్' (Ideal Forum For Indian Technocrats - IFIT) మరియు జోన్‌ల స్థాయిలో కొన్ని ఫోరమ్‌లు (ఉదాహరణకు కేరళలోని 'లా' ఫోరమ్) ఈ ప్రయత్నంలోని ఒక భాగమే. దీనికంటే ముందు కాలేజీల్లో విద్యార్థులను తీసుకొని 'అంటీ రాగింగ్ గ్రూప్' 'ఆంటి ఈవ్ టీజింగ్ గ్రూప్', 'మారల్ ఫోర్స్' ఏర్పరచాలి.

ఇది కాకుండా మీరు ఎలక్ట్రానిక్ విద్యార్థులను సమీకరించి మీ కాలేజిలో 'ఎలక్ట్రానిక్ స్టూడెంట్స్ క్లబ్' స్థాపించవచ్చు. ఆంగ్లభాషలో సంభాషణ నేర్చుకోగోరే నగరవిద్యార్థులను సమీకరించి 'ఇంగ్లీష్ స్పీకర్స్ ఫోరమ్' కూడా స్థాపించవచ్చు.

మీరు వాడ స్థాయిలో యువకులను సమీకరించి, నైతిక చెడుగుల అంతం కోసం గ్రూపులు ఏర్పాటు చేయువచ్చు. విద్యాజాగరణకోసం సొసైటీలు స్థాపించవచ్చు. బయటి నుండి వచ్చే విద్యార్థుల కోసం వసతి ఏర్పాటులో సహాయం, మార్గదర్శకత్వం వగైరా .... ల కోసం కాలేజీలో ఒక గ్రూపును ఏర్పాటుచేయువచ్చు.

ఇటువంటి ఎన్నో అవసరమైన ముఖ్యపనులు ప్రాతిపదికన విద్యార్థులను సమీకరించి వారి శక్తి-యుక్తులను మన లక్ష్యాల కోసం వినియోగించవచ్చు.

● ప్రస్తుత సంఘాలు, సంస్థలతో సహకారానికి మార్గాలు

ఈ సందర్భంగా రెండవ విషయం, మన తరఫున సంస్థలు, సంఘాల ఏర్పాటుతోపాటు ప్రస్తుత సంఘాలు, సంస్థలతో సహకారం మరియు ఉమ్మడి ప్రాతిపదికన పనిచేసే మార్గాలను అన్వేషించాలి. సాధారణంగా విద్యాసంస్థలలోనూ, వాడల్లోనూ విద్యార్థుల, యువకుల వివిధ చిన్నా-పెద్ద సంస్థలు, సంఘాలు, క్లబ్బులు ఉంటాయి. సక్రమమైన పేరు, వ్యవస్థీకృతమైన సొసైటీలు కూడా ఉంటాయి. ఇంకా ఇటువంటి పేరు నిర్ణీతమైన వ్యవస్థకు చెందిన విద్యార్థుల, యువకుల వ్యవస్థీకరించబడని గ్రూపులు కూడా ఉంటాయి. వీరు వివిధ రంగాలలో వేర్వేరు పనులు చేస్తూ- చేపిస్తూ ఉంటారు. ఈ పనులు గనక మంచివే అయితే వాటి వల్ల మన లక్ష్యాలకు బలం చేకూరుతుంది. వారితో సహకరించడమూ మనకు శ్రేష్టమవుతుంది.

ఇందుకోసం మనం మన హృదయాల్లో విశాలత్వం జనింపజేయాలి. మన అలోచనావిధానాన్ని సంస్కరించాలి, దాన్ని ఉన్నతం చేయాలి. ఒకవేళ ఇటువంటి 'క్లబ్' లేదా 'సంఘం' ఉంటే దాన్ని మన ప్రత్యర్థిగా భావించకూడదు. నిస్సందేహంగా ఈ సంస్థ యువకులను తనవైపు మరల్చుకుంటూ ఉంది. కొందరు మంచి యువకుల విషయంలో వారు సంస్థతో అనుబంధమవుతారని మీరు అశించారు. ఈ సంస్థ కారణంగా ఆ సంస్థవైపు మొగ్గుచూపవచ్చు. అయినప్పటికీ కేవలం ఈ

కారణంగా వారిని ప్రత్యర్థిగా భావించడం సముచితం కాదు. మీదే గనక విశాల హృదయం ఉంటే మీ ప్రవర్తనతో వారి పనులకు ధైర్యం చేకూరుతుంది. ఆనందోల్లాసాహాలు ప్రదర్శితమవుతాయి. ప్రేమ, ఐకమత్యాల భావన వెల్లడవుతుంది. ఇంకా ఇదే విధంగా మీరు వారిని విశ్వసించి, వారికి నాయకత్వం వహించగలుగుతారు.

రెండో అవసరమేమిటంటే మనం ఎంతో ఉత్సాహంగా ఆ సంస్థలతో సంబంధాలు ఏర్పరచుకోవాలి. వారికి ఉత్తమ సలహాలు ఇవ్వాలి. అవసరాన్ని బట్టి వారి పనులను కూడా చేసి పెట్టాలి. వారిని ఆహ్వానించాలి. వివిధ ఉమ్మడికార్యాల కోసం ఫోరమ్‌లు కూడా ఏర్పాటు చేయవచ్చు. దానిలో వివిధ సంస్థలు, సంఘాల ప్రతినిధులతో పాటు, వ్యక్తులుకూడా ఉండాలి. వారితో కలసి 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' (Common Minimum Programme) తయారుచేసి ఉమ్మడికార్యక్రమం కూడా అమలు పరచవచ్చు.

ఈ విధమైన ఫోరమ్‌లు శాశ్వత పనుల కోసమూ ఉండవచ్చు. ఉదాహరణకు విద్యా అభివృద్ధి ఫోరమ్, నైతిక రుగ్మతల నిర్మూలనా ఫోరమ్... వగైరా. తాత్కాలిక ప్రాతిపదికలపై జరిగే పనులకోసం తాత్కాలిక ఫోరమ్‌లు కూడా ఏర్పాటు చేయవచ్చు. ఉదాహరణకు ఫీజుల్లో పెంపుదలను వ్యతిరేకిస్తూ సామూహిక ఉద్యమానికి స్టాండింగ్ కమిటి ఏర్పాటు చేయడం...వగైరా.

నేడు ప్రపంచమంతటా ఈ విధమైన ఉమ్మడి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేశాలు, సంస్థలు, రాజకీయపార్టీలు, సైద్ధాంతిక ఉద్యమాలు అన్నీ ఇలాంటి ఫోరమ్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. ఇతరులతో కలసి ఉమ్మడి కృషికి మార్గాలు అన్వేషిస్తూ కనిపిస్తూ ఉంటాయి.

ఇస్లామీ ఉద్యమం కోసం కేంద్రస్థాయిలో ఈ విషయంలో ఎన్నో ప్రయత్నాలు (ముస్లిం పర్సనల్ లా, బాబ్రీమసీదు కమిటి, మజ్లిసె ముషావరత్, దీనీ తాలీమీ బోర్డు.... వగైరా) జరుగుతున్నాయి. మనం కూడా అన్ని స్థాయిలల్లో (స్థానిక స్థాయిలో రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో) ఇలాంటి ప్రయత్నాల వాతావరణాన్ని కల్పించాలి.

ఈ ప్రయత్నం కేవలం ముస్లిం సొసైటీలతో మాత్రమే జరగకూడదు. ఇతర ముస్లిమేతర విద్యార్థులతో కూడా ఉమ్మడికృషికోసం మార్గాలు అన్వేశించాలి.

ఈ రంగంలో విస్తృతమైన అవకాశాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి కృషిచేస్తే ప్రజలకు మనల్ని దగ్గరనుంచి చూచే అవకాశం లభిస్తుంది. దీని ఫలితంగా ఎన్నో సంస్థలు మనతో నూరుకు నూరుశాతం ఏకీభవించి మనలో సంపూర్ణంగా లీనమూ కావచ్చు లేదా వారి వ్యక్తులు మనలో వచ్చి చేరవచ్చు మరియు ఇలా జరుగకపోయి నప్పటికీ ఎన్నో ఉత్తమకార్యాలు గొప్పశక్తి విస్తృత వనరులతో పాటు వేగంగా ప్రభావవంతంగా నిర్వర్తించబడతాయి.

● ఆత్మవిశ్వాసం, సహనం

ఇందుకోసం మనలో ఆత్మవిశ్వాసం కావాలి. ధైర్యసహాసాలూ కావాలి. ధైర్యంతో నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఉండాలి. భ్రమలు, అనుమానాలు, రకరకాల సందేహాలలో చిక్కుకుపోయేవారు ఎన్నడూ ఇతరులకు నాయకత్వం అందించలేదు. సంస్థలో తొలుత దృఢమైన సుస్థిర పునాదులపై ఏర్పడ్డ వ్యవస్థ మనకు సహాయమూ, సపోర్టూ చేస్తుంది. కాని ఇతరులను తమ వెంట నడిపించే వారికి నాయకత్వా న్నందించే విషయం అయితే ఈ పని ప్రత్యేకించి మన సామర్థ్యం, మన అర్హత, ఇతరులను సంతృప్తిపరచి చైతన్యవంతుల్ని చేసే మన యోగ్యతపై ఆధారపడి ఉంది.

"మనం గనక ఇతరులకు సహకారం అందిస్తే ఇతరులు మనల్ని తమ లక్ష్యాలకోసం వినియోగించుకుంటార"న్న సందేహాన్ని ప్రజలు ఎన్నో చోట్ల వెల్లడిస్తూ ఉంటారు. ఇది తీవ్రమయిన విశ్వాసలోపం, తీవ్రబలహీనత, నిస్పృహకు చిహ్నం. ఒకవేళ ఎక్కడైనా మనం నిజంగానే బలహీనంగా ఉంటే దృఢంగా తయారుకావాలి లేదా దృఢశాలుల్ని సంస్థలో తేవాలి లేకుంటే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి.

ఒకవేళ మనం మంచి పనులకోసం వినియోగించబడుతూ ఉండి, బదులుగా సంస్థ యొక్క ఏదైనా లక్ష్యంకోసం ఏదైనా ఉత్తమకార్యం అంటూ ఉంటే ఆలోచించి వినియోగించబడటంలో ఇబ్బంది ఏముంది? ఈ విధంగా ఇతరులతో కలిసి పని చేయడంలో 'రిస్క్' కూడా ఎక్కువే అనడంలో సందేహం లేదు. అనేక రకాలుగా నష్టాలువాటిల్లే ప్రమాదమూ ఉంది. కాని ప్రపంచంలో గొప్పలాభం ఉండి, నష్టం అసలే లేని పని ఏమైనా ఉందా? ఈ విషయంలో వ్యాసాలలో ఎన్నోసార్లు ఆలోచించి అర్థం చేసుకొని, అవసరం కొద్ది ప్రమాదాన్ని కొనితెచ్చుకొని లేక (Calculated Risk) తీసుకునేందుకు ఒప్పించబడింది. ఎందుకంటే ప్రతి పెద్ద పని 'రిస్క్'తో

కూడుకున్నది. కాబట్టి అవసరమైన జాగ్రత్తలు పాటించాలి. సమయం, పరిస్థితులు తగినవిధంగా లేకుంటే వేచి ఉండాలి. పూర్తిగా సంసిద్ధులం కాకుంటే సంసిద్ధులు కావాలి. కాని తగిన సమయంలో ఆలోచించి అర్థంచేసుకుని సాధ్యమయ్యే నష్టాలను బేరీజు వేసుకొని గొప్ప ప్రయోజనం కోసం (Calculated Risk) తీసుకోడానికి అలవాటు ఉండాలి.

ఈ పనిలో ఆత్మవిశ్వాసం, సహనం అవసరమయినట్లే వ్యవహారంలోని ఒక కోణం ఇదికూడా ఉంది. ఈ పనివల్ల మీ అత్మవిశ్వాసం, సాహసాలు పెరుగుతాయి. ఎంత ఉన్నతస్థాయి నాయకత్వం తయారుచేయాలో, అంతే ఉన్నతస్థాయి నాయకత్వంతో సంబంధబాంధవ్యాలు అవసరమే. ఇది ఒక అంగీకరించబడిన నియమం.

కనుక నగరంలోని ముస్లిం ముస్లిమేతర విద్యార్థి ఉద్యమాలు, సొసైటీలతో మీ సంబంధబాంధవ్యాలు ఉంటే, వారితో కలిసి పనిచేసే అవకాశం మీకు లభిస్తే నగరవాప్తిస్థాయి నాయకత్వం (Leadership) మీలో జనిస్తుంది.

● పురోగతి

ఇలాంటి పనులకోసం మీలో సకాలంలో పురోగమించే సామర్థ్యం కూడా ఉండాలి. విద్యార్థులకు ఏదైనా సమస్య ఎదురైతే కొన్ని గంటల్లోనే మీరు సలహా సంప్రదింపులు జరిపి విద్యార్థిసంఘాల మీటింగ్ కూడా ఏర్పరచారు. ఈ విధమైన సంస్కృతి కూడా ఉండాలి. సమస్య ఎదురైనప్పుడు కొన్ని దినాల తరువాత వరకు కూడా మీరు పరిశీలనలో మరియు మీటింగ్‌లలో నిమగ్నులై ఉంటే ఇతరులు అవకాశం చేజిక్కించుకుంటారు. ఒకవేళ ఏదైనా ఫోరమ్ ఏర్పడినా ఇతరులకంటే మీరు ఎంత ఆలస్యంగా పురోగమిస్తారో అంతే మీ హోదా, గౌరవమర్యాదలు, పరిపతులు బలహీనపడిపోతాయి.

మీ వాడలో ఏ చెడుగు వ్రేళ్ళూనుకొని ఉంది? ఏ సమస్య ఎదురైంది? విద్యార్థుల అవసరాలేమిటి? దాన్ని వెంటనే గ్రహించే సామర్థ్యం ఉండాలి. గ్రహించిన దాన్ని బట్టి సకాలంలో చర్య తీసుకునే సామర్థ్యమూ ఉండాలి.

● చివరి మాట

చివరి విషయమేమంటే ఇతరులను వెంటతీసుకొని పనిచేయడం కూడా ఒక విధమైన నైపుణ్యమే. ఈ నైపుణ్యం లేకుండా ఇతరులను వెంటతీసుకొనటం వల్ల తీవ్రమైన నష్టాలు వాటిల్లే అవకాశం ఉంది. దీని నమూనా మనం మన ప్రధానమంత్రిలో చూడవచ్చు. భూమ్యాకాశాలంతటి విబేధాలున్న వ్యక్తులను సంఘటితం చేసి విజయవంతంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారాయన.

మేము ఇస్లాం ప్రాథమిక సూత్రాల విషయంలో రాజీపడం. సంస్థ తీర్మానించిన అంశాల పట్ల విముఖులం కాలేము. ఇస్లామీయ సిద్ధాంతాలు లేక సంస్థ స్వభావం లేక దాని తీర్మానాలకు వ్యతిరేకంగా ఎటువంటి పనులలో చేరము. కాని ఈ పరిధిలోపల కూడా ప్రజలతో సహకారము- భాగస్వామ్యానికి అత్యంత అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనే సామర్థ్యం మనలో ఉండాలి. ఈ సామర్థ్యం ప్రతి చిన్నా-పెద్దా యూనిట్‌లలో ఉండదన్నది వాస్తవం. అన్ని యూనిట్‌ల నుండి దీనిని అభిలషించడమూ జరగదు. కాని జోన్‌లు, పెద్ద యూనిట్లు ఈ విషయంలో శ్రద్ధవహించాలి.

9

మన ప్రసంగాలు

అన్ని ప్రజా సంస్థలూ, ఉద్యమాలలో సాధారణంగా, సైద్ధాంతిక చింతనా పరమయిన ఉద్యమాలలో ప్రత్యేకంగా ప్రసంగాలకు గొప్ప ప్రాధాన్యత ఉంది. ప్రచార, ప్రసార మాధ్యమాలన్నీ సకల అభివృద్ధి సాధించినా, ఉపన్యాసం ఈ నాటికీ సామూహిక సంబంధాలకు ఒక ముఖ్య సాధనం. ఎంతో అభివృద్ధి చెందిన ప్రసార సాధనాలు ఇంటింటా వున్న దేశాలలోనూ, బహుళ ప్రజాదరణ గల ప్రఖ్యాతి గాంచిన దేశాలలోనూ, ఈనాటికీ ఉపయోగించబడుతున్న సాధనం ఉపన్యాసం. ఉద్యమాలలో ప్రసంగం ప్రజలకు, ఉద్యమానికి అనుసంధానానికీ ఒక సాధనం. ఇంకా ఉద్యమంలో నాయకులకు, కార్యకర్తలకూ, అనుసంధింపజేసే ఒక గొప్ప మాధ్యమం.

ప్రసంగాల ద్వారా ఉద్యమాలు ప్రజలు, తమ కార్యకర్తల ఆలోచనలను రేకెత్తిస్తాయి. వారి భావాలు, ఆలోచనలకు దిశా నిర్దేశం చేస్తాయి. జీవితంలోని సాధారణ సమస్యలు, పరిస్థితులు, సంఘటనలకు సంబంధించి వారి ఆలోచనలను ప్రభావితం చేస్తాయి. ఉపన్యాసాలు ప్రజల స్వభావాలకు రూపకల్పన చేస్తాయి. వారి ఉద్రేకాలు, ఆసక్తులకు దిశను ఇస్తాయి. వారి కృషి కావేశాల పథాన్ని నిర్ణయిస్తాయి. వారి ప్రాధాన్యతల్ని నిర్ణయిస్తాయి. మొత్తం మీద వారి సామూహిక జీవిత దిశను ప్రభావితం చేస్తాయి. నిర్ణీత పాలసీలు ఉద్యమం లేక సంస్థ యొక్క సంబంధీకులందరి మధ్య ఏకాభి ప్రాయాన్ని కలిగిస్తాయి. సరయిన దిశగా చేయబడిన ప్రసంగాలు, ఆ పాలసీలతో, ఉద్యమాలతో ప్రజల్ని సామరస్యవంతం చేస్తాయి.

హద్దు మీరిన భౌతికతత్వం గల జాతి ఒకటయితే, మరోక జాతికి ఈ ప్రపంచం, దాని పరిస్థితులపట్ల ఎటువంటి ఆసక్తి ఉండదు. జాతి ప్రపంచం మొత్తాన్ని నిర్మించే ఆసక్తి కలిగి ఉంటుంది. మరొక జాతి తన పరిధికే కట్టుబడి ఉంటుంది. ఒకటి న్యాయస్వభావి, గౌరవనీయ ప్రదాయిని అయి ఉంటే, మరొకటి సామూహిక స్వభావం, పరుషత్వం, అసూయ, సంకుచిత దృక్పథాలకు మచ్చుతునక. ఒకరు గంభీరత, కార్యరూపాన్ని ఇష్టపడేవారు, మరొకరు హద్దు మీరిన ఉద్రేకి, తొందరపాటు గలవారు. జాతులు, జమాఅత్‌లు, ఉద్యమాలు, ఇంకా ఇతర మానవ సముదాయాలు, ఇటువంటి ఇతర సంస్థాపరమయిన ప్రత్యేకతల రూపకల్పనలో సాధారణంగా ఆ జాతిలోని గొప్ప వ్యక్తులు తమ ప్రజల మధ్య చేసే ఉపన్యాసాలకూ ప్రాముఖ్యత ఉంటుంది. ఉపన్యాసాల ఈ ప్రాధాన్యత దృష్ట్యా, జాగరూకులయిన ఉద్యమాలు తమ ప్లాట్‌ఫామ్ నుండి చేయబడిన ఉపన్యాసాలపై ప్రత్యేక దృష్టి నిలుపుతాయి. ఎన్నో ఆధునిక సంస్థలు, ఉద్యమాలు ప్రసంగాలను క్రోడీకరించే సక్రమ వ్యవస్థ **Mechanism** ను ఏర్పరచుకున్నాయి. వారి ఉన్నత స్థాయి సమావేశాలలో సవివరంగా చర్చించిన తరువాత ఏ అంశాల్ని **(Issues)** ప్రజల ముందు చేసే ప్రసంగాలలో చర్చనీయంశంగా చేయాలో, వేటిని చేయకూడదో, ఏ అంశానికి బాగా ప్రాధాన్యత ఇవ్వాలో, దేనిని అనర్థమయినదిగా **(No Issue)** భావింపచేయాలో, చర్చకు తేబడే అంశాలలో దేనికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో, వాటి విషయాలలో ఏ ధోరణినవలంబించాలో నిర్ణయించడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో ఏ అంశంపై తన ధోరణిని వ్యక్తం చేస్తూ ఎటువంటి భాషను, ఏ పదాలను వాడాలో కూడా నిర్ణయించడం జరుగుతుంది. ఎక్కడ తీవ్రమయిన పదాలు వాడాలి, ఎక్కడ మృదువైన వైఖరి ఉండాలి, ఈ విషయాలన్నీ తరచుగా ప్రతి ముఖ్య సమావేశంలోనూ, చర్చకు తేబడతాయి. సమావేశానికి ముందు నిపుణులయినవారు, సక్రమంగా పనిచేసి, లోతయిన అధ్యయనం తరువాత తమ సిఫారసులను సభకు సమర్పిస్తారు. విషయాలు నిర్ణయించబడిన తరువాత సాధారణ కార్యకర్తల నుండి నాయకులవరకూ అందరికీ వాటిని తప్పనిసరిగా అమలు పరచడం వారి విధి అవుతుంది. వారు తమ స్వంత భావనలు, ఆలోచనల్ని, సంస్థ అంతర్గత సమావేశంలో నిస్సంశయంతో వెలువరించగలరు. కాని ప్రజలలో సామూహికంగా నిర్ణయించబడిన అంశాలను ఎలాగైనా అవే పంథాలో, అవే హద్దులకు లోబడి చెప్పవలసి ఉంటుంది.

ఇదే సరయిన సైద్ధాంతిక విధానం. దాని ఫలితంగానే ఉద్యమం దిశ, పథం ప్రజలకు అర్థం కాగలవు. ఉద్యమం యొక్క సామూహిక శక్తి ప్రజలను ఏదో ఒక పథంలో పురోగమించగలదు. తద్భిన్నంగా ఒక వేళ (దైవం తలంచకుండు గాక) మన ప్రసంగాలలో సమత్వం, ఏకతారాగాలాపన కోసం ఏకైక మార్గం మన అపార లిటిరేచర్ అయిపోతే ఆ మహాసముద్రాన్నుండి ప్రతి ఒక్కరూ తమ తమ ఇష్టప్రకారం వస్తువుల్ని వెలికి తీస్తే, పాలసీలు ప్రోగ్రాంలు అయితే రూపొందించ బడతాయి. గాని వాటి ప్రభావం మన ప్రసంగాలపై ఏమీ పడకపోగా, పాలసీ వివరణ తరువాత మన ప్రసంగీకులు ఈ వ్రాయబడిన దస్తావీజును తిరిగి చూసే శ్రమకూడా తీసుకోకపోతే, ఒకరి ప్రసంగం తరువాత అన్నింటికన్నా ముఖ్యకార్యం సందేశ ప్రధాన కార్యం అన్న అభిప్రాయానికి లోనయితే, ఒకరి ప్రసంగం అసలు పని మిల్లత్‌కు రాజకీయ ఆధిపత్యం ఇప్పించడమేనని, పిలుపునిస్తే, ఒకరు విద్యాసంస్థలలో నిర్మాణాత్మక మార్పుల విషయం సూచిస్తే, మరొకరు బాబరీ మస్జిద్ విధ్వంసానికి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్దేశిస్తే, మన ప్రసంగాల వల్ల కేవలం సమయం వృధాకావడం తప్ప లభించేది శూన్యమే. ప్రజలకు మన ప్రోగ్రాం, మనం పథం అర్థమే కాదు. మన నిశ్చయాలు, మన ఆచరణా విధానం విషయంలో వారు తొట్రుపాటు మనస్కులుగా (CONFUSED) ఉండిపోతారు. ఇటువంటి, పరిస్థితులలో వారు మొదటయితే మనవల్ల ప్రభావితులే కాజాలరు. ఒకవేళ ప్రభావితులయినా మనల్ని తప్పకుండా ప్రశంసిస్తారు. కాని మన వెంట నడిచి మనతో కలివిడిగా ఉండి కార్యాచరణకు పూనుకోవడం వారి వల్ల సాధ్యపడదు. ఒకవేళ ఇలాంటి పరిస్థితి ఎక్కడయినా తారసపడితే దాన్ని సంస్కరించవలసి ఉంటుంది. ఉపన్యాసకుల శిక్షణలో, ప్రసంగ కళ యొక్క సూత్రాల శిక్షణతో సరిపెట్టుకోకూడదు. ఇంకా దర్సె ఖుర్ఆన్ లేదా ఒక ధార్మిక ప్రసంగం కోసం షరీఅత్ ఉపదేశాల వెలుగులో సైద్ధాంతిక శిక్షణ మాత్రమే సరిపోతుందనీ అనుకోకూడదు. ఇంకా అంశాలు, పలికే తీరు విషయంలోనూ శిక్షణ కావాలి. ఉపన్యాసాన్ని సంస్థ యొక్క (స్ట్రాటజీ) ఆచరణా పథం, పాలసీలు, నిర్ణీత విధానం మరియు సాధారణ దిశలో సామరస్య పూరితం చేసే శిక్షణ కూడా ఉండాలి. మన ఉద్యమ సంస్కృతిలో ప్రసంగాలపై లోతయిన దృష్టి ఉండాలి. ప్రసంగాలను క్రోడికరించే వ్యవస్థ ఉండాలి. ఇస్లాం ప్రాధమిక బోధనలు, ఉద్యమ ప్రాధమిక

ఆలోచనా విధానం పట్ల వైముఖ్యమే ఆక్షేపణకు అర్హతగా భావించకూడదు. వైయుక్తిక ఆచరణ, దిశ, పాలసీల పట్ల విముఖత లేదా దృష్టిలో పెట్టుకోకపోవడం కూడా అయిష్టకరంగా భావించాలి. మన ఉద్యమ సంస్కృతిలో ఎటువంటి పబ్లిక్ స్పీచ్‌లు ఉండాలి? ఏ విషయాల్ని దృష్టిలో పెట్టుకోవాలి? అందుకు హద్దులు ఏవి? ప్రసంగకర్తలకు ఎంతమేరకు స్వేచ్ఛ ఉండాలి? వీటన్నింటి గురించి కొన్ని సైద్ధాంతిక విషయాలు ఈ క్రింద పొందుపరచబడుతున్నాయి.

● లక్ష్యసాధన

మన ప్రసంగాల ప్రథమ ప్రాముఖ్యత అవి లక్ష్యభరితంగా ఉండాలి. లక్ష్యం లేని ప్రసంగం లేక సంప్రదాయక ప్రసంగం లేక ప్రసంగించకతప్పదు. కాబట్టి ప్రసంగించాం. అన్న ధోరణి లేక మూసకట్టు ప్రసంగాలపట్ల మనకు ఎంతమాత్రం ఆసక్తి ఉండకూడదు. పైగా కేవలం సాధారణ సందర్భాలలోనూ ప్రసంగించవలసి వస్తే, ఆ ప్రసంగం వల్ల కూడా ఎంతో కొంత లక్ష్యాన్ని సాధించే ఆలోచన చేయాలి. తాను ఈ ప్రసంగం ఎందుకు చేస్తున్నాడో ప్రసంగకర్తకు స్పష్టం కావాలి.? అతడు దాని ద్వారా ఆశిస్తున్నదేమిటి? ప్రసంగానంతరం అతడు ప్రజల ఆలోచనల్లో, మేధస్సుల్లో, చింతనల్లో, ఉద్రేకాల్లో ఎటువంటి మార్పు చూడగోరుతున్నాడు.? అతడు తన ప్రసంగం ద్వారా ఉద్యమ లక్ష్యాలకు, ఉద్యమ పంథాకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చగోరుతున్నాడు? లక్ష్యాల విషయంలో అతడి ప్రసంగలక్ష్యం, సంస్థ లేక ఉద్యమ సాధారణ లక్ష్యాలు పాలసీ మరియు వైయక్తిక ఆచరణతో ఏకాభిప్రాయం పొందాలి.

కనుక వక్తకు తన ఈ ప్రసంగం వలన ఉద్యమానికి చెంది ఏదోఒక ప్రణాళికకు ఆచరణారూపం ఇవ్వయత్నిస్తాడో కూడా స్పష్టం కావాలి. ఉద్యమం తీర్మానించిన టార్గెట్‌లలో ఏదైనా టార్గెట్ సాధనకు అతడు ప్రయత్నిస్తున్నాడో స్వయంగా అతడు గ్రహించాలి. లక్ష్యం, లక్ష్యంకోసం కేంద్రీకరించిన ఆచరణ, (Objective oriented Activity) లక్ష్యం ఏర్పాటుకు మార్గాలు వగయిరా పారిభాషాపదాలు ఈ వ్యాసాల సందర్భంగా ఎన్నో సార్లు చర్చకు వచ్చాయి. అందుక్కారణం నా న్యూనమయిన అభిప్రాయాలు మన స్వభావం, లక్ష్యసాధన ధ్యేయంగా (Objective oriented) తయారు కావడం గట్టిగా అవసరం. ప్రతి చిన్న పని ఏదయినా సంస్థకు చెందిన

అతి మామూలు చర్యయే కాక, వ్యక్తిగతంగా మనలో ప్రతి ఒక్కరూ తన ఏ వ్యక్తిగత కార్యకలాపాల విషయంలోనయినా, మన లక్ష్యాలు లేక మన ఉపలక్ష్యాల **(Sub Target)** సాధనలో ఎటువంటి సహాయం లభిస్తుందో తప్పక ఆలోచించాలి? ఇంకా లభిస్తుందా లేదా? లక్ష్యాలు దృష్టి నుండి మాయం కావడం కేవలం ఒనరుల సాధనాల విజయంతో తృప్తిపడటం నా దృష్టిలో ఎంతో నష్టదాయకమయిన పని. కనుక ప్రసంగం విని ప్రజలు సంతోషపడి, బాగా వాహ్ వాహ్ (భేష్ భేష్) అంటే ప్రసంగంలో పదాలు పలికే తీరు, భాషా వక్తృత్వం, పేర్కొనబడిన విషయం ప్రశంసించబడి, ఈ ప్రసంగం వలన ప్రజల ఆలోచన, చింతన, ఆవేశాలపై సంస్థ లేక ఉద్యమ వైయక్తిక ఆచరణ ప్రకారం ఏదయినా పాజిటివ్ ప్రభావం పడకపోయినట్లయితే నా దృష్టిలో అది విఫల ప్రసంగం. అదే విధంగా కేవలం, ప్రజల్ని ప్రభావితుల్ని చేయడానికి వారి మొగ్గు, వారి స్వభావం, వారి భావోద్రేకాల ప్రకారం సంస్థ నిర్ణయించిన టార్గెట్‌లను పట్టించుకోకపోయినా, ఆ ప్రసంగం కూడా విఫలమయినదే. శ్రోతల మినహాయింపు వక్తకు అవసరం. కాని ఈ మినహాయింపు లక్ష్యానికి లోబడి ఉండాలి.

● ప్రణాళికా బద్ధత

పబ్లిక్ స్పీచ్‌ల రెండవ ప్రత్యేకత, ప్రసంగం ప్రణాళికా బద్ధంగా ఉండాలి. అంశం నిర్ణయించబడి ఉండాలి. భావాలు నిర్ణీతం కావాలి. అవసరమయితే పదజాలం కూడా నిర్ణీతం కావాలి. ఏ విషయానికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలి, ఏ విషయాన్ని బాగా వివరంగా ప్రకటించాలి, ఎక్కడ ముక్తసరిగా సరిపెట్టుకోవాలి. అప్పటికప్పుడు స్థిరపడి ప్రసంగించడం నిజంగా ఒక కళ. ప్రసంగ కళలో నైపుణ్యం దానిని బట్టి తెలుస్తుంది. కొన్ని సందర్భాలలో దాన్ని తప్పించుకోవడం అసాధ్యం. ఏమయితేనేం ఇది అంతగా ఇష్టకరమయింది. కాదు. మేధావులు, తత్వవేత్తలకూ, ఇది అప్రియకరం. పబ్లిక్ స్పీకర్‌లకు, నాయకులకు మరింత అప్రియకరం. ప్రస్తుత ప్రపంచంలో పెద్ద పెద్ద నాయకుల ప్రసంగాల ఒక్కో మాట, సామూహిక ఫోరమ్‌లలో వివరమయిన సలహా సంప్రదింపులతో, వాదోపవాదాలతో, తయారవుతున్నాయి. మన వద్ద ప్రసంగాలు కూడా సమగ్ర ప్రణాళికా రచనతో చేయబడే ఏర్పాట్లు కనీస మాత్రం నయినా జరగాలి.

● అవసరాలు, పరిస్థితిలతో ఏకీభావం

మన ప్రసంగాలు, పరిస్థితులు, అవసరాలు, ఆయాకాలాల సమస్యలతో ఏకీభావం చెంది ఉండటం కూడా అవసరమే. అవసరమైన అంశాలను ఆచరించి వుండాలి. కాలంతోపాటు ఒకే కాలంలోని వివిధ శ్రోతల అవసరాలు, పరిస్థితులు వేరు వేరుగా ఉండవచ్చు. అస్సాంలోని ఒక పల్లెటూరి ప్రసంగానికి, బొంబాయిలోని ఒక స్టార్ హోటల్‌లోని కాన్ఫరెన్స్‌కూ మొత్తానికీ తేడా ఉంటుంది. సైద్ధాంతిక సందేశం ఒకటే అయినా ప్రసంగంలోని అంశాలు, సారాంశంలో తేడా ఉంటుంది. ఉండాలి కూడానూ. ఇస్లాం ఒక సంపూర్ణ జీవన వ్యవస్థ అన్న స్పృహ వుంటే దాని గురించి చెబుతూ ఉండవలసిన అవసరం లేదు. మౌలానా మౌదూది మరియు ఇస్లామీ ఉద్యమ ప్రారంభకాలం నాటి నాయకులు, కమ్యూనిజాన్ని విమర్శకు టార్గెట్‌గా చేశారు. అంటే ఆ కాలంలో కమ్యూనిజం సజీవంగా ఉన్న సిద్దాంతం . అయితే ఈనాడు మనం మన ప్రసంగాలలో కమ్యూనిజంపై విమర్శ చేస్తే అది ఒక శవం పై తుపాకి పేల్చడం లాంటిది. దానిని మనం చర్చనీయాంశంగా చేసుకోవలసిన అవసరం లేదు. మనం చుట్టు ప్రక్కల జరుగుతున్న చర్చలలో అన్ని ప్రసంగాలలోనూ, వారిని మొత్తానికి శ్రద్ధ వహించదగినదిగా భావించబడనప్పుడు, దానివల్ల ఆ చర్చలు, వాటి అంశాలపై ప్రభావం పడదు. కాని మన ప్రసంగాలు సంబంధంలేని **(IRRELEVANT)** మాత్రం తప్పక అవుతాయి. కనుక కాలేజీలో మన ప్రసంగం ఉంటే కాలేజీ సమస్యలు చర్చకు రావాలి. విద్యావంతులతో జరిగితే మేధావి వర్గాల చర్చ గురించి సంభాషణ జరగాలి. ఏదైనా ప్రత్యేక గ్రూపుతో జరిగితే ఆ గ్రూపు అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఇదే సహజమయిన ఆచరణా విధానం. మన ప్రసంగాలు తమ కాలంతో ఏకీభవించాలి. కనుక మన వక్తల పఠనా మందిరంలోని టేబుల్స్ పైన కేవలం ఇస్లామీ ఉద్యమ లిటరేచర్ మాత్రమే వుంచడం కాక నేటి చరిత్రలోని ప్రపంచ ప్రఖ్యాత గ్రంథాలు కూడా ఉండాలి. దిన పత్రికలు, మ్యాగజైన్‌లు కూడా ఉండాలి. ఈనాటి ఉన్నత భావాలు ఏవో, ప్రపంచం ఏయే అంశాలను గురించి చర్చిస్తుందో, ప్రజల అభిరుచులు ఏయే విషయాలలో ఉన్నాయో వారికి తెలియాలి.

● పరిపుష్టి మరియు అవసరమయిన అన్ని సమస్యల అవరింత

ప్రజలను మన అభిలాష! ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పరచడానికి మన

ప్రసంగాలలో పరిపుష్టత మరియు అన్ని సమస్యలు ఆవరించి వుండటమూ అవసరమే. మన ఉద్యమం ఇంతటి సర్వతోముఖంగా ఎంతటి విశాలమయిన పరిసరాలను కలిగి ఉందంటే, మన విజయానికి ప్రజల పరిజ్ఞానం ఎన్నో పార్శ్వాలతో అభివృద్ధి చెందటం అవసరం. ప్రజల పరిజ్ఞానం పరిపక్వం చెందబడి ఉండవచ్చు. కాని ఆధునిక అవసరాల పరిజ్ఞాన లోపం అయితే లేక వారు విద్యావశ్యకత గురించి ఒప్పు కలిగి ఉండవచ్చు, కాని ఆర్థిక అభివృద్ధి, ఆదాయ ఒనరుల కృషి విషయంలో తగిన స్పృహ లేకపోయినట్లయితే లేక ఈ విషయాన్నింటిలోనూ జాగృతి కలిగి క్రియాశీలత జనించకపోతే మరి మన లక్ష్యం పూర్తికాదు. కాబట్టి మనం ప్రజల శ్రద్ధను మళ్ళించదలచుకున్న అంశాలన్ని మన ప్రసంగాలలో చక్కని సమతూలనం కలిగి ఉండాలి. సైద్ధాంతిక విషయాలూ వుండాలి. ఖచ్చితమయిన ఆచరణాకార్య క్రమమూ సూచించబడాలి. కేవలం ధర్మసంస్థాపన మరియు ఇస్లామీ విప్లవానికి సంబంధించిన మాటలే చెబుతూ ఉండి, ఈ లక్ష్యసాధనలో వెంటనే ఎదురయ్యే పనుల ప్రస్తావన లేకపోతే మన శ్రోతల స్వభావం కేవలం భావాలు, ఊహాలతోనే సరిపెట్టుకుంటుంది. వారు మన మాటలకు తలలు ఊపుతారు. సంతోషించి నినాదాలు చేస్తారు. కాని క్రియాత్మకంగా మనకు ఏ పనికీ సరిపడలేరు. ఇస్లామీ విప్లవం గురించి చెప్పుకోవచ్చు. కాని దానితో పాటే దాని కంటే ఎక్కువగా కాలేజీలలో సందేశ కార్యక్రమం గురించి చెప్పాలి. సంస్కరణ గురించి, చెడులకు వ్యతిరేకంగా ఉద్యమించడం గురించి తమను తాము తయారు చేసుకోవడం, పురోగమించడం గురించి పిల్లలలో పని చేయడం గురించి అంతిమ లక్ష్యం కూడా నిర్ణయించబడాలి. దానితో పాటు వివరణ, వివరణతోపాటు ప్రోగ్రాం మరియు అనుసరించవలసిన పంథా కూడా ప్రస్తావించబడాలి.

● పాలసీతో ఏకీభావం

మన ప్రసంగాలు, మన పాలసీలతో ఏకీభవించడమనేది ఒక ముఖ్య విషయం. అంటే కేవలం సూత్రప్రాయమైన ఏకీభావం కాదు. మన ప్రసంగాలు మన పాలసీ యొక్క సాధారణ స్వభావానికి అద్దం పట్టాలి. పాలసీలో ప్రాముఖ్యత ఇవ్వబడిన అంశాలకు ప్రసంగాలలోనూ, ప్రాముఖ్యత ఇవ్వాలి. పాలసీ రూపకల్పనలో తక్కువ ప్రాధాన్యత యివ్వబడిన విషయాలకు మన ప్రసంగాలలో అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఒకవేళ పాలసీలో సందేశ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడితే సందేశానికి

సంబంధించిన ప్రస్తావన అధికంగా ఉండాలి. విద్యాసంస్థలలో పని, అక్కడి సమస్యలు, అంశాల గురించి ప్రక్కన ప్రస్తావన వుండాలి. తరచుగా పాలసీ ప్రోగ్రాంలోని వివిధ పరిచ్ఛేదాల క్రింద, మనం జాగృతి కలిగించవలసిన అంశాలను ఎత్తి చూపడం జరుగుతుంటుంది. మన ప్రసంగాలలో ఆ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి. వాటికి ఖచ్చితమయిన ప్రాధాన్యత తప్పక యివ్వాలి. ఈ సందర్భంగా మరోమాట వివిధ ఉద్యమాల సందర్భంగా పాలసీలు నిర్ణయించబడతాయి. ఎటువంటి సందేశమివ్వాలి.? ఏ హద్దుల్లో ఇవ్వాలి? ఎటువంటి ధోరణి ఇవ్వాలి? ఏ క్రమములో ఇవ్వాలి? మొదలగువన్నీ నిర్ణయించబడతాయి. కేంద్రబిందువయిన అంశాన్ని సరిపెట్టుకోవడంతో సరిపెట్టు కోకూడదు. మరింత స్పష్టంగా కాస్త వివరంగా మన దృష్టిలో ఉన్న సందేశం ఏమిటి? అన్నది నిర్ణయించుకోవాలి.

● ఉద్యమ స్వభావంలో రాయితీ

పాలసీ యొక్క మినహాయింపులతో పాటు, ఉద్యమ స్వభావాన్ని కూడా మినహాయించాలి. ఉద్యమ స్వభావంతో మన ప్రసంగాలు ఏకీభావం కలిగి ఉండాలి. ఆచార-అభిమతాలు మరియు శాఖాపరమయిన విభేదాలను అభ్యంతరపెట్టక, విభేదాలకు అతీతంగా పని చేయడం మన ఉద్యమ స్వభావం. కనుక మన ప్రసంగాలలో ఇటువంటి విభేదాలు చర్చకు రాకూడదు. వ్యంగ్యం, అపహాస్య ధోరణి, ఉద్యమ స్వభావం కాదు. కనుక మన ప్రసంగాలు వీటినుండి పవిత్రవంతం కావాలి. కేవలం ఉద్రేక ధోరణి ఉద్రిక్తలను ఉద్యమ స్వభావం అంగీకరించదు. కాబట్టి ఛాయామాత్రంగా నయినా దాని ఉనికి మన ప్రసంగాలలో ఉండకూడదు. పరుష ధోరణి, తీవ్రవాద దృక్కోణం మన స్వభావానికే విరుద్ధం. కాబట్టి మన ప్రసంగం కూడా ఇస్లాం యొక్క మధ్యే మార్గ స్వభావాన్ని ప్రతిబింబించాలి. ముక్తసరిగా చెప్పాలంటే మన ప్రసంగాలు మన ఉద్యమ స్వభావానికి దర్పణాలుగా, దానికి ప్రాతినిధ్యం వహించేవిగా ఉండాలి.

● బుద్ధి, ఆవేశపరమయిన విజ్ఞప్తి

బుద్ధికీ, ఆవేశాలకు ఒకే రకమయిన ప్రాధాన్యత ఉంది. గౌరవనీయులైన చీఫ్ పాట్రన్ గారు చెప్పినట్లుగా మనకు స్పృహతో కూడిన ఆవేశం లేక ఆవేశంతో

కూడిన స్పృహ వుండాలి. కేవలం స్పృహగానీ, కేవలం ఆవేశం గానీ సరిపోవు. కేవలం ఉద్రేక ధోరణ మనిషిని గ్రుడ్డివానిగా చేస్తుంది. అతడు పనికి రాని ఆవేశంతో పనిచేస్తాడు. ఫలితం లేని గొప్ప గొప్ప త్యాగాలు చేస్తాడు. కాని ప్రయోజనం శూన్యం. దానికి బదులు కేవలం బుద్ధీ వివేకం, ఉన్నత స్థాయి డ్రాయింగ్ రూం చర్చలు హాని కలిగిస్తాయి. ఆచరణాత్మకంగా రవ్వంతయినా ఫలితాన్ని సాధించలేవు. కాబట్టి ఫలితాన్ని రాబట్టే కార్యాచరణ స్వభావం కలిగించడానికి మన ప్రసంగాలలో పటిష్టమయిన, వివేకవంతమయిన విజ్ఞప్తి మరియు అత్యంత శక్తిగల ఆవేశ పూరిత విజ్ఞప్తి కూడా అవసరం. మన మస్తిష్కాలు సకారాత్మక (పాజిటివ్) మరియు నిర్మాణాత్మక ధోరణితో ఆలోచించేందుకు అలవాటు పడాలి. వాటి ఆవేశంలో ఆచరణకు బలమయిన కదలికను కూడా కలిగించాలి. దూరదృష్టిగల, లోతులలోకి తొంగిచూడగల మేధస్సు, సకారాత్మక, ఉన్నత వాస్తవాల స్పృహ కలిగి ఉంటూ, వాస్తవాలను అంగీకరించే ధోరణిలో గమ్యంపై దృష్టి నిలిపి ఆలోచించగలగాలి. దానితో పాటు ఆ శరీరాలలోనే తన శాశ్వత ఆంక్షలు, ఆపేక్షలు, ప్రోత్సాహాలు, మరియు క్రియాశీలతతో నిండిన శాశ్వత ఆచరణల కోసం నినదిస్తూ ఉంటే, ఒక్క క్షణం కూడా మనిషిని కూర్చోనివ్వని హృదయాన్ని కూడా కలిగి ఉండాలి. ముక్తసరిగా చెప్పాలంటే ప్రసంగాలు స్వభావాన్ని తీర్చిదిద్దడమూ చేస్తాయి. పాడు చేస్తాయి కూడానూ, కాబట్టి ప్రసంగీకులు ఈ స్థానం గొప్పతనాన్ని, సున్నితత్వాన్ని గుర్తించాలి. తనకు, తన ప్రతి మాటకు అంతిమ దినం నాడు మంచి లేక చెడు ఫలితాన్ని మొత్తం మీద రుచి చూడవలసి ఉందన్న భావనతో ప్రసంగించాలి.

10

సాంస్కృతిక కార్యకలాపాలు

మానవజీవితంలో సంస్కృతికి ఎనలేని ప్రాముఖ్యత ఉంది. మానవ చరిత్ర ఎంత పురాతనమైనదో సాంస్కృతిక కార్యక్రమాలు, లలితకళల చరిత్ర కూడా అంతటి పురాతనమైనదే. సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు మానవులను ఆహ్లాదపరచే, మనసులను రంజింపజేసే పనులను కూడా చేస్తూవచ్చాయి. ఒక తరం నుండి మరొక తరానికి ఆలోచన, విలువలను శిక్షణలను చేర్చే విధిని కూడా నిర్వర్తిస్తూ వస్తున్నాయి. యూనివర్సిటీలు, సాంస్కృతిక విద్యా హాలో డ్రామాలు, వార్తపత్రికలు, మ్యాగజైన్‌లు, జ్ఞానదాయకరచనలు, వ్యాసాలు లేని ఆ కాలంలో కూడా సాంస్కృతిక కార్యక్రమాలు, లలితకళలు భావాలోచనల ప్రాచుర్యానికి ప్రభావవంతమైన కార్యం నెరవేర్చాయి మరియు నేటి ఇంటర్నెట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యుగంలోనూ నెరవేరుస్తున్నాయి. యధార్థమేమిటంటే ఒక మనిషి అన్నింటికంటే సాంస్కృతిక కార్యకలాపాల ప్రభావాన్నే ఎక్కువగా స్వీకరిస్తాడు. జ్ఞానోదయచర్చలు రచనలు, వ్యాసాలు, మేధోపరమైన ఆలోచనలు, లోతైన సిద్ధాంతాలు సమాజంలోని ఒక పరిమితవర్గాన్ని మాత్రమే ప్రభావితం చేయగలుగుతాయి. కాని డ్రామాలు కథలు, గీతాలు, సినిమాపాటలు థియేటర్ సాహిత్యం, ఆచారాలు, ఉత్సవాలు, మేళాలు, ఇంకా ఇటువంటి కార్యకలాపాలు పూర్తి సమాజ స్వభావాన్ని నిర్మిస్తాయి లేదా విచ్ఛిన్నం చేస్తాయి. ఒక సమాజ స్వభావాన్ని దాని భావాల్ని విలువల్ని తెలుసుకోవాలనుకుంటే ఆ సమాజపు ఈ కార్యక్రమాలను చూస్తే చాలు మీకు తెలిసిపోతుంది. ఈ కారణంగానే ప్రతియుగంలోనూ, నేటి ఈ అభివృద్ధి చెందిన యుగంలో కూడా ప్రజల సంస్కృతి నాగరికతలను తెలుసుకునేందుకు ఆ ప్రజల సాంస్కృతిక కార్యక్రమాలను స్టడీ

చేయటం జరుగుతుంది. ఇస్లాం కూడా సాంస్కృతిక కార్యకలాపాల పట్ల వైముఖ్యం చూపలేదు. పైగా వాటి ప్రాముఖ్యతను అంగీకరించింది. కవనం, సాహిత్యం, అరబ్బు సమాజంలో అతిముఖ్య సంస్కృతులుగా ఉండేవి. ముస్లింలు కూడా దీనినే అవలంబించారు. హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ (రజి) ను మహాప్రవక్త (సఅసం) కవనం వినిపించమన్నారు. గేయాలు, గీతాలు పాడే డప్పువాయించే అనుమతిని కూడా మహాప్రవక్త (సఅసం) ఇచ్చారు. వివాహ వేడుకలలో ప్రాంతీయ సంస్కృతికి అనుగుణంగా ఇస్లామియ పరిధిలో ఉంటూ అనందించడానికి దైవ ప్రవక్త (సఅసం) అనుమతి ఇవ్వడమే కాకుండా దానిని ప్రోత్సహించారు కూడా. పండుగ సందర్భంగా అబీసీనియన్లుకు వారి జాతీయ ప్రదర్శన జరుపుకునేందుకు మహాప్రవక్త (సఅసం) మసీదు ప్రాంగణాన్ని ఉపయోగించుకునేందుకు అనుమతిచ్చారు. సమరభూమిలో శత్రువులను ఎలుగెత్తి పిలిచే, కవనం వినిపించే ఛాలెంజ్ చేసే అరబ్బుల ఆచారాన్ని ముస్లిం సిపాయిలు కూడా అవలంబించారు. మహాప్రవక్త (స) విశ్వాసుల మాత అయిన హజ్రత్ ఆయిషా (రజి)తో కలిసి ఈ సాంస్కృతిక ప్రదర్శనను చూశారు. తరువాత యుగాలలో కూడా ముస్లింలు సాంస్కృతిక కార్యకలాపాల పట్ల పూర్తి శ్రద్ధ వహించారు. వాటిని ఇస్లాం ప్రచారం కోసం కూడా వినియోగించారు. నిర్మాణ కళ,ఆర్కిటెక్చర్‌కు సరికొత్త దిశను ప్రసాదించారు. సాహిత్య కార్యకలాపాలపై పూర్తి శ్రద్ధ వహించారు. సూఫీలు ధర్మ వేత్తలు ఏ దేశానికెళ్ళినా అచటి స్థానిక సంస్కృతిని ఇస్లామియ శైలిని జోడించి వారు అవలంబించారు. దానిని ఇస్లాం వ్యాప్తికోసమూ ఉపయోగించారు.

ఖవ్వాలీ మరియు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు వక్రీకరించబడిన వీటి రూపం నేటికీ నిలిచి ఉంది. నేటికీ ప్రపంచంలోని ప్రతి విప్లవాత్మక ఉద్యమాలు సాంస్కృతిక కార్యకలాపాలు, లలితకళలపట్ల పూర్తి శ్రద్ధ వహిస్తున్నాయి. స్వాతంత్రోద్యమాన్ని నడిపినవారు కేవలం ఈ ఉద్యమాన్ని బలపరచేందుకు అనేక ఉత్సవాలను (బాలగంగాధర్ తిలక్ ఆరంభించిన గణేష్ ఉత్సవం) అవలంబించారు. భారతదేశంలో సంఘపరివార్ కార్యకలాపాలలో సాంస్కృతిక కార్య కలాపాలకు ఎనలేని ప్రాముఖ్యత ఉంది. ఇంకా ఈ రంగంలో వారి అనేక విభాగాలు కూడా పని చేస్తున్నాయి.ఉదా: మహారాష్ట్రలో జనామోదంపొందిన థియేటర్ డ్రామా అయిన జాంతారాజా) కమ్యూనిస్టులు కూడా ఈ రంగంలో శ్రద్ధ వహించారు. నక్సలైట్లగీతాలు ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ప్రాచుర్యం పొందాయి. లోక ప్రసిద్ధి స్థాయికీ

చేరుకున్నాయి. వారి వీధినాటకాలు ఊరూరా ప్రసిద్ధికెక్కాయి. పిల్లలందరూ దాన్ని అనకరించే ప్రయత్నం చేస్తారు. ప్రపంచంలోని ఇస్లామీ ఉద్యమాలు జనబాహుళ్యంలో ప్రసిద్ధి కెక్కిన వైనాన్ని పరికిస్తే అవి కూడా సాంస్కృతిక కార్యకలాపాలపై అవసరమైన శ్రద్ధను కనబరచాయిని తెలుస్తుంది. ఇరానీ ఇస్లామీ విప్లవచరిత్ర యావత్తు దీనికి వాస్తవ సాక్షి. ఇది సుడాన్‌లోని డాక్టర్ తురాబీ ఉద్యమపు విశిష్ట ప్రత్యేకత కూడానూ. గీతాలు, ఖవ్వాలి, సంగీతం వారి దృష్టిలో ధర్మసమ్మతం. ఇవి సూడానీ జాతీయుల నరనరాల్లో వ్యాపించి ఉంది. ఇస్లామీ ఉద్యమం కూడా దీనికి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చింది. పాటల క్యాసెట్లు, డ్రామాలు, మోనోఆంక్లింగ్ మరియు సాంస్కృతిక కార్యకలాపాలు కెరళ ఇస్లామీ ఉద్యమపు ప్రత్యేకతలలో ఒకటి.

ఎస్.ఐ.ఓ.. ఒక విద్యార్థి సంస్థ. విద్యార్థులకు మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు, లలితకళలకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. ఈ వయస్సులో ప్రతి మనిషికి సహజంగానే ఈ కార్యక్రమాల పట్ల ఆసక్తి ఉంటుంది. అతను దాని తీవ్ర ప్రభావాన్ని స్వీకరిస్తాడు. మనం అసహజమైన పద్ధతిలో ప్రతి విద్యార్థిలో హద్దుమీరిన గంభీరతను పుట్టించలేము. పైగా ఇది అభిలషణీయం కూడా కాదు.

హాస్యం, చమత్కారం, ఆహ్లాదం మానవుని సహజ అవసరం. యువకులకు మరింత అవసరం. తిరస్కరణ ఎంత మాత్రం సాధ్యం కాదు. అయినప్పటికీ ఆచరణలో పరిస్థితి ఎలా ఉందంటే(మన దేశంలో కెరళ మినహా) సాంస్కృతిక కార్యకలాపాల పేరుతో మనం ఏకొంచైనా శ్రద్ధచూపుతామంటే కేవలం అది ఉర్దూబాషలో సాంస్కృతిక కార్యకలాపాల వరకే పరిమితమై ఉంటుంది. క్వాలిటీ (నాణ్యత), క్వాంటిటీ (పరిమాణం) పరంగా ఈ కార్యక్రమాలు కూడా ప్రస్తుతం శీఘ్రంగా తగ్గిపోతున్నాయి. ఉద్యమ పరిధుల్లో యువకవులు, ట్రాజిడీరైటర్లు, దాదాపు లేనట్లే... ఇతర భాషల సాహిత్యకార్యకలాపాలు మినహా ఇతర సాంస్కృతిక రంగాలలో దాదాపు పని శూన్యమే. ఇస్లామీ ఉద్యమాన్ని జనభాహుళ్యంలో తీసుకువెళ్ళాలంటే, దానిని ప్రజలు సర్వతోముఖమైన మార్పుకోసం సాధనంగా చేయాలంటే ఈ పద్ధతిని వెంటనే మార్చడం ఎంతో అవసరం. ఇందుకోసం ఎస్.ఐ.ఓ. ఆఫ్ ఇండియా ఈ రంగంలో సంపూర్ణ శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఆచరాణాత్మకంగా ఈ రంగంలో పురోగతి సాధించి అన్నింటికన్నా మించి

ఈ రంగంలో విజయులైన కళాసూరుల్ని చెప్పుకోదగ్గ సంఖ్యలో తయారుచేసే బాధ్యత నిర్వర్తించాలి.

● సాంస్కృతిక కార్యకలాపాలు

మనం మన కార్యక్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిష్పత్తిని క్రమంగా పెంచుతూ ఈ పని సహజంగా ప్రారంభించగలం. ఎస్.ఐ.ఓ. కేరళ జోన్ నమూనా మనముందుంది. ఇతర జోన్‌లు కూడా దీనిలో కొంతైనా నేర్చుకోవాలి. ఉద్యమాలు ఇతర ప్రచార కార్యక్రమాలు కోసం మనం ప్రసంగాలు, వ్యాసాలు, లెక్చర్లతో పాటు, పోస్టర్లు, హాండ్‌బిల్స్, స్టిక్కర్లు, ప్రింటెడ్ మ్యాటర్ కూడా ఉపయోగిస్తూ ఉంటాం. ఈ సాంప్రదాయక వనరులే కాకుండా మనం లలితకళలకు సంబంధించిన సాధనాలను కూడా అవలంబించవచ్చు. అవలంబించాల్సింది కూడునూ. ఉదాహరణకు కొన్ని సాధనాలు క్రింద పొందపరచబడ్డాయి.

1. గేయాలు, పాటలు

గేయాలు, పాటలు వైపు గత కొన్నేళ్ళు నుండి మనం శ్రద్ధ వహిస్తున్నాం. కాని ఈ రంగంలో మరింత తీవ్రంగా పురోగమించాల్సిన అవసరం ఉంది. మన యూనిట్లలో కూడా కవులు ఉండాలి. వ్యర్థమైన గజళ్ళు వ్రాయక, తమ కవిత్వనైపుణ్యాన్ని ప్రజలకు చేరువయ్యే సాధనంగా చేయాలి. ప్రతి చిన్న పెద్ద ఉద్యమంలో గేయాలు వ్రాయబడాలి. ప్రజల నోళ్ళలో నానేలా వాటిని సర్వసామాన్యం చేయాలి. ఉన్నత స్థాయిలో ప్రొఫెషనల్స్‌ల తయారీ మరియు నైపుణ్యంతో పాటు ఈ విషయాలు రావాలి.

2. డ్రామాలు, కల్చరల్ షోలు

విద్యాసంస్థలలో, హాస్టళ్ళలో, జనసంచారం గల ప్రాంతాలలో పూర్తి తయారీలో డ్రామాలు, కల్చరల్ షోలు ప్రదర్శించాలి. ఏ విధంగానైతే మన ప్రోగ్రాములు నాలుగైదు నెలల తయారీతో ఒక సమగ్రమైన కాన్ఫరెన్స్ రూపం దాల్చుతాయో లేదా ఎంతో సాదాసీదాగా 'వీక్లీ ప్రోగ్రామాలు జరుపుతాయో అదే విధంగా సక్రమరీతిలో కల్చరల్ షోలు నిర్వహించాలి మరియు దీనితోపాటు సాధారణ రోజువారి ప్రోగ్రామాలు కూడా జరగాలి.

3. వీధినాటకాలు, మోనో ఆక్టింగ్

ర్యాలీ ఊరేగింపు కాన్ఫరెన్స్‌లలో తేలికపాటి కొద్ది నిమిషాలు ముక్తసరి డ్రామాలు, మోనో ఆక్టింగ్ నిర్వహిస్తే ఎంతో ప్రభావపూరితంగా ఉంటుంది. ప్రజలను చైతన్యపరచేందుకు ఇవి ఎంతగానో తోడ్పడుతాయి.

4. కార్టూన్‌లు, కళల వినియోగం

ఈ విషయం గత వ్యాసంలో చర్చించడం జరిగింది. ఇవి కాకుండా ఇంకెన్నో విషయాలు ఆలోచించవచ్చు. ఉదాహరణకు ఖవ్వాలీ ప్రోగ్రాం, వివిధ ఆసక్తికరమైన పోటీలు, కల్చరల్ ఈవెంట్స్‌ల నిర్ణయాలు మరియు ఏర్పాటు వగైరా ప్రత్యేకంగా తత్సంబంధిత రాష్ట్రాలలో ప్రాచుర్యంలో పొందిన స్థానిక వనరుల్ని తగు జాగ్రత్తతో అవలంబించాలి. ఉదాహరణకు వాల్ పెయింటింగ్, కార్టూన్లు, డ్రామాలు, గేయాలు, కథలు.....వగైరా)

4. విద్యాసంస్థలలో పాఠ్యాంసేతర కార్యక్రమాలు

విద్యా సంస్థలలో కో-కర్రికులర్ ఆక్టివిటీస్ విషయం గురించి మన పాలసీ ప్రోగ్రాంలో వ్రాస్తూ ఉంటాము. కాని దానిపై మనం బహుతక్కువ శ్రద్ధ కనబరుస్తాం. వాస్తవానికి విద్యార్థులలో మన సందేశాన్ని వ్యాప్తి చేయడానికి (నా అనుభవాల దృష్ట్యా) వారి మేధస్సులను మలచడానికి అత్యంత ప్రభావవంతమైన సాధనము ఇది. కాలేజీ వార్షిక వేడుకల్లో, వార్షిక మీటింగ్‌లో ఎటుచూచినా ఎస్.ఐ.ఓ. కార్యకర్తలే ఉండాలి. ఈ కార్యక్రమాల్లో మీరు ఉపన్యాసంగాని, హితబోధగాని చేయలేని మాట వాస్తవమే. అయితే ఏదైనా మనోరంజకమైన కార్యక్రమాన్ని మీరు ప్రదర్శించవాల్సి వలసి ఉంటుంది. ఇందులో గనక విజయులమైతే, ఇందులో రెండు లాభాలున్నాయి. ఒకటి మీరు ప్రభావపూరిత సాధనం ద్వారా ప్రజల మేధస్సులను సులభంగా తిర్చిదిద్దగలరు. రెండవది, సాంస్కృతిక కార్యకలాపాల పేరట విద్యా సంస్థలలో జరిగే అనేక దురాచారాల నుండి, చెడు సభ్యతలనుండి విద్యార్థులను కాపాడిన వారవుతారు. దీని కోసం మనం ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని నేను నా సోదరులతో చెబుతూ ఉంటాను. ఈ సారి నెహ్రూ కాలేజి యాన్యువల్-డేలో ఈ ఆక్టింగ్, ఈ ఖవ్వాలీ ప్రదర్శింపబడుతుందని, ఇందుకు యూనిట్ స్థాయిలో

సమగ్రంగా నెహ్రూ కాలేజీలో సంబందంగల ఎస్.ఐ.ఓ. కార్యకర్తలను తయారు చేయాలని నిర్ణయించాలి.

● సాంస్కృతిక కార్యక్రమాల కోసం శిక్షణ

ఈ పనులన్నింటి కోసం వీటన్నింటినీ వీరి భవిష్యత్తులో ఇస్లామి ఉద్యమం ద్వారా ప్రజాస్థాయిలో నిర్వహించబడే ఇంకా ఎన్నో ఇతర కార్యక్రమాల కోసం వీరిని తయారు చేయాలి. ఈ పని కూడా ఎస్.ఐ.ఓ. యే చేపట్టాల్సి ఉంది. 7విద్యార్థిసంస్థ అయిన దృష్ట్యా ఎస్.ఐ.ఓ. మాత్రమే ఈ పని చేపట్టగలుగుతుంది.

1. ఇందుకోసం ప్రథమ అవసరమేముందంటే మనం కళలను సంపూర్ణంగా ప్రోత్సహించడం ప్రథమ కర్తవ్యం. ఒక ఉత్తమ వక్తను మన ఏ విధంగా గౌరవిస్తామో అదే విధంగా డ్రామా చేసే వాడిని కూడా గౌరవించాలి. గీతాలాపన చేసేవానిని కూడా గౌరవించాలి. ఏ రంగంలోనైనా ప్రతిభావంతులను తయారుచేయాలంటే ఆ రంగాన్ని గౌరవించడం, అందులో పాలుపంచుకొనే వారిని ప్రోత్సహించడం ప్రథమ అవసరం. ప్రజలు ఆయా కళలు నేర్చుకునేలా, అందులో ప్రావీణ్యం పొందేలా ప్రజలలో చైతన్యాన్ని కలిగించాలి.

2. ఈ సందర్భంగా ముఖ్యమైన రెండోపని, ఈ కళల పట్ల ఆసక్తి గలవారిని మనం సంస్థకు చేరువయ్యేలా చేయాలి. ఈ కళలకు సంబంధించిన కార్యక్రమాలను మనం ప్రోగ్రాంలో చేర్చినట్లయితే వారంతటవారే సంస్థకు చేరువవ్వడానికి ఆస్కారం ఉంటుంది.

3. మన శిక్షణా కార్యక్రమాలలో, క్యాంపులలో సాంస్కృతిక కార్యక్రమాలైతే ఉంటాయి, కాని ఆ సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మన వ్యవహరణ, భారత దేశ ప్రభుత్వం విద్య ఆరోగ్య రంగాలపట్ల అవలంబిస్తున్న వైఖరి లాంటిదే. మన వద్ద విరామ సమయాలకు కూడా ఎంతోకొంత ప్రణాళికారచన ఉంటుంది. కాని కల్చరల్ ప్రోగ్రాంల కోసం ఎలాంటి ప్రణాళిక ఉండదు. కల్చరల్ ప్రోగ్రాములు ఏర్పాటు చేయడంలో పూర్తి ఆసక్తిని కరబరుస్తూ చక్కని ప్లానింగ్ చేసి మరీ ప్రోగ్రాములు నిర్వహించాలి. లెక్చర్లు, ఉపన్యాసాల వివరాలు సమయానికి ముందే సంబంధించిన వ్యక్తులకు ఇవ్వబడతాయి. కల్చరల్ ప్రోగ్రాంల విషయంలో కూడా ఇదే విధంగా ఇవ్వాలి.

4. ఇది కాకుండా లలితకళలకోసం ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలి. అందుకోసం నిపుణుల సహాయం కూడా తీసుకోవాలి. ప్రాంతీయ, జోనల్ స్థాయిలో ప్రత్యేక ట్రైనింగ్ క్యాంపులు నిర్వహించాలి. ఒకవేళ వీటికోసం కార్పొరేట్ కాలేజీలో ట్రైనింగ్ సౌకర్యం ఉంటే అచట మన విద్యార్థులను చేర్పించండి. కొందరు సభ్యులు ఫలానా ఫలానా రంగాలలో నైపుణ్యాం సాధించాలని టార్గెట్‌లు కూడా ఇవ్వండి.

5. ఇందుకోసం అవసరమైతే సాంస్కృతిక ఫోరమ్‌లు లేదా లలితకళా ఫోరమ్‌లు స్థాపించవచ్చు. రచయితల ఫోరమ్ మాదిరిగా ఈ పోరమ్‌లకు కూడా ట్రైనింగ్, ప్రాక్టీస్ అవకాశం ఉండాలి. స్థానిక, జోనల్ స్థాయిలో వీటిని స్థాపించవచ్చు.

వాస్తమేమిటంటే సాంస్కృతిక కార్యక్రమాలకు, లలితకళలకుగల ప్రాముఖ్యత ఎన్నదగినదే. నేడు అమెరికన్ సంస్కృతి దాని తరువాత పురాతన సంస్కృతి మన సమాజంలో కోరలు చాచి, ప్రజల మనోమేధస్సుల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయంటే, వారు లలితకళలు, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రోగ్రాములకు అధిక ప్రాధాన్యత ఇవ్వటమే.

నానాటికీ సమాజంలో జనవినోదం పొందుతున్న ఈ లలితకళలను, ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలను మనం కేవలం ఉపన్యాసాలు, హితోపదేశాల ద్వారా అడ్డుకట్టవేయాలనుకుంటే..... మన ఈ ఆలోచన అవివేకంతో కూడుకున్నదే. కాలం గడిచిపోతూ ఉంది. ఇప్పుడు కూడా మనం వాస్తవాన్ని అర్థంచేసుకుని వైఖరిని మార్చుకుంటే సరి! లేదా చేదు ఫలితాలు తప్పవు.

11

సంప్రదాయేతర సమావేశాలు

నిరాడంబరమయిన, అప్రధానమయిన (సంప్రదాయేతర) సమావేశాలు మానవ జీవితంలో చాలా ప్రాధాన్యం గలవి. ఒక వ్యక్తికి సమయం చాలా విలువయినది. అతడు తన మొహమాటం లేని స్నేహితులతో ఎలాంటి ఎజెండా (Agenda) లేకుండానే సంభాషణ కొనసాగిస్తూ ఉంటాడు. ఈ క్షణాలు అతని ఆలోచనల అలసటను దూరం చేస్తాయి. ప్రశాంతతను చేకూరుస్తాయి. అతనిలో తాజాదనం ఉరకలు వేస్తుంది. ఈ క్షణాలు గనక వృధా అయితే జీవితం ఒక ఎడారిలా మారిపోతుంది. అప్రధానమైన సమావేశాలు ప్రశాంతతను చేకూర్చడమే గాక మనిషి గుర్తింపుకు కూడా సాధనమవుతాయి. ఏ వ్యక్తినయినా గుర్తించాలనుకుంటే అతని అప్రధానమయిన సమావేశాల్లో పాల్గొనండి. అక్కడ అతను ఏమిటో స్పష్టంగా బయటపడతాడు. ప్రాధాన్యంగల సమావేశాలో మనిషి తన వ్యక్తిత్వాన్ని సభ్యతా సంస్కారాల ముసుగులో ఉంచుతాడు. అయితే అప్రధానమయిన సమావేశాలలో ఆ ముతకపరదాలు తొలగిపోతాయి. అప్పుడు మనిషి వ్యక్తిత్వం ఒక విధమయిన దిగంబరత్వం పొందుతుంది. అతని ఆలోచనలు, అతని స్వభావం, అతని నైతికత, అతని విద్యాజ్ఞానాలు, అతని సామర్థ్యాలు, అతని ప్రత్యేకత, అతని శ్రేష్ఠత, బలహీనతలన్నీ ముందుకు వస్తాయి. అందువల్ల మహనీయులు (సఅసం) ఇతరులను గుర్తించడానికి ఏ సందర్భాలగురించయితే చెప్పారో వాటిలో ప్రయాణం, భోజన పంక్తి కూడా చేరి ఉన్నాయి. ఇది కూడా అప్రధానమయిన విధానాల పరిధిలోకే వస్తాయి. అంతేకాదు అప్రధానమయిన సమావేశాల ప్రత్యేకత కూడా ఉంటుంది. అందులో అతని స్వభావం, నైతికప్రవర్తన, అలవాట్లు, ఆలోచనలపై గాఢ ప్రభావాన్నేస్తాయి. ఇది వ్యక్తిత్వాన్ని గుర్తించడమే కాక వ్యక్తిత్వ నిర్మాణానికి కూడా

సహాయపడుతుంది. మనం ఎంతో మంది నిరక్షరాస్యులను చూస్తూ ఉంటాము. వారితో ఇలాంటి సమావేశాలు బాగా చదువుకున్న వారి కంటే మెరుగయిన జ్ఞానం, మేధా సంపత్తి, ఉన్నతమయిన జ్ఞానం సముపార్జించడానికి ప్రేరణ కలిగించాయి. ఎంతోమంది అధార్మిక వ్యక్తులను ఈ సమావేశాలు ధర్మపరులుగా, భయభక్తులు కలవారుగా మార్చేశాయి. ఎంతో మంది సాదా సీదా వ్యక్తులు ఈ సమావేశాల వల్ల జాగరూకత కలిగిన మేధాసంపత్తి గలవారయ్యారు. సంకుచితత్వం గల ఎంతోమంది విశాల దృక్పథం గల, దూరదృష్టిగల వారయ్యారు. ఎంతో మంది అవేశపరులు, నిలకడలేని వారు సహోష్ణువులయి గౌరవనీయులయ్యారు. ఎంతోమంది మాణిక్యంలా తయారయ్యారు. అదేవిధంగా ఎంతోమంది ఈ సమావేశాల వల్ల చాడీలు చెప్పేవారయ్యారు. అసత్యం చెప్పేవారయ్యారు. ఎంతో మందిలో గౌరవం, గాంభీర్యం నశించిపోయాయి. ఎంతోమంది ఉన్నతమయిన నైజం గలవారి ఆచరణల ఉత్సాహం ఈ సమావేశాల ద్వారా పతనమయ్యాయి. ఇదివరకు సూర్యచంద్రాదుల్లా వెలిగిపోయిన వారు అనేకులు ఇసుకరేణువుల్లా మారిపోయారు.

అప్రధానమయిన మొహమాటంలేని సమావేశాలకు ప్రధాన్యతను బట్టి మహనీయ ముహమ్మద్ (సఅసం) ధార్మికపెద్దలు, సంస్కర్తలు, అన్నిరకాల మేధావులు ప్రాధాన్యతనిచ్చారు. మేలు, పవిత్రత, ప్రయోజనకరమయిన స్నేహం చేయాలని ఉన్నతమయిన తాకీదు చేశారు. మన సంస్థాగత సంస్కృతిలో అనేకరకాల అప్రధానమయిన సమావేశాలు నిరంతరం కొనసాగుతూ ఉంటాయి. మన ఆఫీసులో స్వల్పమయిన, సుదీర్ఘమయిన సమావేశాలు ఎన్నో జరుగుతూ ఉంటాయి. ఇజ్తిమాలకు, మీటింగ్‌లకు ముందువెనక కొంత సమయం మొహమాటంలేని సంభాషణ కొనసాగుతుంది. రాష్ట్ర, కేంద్రస్థాయిల క్యాంపులలో సమావేశాల విరామ సమయాలలో, రాత్రులలో కొంతసమయం మనం మొహమాటం లేకుండా గడపడానికి కేటాయిస్తూ ఉంటాము. ఈ అప్రధానమయిన సమావేశాలు ధర్మసందేశ కార్యక్రమాలలో నిమగ్నమయిఉన్న యువకుల జీవితాలలో ముగ్ధమనోహరమయిన క్షణాలుగా చోటుచేసుకొని చెదిరిపోని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. అయితే ఆ సమావేశాలను సంస్థాగత, ఉద్యమాల కారణంగా వాటి ప్రాధాన్యత మనలో చోటుచేసుకోదు. అసలు విషయం ఏమిటంటే సంస్థాగత కల్చర్‌లో ప్రభావవంతమయిన సమావేశాలు, క్యాంపులు, శిక్షణా తరగతులలో ప్రధానమయిన

సమావేశాలకంటే ఏ మాత్రం తీసిపోనివి. అనేక మంచి సంప్రదాయాలు ఈ సమావేశాల ద్వారానే పుట్టుకువచ్చి కొనసాగుతూ ఉంటాయి. అనేక చెడులు, ప్రాణాంతకమయిన మానసిక వ్యాధులు కూడా సంస్థలకు, జమాఅత్‌లకు ఈ సమావేశాల ద్వారానే సోకుతాయి. ఈ సమావేశాలే సంస్థలో సామూహిక ఆలోచనలకు, దిశనిర్దేశనలో ప్రధానపాత్ర వహిస్తాయి.

ప్రపంచంలోని చాతుర్యవంతమయిన మేధాసంపత్తిగల సంస్థ, ప్రత్యేకించి, చాతుర్యవంతమయిన మేధోసంపత్తిగల సంస్థ అప్రధానమయిన సమావేశాలకు అతీతంగా ఉండజాలదు. ఇది అల్లాహ్ అనుగ్రహం. మనకు ఎస్.ఐ.ఓ. సంస్థాగత వాతావరణంలో, శుభకరమయిన సమావేశాలు ప్రాప్తమయి ఉన్నాయి. ఇక్కడ యువకుల స్వభావాలను బట్టివారి అభిరుచులకు అనుగుణంగా ఆహ్లాదకరమయిన సరంజామ, శిక్షణలు కూడా ఉన్నాయి. పరిశుద్ధమయిన నవ్వులు, గంభీరమయిన ఆలోచనలు కూడా ఉన్నాయి. ధార్మిక ప్రభంజనం గురించిన సంభాషణలూ ఉన్నాయి. ఇస్లాం యోధుల ప్రస్తావనలు, ఆశయపూరితమయిన చర్చలు, ప్రభావవంతమయిన, ప్రయోజనకరమయిన గోష్ఠిలు, పరాచికాలు అహ్లాదకరమయిన సరంజామా ఇస్లాం ఔన్నత్యానికి అద్దం పడతాయి. అల్లాహ్ ఈ మనోహరమయిన సమావేశాలను తేజోవంతం చేయుగాక! వాటిలోని శ్రేష్ఠతను ఉన్నతశిఖరాలకు చేర్చుగాక!

సామాన్యంగా ఈ పరిశుద్ధమయిన సమావేశాల విషయంలో హృదయ పూర్వకంగా అల్లాహ్‌కు కృతజ్ఞత చెల్లించే ఉత్సాహం ఉన్నప్పటికీ అప్పుడప్పుడు కలతలు, అసందిగ్ధ వాతావరణం కనిపిస్తూ ఉంటాయి. అప్రధానమయిన సమావేశాలను పరిశీలించే బాధ్యత మనలో ప్రతిఒక్కరికీ ఉంది. తమ-తమ అప్రధానమయిన సమావేశాలను పరిశీలించి అలాంటి విషయాలు గనక ఉన్నట్లు భావిస్తే మన పరిశుద్ధమయిన ప్రేమైక సమావేశాలలో ఆ ప్రాణాంతకమయిన క్రిములను తుడిచిపెట్టడానికి ప్రయత్నించాలి. మనమంతా మానవులమే. వ్రాసేవారు, చదివేవారు కూడా ఇలాంటి తప్పులు చేసి ఉండవచ్చు, చేస్తారు కూడా! విశ్వాసులయినవారు తప్పు పని చేయరనే భావన తప్పు. అసలు కోరేదేమిటంటే తప్పు జరిగిపోతే దానిని మనం గుర్తించాలి. దాని గురించి నోటీసుతీసుకోవాలి, పరిశీలించాలి. తమ ప్రభువు ముందు క్షమాపణ వేడుకోవాలి. ఈనాటి ఈ

పరంపరలో ముందు ఆ బలహీనతల గురించి చర్చిద్దాం. ఎందులోనైతే అప్రధాన మయిన సమావేశాలను పూర్తిగా ప్రక్షాళనం చేయవలసిన అవసరం ఉందో, మన సహచరులు ఈ చర్చలను అనుసరించి ఆత్మావలోకనం చేసుకుంటారని ఆశిద్దాం. అలాంటి బలహీనతలు గనక ఉన్నట్లయితే అల్లాహ్ వైపునకు మరలాలి. గంభీరంగాను, దృఢవిశ్వాసంతోను, క్షమాపణ వేడుకోవాలి. తాము సామూహిక వాతావరణాన్ని చెడులనుండి ప్రక్షాళనం చేయడానికి కృషి చేయాలి.

● చాడీలు

సమావేశాలలో అన్నింటికంటే ప్రాణాంతకమైన రుగ్మత 'చాడీలు చెప్పడం'. ఇది ఒక క్యాన్సర్. అనూహ్యరీతిలో ఇది వచ్చేస్తుంది. ఆచరణల చిట్టాపాపాలతో నిండిపోయి 'థర్డ్ డిగ్రీ' రూపందాల్చినప్పుడు తెలిసి వస్తుంది. చాడీలు చెప్పడం అంటే మృతసోదరుని మాంసం తిన్నట్టు.

"అయుహిబ్బు అహదుకుమ్ అయ్యాత్కుల లహ్మ అఖీహి మైతన్ ఫకరిహ్తుమూహు"

ఈ చెడుగు క్షమాయోగ్యం కాదు. అయితే ఎవరిపట్ల చాడీలు చెప్పబడ్డాయో వారే క్షమించితే తప్ప.

"వఇన్న సాహిబల్ గీబతి లా యగ్ఫిరలహు, హత్తా యగ్ఫిరహో లహు సాహిబహు"

"చాడీలు ఎవరిపై చెప్పబడ్డాయో ఆ వ్యక్తి క్షమించనంత వరకు చాడీలు చెప్పిన వ్యక్తి క్షమింపబడడు." (మిష్కాత్)

మహాప్రవక్త (సఅసం) ప్రవచనం ప్రకారం 'చాడీలు' వ్యభిచారం కంటే కూడా పెద్ద పాపం.

"అల్ గీబతు అషద్దు మినజ్జినా"

"చాడీ జినా కంటే తీవ్రమైన పాపం"

అది చెదలు వలె మన పుణ్యాలను హరించివేస్తుంది. ఇది వికసించని మేధస్సుకు, అల్పజ్ఞానానికి నిదర్శనం. కేరక్టరుకు సంబంధించిన బలహీనతకు నిదర్శనం. ఈ

వ్యాధిగనక తగిలినట్లయితే మనిషి లోపలనుండి ధైర్యం, ధీరత్వం కోల్పోతాడు. ఎవరి ముందుకయినా వెళ్ళి అతని బలహీనత గురించి చెప్పకపోవడం, అతని వెనకాల అతని గురించి ప్రస్తావించడం పిరికితనానికి నిదర్శనం. అత్యధికంగా చెప్పే చాడీలు పిరికి స్వభావాన్ని జన్మనిస్తాయి. దానిని అభివృద్ధి చేస్తాయి. ఏ పరిస్థితులలో చాడీలు సమ్మతమయినవో దాని గురించి పుస్తకాలలో వ్రాయబడి ఉంది. ఆ ప్రత్యేక సందర్భాలు తప్ప ఇక ఎప్పుడు చాడీలు చెప్పినా అది మనిషి వెనుకాల చాడీలు చెప్పినట్లే. ఆ చెడు మన సహచరులదయినా, అధికారులదయినా సరే. ముస్లిం సమాజానిదయినా, రాజకీయ నాయకులదయినా, మేధావులదయినా, ఇతర జమాఅత్‌ల, సంస్థలదయినా లేక మన ప్రత్యర్థులదయినా అది చాడీనే. అది మన విలువైన ఆచరణ వృధా అవడానికి కారణభూతమవుతుంది. చాడీల విషయంలో షైతాన్ గొప్ప విజయం సాధించాడు. కొన్ని సందర్భాలలో అతడు మన మనస్సాక్షిని రకరకాల అసత్యాలు, అపార్థాల ద్వారా సంతృప్తి పరచడంలో విజయుడవుతాడు. ఉదాహరణకు ఇవి చాడీలు కావు కదా, ఇది సంస్కరణా ప్రయత్నం. ఫలానా ఫలానా వారి మోసాలను బహిర్గతం చేయడం కోసం ఇలా చెయ్యడం తప్పదుగదా! అని నచ్చజెప్పుతూ ఉంటాడు. అంటే సంస్థలో వేళ్ళూనుకున్న చెడుల గురించి చర్చ జరగాలి. దాని పరిష్కారం కనుగొనాలి. వ్యక్తిత్వాలు, ప్రత్యేక సంఘటనలు ఉదాహరణలో ప్రస్తావనలో వస్తున్నాయి. నిజానికి కొన్ని సందర్భాలలో కొందరి గురించి ప్రస్తావించక తప్పదు. అలాంటి సందర్భాలకు 'షరీఅత్' అనుమతించింది. అయితే అది షరీఅత్ అనుమతించిన చాడీలేనా అని తేల్చవలసి ఉంటుంది. ఇది చాలా సున్నితమయిన విషయం. ఇలాంటి విషయంలో సామాన్యంగా మనం షైతాన్ వల్ల మోసపోతూ ఉంటాము. ఆ మోసంతో తప్పించుకునే విలువయిన మార్గం ఏమిటంటే మనం ఎప్పుడు నోరు విప్పడానికి ప్రయత్నించినా ప్రళయదినం మన కళ్ళముందు కదలాడాలి. చాడీల గురించి ఫలితాలు, వాటి విషయంలో బోధింపబడిన కీడులను మస్తిష్కంలో స్మరించుకోవాలి. ఆ తరువాత తీర్పు చెప్పేమనసుతో: నిజంగా చాడీలు చెప్పడం తప్పనిసరా, షరీఅత్ అనుమతిస్తుందా? అని ప్రశ్నించుకోవాలి. చాడీల విషయంలో మన సమావేశాలు కూడా జాగరూకత కలిగి ఉండటం అవసరం. అంటే ఎవరయినా చాడీలు చెప్పడం ప్రారంభించినట్లయితే దైవ ప్రవక్త (సఅసం) ప్రవచనం ప్రకారం వెంటనే అతని నోటీసు తీసుకోవాలి. చాడీలు చెప్పేవారిని వారించాలి.

● విమర్శలో సమతుల్యం

ఒక చెడు విమర్శ, ఆత్మపరిశీలనలో సమతూలనం ఉండాలి. విమర్శ, ఆత్మ పరిశీలన ఇస్లామీయ వ్యవస్థ ప్రాథమిక అవసరం. ఇలాంటి సమయ సందర్భాలతోనే, వ్యవస్థ కట్టుదిట్టంగా ఉండగలుగుతుంది. తీర్మానాలలో సంతులనం ఉంటుంది. అధికారులలో, కార్యకర్తలలో బాధ్యతాభావన, జవాబు ఇవ్వవలసిన భావన ఎల్లప్పుడు తాజాగా ఉంటుంది. అందువల్ల విమర్శ, ఆత్మ పరిశీలనలు వాస్తవమయిన స్పిరిట్ కలిగి నిరంతరం ఉండగలగాలి. ఇక ఇస్లామీయ సంస్థలో విమర్శకు, ఆత్మపరిశీలనకు ఎవరూ అతీతులు కారు. అతడు సాధారణ కార్యకర్త అయినా అత్యున్నత స్థానంలో ఉన్న సంరక్షకుడయినా సరే! ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేయవలసి ఉంటుంది. ప్రతి ఒక్కరిపై విమర్శ రావచ్చు.ఒక ఇస్లామీయ సంస్థ విమర్శకు, అత్మపరిశీలనకు తన అధికారులకు, కార్యకర్తలకు నియమం ప్రకారం అవకాశం కల్పించింది. దానికోసం నిర్ణీత ప్లాట్‌ఫారంలు, ఫోరంలు ఉంటాయి. సమావేశాలకు ప్రత్యేక వ్యవస్థ ఉంటుంది. ఒక కార్యకర్త నియమిత కాలం ప్రకారం సంస్థ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని విమర్శ, ఆత్మపరిశీలన హక్కును వినియోగించుకుంటాడు. వినియోగించుకోవాలి కూడా. న్యాయాన్ని గౌరవిస్తూ, స్వచ్ఛత సంకల్పాలు కలిగి ఉన్నతమయిన పదాలను వాడుతూ, సరైన సందర్భంలో చేసే విమర్శ, అత్మపరిశీలనలో ఎలాంటి దోషమూ లేకపోగా, అది ఇస్లామీయ సామూహికతకు అవసరం కూడా. అది మనుగడ సాగించడానికి నిరంతరం కొనసాగడానికి నిదర్శనం. స్పృహతోకూడిన ఆలోచనలు, సుదీర్ఘ ఆలోచనలు చురుకుదనం కలిగి ఉన్న సామూహిక స్వభావానికి నిదర్శనం. దానికి ప్రాధ్బలం లభించాలి. సామూహికతకు కావలసిన అవకాశాలు కలిగించాలి. విమర్శ, అత్మపరిశీలనలు చేసేటప్పుడు, గౌరవమర్యాదలను, జాగ్రత్తగా దృష్టిలో పెట్టుకోవాలి. ఒకవేళ అందులో అజాగ్రత్త కనబరిస్తే మర్యాద పాటించనట్లయితే లాభాలకన్నా నష్టాలే అధికంగా జరిగే అవకాశాలుంటాయి.

నిర్ణీత సమావేశాలు ఆవల నియమిత వ్యవస్థకు అతీతంగా సంబంధంలేని వ్యక్తుల ముందు విమర్శ, ఎక్కడంటే అక్కడ అసంబద్ధమయిన సంభాషణ (loose Talk), సమీక్షలు (Comments) చేసే అలవాటు సంస్థ సామూహిక పరిసరాలలో చెడు జనింపజేయడానికి కారణభూతమవుతాయి. వీటివల్ల ఎలాంటి నిర్మాణాత్మక ఆశయం ఒనగూడదు. అయితే సామూహిక వ్యవస్థలో వ్యాకులత, హృదయంలో

వ్యతిరేకత జనిస్తాయి. నియమావళి పట్ల, అధికారుల పట్ల గౌరవం తగ్గుతుంది. దానిప్రభావం నేరుగా విధేయతా అజ్ఞాపాలనపై పడుతుంది. మనసులు ముక్కచెక్క లవుతాయి. అభిప్రాయబేధాలు, గ్రూపులు పుట్టుకువస్తాయి. పని తగ్గిపోతుంది. పరస్పర ఆత్మపరిశీలన, విమర్శలోనే కాలం గడిచిపోతుంది. ఈ విధంగా జనించే 'విమర్శ' (అన్న గాయం) ఒక ఆయుధంగా మారిపోతుంది. అది సామూహికశక్తి నశించడానికి కారణమవుతుంది. ఈ విధమైన చర్చలు అధికారులకు సంబంధించి నవయినా లేక సంబంధిత వ్యక్తులకు సంబంధించి నవయినా వారి వెనకాల జరిగితే అది కూడా చాడీలే. చాడీల గురించి నష్టాలు, కీడులన్నీ దానితోనే ముడిపడి ఉంటాయి.

● పెద్దలపట్ల గౌరవం

మరోకచెడు ఒక్కొక్క చోట కానవస్తుంది. అదేమిటంటే పెద్దలతో అగౌరవంగా సంభాషించడం. ఇస్లాం స్పిరిట్‌ను బట్టి అది వ్యక్తి నిజ స్వభావాన్ని దూరంగా ఉంచింది. ఇది ఇస్లాం ఔన్నత్యం. అది తనలోని ఏ వ్యక్తిని కూడా విమర్శకు అతీతంగా భావించలేదు. తమ పెద్దలతో మాట్లాడకుండా ఉండేందుకు యువకుల మస్తిష్కాలకు తెరదించలేదు. సర్వసామాన్యమయిన అలోచనలకు వ్యతిరేకంగా పెద్దలను పూజించే నిర్బంధంలో ఉండకుండ, స్వతంత్రంగా ఆలోచించాలని అది తమ యువకులకు స్వేచ్ఛ నిచ్చింది. అవసరం అనుకున్నప్పుడు తమ పెద్దల తీర్మానంలో అభిప్రాయభేధాలు కలిగినప్పుడు నిర్భీతిగా తమ సలహాను స్పష్టపరచవచ్చు. ఇది ఇస్లామీ ప్రజాస్వామ్య స్వభావానికనుగుణమైన చర్యయే. అల్‌హమ్‌దులిల్లాహ్! ఇస్లామీ ఉద్యమాకారులు ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హుందాగా వాడుకుంటారు. మేము మా పెద్దలను తప్పకుండా గౌరవిస్తాము. అదేవిధంగా మా మనసులోని మాట వారి ముందు వెల్లడించడానికి వెనుకాడము. మేము మా సమస్యలను కూడా వారి ముందు ఉంచుతాము. ఏమాత్రం ఇబ్బందిపడకుండా షికాయతులను వారి ముందుంచుతాము. వారితో మార్గదర్శకత్వాన్ని కోరుతాము. సమయసందర్భాలను బట్టి సలహాలు ఇవ్వడానికి కూడా జంకము. మా పెద్దలు విమర్శించడానికి హక్కుఇస్తారు. ఆ హక్కును మేము అన్ని స్థాయిలోనూ వినియోగించుకుంటాము. వీటన్నింటి మూలంగా మాకు ప్రేమాభిమానాలు, పితృవాత్సల్యాలు లభిస్తాయి. అనుభవ శూన్యులయినప్పటికీ మా పెద్దలు మా సలహాలను శ్రద్ధగా వింటారు. మా విమర్శకు కూడా ప్రాధాన్యతను

ఇస్తారు. పెద్దల - యువకుల మధ్య ఈ సామీప్యం ప్రేమైక సంబంధం, ప్రజాస్వామ్య విశాలత, ఇస్లామీయ ఉద్యమ ఔన్నత్యాలలో ఒక ఔన్నత్యం. దానికి మేము అల్లాహ్‌కు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము. ఈ స్థితి కేవలం కొనసాగడమే గాక ఇందులో ఇంకా అభివృద్ధి జరగాలని మా ఆకాంక్ష. అయితే ప్రపంచంలోని ప్రతి వరం లాగానే ఈ వరాన్ని వినియోగించుకున్నప్పుడు సమతుల్యం లోపిస్తే నష్టం వాటిల్లే అవకాశాలు కూడా ఉంటాయి. ఉద్యమ పెద్దలు, దాని గొప్ప వ్యక్తిత్వాలు ఉద్యమంలో ఆదర్శస్థానంలో నిలిచి ఉంటారు. వారి గౌరవమే ఉద్యమ గౌరవం. వారి మీద నమ్మకమే ఉద్యమం పై నమ్మకం. ఒకవేళ మన పెద్దల గురించి ప్రస్తావించినప్పుడు జాగ్రత్తగా మసలుకోకపోతే అనూహ్యరీతిలో మన హృదయాలలో మన సహచరుల మనసులలో ఉద్యమగౌరవమే సమసిపోయే అవకాశం ఉంటుంది. ఉద్యమం పై ఉన్న నమ్మకం వమ్మయిపోతుంది. చివరకు మనం కూడా ఉద్యమం పట్ల నిరాశచెంది ఆవేశానికి లోనయ్యే అవకాశం ఉంటుంది.

సహాబాల వల్ల కూడా తప్పులు జరిగాయి. అయితే ఆ తప్పులను గురించి రచయితలు, చరిత్రకారులు, జీవితచరిత్రలు వ్రాసినవారు ఆచితూచి వ్యవహరించారు. అంటే..... వారి వ్యక్తిత్వాలపై ఎలాంటి మచ్చ ఏర్పడకుండా చూశారు. వారి గౌరవంలో ఏ మాత్రం తగ్గుదల చేయలేదు. సంస్కరణ, ఆత్మపరిశీలన గురించి వ్రాసినప్పుడు ఆ మహనీయుల గౌరవం దెబ్బతినకుండా చూశారు. ప్రతి పెద్దమనిషి, ప్రతి గౌరవనీయ వ్యక్తి ప్రస్తావనను జాగ్రత్తగా తీసుకోవాలి. ఆ వ్యక్తి ఏ స్థాయికి చెందినప్పటికిని మనం అధికారుల ఆజ్ఞలకు బలికాకుండా వారిని గౌరవించకుండాను ఉండరాదు. అపనమ్మకము కలిగేలా వ్యవహరించరాదు. ఎంతగొప్ప వ్యక్తి అయినప్పటికినీ గౌరవించాలనుకోవడం గొప్పకాదు, కాని నిజానికి అలా గౌరవించేటప్పుడు ఇస్లామీయ నియమాలు, న్యాయాన్ని గౌరవిస్తూ వాటిని దృష్టిలో పెట్టుకోవడం అవసరం. ఇదే ఇస్లామీయ స్పిరిట్. అల్‌హమ్‌దులిల్లాహ్ మన సంస్థ యువకులు సామాన్యంగా దీనిని పాటిస్తూ ఉంటారు. ఎక్కడయినా ఈ విషయాలు విస్మరింపబడినట్లయితే అది తప్పే. అక్కడా సంస్కరణ జరగాలి.

● పరాచికాలలో సంతులనం లేకపోవడం

యువకుల సమావేశాలు రసరహితంగా ఉండవు. ఉండవు కూడానూ. ముసి ముసి నవ్వులు, పకపకనవ్వులు మానవజీవితానికి అవసరమే. ఒకవేళ మనిషి జీవితాలనుండి నవ్వులాటలను హరించివేసినట్లయితే అతడు నిర్జీవమైపోతాడు.

గౌరవోన్నతులు, బుద్ధికుశలతలు కలిగి ఉన్న వ్యక్తి వ్యక్తిత్వం ఆకర్షణీయంగా తయారవుతుంది. సమావేశాలలోను అసక్తి, ఆకర్షణ జనింపజేస్తుంది. మన సమావేశాలలో ప్రజలు అరుదెంచాలంటే, అవి అసక్తికరంగాను, ప్రభావవంతంగానూ ఉండాలి. ఈ కారణం వల్లనే మహాప్రవక్త (సఅసం) పవిత్ర జీవితంలో కూడా చమత్కార వచనాల ప్రస్తావన మనకు కనబడుతుంది. ఉమ్మత్‌లోని సన్మార్గ గాములు, ప్రముఖ ధర్మవేత్తల జీవితచరిత్రలలో వారి చమత్కారాలగురించి చదువుతూ ఉంటాము. అంతేగాక ఇస్లామియ రచయితల కలాలనుండి కూడా హాస్యరసం జాలువారుతూ ఉంటుంది. స్వయంగా ఇస్లాం స్వభావం కూడా వైరాగ్యము, శాసనహీనత లేనటువంటిది. ఇస్లాం ఒక సహజసిద్ధమయిన ధర్మం. అది ఆహ్లాద, వినోదములను ఇష్టపడటమే గాక దాని గురించి ప్రభోధిస్తుంది కూడా. శుభప్రదమయిన 'నికాహ్'ను అది పవిత్రస్థానం కలిగించింది. అందువల్ల మన సమావేశాలు కూడా ఇస్లాం ప్రతిపాదించినట్లుగా మధ్యస్థ స్వభావం కలిగి ఉండాలి. మన సమావేశాలు ఏవగించుకునేలా అత్యంత రసహీనంగా ఉండరాదు. మన సమావేశాలలో ఆటల గురించి ప్రస్తావన, సాహిత్యం, కవిత్వాలు కూడా ఉండాలి. విహారయాత్రల గురించి (ధర్మసమ్మతమయిన) ప్రస్తావన ఉండాలి. పరాచికాలు, నవ్వులాటలు, జోక్స్, చమత్కారాలు ఉండాలి. అయితే పరాచికాలు, హాస్యచమత్కారాల స్థానం మన సమావేశాలలో అన్నంలో ఉప్పులా ఉండాలి. భోజనం రుచిగా ఉండటం కోసం కొద్దిపాటి ఉప్పును ఉపయోగిస్తారు. దాని పరిమాణం అధికమయితే ఇతర రుచులు కూడా దెబ్బతింటాయి. అది ఉప్పు రుచిగా కాక చేదయిపోయి ఇతర రుచులపై కూడా తన ప్రభావాన్ని వేస్తుంది. అదేవిధంగా పరాచికాలు అధికమయితే విషయాలలోని గంభీరత తగ్గిపోతుంది. పరిస్థితులలో సమతుల్యత లోపిస్తుంది. వ్యక్తిత్వం దెబ్బతింటుంది.గంభీరత, పటిష్టత, ఔన్నత్యాలు సమసిపోతాయి. జీవితవాస్తవాల నుండి పొరపాటు, బద్ధకాలు పెంపొందుతాయి. జ్ఞానశూన్యత, కఠిన వైఖరి జనిస్తుంది. "నవ్వు హృదయాన్ని నిర్జీవం చేస్తుందని" దైవ ప్రవక్త (సఅసం) అన్నారు... అంటే పరాచికాలు హృదయాన్ని చురుకుగా పనిచేయనీయవు.

మన సమావేశాలలో బుద్ధి, చాతుర్యాలు తప్పకుండా ఉండాలి. అవి సమతులనం కలిగేవిగా ఉండాలి. ఇతరులకు బాధ కలిగించేవిగా ఉండకూడదు. గంభీరత వైపు కూడా వారి మనసు లగ్నమయి ఉండాలి. వారి మనోల్లాసములతో జీవితం ఆనందమయంగా గడవాలి.

● తర్కము, వాగ్వివాదము

యువకుల సమావేశాలలో తర్కం-వాదం చేసే ప్రక్రియ కూడా పెంపొందే అవకాశాలున్నాయి. ఏ విషయంలోనైనా అభిప్రాయబేధాలు ఉత్పన్నమయితే జయాపజయాల గురించి వాగ్వివాదంలో పడిపోతారు. అందువల్ల నిజమయిన ఫలితం దక్కడానికి నిష్కల్మషంగా ప్రయత్నించాలి. అలా కాక ఓడించాలనే ఆవేశం వల్ల విషయాలను చీల్చడం, సారాంశానికి బదులు పదాల చిక్కుల్లో పడి ఉద్రేకులవుతారు. గంటలకొద్ది సంభాషించినా ఫలితం మాత్రం శూన్యం. కేవలం వాదనను బట్టి మాత్రమే సంభాషణ తీరుతెన్నులు మారుతూ ఉండాలి. అయితే ఒక చోటనుండి ప్రారంభించి మరొకచోటికి చేరుకుంటే అది తర్కవాదంలో పడిపోయినట్లే. మహాప్రవక్త (సఅసం) ఇలా అన్నారు

"అనా జయీముమ్ బిబైతిన్ ఫీ రబ్జిల్ జన్నతి లిమన్

తరకల్ మిరాఅ వఇన్ కాన ముహిఖన్" (అబూదావూద్)

(ఒక వ్యక్తి సత్యం పై ఉన్నప్పటికీ వాదానికి దిగకుంటే, నేను అతనికోసం స్వర్గంలోని స్థలాలనుండి ఒక స్థలం కోసం బాధ్యత తీసుకుంటాను)

ఇంకా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లాం ఇలా ఆదేశించారు:

"లా తుమారి అఖాక" (తిర్మిజీ)

(మీ సోదరునితో వాగ్వివాదానికి దిగకండి).

ఎందుకంటే అలాంటి వాదం కేవలం వ్యతిరేక స్వభావాన్ని జనింపజేస్తుంది. దానివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండకపోవడమే జరిగే నష్టం. దీనివల్ల సమయం వృధా అవుతుంది. పేకాటలు, పాచికలాట వంటి ఆటల గురించి ఎందుకు వారించడం జరిగిందంటే మనిషి అందులో లీనమయిపోతాడు. సమయం గడిచిపోయిన విషయం కూడా తెలియదు. తర్కవాదం కూడా ఈ విధమయిన అలవాటే. అది మనిషిని ఉపేక్షకు గురిచేస్తుంది. ఇదొకరకమయిన మత్తు. అందులో లీనమయ్యామంటే ఇక వదలడం కష్టమైపోతుంది. సుఖలోలత్వం అంటే మనిషికి ఇహ-పరలోకాల ప్రయోజనం కలుగకపోవడం, కేవలం అది తాత్కాలిక మయిన రుచి మాత్రమే. అదే విధంగా ఇదొక మస్తిష్కానికి చెందిన సుఖలోలత్వం, జీవితంలో

వారసత్వ దృక్పథం, సత్యానికి స్వీకరించే స్వభావానికి బదులుగా అహంకారము, వాగ్వివాదము, మంకుతనాల స్వభావం జనిస్తుంది. అలాంటి తీవ్రమయిన సంభాషణ చేసే అలవాటు పడిపోతుంది. అలాంటప్పుడు ప్రశాంత మనసుతో, మనసును సంతృప్తి కలిగించే సంభాషణ అసాధ్యమవుతుంది. తర్కవాదము హృదయాలను చీల్చే సాధనమవుతాయి. సత్యసందేశం అందించే వ్యక్తి సంభాషణ హృదయాలను ఏకంచేసేవిగాను ఉండాలి. తర్కవాదం, వాగ్వివాదానికి ఫలితంగా విరోధం గల ఆవేశాలు పెంపొందుతాయి. దూరాలు పెంపొందినప్పుడు అభిప్రాయ బేధాలకు బలం చేకూరుతుంది. ఒక సాముహిక వ్యవస్థలో వాగ్వివాదం సర్వసామాన్యం అయిపోతే అది చాలాకాలం వరకు ఒకే దేహంలా ఉండలేక పోతుంది. ఎప్పుడెప్పుడు తర్కవాదం ఉచ్ఛస్థితికి చేరుకుందో, అప్పుడప్పుడు అల్లకల్లోలాలు కూడా ఉచ్ఛస్థితికి చేరాయని ఇస్లామీయ చరిత్ర సాక్ష్యమిస్తుంది. అలాంటి వాదం ఆచరణశూన్యులుగా చేసివేస్తుంది. పని తక్కువ వాగ్వివాదాలు ఎక్కువ అయిపోతాయి. మనషుల స్వభావాలు తమ పనిలో తక్కువ, తర్కవాదంలో ఎక్కువగా మక్కువ చూపుతాయి. ఫలితంగా శక్తీ-సామర్థ్యాలు (Effeciency) ప్రభావితమవుతాయి. ఎప్పుడూ వాదాలు జరుగుతూనే ఉంటాయి కాని ఆచరణలు మాత్రం శూన్యమే. ఇలాంటి పిడివాదానికి, వాగ్వివాదానికి మన సమావేశాలలో ప్రోద్బలం ఇవ్వకూడదు. గంభీరమయిన సంభాషణ, వాదం జరిగినట్లయితే అవి సత్యాన్ని అర్థం చేసుకోడానికి వాస్తవ ఫలితంకోసం దృష్టాంతాలతో మాట ముందుకువస్తే స్వీకరించే మనస్తత్వం కలిగి ఉండాలి. దృష్టాంతాల చర్చ తరువాత ఏకాభిప్రాయం కుదరనట్లయితే విజయం- ఓటమిల దరికి పోకుండా తమ తమ అభిప్రాయాలపై ఉంటూ వాదానికి గుడ్‌బై చెప్పి ఆచరణవైపు మరలాలి. ఈ పద్దతే మంచి వారి లక్షణం మంచి పద్దతి కూడానూ, ఇలాంటి పద్దతే మన సంస్థాగత సంప్రదాయానికి ఆయువుపట్టు కావాలి.

పరిమితమైన అంశాల ప్రపంచం

ఈ పరంపరలో చివరిమాట మన అప్రధానమయిన సమావేశాలకు హద్దులు ఉండరాదు. నిర్మొహమాటంగా జరిగే సంభాషణలు హద్దులు కలిగి ఉంటాయి. ఒకవేళ మనం ప్రొద్దునుండి సాయంత్రం వరకు కేవలం సంస్థాగత విషయాలపైనే చర్చిస్తే మన ఆలోచనలు కూడా పరిమిత హద్దులలోనే బంధింపబడి ఉంటాయి. మన అప్రధానమయిన సమావేశాలు ఒక విశ్వాసి అయిన మూలాన మన స్వభావం,

మన చింతన భూమ్యాకాశాలకు, మన ఇష్టాలు ప్రపంచమంతటికై (Universal Interest) మొత్తం ప్రపంచంకోసం దృఢసంకల్పం కలిగించేదయి ఉండాలి. ప్రపంచంలోని ప్రతి అంశం మన సంభాషణల్లో చోటు చేసుకోవాలి. స్వర్గనరకాల ప్రస్తావన కూడా ఉండాలి. (ఏ విధంగా నైతే సహాబాలలో ఉండేదో), విద్యా, పారిశ్రామిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాల పై కూడా చర్చ జరగాలి. పరిస్థితులు, సంఘటనలు సూచింపబడాలి. వ్యక్తిత్వం పై కూడా ప్రస్తావన ఉండాలి. వ్యాహాళి, విహారయాత్రల మాటలు చెప్పబడాలి. పనిపాటలు గురించి కూడా చర్చించాలి. అంటే అంశాలు విస్తృతమయి, వైవిధ్యం కలిగి ఉండాలి. అల్లాహ్ స్వర్గంలో స్వర్గవాసుల సమావేశాల గురించి

"లా యస్ముఊన ఫీహా లగ్వఁవ్వలా తాసీమన్ ఇల్లా ఖీ లన్ సలామన్ సలామా"

(అల్ వాఖియా 25-26)

(వారు అక్కడ పనికి మాలిన విషయాలుగాని, పాప విషయాలుగాని మాట్లాడరు. ఏ మాట మాట్లాడినా అది శాంతి యుతమయినది, మేలయినది)

ఇలాంటి ప్రత్యేకతలే ప్రపంచంలో స్వర్గాన్ని అభిలషించేవారి సమావేశాలలో ఉండాలి. మన సమావేశాలలో వ్యర్థమయిన మాటలుగాని, అప్రయోజనమయిన, అమర్యాదగల మాటలుగాని, శాంతి యుతమైన ఇస్లామీయ స్వభావానికి వ్యతిరేకంగాను ఉండరాదు. ప్రతిమాట లాభదాయకంగా ఉండాలి. ప్రతిచర్య ప్రయోజనం కలదయి ఉండాలి. మనసులను మెత్తపరచేదయి, జ్ఞానవికాసానికి దోహదపడేదయి, వివేకాన్ని పటిష్టపరిచేదయి ఉండాలి. ప్రస్తావనల, విశ్లేషణల సంభాషణ కొనసాగాలి. గోష్ఠులు, చర్చలు జరిగితే అవి ఆలోచనలను పదును పెట్టేవయి ఉండాలి. పరిస్థితులు, సంఘటనల ప్రస్తావన ఎలా ఉండాలంటే వాటి ద్వారా ఆలోచనల్లో, దృష్టిలో విశాలత జనించాలి. అనుభావాలు, కళ్ళముందు జరిగిన విషయాలు చర్చకు వచ్చినప్పుడు వాటి ద్వారా గుణపాఠం నేర్చుకునేలా ఉండాలి. మన అప్రధానమయిన సమావేశాలలో వేడి-వాడి చర్చలు జరగాలి. ప్రేమ తొణికిసలాడాలి. అందులో జీవితమూ ఉండాలి. అవి తాజాగానూ, నవనవలాడుతూ ఉండాలి. ఎంత ఆకర్షణ ఉండాలంటే ప్రజలు దానివైపు పరుగు-పరుగున రావాలి. అవి ఎంత లాభదాయకంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ ఉత్త జోలె (సంచి) పట్టుకొచ్చి జోలె నింపుకొని వెళ్ళగలగాలి. మన సమావేశాలద్వారా ప్రజలలో ఆత్మవిశ్వాసం

పెరగాలి. వారి హృదయాలలో ఆనందం వెల్లివిరియాలి. వారికి నమ్మకం ఏర్పడాలి. పనిచేసే ఉత్సాహం పెల్లుబికాలి. ఆచరణాశూన్యత పట్ల ఏవగింపు కలగాలి. మధ్యస్థ స్వభావం వికాసమొందాలి. నిజమయిన చింతన, మధ్యస్థ ఆలోచనలు ఉద్భవించాలి. మన సమావేశాలు ఆ కాలంలోని జమాలుద్దీన్ అఫ్ఘానీ, ముహమ్మద్ ఇక్బాల్, సయ్యాద్ మౌదూదీ (రహ్మాలై)ల వాగ్దానాల గల సమావేశాల వారసత్వం. మన పూర్వపు సమావేశాలు బాధ్యతను గుర్తుచేశాయి. చరిత్రను మలుపుతిప్పాయి. ప్రపంచానికి మార్గం చూపాయి. ఆ చారిత్రాత్మకమయిన బాధ్యత మన సమావేశాలకూ ఉంది. ఆ బాధ్యతను మనం కొనసాగించవలసిన అవసరం ఉంది.

12

విద్యార్థుల సేవ

మనుషుల హృదయాలను గెలుచుకునే ఉత్తమ సాధనం సేవలు అందించడం. ప్రజల కష్టనష్టాలలో పాలుపంచుకుని వారి హృదయాలను గెలుచుకోవచ్చు. వారిని శాశ్వతంగా మన వారిగా చేసుకోవచ్చు. ఏదైనా సామాజిక, సైద్ధాంతిక లేక ఆలోచనతో కూడిన పనితో సంబంధం గల వారందరికీ ఈ అమూల్య సిద్ధాంతం దృష్టిలో ఉన్నటువంటిదే. సమాజంలో ఎటువంటి మార్పుకయినా సేవ అనేది ఒక ప్రభావవంతమయిన మార్గం. సమాజ సంస్కర్తఅయినా, నాయకుడయినా మానవుల సేవ పట్ల ఏమరపాటును కలిగివుండలేడు. మీ గురించి మీ ఎదుటి వారికి మీరు వారి నిజమయిన శ్రేయోభిలాషులన్న నమ్మకం కలగటం అవసరం. వారి మేలుకోరేవారనీ, వారి సమగ్ర శ్రేయస్సును కోరుతున్నారనీ వారు నమ్మాలి. వారికి ఎటువంటి కష్టం కలిగినా మీరు తట్టుకోలేరనీ, ఆ కష్టాన్ని పరిష్కరించడానికి ప్రయత్నిస్తారనీ, ఆచరణకు పూనుకుంటారని, వారికి అనిపించాలి. ప్రజల సమస్యల్ని పట్టించుకోకుండా ఏమరపాటు వహించి ఈ భావనను పుట్టించలేం. మిమ్మల్ని ప్రజలు తమ సేవలో ఎల్లవేళలా నిమగ్నమై వుండటం చూసినప్పుడే వారిలో ఈ నమ్మకం కలుగుతుంది. ప్రస్తుత కాలంలో ప్రఖ్యాతిగాంచిన, జనామోదం పొందిన సంస్కృతులు, ఉద్యమాల చరిత్ర అధ్యయనం ద్వారా తెలిసేదేమిటంటే అవి అత్యంత జనామోదం పొందటానికి ముఖ్య కారణం మానవాళికి అవి చేసిన అపారసేవలే అని తెలుస్తుంది. రెడ్‌క్రాస్‌ను చూడండి. ప్రపంచంలో ఏ మూల ఎక్కడ ఏ ఆపద విరుచుకు పడినా దాని కార్యకర్తలు సహాయం అందించటానికి వాలిపోతారు. వారిలాంటి అనేక క్రైస్తవ మిషనరీ సంస్థలు ప్రపంచంలో ఉన్నాయి. భారతదేశంలోని వివిధ సంస్థలు, వాటి విస్తృత సేవలు వాటి ప్రయత్నాలనూ

చూడండి. సేవాభావంతో తలమునకలైన ఈ సంస్థలే ప్రజల గాయాలకు మందులు వేయడంతో పాటు తమ ఆలోచనలు, భావనల సంస్కృతీ విలువల చెరగని ముద్రలు వేసి వారి హృదయాలపై వదలి వెళతాయి. ఒక ముస్లింగా ప్రజలకు సేవచేసి వారిని హృదయానికి చేరువచేసి వారి హృదయాలను గెలుచుకునే మార్గమే కాక, ఇది అల్లాహ్‌కు చేరువ అయ్యే, ఆయన ప్రేమను పొందే మార్గము కూడాను. ఒక విశ్వాసి (జీవితం) ఇతర మానవుల కోసం నిలువెత్తు కారణ్యాం అవుతాడు.

దైవ ప్రవక్త ఇలా సెలవిచ్చారు: విశ్వాసి (జీవితం) ప్రేమాదరణలకు నిలయం వంటివాడు. విశ్వాసుల గుణం విషయంలో అల్లాహ్ ఇలా తెలిపాడు. (వారు తమకు కష్టం కలిగినా సరే, తమకన్నా ఇతరులకు ఆధిక్యతనిస్తారు) అల్లాహ్ దివ్యఖుర్‌ఆన్‌లో న్యాయంతోపాటు ఉపకారం చేయాలని ఆదేశించాడు. దానిపైనే నిలకడగా ఉండాలని తాకీదు కూడా చేశాడు. మహాప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు. "కారుణ్యం దురదృష్టవంతుడి వద్దనుండి లాక్కోబడుతుంది). ప్రవక్త (స) ఇలా కూడా సెలవిచ్చారు. **"భూవాసులపై "రుణచూపండి, ఆకాశవాసి మీపై కరుణచూపుతాడు. కరుణచూపే వాడిపై కరుణామయుడు కరుణచూపుతాడు"** (తిర్మిజి, అబూదావూద్)

స్వయంగా దైవ ప్రవక్త (స) కు గల ఒక ప్రత్యేకగుణం కారుణ్యాం, ప్రేమగుణం, ఆయన (స) సకలలోకాల కారుణ్యామూర్తిగా బిరుదాంకితులు కూడానూ. స్వయంగా అల్లాహ్. ఆయన (స) గురించి ఇలా సెలవిచ్చాడు.: **"నిశ్చయంగా మీ వద్దకు మీ నుండే ఒక ప్రవక్త వచ్చాడు. మీకు ఏదయినా ఆపద కలిగితే ఆయనకు బాధ కలుగుతుంది. మీకు మేలు కలగాలని ఆయన (స) ఎల్లప్పుడూ పరితపిస్తూ ఉంటాడు. విశ్వాసులకు ఆయన (స) నిలువెల్లా వాత్సల్యం, కరుణాపూరితుడు.** దైవప్రవక్త (స) మొట్టమొదటి వహీ అవతరించిన తరువాత భయంతో వణుకుతూ విశ్వాసుల మాత హజ్రత్ ఖదీజా (రజి) వద్దకు వచ్చినప్పుడు, ఆమె (ర.అన్హా) ఇలా అన్నారు: **"దైవం మిమ్మల్ని పరాభవించడు. మీరు ఇతరుల పట్ల కరుణచూపుతారు. బాధితుల బరువు మోస్తారు. అవసరంలో ఉన్నవారిని ఆదుకుంటారు."**

ఈ విధంగా మానవుల సేవ, వారి పట్ల సద్వ్యవహారణ, వారికి ఉపకారం చేయడం విశ్వాసపూరిత గుణం. ఈ గుణం దానంతటి అదే మనిషిలో కలగాలి. కనుక మన ఉద్యమ సంస్కృతి యొక్క ముఖ్య ప్రత్యేకత సేవ, సేవానిరతి కావాలి.

మనలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత స్థాయిలోనూ సేవా భావం గలవారయి ఉండాలి. ఈ సేవాభావం మనలో స్వతసిద్ధంగా ఉండాలి. కేవలం సందేశ ప్రచారం కోసం ద్వితీయ స్థాయిలో కాకూడదు. ఉద్యమంలోని ఒక్కో వ్యక్తి ఉనికి అతడి సంబంధిత వాతావరణంలో ఒక దట్టమయిన మఱ్ఱి చెట్టులా ఉండాలి. దాని నీడలో కష్టాలలో ఉన్న ప్రతి ఒక్కడికి శాంతి, ఆశ్రయాలు లభించాలి. విద్యార్థులు తమ చిన్నపాటి సమస్యలకోసం వారితో సంప్రదించాలి. విద్యార్థుల బృందాలకు బృందాలు వారిని అనుసరించాలి. అతని నివాసం ముందు విద్యార్థుల బృందాలు బారులు తీరి ఉండాలి. విద్యా సంస్థలో ప్రవేశం కోరే ప్రతి నూతన విద్యార్థికి తన సమస్యలకు ఫలానా వ్యక్తి దగ్గర వెళితే పరిష్కారం లభిస్తుందన్న విషయం తెలిసిపోవాలి. ఈ విధంగా ఉద్యమానికి సంబంధించిన ఒక్కొక్క వ్యక్తి విషయంలో ఈ ఇమేజ్ (గుర్తింపు) ఏర్పడినట్లయితే, సామూహికంగా కూడా సంస్థకు ఇదే ఇమేజ్ దానంతట అదే ఏర్పడుతుంది. ఇది విద్యార్థుల పట్ల నిజమయిన ఆత్మబంధువు, విద్యార్థులకు ప్రాతినిధ్యం వహించే, వారి సమస్యలను పరిష్కరించే సంస్థ అన్న ఇమేజ్ ఏర్పడుతుంది. మరి ఇటువంటి ఇమేజ్ పొందటం అంత సులభమయిన విషయం కాదు మరీ. సేవ, ఉత్సుకతల సుదీర్ఘ రికార్డు తరువాతే ఈ గుర్తింపు లభిస్తుంది. ఇందుకోసం ప్రతి విద్యార్థి సంస్థకు చెందిన ప్రతి కార్యకర్త తనలో కొన్ని ప్రాథమిక లక్షణాలను కలిగి ఉండే ప్రయత్నం చేయాలి.

● తృటిలో స్పందించే దయార్థ హృదయం

మొదటి గుణం చురుగ్గా స్పందించే దయార్ద్రహృదయం. ఇస్లామీ ఉద్యమ కార్యకర్తగా మన హృదయం విద్యార్థుల సమస్యలు, వారి అవసరాల విషయంలో ఎంతో చురుగ్గా స్పందించాలి. వారి కష్టాలు సమస్యల పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలి. కేవలం అవగాహన మాత్రమే చాలదు. దాని గురించి మన మనసులో బాధ కూడా కలగాలి. ఆ సమస్యల గురించి మన హృదయంలో ఆందోళన, అసహనం కలగాలి. సమస్య తీరనంత వరకు మన ఆందోళన కూడా తగ్గకూడదు. సామూహిక స్థాయిలో సంస్థ కూడా విద్యార్థుల సమస్యల విషయంలో సరయిన స్పందన, ఆర్ద్రహృదయం కలదయి ఉండాలి. మన శక్తి సామర్థ్యాల మేరకు మనం విద్యార్థుల సమస్యల్ని పరిష్కారిస్తాం. వారి అవసరాలను తీరుస్తాం. కాని ప్రతి చిన్న పెద్ద సమస్య విషయంలోనూ అవగాహన, భావావేశం ఉంటుంది. మన

చుట్టు ప్రక్కల విద్యార్థులు అనేక సమస్యలలో చుట్టుముట్టబడి ఉన్నారు. పలు సమస్యలు వారిని వేధిస్తూ ఉన్నాయి. కాని మనం మన ప్రపంచంలోనే నిమగ్నమయి ఉన్నాము. మన సమావేశాలలోగాని, మన వ్యక్తిగత సంభాషణలోగాని ఈ సమస్యల గురించి ప్రస్తావన రావటం లేదు. ఇదే గనక నిజమయితే ఇది ఎంతో విచారించదగ్గ విషయం, అవాంఛనీయమైన అంశం. ఈ నిశ్చేష్టకర ప్రవర్తన ఫలితంగా మనం ప్రపంచంలో మన స్థాయిని కోల్పోతాం. పరలోకంలో ఈ స్థితికి జవాబు ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల కఠిన శిక్షకు గురిఅయ్యే పరిస్థితి కూడా ఏర్పడవచ్చు.

● అవసరాల గుర్తింపు

రెండవ అవసరం. మనకు విద్యార్థుల వాస్తవ ఇబ్బందులు, సమస్యలు, అవసరాల గురించి నిజమయిన స్ఫూర్తి ఉండాలి. దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజల వాస్తవ సమస్యలు, అవసరాలకు బదులు తమ రాజకీయ లబ్ధికోసం కల్పిత సమస్యలను సృష్టిస్తూ ఉంటాయి. వాటిని బాగా ప్రచారం కూడా చేస్తాయి. అదే విధంగా విద్యాసంస్థలోనూ వివిధ శక్తులు విద్యార్థుల కోసం అనవసర సమస్యలు సృష్టిస్తాయి. మనం కళ్ళు మూసుకుని ఉంటే అనుకోకుండానే ఈ అనవసర సమస్యల్లో చిక్కుకు పోతాం. కనుక విద్యార్థుల అసలు సమస్యలేవో, వారి అవసరాలు ఏవో మనకు తెలియాలి. అందుకోసం తత్సంబంధిత విద్యాసంస్థలు, అక్కడి వాతావరణం బాగా స్టడీ చేయాల్సి ఉంటుంది.

● చొరవ

ఈ వ్యాసాల పరంపరలో పదే-పదే పరిశీలనకు ముందుకు తెస్తున్న మూడవ అవసరం చొరవ (Initiative). అవగాహన, అవశ్యకతను గుర్తించాక తగిన చాకచక్యంగా వ్యవహరించడం. ప్రణాళిక తయారు చేయడం, కార్యరంగంలో దూకడం, సరయిన సమయానికి సరయిన చర్య తీసుకోవడం,ఆలోచిస్తూ, పరిశీలిస్తూ, సమయాన్ని వృధా చేయకుండా అవసరమయిన అనుశీలన, దీర్ఘాలోచన తరువాత వెంటనే కార్యాచరణ వైపు శ్రద్ధవహించడం, చర్యతీసుకోవడానికి, కార్యాచరణకు పూనుకోవడానికి ఇతరులపై ఆధారపడకపోవడం ఇవన్నీ చొరవకు ఆనవాళ్ళు. మనం ఈ పనులను అంటిపెట్టుకుని ఉండాలి.

● విద్యార్థులందరినీ కూడగట్టుకుని పనిచేసే సామర్థ్యం

మనం ఒక విద్యార్థి ఉద్యమానికి చెందిన వారం. విద్యార్థులకు సేవలందించడానికి బయటి నుండి లభించే ఆసరా పై ఆధారపడి ఉండక విద్యార్థుల ద్వారానే,వారి సహాయాన్ని వారి ఒనరుల్ని, శక్తుల్ని ఉపయోగించి మనం వారికి సహాయ పడదల్చుకున్నాం. వీలయినంత ఎక్కువ మంది విద్యార్థుల్ని మన వెంటబెట్టుకుని పని చేసే సామర్థ్యం మనకు వున్నప్పుడే ఈ లక్ష్యంలో కృతకృత్యులం కాగలుగుతాం. వ్యక్తిగతంగా మనలోని ప్రతి కార్యకర్తలో ఈ గుణాల పెంపొందింపుతో పాటు, సామూహిక పరంగా మన ఆలోచన, మన అప్రోచ్‌లోనూ కొన్ని మార్పులు అవసరం. ప్రత్యేకించి ఈ క్రింది మూడు విషయాలు నోట్ చేసుకోవాలి.

1. మొదటి విషయం: విద్యార్థుల సేవ విషయంలో మన ప్రాధమిక అప్రోచ్ మన ఆలోచనల ప్రచారానికి ఒక ఆధారంలాంటి అప్రోచ్ కాకూడదు. ఈ విషయం ఇంతకు ముందు కూడా చర్చకు వచ్చింది. విద్యార్థుల సమస్యలు, ఇబ్బందుల పరిష్కారం, వారికి చక్కని విద్యావిషయక వాతావరణం పాలసీలో ఒక లక్ష్యంగా పేర్కొనబడింది. అంతేకాని ఒక మాధ్యమంగా కాదు. సేవ స్వార్థరహితంగా జరగాలి. దీనివల్ల భావాల ప్రచారం, మేధస్సును మలచటం కూడా జరిగిపోతుంది. అయితే సేవాకార్యం కేవలం భావాల ప్రచారం కోసం మాత్రమే జరగాలన్న అభిమతం ఎంతమాత్రం సరైనది కాదు. దీనిని ఒక మాధ్యమంగా (Means) మాత్రమే స్థాయి కల్పించాలి.

2. రెండో విషయం: విద్యార్థుల సేవ, వారి సమస్యల పరిష్కారం అంటే కేవలం ఆందోళనా ఉద్యమాలు కాదు. దురదృష్టవశాత్తు భారతదేశంలో విద్యార్థి సంఘాలు విద్యార్థుల సమస్యలలో పాలుపంచుకోవడం అంటే విద్యార్థులకు సంబంధించిన వాస్తవమయిన లేదా కల్పితమయిన సమస్యలపై ఆందోళనా ఉద్యమాలు చేపట్టాలన్న భావం, తద్వారా రాజకీయ, రాజకీయేతర లబ్దిపొందవచ్చునన్న అభిప్రాయం ఏర్పడిపోయింది.

ముందుగా చెప్పినట్లు మా దృష్టిలో విద్యార్థుల సమస్యలు, ఇబ్బందులతో రాజకీయ ప్రయోజనం పొందాలన్నది మా అభిమతం ఎంతమాత్రం కాదు. మేము చిత్తశుద్ధితో విద్యార్థుల సేవ చేయదలచుకున్నాం. అందుచేత ఇతర విద్యార్థి సంఘాలవలే మేము ప్రతి చిన్న పెద్ద సమస్యపై హంగామా సృష్టించే ఉద్యమాలు చేపట్టము. సంయమనంతో విద్యార్థుల నిజసమస్య లేమిటో పరిశీలిస్తాం. ఆ సమస్యల పరిష్కారం లేక ఇబ్బందులను అధికమించడంలో సులభమయిన, ప్రభావవంతమయిన మార్గాలు అన్వేషిస్తాం. కొన్ని సందర్భాలలో అయితే ఇందులో హంగామా, సంచలనాత్మకత లేని కారణంగా విద్యార్థులకు సులభంగా దారి లభించకపోవచ్చు, కాని మేము దానిలోని యుక్తినీ, ప్రభావితం చేసే అవకాశంపై వారిని సంతృప్తపరచగలం వారిని మలచుకోగలం. సమస్యలు పరిష్కరించబడే బదులు అవి మరింత జటిలం అయ్యే మార్గాలు ఎన్నడూ అవలంబించం. సాధారణ విద్యార్థి సంఘాలు ఆందోళనా ఉద్యమాలు చేపట్టడానికి వీలయ్యే సమస్యలపైనే దృష్టిసారిస్తాయి. తద్భిన్నంగా మా కార్యరంగం విద్యార్థుల అవసర సమస్యలన్నింటినీ ఆవరించి ఉంటుంది. మేము వారికోసం పర్సనాలిటీ డెవలప్‌మెంట్ (వ్యక్తిత్వవికాసం), క్యాంపులు నడుపుతాం. బుక్ బ్యాంకులు, కోచింగ్ క్లాసులు కూడా నడుపుతాం. అవసరాన్ని బట్టి ప్రదర్శనలూ నిర్వహిస్తాం. చట్టపరమయిన చర్యలూ తీసుకుంటాం. మా కార్యరంగ పరిధి అన్ని అవసరాలు, సమస్యల్ని సమతూకంలో ఆవరించి ఉంటుంది.

3. మూడవ విషయం: విద్యార్థుల అవసరాల పరిపూర్తికి సర్వసాధారణంగా అవలంబించబడే పద్ధతి వివిధ సంస్థల ఏర్పాటు. హాస్టల్ నిర్మాణం, బుక్ బ్యాంకుల ఏర్పాటు,పటిష్టమైన కంప్యూటరీకరించబడిన ఎడ్యుకేషనల్ గైడెన్స్ సెల్ ఏర్పాటు, పెద్ద ఎత్తున స్కాలర్‌షిప్ స్కీములు ఇంకా ఇటువంటి వివిధ స్కీములు. ఈ పనులన్నీ పెద్ద ఎత్తున ఒనరులు, పటిష్టమయిన పర్యవేక్షణ వ్యవస్థను, క్రమపద్ధతిని, నిరంతరతని కోరతాయి. నిస్సంశయంగా ఇటువంటి సంస్థల ద్వారా విద్యార్థులకు గొప్పసేవలు అందించ బడతాయి. మనకు సాధ్యమయితే ఇటువంటి సంస్థలు స్థాపించుకోవచ్చు. బుక్ బ్యాంకులు, ఎడ్యుకేషనల్ గైడెన్స్ సెల్ వంటి పనులు కొన్ని పెద్ద నగరాల్లో నడిపించబడాలి కూడా. కాని సాధారణంగా విద్యార్థి సంఘాలలో మార్పులకు గురి అవుతూ ఉండే వ్యవస్థ స్వరూపం ఇటువంటి సంస్థాగత పనులకు అనువుగా ఉండదు. ఇంకా ఈ పని వివిధ ప్రభుత్వేతర సంస్థలు, ప్రొఫెషనల్ సంస్థలు, కాలేజీలు, యూనివర్సిటీల అనుబంధ సంస్థలు సర్వసాధారణంగా

నిర్వహిస్తూ ఉంటాయి. లోతుగా పరిశీలిస్తే తరచూ విద్యార్థులకు బుక్‌బ్యాంక్, హాస్టల్ వగైరాల అవసరం ఉండదు. అయితే ఇతర అనేక అవసరాలు ఉంటాయి. వీటిని యూనివర్సిటీలుగాని,, ప్రభుత్వేతర సంస్థలుగాని పూర్తిచేయలేవు. కేవలం ఒక విద్యార్థి సంస్థ మాత్రమే విద్యార్థుల మధ్య ఉంటూ విద్యార్థుల అవసరాలను గమనించగలదు. మనం ఇటువంటి పనుల సుదీర్ఘ జాబితాను తయారు చేసుకోగలం. వీటిని అతి సులభంగా పెద్ద ఖర్చు లేకుండా విశాలమయిన ఏర్పాట్లు లేకుండా చేపట్టవచ్చు. తద్వారా విద్యార్థుల సమస్యల నెన్నింటినో పరిష్కరించవచ్చు. కావలసిందల్లా చొరవ తీసుకోవడం, చెల్లా చెదురైన విద్యార్థుల ప్రతిభాపాటవాలను - శక్తులను, ఆసక్తులను వ్యవస్థీకృతం చేసే సామర్థ్యం, పని చేయాలన్న తపన మాత్రమే. ఇటువంటి సులువైన పనులు కొన్ని క్రింద సూచించబడుతున్నాయి. ఇటువంటి మరెన్నో పనులు సంబంధిత విద్యాసంస్థ పరిస్థితులు స్టడీ చేసి ఆలోచించి నిర్ణయించుకోవచ్చు. ఈ పనులు నిర్వర్తించే సులభవిధానం, సంబంధిత విద్యాసంస్థలలో మనవాళ్ళు చొరవతీసుకోవాలి. ఆసక్తిని బట్టి మన మెంబర్లు, అసోసియేట్‌లు టీములుగా ఏర్పడాలి. ఒక్కోటీమ్‌కు ఒక్కో పని అప్పగించాలి. అవసరమయితే టీములలో అసోసియేట్‌లతో పాటు ఇతర ముస్లిం విద్యార్థులను కూడా చేర్చుకుని పనిచేయవచ్చు. మనతో చేరి వారు కూడా మన అసోసియేట్‌లుగా నిర్ధారింపబడతారు.

1. వసతి కల్పనలో తోడ్పాటు

కొత్త విద్యార్థులకు కొత్త పట్టణాలలో ఎదురయ్యే ముఖ్య సమస్య ఇదే. స్థానిక విద్యార్థులతో కూడిన టీమును తయారుచేయాలి. ఈ టీమ్‌లు కాలేజీలు తెరవకముందే సిటీని సర్వే చేయాలి. తగిన ఏర్పాట్లు గురించి ఇన్ఫర్మేషన్ సమీకరించాలి. ఈ టీం, తాను చేసే పని గురించి కాలేజీలో పబ్లిసిటీ చేయాలి. ఇందుకోసం హాండ్‌బిల్స్‌లను, పోస్టర్లను కాలేజీలలో అంటించాలి. ఈ టీం విద్యార్థులకు వసితి విషయంలో సహకరించాలి.

2. అడ్మిషన్ల వ్యవహారంలో సహకారం

ఒక టీంకు అడ్మిషన్ రూల్సు, తదితర సంబంధిత అంశాలలో ట్రైనింగ్ ఇచ్చి, హెల్ప్‌కౌంటర్‌లు ఏర్పాటు చేసి వారికి అడ్మిషన్‌ల కోసం వచ్చేవారికి సహకరించే పని అప్పగించాలి.

3. ఫ్రెషర్స్ డే లేదా ఫ్రెషర్స్ క్యాంపు

నూతన విద్యార్థుల్ని స్వాగతించాలి. ఫుల్ డే ప్రోగ్రాం ఏర్పాటుచేసి విద్యార్థులకు పూర్తి వివరాలు అందజేయాలి.

4. ఆర్థిక సహాయం, మార్గదర్శనం

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం,అవసరమయిన తోడ్పాటుకు సంబంధించి ఒక టీంకు ఈ పని అప్పగించాలి. ఆర్థిక సమస్యలు ఈ క్రింది విధానాల ద్వారా పరిష్కరించవచ్చు.

- నగరంలోని స్థితిమంతులతో కలసి తలా ఒకరు ఒక్కో విద్యార్థి ఖర్చు భరించేలా అభ్యర్థించాలి.
- పుస్తకాలు, స్టేషనరీ దుకాణ దారులను కలిసి పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు ఇప్పించాలి.
- స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సహాయం అందించే సంస్థల వివరాలు సేకరించి స్కాలర్‌షిప్‌లు పొందడంలో సహకారం, సిఫారసు, సహాయం అందించాలి.
- ప్రతి తొమ్మిది మంది విద్యార్థులు కలసి పదవ విద్యార్థి ఖర్చులు భరించేలా ఒప్పించాలి.
- సామర్థ్యం మేరకు ఎస్.ఐ.ఓ. బైతుల్‌మాల్ నుండి స్కాలర్‌షిప్‌లు జారీచేసే సౌకర్యం కలిగించాలి.

5. ఆఫీసు పనులకు సంబంధించి సహాయం, సహకారం

ఆఫీసుకు సంబంధించి వివిధ విషయాలలో సహాయ సహకారాలు అందించేందుకు ఒక టీమ్ ఏర్పాటు చేయాలి. ఈ టీమ్ సభ్యులు నియమ నిబంధనలు, కార్యాచరణ మొదలగు అంశాలలో ఇతరులకు మార్గదర్శనం చేయాలి. (ఉదహారణకు ఎలిజెబిలిటి సర్టిఫికేట్ పొందే విధానం, మెమో తీసుకునే తీరు, ఎన్.ఓ.సి. (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) పొందే విధానం, మార్కుల జాబితాలో సవరణలు, పరీక్ష ఫారమ్ సమర్పించే విధానం, హాల్‌టికెట్స్ పొందే విధానం..... మొదలగునవి)

6. నోట్‌బుక్స్

ఒక టీమ్ విద్యాసంవత్సరం పూర్తికాగానే విద్యార్థులందరి నోట్స్‌లు సేకరించాలి. వాటిని చక్కగా బైండింగ్ చేసి భద్రపరచాలి. తరువాతి సంవత్సరం నోట్స్‌బ్యాంక్ నడపాలి. తద్వారా జూనియర్ విద్యార్థులకు అనేక నోట్స్‌లు లభిస్తాయి.

7. క్వశ్చన్ పేపర్స్ బ్యాంక్

పై తెలిపిన టీమ్ వారే లేదా మరోటీమ్ వారు ప్రతి సంవత్సరం ప్రశ్నా, పత్రములు సమీకరించి, జూనియర్ విద్యార్థులకోసం క్వశ్చన్ పేపర్స్ బ్యాంకు నడపాలి.

8. వివిధ సబ్జెక్టులకు సంబంధించిన టీమ్‌లు

జూనియర్ విద్యార్థుల అవసరం కోసం, సహాయంకోసం, మార్గదర్శకత్వం కోసం వివిధ సబ్జెక్టులలో నిపుణులైన విద్యార్థుల టీమ్‌లు తయారు చేయాలి. ఈ టీమ్‌లలో ఆయా సబ్జెక్టులలో నిపుణులైనవారిని, మేధావులను, ఆసక్తిపరులను, చురుకయిన విద్యార్థులను, చదువులో మంచి రికార్డు గలవారిని చేర్చుకోవాలి. జూనియర్ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ టీమ్ సభ్యులను సంప్రదించవచ్చు. ఈ టీమ్ సభ్యులు తమ తీరిక వేళల్లో జూనియర్ విద్యార్థులకోసం అవసరాన్నిబట్టి కోచింగ్ క్లాసులు కూడా నిర్వహించవచ్చు. ఉదాహరణగా ఈ కొన్ని పనులను పేర్కొనడం జరిగింది. ఇలాంటి మరెన్నో పనులను గురించి కూడా ఆలోచించవచ్చు. ప్రథమంగా అవసరాన్ని విశ్లేషించాలి. దాని ప్రకారం పనుల జాబితా తయారు చేసుకోవాలి. మెంబర్లు, అసోసియేట్‌లు ఇంకా ఇతర విద్యార్థులు, యువకుల్ని సమీకరించుకుని ప్రతి పనికోసం ఒక టీమ్ ఏర్పాటు చేయాలి. స్పష్టమైన ప్లానింగ్‌తో డెడ్‌లైన్ (Dead line) నిర్ణయించుకుని అవసరమయిన శిక్షణ తరువాత పని ప్రారంభించాలి. ఎస్.ఐ.ఓ.కు సంబంధించిన లక్షన్నర సంబంధీకులు చిత్తశుద్ధితో నిజమైన సేవాభావంతో రంగంలోకి దిగితే దేశంలోని ఎన్నో విద్యా సంస్థలలో ఇస్లాం యొక్క కారుణ్యా వ్యవస్థ దానంతట అదే పరిచయం అయిపోతుంది. దాని ఫలితంగా యువతరంలో ఒక నూతన మార్పు రాగలదు. మేధలోని మందమయిన పరదాలు తొలగిపోవటమే గాక, హృదయంలోని సున్నిత తంత్రులలోనూ సామన్యపు ప్రకంపనలు జనిస్తాయి.

13

సమావేశాలు - క్యాంపులు

సమావేశాలు, క్యాంపులు మన ఉద్యమంలో గొప్ప ప్రాధాన్యత ఉంది. వీటి ద్వారా మన సందేశాన్ని ప్రజల ముందుకు తీసుకుపోతాం, మనల్ని పరిచయం చేసుకుంటాం. ప్రజల మస్తిష్కాలను మేలుస్తాం. సామూహికతలోని శుభాల పట్ల అవగాహన కలిగిస్తాం. ఆచరణకోసం ఉత్సాహాన్ని కలిగిస్తాం. ఇస్లాంలో అనుబంధాన్ని దాని ప్రకారం ఆచరణకు ఆసక్తి రేకెత్తిస్తాం. ఇస్లామీయ లక్ష్యంకోసం క్రియాశీలురుగా తయారయ్యేందుకు స్ఫూర్తినీ జనింపజేస్తాం. ఇంకా వీటి ద్వారానే ప్రజలకు శిక్షణ ఇస్తాం. వారి ఆలోచనలను సంస్కరిస్తాం. ఉద్యమ కార్యక్రమాలను నిర్వర్తించే సక్రమ విధానం నేర్పుతాం. సామూహికతా మర్యాదల్ని నేర్పుతాం. ప్రతి భాపాటవాలను పెంపొందింపజేస్తాం. ఈ విధంగా సమావేశాలు, క్యాంపులకు మన ఉద్యమంలో గొప్ప ప్రాముఖ్యత ఉంది. మనలోని ప్రతి ఒక్కరి మస్తిష్కాలలో వివిధ క్యాంపులలో గడిచిన దినాలు మధుర స్మృతులరూపంలో ఇప్పటికీ భద్రంగా ఉన్నాయి. ఆ క్యాంపులు మన వ్యక్తిగత్వాలపై వేసిన ప్రభావాలు ఎల్లప్పుడూ మన ఊహల్లో కదులుతూ ఉంటాయి. ఉద్యమ జీవితంలో మనం ఓనమాలు దిద్దిన సమావేశాలు మనకు ఇప్పటికీ గుర్తున్నాయి. సమావేశాలు, క్యాంపులకు గల ప్రాముఖ్యత దృష్ట్యా మనం ప్రత్యేక శ్రద్ధను వీటిపై కేంద్రీకరించడం అవసరం. ఈ కార్యక్రమాలను చక్కగా ప్రభావపూరితంగా రూపొందించినట్లయితే, వాటి ఫలితాలు దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయి. వాటి పట్ల తగిన శ్రద్ధ చూపనట్లయితే సమావేశాలు, క్యాంపుల ఉత్తమ అవకాశాలు వ్యర్థమూ కావచ్చు. మీఖాత్ ఆరంభం నుండి వివిధ మండలాల, యూనిట్ల సమావేశాలు, శిక్షణా శిబిరాలు ప్రోగ్రాములు చూసే అవకాశం లభిస్తుంది. దైవ కృపవలన చాలామటుకు ప్రోగ్రాంల రూపకల్పనలో

ఎంతో జాగ్రత్త తీసుకోబడుతుంది. ప్రత్యేక శ్రమతో ప్రోగ్రాంలు తయారు చేయబడతాయి. కాని ప్రోగ్రాంల రూపకల్పనలో అవసరమైన అంశాలను పరిగణనలోనికి తీసుకోబడిన ఉదాహరణలు కూడా అధికంగా కానవస్తున్నాయి. పెద్ద ఖర్చుతో అట్టహాసంగా ప్రోగ్రాములైతే జరుపబడతాయి. కాని ఈ రకం ప్రోగ్రామింగ్ వల్ల ఆశించిన ఫలితాలను సాధించలేకపోతాము. ఈ లోపాలలో కెల్ల పెద్దలోపం, వేర్వేరు అంశాలలో సరయిన క్రమత లేని సమాచారం అందించే లెక్చర్స్ అయితే జరుగుతాయి. వాటి ద్వారా కొన్ని విషయాలు తెలుస్తాయి. అయితే పొందిక, సక్రమత లేని కారణంగా వాటివల్ల మస్తిష్కం తగిన విధంగా రూపుదిద్దుకోవటంగానీ, ఆలోచించే, వినే, అర్థంచేసుకునే, ఆచరణకు చలనం కలుగదు. కొన్ని సరదర్భాలలో క్యాంపులలోని ప్రోగ్రాములు ఏకముఖంగా ఉంటాయి. నిర్వాహకులు తమ ఆలోచన, తమ స్వభావాలు ఉట్టిపడేలా వన్వే (One way) ప్రోగ్రాములు రూపొందిస్తారు. కొన్ని ప్రోగ్రాములు ప్రత్యేక మతం రంగు పులుముకుని ఉంటాయి లేదా సాధారణంగా పరిమితమయిన అర్థంలో ధార్మిక దిశను కలిగి వుంటే మరికొన్ని ప్రోగ్రాంలలో కేవలం మేనేజ్‌మెంట్ మాత్రమే కానవస్తుంది. మరి ఇటువంటి ప్రోగ్రాముల వల్ల ఏర్పడిన మనస్తత్వం కూడా ఏకదిశనే కలిగి ఉంటుంది. సమతూకం ఉండదు. మరోలోపం కూడా ఉంటుంది. అదేమిటంటే ప్రోగ్రాం అవసరానికి తగ్గట్టుగా ఉండదు. ప్రోగ్రాం బొత్తిగా నూతన విద్యార్థులకోసమే జరుగుతూ ఉంటే మరి ఆ నూతన విద్యార్థులకు అటువంటి ప్రోగ్రాముల వల్ల బోరు, తలనొప్పి తప్ప మరేమీ దక్కవు. ప్రోగ్రాములలో పాల్గొన్నవారు పెద్దసంఖ్యలో అరబీ పాఠశాలల నుండి విద్యాభ్యాసం ముగించుకువచ్చిన వారయితే వారి ప్రాథమిక అవసరం ఆధునిక అవసరాల పరిజ్ఞానం, వాటిని గురించి తెలుసుకోవడం. కాని ప్రోగ్రాంలో అధికభాగం వారికి తెలిసి ఉన్న సమస్యలపైనే ఆధారపడి ఉంటే వారి ప్రాథమిక అవసరం నెరవేరదు. ఇంకొక లోపం ఏమిటంటే, మనం ప్రోగ్రాంకోసం తగిన వనరుల్ని నిర్ణయించుకోవడం తప్పు చేసేస్తాం. మండల స్థాయిలో నిర్వహించబడిన ఒక సింపోజియంలో ఖుర్ఆన్ విపత్తువాత్మక గ్రంథం అన్న అంశం చర్చనీయాంశంగా ఎన్నుకోబడింది. ఈ అంశంపై ఉద్యమ కార్యకర్తలెవరైనా ప్రసంగిస్తే వారిమధ్య వాదాల తప్ప మరేమీ దక్కదు. పరస్పరం వాదోపవాదాలకు అవకాశం, వివిధ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, సమాచారం ఇవ్వగల అంశాలపై సింపోజియం నిర్వహించాలి. సింపోజియం అంటేనే చర్చనీయాంశ విషయాలు, ఏకగ్రీవ

అభిప్రాయం గల సమస్యలు, అందరూ ఏకీభవించే విషయాలపై సింపోజియం నిర్వహించడం నిరర్థదాయకం.

ప్రోగ్రాంల రూపకల్పన ఒక కళ అన్న విషయం మనం గుర్తుంచుకోవాలి. శిక్షణా విధానాలు ,టెక్నిక్కులపై (Training Methods - Training Techniques). బజారులో పెద్ద పెద్ద గ్రంధాలు లభిస్తున్నాయి. దీని కోసం సక్రమమైన కోర్సులు ఉంటాయి. కొందరు వ్యక్తులు గంటలు, రెండున్నర గంటలు, మీటింగుల పెట్టుకుని, కూర్చుని ప్రోగ్రాం రూపకల్పన చేసుకోవడానికి ఇది సులభ పనీ కాదు. మనం ప్రోగ్రాం ఏర్పాటు కోసం, అందుకు కావలసిన ఏర్పాట్లు చేసుకోవడానికి వెచ్చించే సమయంలోని పదవ వంతు సమయం కూడా ప్రోగ్రాం రూపకల్పనకోసం బహుశా వెచ్చించం. ఒక ఉపన్యాసం తయారు చేయడానికి ఎంతో శ్రమిస్తోయో అంతగా ప్రోగ్రాముల రూపకల్పన కోసం శ్రమించము. వాస్తవానికి ప్రోగ్రాం రూపకల్పనకు కఠోరశ్రమ, మానసిక అభ్యాసం అవసరం. మనం మనలోని కొందరిని ప్రోగ్రాం రూపకర్తలుగా తయారు చేయాలి. అందుకోసం వారికి తగిన శిక్షణ ఇప్పించాలి ఈ లక్ష్యమేరకు వ్రాయబడిన పుస్తకాలను వారికి చదివింపజేయాలి. మనలోని సాధారణా, బాధ్యతాయుతులయిన వారందరూ ఈ కళ గురించి వివరంగా చర్చించే అవకాశం లేదు. కాని మన సంస్థ అవసరాల దృష్ట్యా నిర్థిష్టమైన విషయాలు క్రింద వివరించబడు తున్నాయి.

● ప్రోగ్రాంల ద్వారా మనం కోరేదేమిటి?

ఈ ప్రోగ్రాంల ద్వారా కోరుతున్నదేమిటో, సాధించాలనుకున్నదేమిటో ప్రోగ్రాంలు తయారుచేసేవారు బాగా అర్థం చేసుకోవాలి. మన సందేశ, శిక్షణ కార్యక్రమాల లక్ష్యాలు ఏమిటి? మన పాలసీలు ప్రోగ్రాంలలో కూడా ఈ విషయాలు అంటే ఆశయాలు రూపొందించేవారు వీటిని చక్కగా అర్థంచేసుకోవడం అవసరం. వాటిని పదేపదే చదువుతూ ఉండాలి. ప్రత్యేకంగా ఏదయినా ప్రోగ్రాం తయారు చేసుకునే ముందు వాటిని గురించి అవసరమయిన విధంగా పునరావృతం చేసుకోవాలి. ఉదాహరణకు మనం ముస్లిమేతర విద్యార్థుల విషయంలో వారు మనకు దగ్గరవ్వాలని కోరుకుంటారు. వారికీ, మనకు మధ్య సోదర సంబంధాలు నెలకొనాలనీ, ఇస్లామీ సందేశం వారి దాకా చేరాలనీ, ఇంకా ఇస్లాం ఇహలోక

సంక్షేమం మరియు పరలోక మోక్షానికి హామీ ఇస్తుందన్న నమ్మకం వారిలో జనించాలనీ ఆశిస్తాం లేక ఉదాహరణకు ముస్లిం విద్యార్థుల విషయంలో వారి జీవితాలు సంపూర్ణంగా ఇస్లామీ బోధనలకు నమూనాగా ఉండాలని కోరుతాం. మనం మన కేడర్ విషయంలో వారు సరయిన ధార్మిక స్పృహ కలిగి ఉండాలని, ధార్మిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, అల్లాహ్‌తో సంబంధం పటిష్టతరం కావాలని తీవ్రకృషి, త్యాగాల భావనలు జనించాలని, సామూహికతా స్పృహ, సామూహిక జీవితపు సరయిన విధానం రావాలని, ఉద్యమ ఆలోచనా విధానపు అవగాహన కలగాలని, ఉద్యమ కార్యకలాపాలను సక్రమంగా నిర్వర్తించగల నైపుణ్యం రావాలని, జనరల్ నాలెడ్జ్ పెరగాలని, వ్యక్తిత్వం ఎదగాలని సామర్థ్యాలు మరింతగా మెరుగవ్వాలని, విద్యాప్రమాణాలు ఉన్నతం కావాలని, ఆలోచనా దృక్పథాలలో విశాలత కలగాలని, పరిశీలనా దృష్టి పెరగాలని కోరుతున్నాం. ఈ విధంగా దశలవారీగా మనం ప్రజలలో ఎటువంటి అభివృద్ధి చూరగోరుతున్నామో, ఏయే రంగాలలో అభివృద్ధి చూరగోరుతున్నామో, ఈ విషయంలో మన ఆధిక్యతలేమిటి? దీర్ఘకాలిక మరియు శాశ్వత ఆధిక్యతలేమిటి? అర్జెంట్‌గా ఎదురయ్యే సమస్యల దృష్టిలో అవలంబించబడే స్వల్పకాలిక లేదా టెంపరరీ ప్రయారిటీలు ఏమిటి? వీటి గురించి లోతయిన స్ఫూర్తి ప్రోగ్రాం రూపకర్తలలో ఉండాలి. ఇక ప్రోగ్రాం రూపకల్పనలోని దశలను ఒకసారి చూద్దాం.

● అవసరాల విశ్లేషణ

మొట్టమొదటి సారిగా చేయవలసిన పని, ఎవరికోసమైతే మనం ప్రోగ్రాం చేయదలుచుకున్నామో వారు ప్రస్తుతం ఏ దశలో వున్నారు? వారి అవసరాలు ఏమిటి? వీటి గురించి మనం లోతుగా, సూక్ష్మదృష్టితో పరిశీలించాలి. సక్రమంగా వారి అవసరాలను నిర్ణయించాలి. వారు గనక క్రొత్త అసోసియేట్స్ అయితే, ఇస్లామీయ ఉద్యమ ప్రాథమిక ఆలోచన ఏమిటో తెలుసుకోవటం, ఇస్లాం మౌలిక బోధనలు ఏమిటో తెలుసుకోవటం, సామూహికత యొక్క అవశ్యకత, దాని అవసరాలను గుర్తెరగటం, ఆధునిక యుగంలో ఇస్లాంకు ఎదురయ్యే సవాళ్ళను గురించిన స్ఫూర్తి వాటి వెలుగులో ఉద్యమకార్యక్రమాల అర్థవంతత, వారి విద్యా జీవితాన్ని గురించి కొంత ప్రాథమిక మార్గదర్శకత్వం, వారి వ్యక్తిత్వవికాసానికి

సంబంధించి కొంత గైడెన్స్ క్రియశీలత కోసం పటిష్టమైన చర్చ...ఇవి వారి ప్రాథమిక అవసరాలు కావచ్చు ఇలా ఏ గ్రూపు దృష్టిలో ఉంటే, ఆ గ్రూపు ప్రస్తుత స్థాయి (పొజిషన్) ఏమిటి? సుగుణాలు బలహీనతలు ఏవి? ఏ అంశాలపై ఆ గ్రూపు శ్రద్ధ కనబరుస్తుంది? ఏ గ్రూపు పై కనబరచదు. వీటిన్నింటి దృష్ట్యా వారి తక్షణ అవసరాలేమిటి? అన్న విషయాలు గమనించాలి. ప్రోగ్రాములను రూపొందించేవారు తమ టేబుల్ పై కూర్చున్నప్పుడు ఈ దశనుండే తమ శ్రద్ధాసక్తుల్ని సారించాలి. తమ ఆలోచనల సారాంశాన్ని ఒక కాగితం పై సక్రమంగా పాయింట్ల వారీగా వ్రాసుకోవాలి. అదే విధంగా ప్రోగ్రాం రూపకల్పనకోసం ఏర్పాటు చేయబడ్డ తొలి సమావేశంలోని ఎజెండాలో కూడా అవసరాల నిర్ధారణ మొదటి అంశం కావాలి. మీటింగ్ ఇదే పాయింటు నుండి ఆలోచన, చర్చలతో ప్రారంభం కావాలి. చర్చల సారాంశం కూడా నిర్ణయరూపంలో పాయింట్ల వారీగా నమోదు చేయాలి.

● లక్ష్యాల నిర్ధారణ

రెండవ దశ లక్ష్యాల నిర్ధారణ దశ. అవసరాలు అయితే ఎన్నో ఉంటాయి. ప్రస్తుతం ఏ అవసరాలపై శ్రద్ధ కనబరచాలో స్వయంగా మీరే నిర్ణయించాలి. ఈ విధంగా జరగబోయే ప్రోగ్రాంల లక్ష్యాలు మీరు నిర్ణయిస్తారు. లక్ష్యాల పేరిట అస్పష్టంగా , విశాల అర్థంగల వచనాలను ఉపయోగించరాదు. ధార్మిక స్పృహ కల్పించటం, సామర్థ్యాలను వికసింపజేయుటం వంటి పదాల వలన క్యాంపు లేక ఉద్యమం ద్వారా ఖచ్చితంగా ఏమి కోరబడుతున్నాదో, అర్థం కాదు. లక్ష్యాలు అంటే క్యాంప్ లేదా ఇజ్తిమా ద్వారా మీరు చేయదలచుకునే మార్పు . ఈ మార్పుకు సంబంధించిన భావన మీపై స్పష్టం కావాలి. మీరు దేనిని వ్రాసినా, వ్రాయలేక పోయినా ప్రోగ్రాం రూపకర్తల నిశిత దృష్టి ముందుచూపు స్పష్టంగా ఉండాలి. ఈ ముందు చూపు వారికి అంగీకారయోగ్యం కావాలి. ఉదాహరణకు క్రొత్త అసోసియేట్స్ కోసం ప్రోగ్రాం లక్ష్యాలు ఈ విధంగా ఉండాలి.

1. ధర్మం సంపూర్ణ జీవన వ్యవస్థగా, ధర్మసంస్థాపన విధి అని, ఇందుకోసం ఉద్యమం యొక్క వివేకవంతమైన ఆచరణే యోగ్యమైనదిగా గ్రహించటం.

2. సామూహికత యొక్క ప్రాధాన్యత, అవశ్యకత,చ దాని ఆకాంక్షల పట్ల ప్రాథమిక స్ఫూర్తి జనింపజేయుట.

3. ఉద్యమ కార్యాలను అర్థం చేసుకోవటం

4. సమర్థతలను వెల్లడిచేసే అవకాశం ఇవ్వటం.

5. ధర్మానుసరణ, ధర్మంకోసం తీవ్ర కృషి, పఠనం, తమ వ్యక్తిత్వ నిర్మాణం, విద్యాభివృద్ధికోసం పటిష్టమైన కార్యాచరణ పనిచేయాలన్న ఆవేశం జనింపజేయడం.

● అంశాల నిర్ధారణ

తరువాత దశ, అంశాల నిర్ధారణ. లక్ష్యాలను ముందు ఉంచుకుని అంశాల పట్టిక తయారుచేసుకోవాలి. అంశాల విషయంలో కొన్ని ముఖ్యమైన విషయాలు దృష్టిలో ఉంచుకోవాలి.

1. అంశం స్పష్టంగా ఉండాలి. దానిద్వారా ఆశించబడుతున్న దేమిటో అర్థం కావాలి.

2. సార్వజనీన, పదాలుండాలి. సాధారణ పదాలే ఉపయోగించాలి. బరువయిన పారిభాషికా పదాలను సాధ్యమయినంత మేరకు తగ్గించుకోవాలి.

3. అంశాలు నవీనతను, అపురూపతను కలిగి ఉంటే ఇంకా చాలా మంచిది. దాని వలన ప్రోగ్రాం పట్ల ఆసక్తి పెరుగుతుంది.

4. కాని నవీనతను సృష్టించేయత్నంలో అసలు అవసరాల పట్ల ఏమరపాటు వహించకూడదు. ఒక అంశం నాకు చాలా పాతది కావచ్చు. కాని ఒక క్రొత్త అసోసియేట్‌కు దాని అవసరం ఉండవచ్చు. కనుక ఆ అంశం పాతదైనంత మాత్రాన దాన్ని వదిలివేయటం సముచితం కాదు. కొన్ని అంశాలపై ఏళ్ళతరబడి చర్చ జరుగుతూవుంటుంది. జరుగుతుఉండాలి కూడానూ. న్యూటన్ గమన నియమాలు శతాబ్దాలుగా పాఠశాలల్లో బోధించబడుతున్నాయి. ఇప్పటికీ చదివించబడుతూ ఉన్నాయి. సరిగ్గా అదే విధంగా ట్రైనింగ్‌కు సంబంధించిన ప్రతి వ్యవస్థలో కొన్ని అంశాలు ఎన్నటికీ పాతవి కాజాలవు. ప్రతి యేట ఏదో ఒక బ్యాచ్ ఈ అంశాల నుండి గమనించాల్సే ఉంటుంది.

● తగిన ఒనరుల నిర్ధారణ

ప్రతి అంశం విషయంలో తగిన మార్గాలను అవలంబించాలి. మన క్యాంప్‌లు, సమావేశాలు ఆసక్తిదాయకంగా, ప్రభావపూరితంగా ఉత్తమంగా ఉండాలి. ఇందుకోసం చక్కని అంశాలను నిర్ధారించుకోవడం మాత్రమే సరిపోదు. తగిన మార్గాల్ని కూడా అవలంబించటం కూడా అవసరమే. ఆధునిక యుగంలో అవగాహన, బోధనామార్గాలు అనేకం ఉనిలోకి వచ్చాయి. వీటిలో ప్రతిమార్గంలో వల్ల కొన్ని లాభాలూ ఉన్నాయి. మరికొన్ని నష్టాలూ ఉన్నాయి. వాటిని గురించిన స్పృహ మనకు ఉండాలి. పైగా ఏ మార్గాన్ని ఎక్కడ అవలంబించచాలన్న జ్ఞానం కూడా ఉండాలి. తజ్‌కిర్ (ప్రస్తావన), ప్రసంగం, ప్యానల్ డిస్కషన్, సింపోజియం, ఇంటర్వ్యూ, డిబేట్, సెమినార్, వర్క్‌షాప్, కేస్‌స్టడీస్, లెక్చర్, క్విజ్, డెమోగ్రూపు డిస్కషన్స్, ఇన్ బాస్కెట్స్ మొదలగు మార్గాలు మనకు తెలుసు అయినప్పటికీ ప్రతి మార్గపు లాభాలు, నష్టాలు అవకాశాలను గురించి మనం ఎరిగి ఉండాలి. తగిన అంశం కోసం తగిన మార్గాన్ని అవలంబించే సామర్థ్యం మనలో పెంపొందించు కోవాలి. ఇస్లామీ ఉద్యమమంటే ఏమిటి? అన్న విషయంపై వర్క్‌షాప్, "ఖుర్ఆన్ విప్లవ గ్రంథం" అన్న అంశంపై సింపోజియం, 'ఇస్లామీ సందేశ అవశ్యకత అన్న విషయంపై ప్యానల్ డిస్కషన్, ఇలాంటి అసంబంధిత (Irrelevant) ప్రోగ్రాంలు మన ప్రోగ్రాంలను నికృష్టంగా మాత్రమే కాక, పరిహాసాస్పదం కూడా చేసేస్తాయి.

● వ్యక్తుల నియామకం

తరువాత దశ, సంబంధిత ప్రోగ్రాం కోసం తగిన వ్యక్తుల నియామకం చెయ్యడం. ఇందుకోసం ప్రతి అంశంపై ఆ అంశంలో ఉత్తమ నిపుణులతో లబ్ధిపొందటం గానీ లేదా మనలో నుండే మనం ఇటువంటి పనికోసం తయారు చేయదలచుకున్న వ్యక్తికి ప్రోగ్రాం అప్పగించే ప్రయత్నం చెయ్యాలి. ప్రతి మనిషి, అన్ని పనులలో నిపుణుడు కాలేడన్న విషయం మనం గుర్తుంచుకోవాలి. ఒకరు సంస్థాపరమైన సామర్థ్యం కలిగి ఉంటే, అతడితో ప్రోగ్రాంలో ఉపన్యాసం ద్వారా కూడా లబ్ధిపొందటం ఎంతమాత్రం సరికాదు. ఒకరు మంచి వక్త, కాని అతడు పెనవేసుకున్న అంశాలపై లెక్చర్ ఇవ్వలేడు. కనుక అతడిచేత పబ్లిక్‌స్పీచ్‌లే ఇప్పించాలి. మరొకడు సజావైన సీక్వెన్స్‌తో కూడిన అంశాలపై ఉపన్యసించగలడు,

కాని అతడి మాటలు, అతని సంబోధనాతీరు ప్రజలకు అర్థం కాని విధంగా ఉంటుంది. అలాంటప్పుడు అతని వల్ల క్యాంపులో లబ్ధిపొందాలి. అంతేకాని బలవంతంగా పబ్లిక్ స్పీచ్ ఇప్పించే ప్రయత్నం చేయకూడదు. బాధ్యతాపరుల ప్రోటోకాల్ ఉపన్యాసాలు ప్రారంభోపన్యాసం, అంతిమ ప్రసంగంను వదిలి మిగిలిన అంశాల విషయంలోని ప్రతి అంశం విషయంలో మనం ఆ అంశాలపట్ల అభిరుచి, ఆసక్తి కలిగి ఉండి, దానిపై స్టడీచేసి, పనిచేసిన వాడై ఉండాలి. వ్యక్తుల ఎంపికలో ఎంతో జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎంపిక చేయబడిన వ్యక్తి అంశంలో నైపుణ్యం కలిగి ఉండడంతో పాటు ఆ పద్ధతిని నిభాయించే సామర్థ్యం కలిగి ఉన్నవాడై ఉండాలి. అలాంటి వ్యక్తినే మనం ఎంపిక చేయాలి. నిపుణులతో ప్రయోజనం పొందే వ్యవహారంలో మన వైఖరి కూడా విజ్ఞానం, నైపుణ్యం ఎక్కడ లభించినా దానితో మనం ప్రయోజనం పొందే విధంగా ఉండాలి. ప్రతి చోటా, ప్రతి అంశంపై నిపుణులు మన ఉద్యమ సర్కిల్‌లో లభించరుకదా! తరచూ ఇటువంటి సందర్భాలలో మనవాళ్ళు ద్వితీయశ్రేణి సమాచారం గల ఉపన్యాసాలు, లెక్చరర్‌లతో ప్రయోజనం పొందే కన్నా ఉత్తమ విషయం ఏమిటంటే మనం నిపుణులను ఆహ్వానించాలి. వారు బయటి ప్రాంతాలవారైనా (ముస్లిము లేదా ముస్లిమేతరులు) సరే. ఉద్యమానికి చెందిన పెద్దమనిషి పర్యవేక్షణలో ఈ ప్రాథమిక ఒనరుల ద్వారా ప్రయోజనం పొందాలి.

● షెడ్యూలింగ్

ఆఖరి దశ ప్రోగ్రాం వేళల్ని వివరంగా నిర్ణయించే దశ. ఇది కూడా చాలా కఠినమైన దశ, కాని ముఖ్యమైన దశ ఈ విషయంలో కొన్ని మాటల్ని తప్పక దృష్టిలో పెట్టుకోవాలి.

1. ప్రతి ప్రోగ్రాంకు తగినంత సమయాన్ని కేటాయించాలి. ప్రోగ్రాం చిన్నదే అయినా తగినంత సమయంతో కూడుకున్నదయి ఉండాలి. ఇరవై నిమిషాలలో ఏదైనా శిక్షణా ప్రసంగం సాధ్యపడవచ్చు. కాని ఒక పూర్తి లెక్చర్ కోసం **45** నిమిషాలను నుండి **60** నిమిషాల సమయం అవసరమవుతుంది. ప్యానల్ డిస్కషన్, వర్క్‌షాప్ వంటి వాటికి ఇంకా ఎక్కువ సమయం అవసరమవుతుంది. వీటి గురించి మనకు సరయిన అవగాహన ఉండాలి.

2. ప్రోగ్రాంలోని అంశాలు ఒకదాని వెంట మరొకటి వుండే విషయం ప్రత్యేకించి దృష్టిలో ఉంచుకోవాలి. వివిధ అంశాల మధ్య సక్రమత (Continuity) ఉండాలి. ఒక సెషన్‌లోని వివిధ అంశాలలో ఏకత్వం లేదా కాస్తంత వైవిధ్యం ఉండాలి. ఇందువల్ల ప్రోగ్రాంను అర్థంచేసుకోవడం సులువవుతుంది. వివిధ అంశాలలో కూడిన ప్రోగ్రాం మొత్తం ఒకటయి సభికుల ఆలోచనల్ని మస్తిష్కాల్ని ప్రభావితం చేస్తుంది. ఇదే విధంగా, వీక్లీ ప్రోగ్రాములలో, దర్సెఖుర్‌ఆన్ సమావేశాల్లో క్రమపద్ధతి, కంటిన్యూటి పాటించే ప్రయత్నం చేయ్యాలి. వివిధ సమయాల్లో తగిన విధంగా ప్రోగ్రాములు ఏర్పాటు చేయాలి. పగటి సగభాగంలో కాస్తంత శ్రమతో అర్థం చేసుకోగల కార్యక్రమాలు ఉంచాలి. మద్యాహ్నసమయంలో తేలికపాటి, ఆసక్తికర సులభగ్రాహ్యమైన ప్రోగ్రాములు ఉంచాలి. సాయంత్రం తిరిగి కఠిన అంశాలతో కూడిన కార్యక్రమాలు రూపొందించాలి.

3. నిష్ప్రయోజనమైన విరామాలు ఎక్కువగా ఇవ్వరాదు. ఇది సరయిన పద్ధతి కాదు. ఈ విధంగా విరామాలు ఇవ్వడం వల్ల బద్ధకం ఏర్పడుతుంది. కాన్ఫరెన్స్‌లలో, బహిరంగ సభలలో దీర్ఘకాలిక విరామాల అవసరం ఉంటుంది. సాధారణంగా స్కూళ్ళు, కాలేజీలు, ట్రైనింగ్ సెంటర్లలో ఒక గంట లంచ్ కోసం ఇవ్వడుతుంది. శిక్షణా కార్యక్రమాలలో ఇంత విరామం సరిపోతుందని నా ఉద్దేశ్యం. శిక్షణా కార్యక్రమాలలో ఒక రోజులో కనీసం పది గంటల పాటు ప్రజల్ని బిజీగా ఉంచవచ్చు.

● ఇతర ముఖ్యాంశాలు

1. ప్రోగ్రాంలలో ప్రత్యేకించి శిక్షణా ప్రోగ్రాంలలో వీలయినంత ఎక్కువ మంది పాల్గొనేలా ప్లానింగ్ చెయ్యాలి. ప్రశ్న జవాబులు, చర్చలు, డిస్కషన్, చర్చావేదికలు, వర్క్‌షాప్ మొదలగు వాటి ద్వారా దీనిని తప్పక జరిగేలా చేయవచ్చు.

2. దృశ్యసాధానాలు వీలయినంత ఎక్కువగా ఉపయోగించి ప్రోగ్రాంను రక్తి కట్టించాలి. దీని ద్వారా ప్రోగ్రాం సులభంగా అర్థమవుతుంది. బ్లాక్ బోర్డు వినియోగం ప్రొజెక్టర్ వినియోగం, కంప్యూటర్ వినియోగం, పటాల వినియోగం శక్తి మేరకు చెయ్యాలి.

3. ప్రింటెడ్ మ్యాటర్‌లు ఎక్కువగా పంపిణీ చేసేందుకు కృషి చేయాలి.

4. ఈ వ్యాసాల పరంపరలో ఒక విషయం పదేపదే నొక్కి చెప్పబడింది. అది మనం, మన ఆలోచన, ఆవేశాలలో తగినంత సమతూలనం పాటించడం. మన సమావేశాలు, క్యాంపులు హేతుబద్ధంగా, ఇమోషనల్‌గా, అపీలు చేసే విధంగా తగినంత, బ్యాలన్సును కలిగి ఉండాలి. అందులో స్వర్గనరకాల ప్రస్తావన ఉండాలి. అవి అనుభూతులలో చలనం కలిగించాలి. ఆచరణ కోసం పురుగొల్పాలి.

5. నా అనుభవాల దృష్ట్యా ప్రోగ్రాం రూపకల్పన చేయడానికి ఉత్తమ విధానం, నా దృష్టిలో కొందరితో కూడిన ఒక గ్రూప్‌కు ఈ పని అప్పగించాలి. ఆ గ్రూపులోని ప్రతి సభ్యుడు ప్రోగ్రామింగ్ పై వివరంగా పని చేసి, కఠోరశ్రమతో వర్క్అవుట్, పూర్తి స్కెచ్‌లతో మీటింగ్‌కు వచ్చి, అవసరమైన చర్చల తరువాత దానిని ఫైనల్ చెయ్యాలి. శ్రమపడకుండా, స్కెచ్‌లు తయారు చేయకుండా ఉన్నట్లయితే ఆ మీటింగ్ ఎంత మాత్రం ప్రారంభించబడకూడదు.

14

అసోసియేట్‌ల ప్రభావపూరిత వినియోగం-అభివృద్ధి

"అసోసియేట్‌ల మొత్తం సంఖ్య వంద. కాని వారిలో కేవలం పదిహేను మంది మాత్రమే 'కాంటాక్ట్' లో ఉన్నారు. మిగిలిన వారందరు క్రియాశూన్యులు (In Active)" అని, యూనిట్‌ల రిపోర్టులలో అసోసియేట్‌ల గురించి తరచుగా ఈ వాక్యాలు చోటుచేసుకుంటాయి. అసోసియేట్‌లు ఎందుకు క్రియాశూన్యులవుతారు? అంటే అసోసియేట్‌గా చేయకముందు సక్రమమైన పరీక్ష అవసరమా? లేదా మన ప్రాసెస్‌లో లోపముందా? లేదా అసోసియేట్‌లను సరైన రీతిలో ఉపయోగించే కళ మనకు తెలియదా? ఇలాంటి ప్రశ్నలు సహజంగా తలెత్తుతూ ఉంటాయి. మనం పరిమిత 'టీమ్'తో పనిచేయటానికి అలవాటుపడ్డామని మన భావన. ఆ టీమ్‌లోని వ్యక్తులు భావసారూప్యం, స్వభావసారూప్యం గల వారని- నిరంతరం ఒకరికొకరు కలుసుకుంటూ ఉంటారని - సంఘటితులై క్రమశిక్షణ కలవారై ఉంటారు. సాధారణ వ్యక్తులతో కలిసి పనిచేయడం, వారిని సంఘటితులను చేసి ఉద్యమలక్ష్యాల కోసం సాధ్యమైనంత వరకు చైతన్యవంతులుగా చేయడం ఒక కళ. సాధారణంగా ఆ కళ ఏమిటో మనకు తెలియదు. ఒక ఉద్యమానికి ఒక కళ గురించి తెలియడం ఎంతో అవసరం. ఉద్యమం ఎన్నడూ కొందరు వ్యక్తుల చూట్టూ పరిమితమై ఉండదు. అది ప్రజలనే సంబోధిస్తుంది. (ఇక్కడ ప్రజలంటే విద్యార్థులు, యువకులు). అది కొందరు క్రియాశీలురైన వ్యక్తుల ద్వారా నడిపింపబడుతుంది. కాని ఆ క్రియాశీలురైన వ్యక్తుల వెనుక ఒక గొప్ప ప్రజాబలం ఉంటుంది. ఉద్యమం వారికి తమవెంట నడిపిస్తుంది.వారి విశ్వాసాన్ని చూరగొంటుంది. వారి స్నేహాన్ని వినియోగించుకుంటుంది. వారి శక్తి-యుక్తులు, యోగ్యతలతో ప్రయోజనం

పొందుతుంది. ప్రజలను లేదా ప్రజాబలాన్ని తనవెంట నడిపించే సామర్థ్యం వాస్తవానికి ఉద్యమానికి ఉన్న ముఖ్యలక్షణాలలో ఒకటి. దానిపైనే దాని (ఉద్యమపు) జయాపజయాలు ఆధారపడి ఉంటాయి. ఇప్పుడు మన అసోసియేట్‌ల బలాన్ని (వాస్తవానికి విద్యార్థులతో కూడిన ప్రజాబలం) ఎలా సద్వినియోగపరచుకోవాలో అన్నదే చర్చనీయాంశం.

● పరిచయం, సంబంధబాంధవ్యాలు

స్వయంగా వారే ఇజ్తిమాకు వస్తారని, తమకుతామే బాధ్యతలు నిర్వహిస్తారని, అసోసియేట్‌ల నుండి మెంబర్ల స్థాయికి చెందిన స్టాండర్డ్ ను ఆశించకూడదు. అసోసియేట్‌లు మనకోసం ముడిపదార్థం వంటివారు. మనం వారిని తయారుచేసి, సంస్కరించి తీర్చిదిద్దాలి. కాబట్టి వారిలో శాశ్వత చైతన్యం కలిగించి సంసిద్ధులుగా చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఉద్యమానికి ఒక శాశ్వత వ్యవస్థ మన వద్ద స్థాపితమై ఉండాలి. సాధారణంగా మనం క్రొత్త వారితో సంబంధాలు పెట్టుకుంటూ ఉంటాం. వారిని అసోసియేట్‌లుగా చేసేందుకు ప్రయత్నిస్తాం. అసోసియేట్‌లైన వారి గురించి ఇకవారు సంస్థ సామూహిక వాతావరణంలో సహజంగానే శిక్షణ పొందగలరని మనం భావిస్తూ ఉంటాం. ఈ భావన సరైనది కాదు. అసోసియేట్‌లు కూడా మన ప్రత్యేక శ్రద్ధకు అర్హులౌతారు. కొత్త వ్యక్తులతో వ్యక్తిగత సంబంధం కలిగినట్లే అసోసియేట్‌ల శిక్షణ కోసం వారితో కూడా వ్యక్తిగత పరిచయం అవసరం. ఈ నేపథ్యంలో అనేక ప్రతిపాదనలు, సూచనలు సూచించవచ్చు. ఈ సందర్భంలో మొదటి విషయమేమంటే మనవద్ద అసోసియేట్‌ల సవివరమైన రికార్డు ఉండాలి. పెరుగుతూ ఉండే అసోసియేట్‌ల సంఖ్యతో పాటు వారి రికార్డుల పట్ల ఏమరపాటు కూడా వహించటం జరుగుతుంది. కొన్ని యూనిట్‌లలో అసోసియేట్‌ల లిస్టు కూడా పూర్తిగా ఉండదు. సవివరమైన రికార్డు, పూర్తివివరాలు అవసరమైన మొదటి షరతు. మరొక సులభపద్ధతి ఏమంటే మెంబర్ల మధ్య అసోసియేట్‌లను విభజించాలి. ప్రతి మెంబరు వెనక ఇరవై లేదా ఇరవైఐదు అసోసియేట్‌లు ఉండాలి. అతడు వారికి మార్గదర్శకత్వం వహించాలి. వారిని చైతన్యవంతులుగా చేస్తూ ఉండాలి. 'వీక్లీ ప్రోగ్రాం'లో వారు తప్పక పాల్గొనేలా చేయాలి. వారి ఆసక్తుల మేరకు వారికి పనులు ఇవ్వటం... వారిచేత పుస్తకపఠనం చేయించటం...మొదలగునవి. ఈ పనులను సక్రమంగా నెరవేర్చేందుకు మన మెంబర్లకు చక్కని ట్రైనింగ్ కూడా

ఇవ్వాలి. ఇదవైఐదు అసోసియేట్‌లలో కనీసం ఐదుగురినైనా మెంబరు స్థాయికి ఎదిగేలా తయారుచేయాలి. ఐదుగురినుండి ఫలానా పని చేయించాలి. ముగ్గురి ఫలానా బలహీనతలను దూరం చేయాలి. ఇద్దరి విద్యాస్థాయిని ఫలానా స్థాయికి పెంచాలి. ఫలానా వారి ఫలానా ప్రతిభను ఆ స్థాయివరకు పెంచాలి... మొదలగునవి. ఉద్యమంకోసం ఈ క్రింది అంశాల పట్ల కూడా శ్రద్ధ వహించాలి.

- మన ఇజ్తిమాలలో (సమావేశాలలో) ప్రజలను చైతన్యవంతులు చేసే, వారిలో రీజనింగ్, అవసరమైన భావావేశాల్ని రగిలించే ప్రోగ్రాములు కూడా ఉండాలి.
- మన నాయకులు, మన మెంబర్లు తమ వ్యక్తిత్వంతో ప్రజలను చైతన్యపరచే ప్రయత్నం చేయాలి.
- ప్రేరణ పూరిత పదజాలం, ప్రభావపూరిత అంశాలు, తమ వ్యక్తిత్వం ద్వారా పరిపూర్ణ ప్రభావం- ఇవి నాయకత్వస్థాయిలో ఉద్యమం యొక్క సఫలీకృత ప్రయోగాలు. వీటిని పూర్తిగా వినియోగించుకోవాలి.
- వారిని పూర్తిగా విశ్వసించాలి. వారికి పనులను అప్పగించాలి. సంస్థ వారిని పరిపూర్ణంగా విశ్వసిస్తుందని, వారిని విలువైన వ్యక్తిగా భావిస్తుందని, వీరు కూడా ఉద్యమానికవసరమనీ వ్యక్తీకరించాలి.
- వారిని ప్రశంసించాలి. వారు చేసిన ప్రతి మంచి పనిని మెచ్చుకోవాలి. ప్రశంస కూడా ప్రేరణకు ముఖ్యసాధనం లాంటిది. ధాత్రుత్వంతో దీనిని ఉపయోగించాలి.

● కార్యక్రమాలలో విశాలత్వం-నూతనత్వం

విద్యార్థుల ప్రతిభాపాటవాల వికాసానికి, వారి యోగ్యతలననుసరించి సంస్థలో వారికి పని లభించడం అవసరమని గత పాఠ్యాంశలలో చెప్పబడింది. అందుకోసం మనం చేపట్టే కార్యక్రమాలలో నూతనత్వం, వైవిధ్యం రెండూ ఉండాలి. అసోసియేట్‌ల తప్పనిసరి వినియోగానికి ఇది తప్పనిసరి. ఒకవేళ మీరు సంస్థకు ప్రాచుర్యం కలిగించ కోరితే అన్ని రకాల స్వభావాలు, అభిరుచులు గల వ్యక్తులు మీ వెంట ఉంటారు. వారి ప్రతిభాపాటవాలు ఉద్యమంకోసం ఉపయోగపడాలి. అది

ఉద్యమానికీ అవసరమే. అసోసియేట్‌లు ఉద్యమంలో వెంట ఉండాలంటే కూడా ఇది అవసరం. మన సంస్థ కార్యకలాపాలు ఒకేరకమైనవిగా ఉంటే సాధారణ ప్రజల ఒకపెద్ద సమూహం మనకు చేరువ కాజాలదు. అందుకోసం షరీఅత్, సిద్ధాంతాల మినహాయింపులతో పాటు కార్యక్రమాలలో అవసరమైన నూతనత్వం, విశాలత్వం మనకు అవసరం. ఇది కాకుండా మనమేదైనా ప్రణాళికను రూపొందించు కున్నప్పుడు అందులో హెచ్చు-తగ్గులు చేయటం ధర్మవిరుద్ధమని భావిస్తాము. కాని కార్యాచరణ రూపకల్పనలో 'సడలింపు వైఖరి' (FLEXIBILITY) ముఖ్యసూత్రం. కొత్త అసోసియేట్‌లను అనువైన రీతిలో ఉపయోగించుకోవటం కోసం, ఏదైనా పనిని చేర్చించవలసి వస్తే... మన వార్షిక ప్రణాళికలో (Year plan) అవసరమైన సవరణ చేయడంలో ఎటువంటి అభ్యంతరం లేదు.

ఈ క్రింద కొన్ని కార్యక్రమాలు ఉదహరించబడ్డాయి. ఇటువంటి ఎన్నో కార్యక్రమాల గురించి ఆలోచించవచ్చు. ఇవన్నీ మన "పాలసీ-ప్రోగ్రామ్" లో పొందుపరచబడి ఉన్నాయి. సాధారణంగా ఈ ప్రోగ్రాములు మన సంస్థాగత సంస్కృతిలో చోటు చేసుకోలేకపోయాయి.

1. విద్యా సంస్థలలో వివిధ గ్రూపులు

ఉదాహరణకు ఈవ్ టీజింగ్ వ్యతిరేక గ్రూపు (Anti Eveteasing Group), ర్యాగింగ్ వ్యతిరేక గ్రూపులు (Anti Ragging Group), విద్యాసంవత్సరం ఆరంభంలో బయటి విద్యార్థులకు వసతి కల్పించే గ్రూపులు, (కాలేజీలో) ఆఫీసుకు సంబంధించిన పనులలో సహాయ సహకారాలు అందించే గ్రూపులు, సందేశ కార్యక్రమాలు చేసే గ్రూపులు, ఎడ్యుకేషనల్ గైడెన్స్ గ్రూపులు...మొదలగునవి.

2. స్పోర్ట్స్ క్లబ్‌లు

విద్యాసంస్థలలో క్రికెట్ క్లబ్‌లు, ఫుట్‌బాల్ గ్రూపులు, టెన్నిస్ కోర్టులు.... మొదలగునవి స్థాపించాలి.

3. ఫంక్షనల్ (పనులుచేసే) గ్రూపులు

పరిశుభ్రతను అమలుపరచే గ్రూపులు, చిల్డ్రన్ సర్కిల్‌ను నిర్వహించే గ్రూపులు, స్కాలర్‌షిప్పులను ఇప్పించే గ్రూపులు, నిధులను సమకూర్చే గ్రూపులు, రఫీఖె మంజిల్‌ను పంచిపెట్టే గ్రూపులు.... మొదలగునవి.

4. అకాడమిక్ (విద్యారంగ) కార్యకలాపాలు

దీనికి సంబంధించిన వివరాలు ముందు పాఠాలలో వేరుగా రాసున్నాయి.

5. ఇతర క్రియాశీలక గ్రూపులు

'వాల్ మ్యాగజైన్' ముద్రించి వాటిని సర్క్యులేట్ చేసే గ్రూపు, ఎస్.ఐ.ఓ. కాలం వ్రాసే గ్రూపు, అప్పుడప్పుడు బ్యానర్లు తయారుచేసి కట్టే గ్రూపులు, కంప్యూటర్ పై అసక్తి కనబరిచే గ్రూపులు... మొదలగునవి.

ఇలాంటి మరెన్నో ప్రోగ్రాములు ఉండవచ్చు. అసోసియేట్‌ల సంఖ్యను బట్టి ఇటువంటి కావలసినన్ని గ్రూపులు ఏర్పాటు చేసుకోవచ్చు. అసోసియేట్‌లు ఏదో ఒక పని చేస్తూ ఉండాలన్నదే దీని ((గ్రూపుల స్థాపన) ముఖ్య ఉద్దేశ్యం. సంస్థలో అనుబంధముండాలన్న స్పృహ ఉండాలి. వారిలో సంబంధాలకు మార్గాలు ఏర్పరచబడాలి.

అసోసియేట్‌ల ఆసక్తిని, అభిరుచిని బట్టి వారిని ఆయా-గ్రూపులలో చేర్చాలి. అసోసియేట్‌లకు వివిధ కార్యకలాపాలు వివిధ గ్రూపులలో ఇవ్వాలి. వివిధ గ్రూపులను వివిధ మెంబర్లు పరిశీలిస్తూ ఉండాలి. అందుకోసం మెంబర్లకు అవసరమైన ట్రైనింగ్ కూడా ఇవ్వాలి. ప్రతిగ్రూపు శాశ్వతంగా పనిచేస్తూ ఉండేటట్లు వ్యవస్థను దూపొందించాలి. దానితో పాటు వారు సంస్థాగత వాతావరణంలోకి రావడానికి శిక్షణ ఇస్తూ, శాశ్వతమైన ప్రయత్నాల్ని తగిన సమతూలనంలో కొనసాగించాలి. ఇటువంటి గ్రూపులతో అధికంగా ఆశించటం సరికాదు. ఈ గ్రూపులు సఫలమూ కావచ్చు, విఫలమూ కావచ్చు. వారి విజయం వల్ల మనకు మరింత లాభం కలిగేలా, విఫలం వల్ల మన 'లక్ష్యాల' పై ఎలాంటి ప్రభావం పడని విధంగా ప్రణాళికను రూపొందించాలి.

● విద్యావిషయక కార్యక్రమాలు

అసోసియేట్‌లను ప్రభావవంతంగా ఉపయోగించుకోడానికి మనం విద్యా విషయక కార్యక్రమాలను పెంచవలసిన అవసరం కూడా ఉంది. ఈ విధంగా మనం తెలివైన విద్యార్థులను, సౌమనస్యులైన విద్యార్థులను మన సంస్థవైపు శ్రద్ధ

కనబరచేలా చేయడంలో సఫలమవుతాము. దీని సులభమార్గం ఈ 'మిఖాతి'లో కేంద్రస్థాయిలో కూడా అవలంబించబడింది. అంటే... వివిధ టాపిక్ (Subjects)లకు సంబంధించి విద్యార్థుల వివిధ గ్రూపులు ఏర్పరచవచ్చు. ఈ 'ఫోరమ్'ల కార్యకలాపాల ద్వారా వారు (విద్యార్థులు)తమ విద్యావిభాగంలో ప్రతిభను కనబరచవచ్చు మరియు వారి మనోమేధస్సులను ఇస్లామీ దిశకనుగుణంగా మలచుకోనూవచ్చు. అర్థశాస్త్రం, చరిత్ర, జాగ్రఫీ, సామాజిక శాస్త్రం....మొదలగు సబ్జెక్టుల పై కూడా ప్రత్యేక ఫోరమ్‌లు ఏర్పాటు చేయవచ్చు. ఈ ఫోరమ్‌లు సెమినార్, స్టడీసర్కిల్, పేపర్ ప్రజెంటేషన్, లెక్చర్లు....మొదలగు వాటిని నిర్వహించాలి. సైన్స్ విద్యార్థుల ఫోరమ్‌లు ప్రాజెక్టులను కూడా 'టేకప్' చేయవచ్చు. కంప్యూటర్ విద్యార్థులకోసం కంప్యూటర్ యూజర్స్ క్లబ్‌లు, ఇంటర్నెట్ సెంటర్లు స్థాపించవచ్చు.

వివిధ విద్యావిభాగాలకు సంబంధించి ఫోరమ్‌లతో పాటు విద్యార్థుల సాధారణ విద్యావిషయక అవసరాల పరిపూర్తికి కూడా 'ఫోరమ్‌లు' ఏర్పాటుచేయవచ్చు. ఉదాహరణకు 'ఇంగ్లీష్ స్పీకర్స్ ఫోరమ్." ఈ ఫోరమ్‌లో విద్యార్థులు నిపుణుల పర్యవేక్షణలో వారానికి రెండు గంటలు ఇంగ్లీషులోనే వాదోపవాదాలు, పరస్పరం సంభాషించుకోవడం చేస్తారు. తద్వారా ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడే నైపుణ్యం వారిలో పెరుగుతుంది.

మన సంస్థలో టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ వయసులో విద్యార్థులు అత్యంత చైతన్యవంతులుగా ఉంటారు. కొద్దిపాటి శ్రమతో వారిని ఉద్యమానికి చేరువచేయవచ్చు. కాని వారు అతిముఖ్యమైన పరీక్షలలో తనమునకలై ఉండటం వల్ల మనకు (సంస్థకు) దగ్గరకాలేకపోతారు. ఇలాంటి విద్యార్థులను ప్రథమంగా మనం అసోసియేట్ చేయాలి. వారి సమీప ముఖ్యఅవసరం (టెన్త్, ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణత) పూర్తిచేసేందుకు ప్రోగ్రామ్‌ను రూపొందించాలి. వారికోసం వేరుగా 'వీక్లీ ప్రోగ్రాం'ను ఏర్పాటు చేయాలి. దానిలో పదిహేను నిమిషాల 'తజ్కీర్' తరువాత, వారి స్టడీస్‌లో నేరుగా సంబంధంగల ప్రోగ్రామ్‌ను ఏర్పాటుచేయాలి. ఉదాహరణకు ఎప్పుడైనా టెస్ట్ నిర్వహించడం, నిపుణులైన ఉపాధ్యాయులచే "కాంట్రాక్ట్ క్లాసులు" నిర్వహించటం, కౌన్సిలింగ్ నిర్వహించటం, స్టడీ టెక్నిక్‌ల ప్రోగ్రాములు నిర్వహించటం... మొదలగునవి... ఈ వ్యవధిలో వారి మనోమేధస్సులను సంస్కరించాలి. పరీక్షలు ముగిసిన వెంటనే వారు పూర్తి

తయారీతో ఎస్.ఐ.ఓ. కోసం రంగంలో దిగేలా వారిని ప్రోత్సహించాలి. ఇలాంటి విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక 'అసోసియేట్ సర్కిల్'ను స్థాపించాలి. మెంబర్లలో నుండి లెక్చరర్లను లేదా విద్యారంగంలో మంచి 'ఎడ్యుకేషనల్ రికార్డు' గలిగిన విద్యార్థిని ఈ సర్కిల్‌కు 'నాజిమ్'గా చేయవచ్చు.

● సాంస్కృతిక కార్యక్రమాలు

డాక్టర్ హసన్ తురాబీ (సూడాన్ ఇస్లామీ ఉద్యమ నాయకుడు) దృక్పథంలో ఒక సాధారణ మనిషి కేవలం సాంస్కృతిక భాషను సులభంగా అర్థం చేసుకోగలడు. గాఢమైన సిద్ధాంతాల పట్ల అతనికి ఎలాంటి ఆసక్తి ఉండదు. అతనికి గీతాలాపనంటే, ఆటపాటలంటే, జోక్స్, మరియు ఆచార సంప్రదాయాలంటే అమితాసక్తి. డాక్టర్ హసన్ తురాబీ మాటల్లో ఇస్లామీ ఉద్యమం జనబాహుళ్యంలో మెరుగైన స్థానం సంపాదించాలంటే సాంస్కృతిక కార్యకలాపాల పట్లకూడా శ్రద్ధ వహించవలసి వస్తుంది. డాక్టర్ తురాబీగారు ఇటువంటి వనరులను పరిపూర్ణంగా వినియోగించు కున్నారు. వాటి ఫలితాలు నేడు అందరి ముందూ ఉన్నాయి.

అసోసియేట్‌లను ఉపయోగించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించండి. డ్రామాలు, సాహిత్యకార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సవాలు, పండుగలు..మొదలగునవి... పీర్లపండుగలు, ఉర్సులు, సందల్ ఊరేగింపులు, ఒక విధమైన సాంస్కృతిక కార్యకలాపాలే. కాబట్టి యువకులందరూ వీటిపై ఎగబడతారు. ఇవి (ఈ కార్యక్రమాలు) ధర్మసమ్మతం కానందున మనం దీనిని వ్యతిరేకిస్తున్నాము. వ్యతిరేకించాల్సింది కూడానూ. కాని మేము దీనికి ధర్మసమ్మత ప్రతిరూపాన్ని (Atternate)ను ప్రదర్శించలేము. వాస్తవానికి వాటికి ధర్మసమ్మతమైన నిర్మాణాత్మక లక్ష్యంగల ఆచరణలు ఉంటాయి. వాటిని వినియోగించటం వల్ల యువకుల్లో ఆసక్తి కూడా కలుగుతుంది. వారి వ్యక్తిత్వాలు సరైన మార్గంలో అభివృద్ధి చెందటంలో కూడా ఇవి సహాయపడుతాయి. ఇంకా ఇస్లామీ ఉద్యమాలకు ప్రజలలో సర్వసామాన్యం చేయటానికి ఇవి సహకరిస్తాయి.

● ఇజ్తిమాలు (ధార్మిక సదస్సులు)

మన ఇజ్తిమాలు (వారపు, మాసపు)కూడా అసోసియేట్‌ల ప్రోత్సాహకంతో ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఈ ఇజ్తిమాల కార్యాచరణ, నిర్వహణ, వివేకవంతంగా ముందుచూపుతో చేయాలనేది ముఖ్యమైన షరతు.

ఈ సందర్భంలో నా దృక్పథమేమిటంటే నెలవారి ఇజ్తిమాకు మనం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రోగ్రామ్ వివరాలను ముందుగానే వెలువరించాలి. సమయం -స్థలం-తేదీలు అందరికీ అనుకూలంగా ఉండేలా చూడాలి. ఇజ్తిమాను విజయవంతం చేసేందుకు మెంబర్లు, స్థానిక నాయకులు ప్రత్యేకంగా కృషి చేయాలి. నెలవారి ఇజ్తిమాలో అసోసియేట్‌లందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఇజ్తిమా నగరస్థాయిలో ఉంటే బాగుంటుంది. ఇజ్తిమా పబ్లిసిటీ కోసం మన మెంబర్లు రెండు-మూడు రోజుల ముందునుండి సమయం తీయాలి. అసోసియేట్‌లతో కలవాలి. ఇజ్తిమాలో రమ్మని వారిని ఆహ్వానించాలి. ఇజ్తిమాలో పాల్గొనేందుకు వారిని ప్రోత్సహించాలి. ఇజ్తిమాకు రెండు గంటల ముందు అసోసియేట్‌ల ఇళ్ళకు వెళ్ళి వారిని వెంట తీసుకుని సభాస్థలికి చేరుకోవాలి. ఇజ్తిమాలో ప్రదర్శించబడే ప్రోగ్రాం ఆసక్తికరంగా, నూతనంగా ఉండాలి. పూర్తి తయారీతో ప్రోగ్రామ్‌ను ప్రదర్శించాలి..... మొదలగునవి.

ఇవి కాకుండా అన్నిరకాల ఇజ్తిమాలకోసం ఈ క్రింది విషయాలను దృష్టిలో ఉంచుకోవచ్చు.

- ఇజ్తిమాలో అసోసియేట్‌లు హాజరయ్యేందుకు తగిన విధంగా కృషిచేయాలి.
- ప్రోగ్రామ్ ఆసక్తికరంగా ఉండాలి. అందులో ఖుర్‌ఆన్, హదీసు, చరిత్ర, కరెంట్ అఫైర్స్, ఆధునిక విద్యావిషయాలు-మొదలగు అంశాలుండాలి.
- ప్రోగ్రామ్ కాపీ సమయానికి ముందే విడుదల కావాలి. మరీ తయారీ చేసి ప్రోగ్రామ్ ప్రదర్శించాలి. అన్ని వనరులనూ ఉపయోగించాలి. లెక్చర్లు, సంభాషణలు, సింపోజియమ్, సెమినార్, వర్క్‌షాప్, క్విజ్, కేస్‌స్టడీ, పోటీలు, ప్రాజెక్టులు, కంప్యూటర్ ప్రోగ్రాములు వగైరా....
- ప్రోగ్రాములో అసోసియేట్‌లకు కూడా స్థానం కల్పించాలి. దర్సెఖుర్‌ఆన్, దర్సె హదీస్, ప్రసంగాలే కాకుండా అసోసియేట్‌లకు ఆసక్తికరమైన అంశాలు కూడా అందులో ఉంచాలి. (ఉదాహరణకు కంప్యూటర్ విద్యార్థికి కంప్యూటర్ గురించి చెప్పమని)

- ఇజ్తిమాలో అన్నిరకాల అసోసియేట్‌లకు పని లభించాలి. సంస్థలో వారు ప్రముఖ పాత్ర వహించేలా వారిని ప్రేరేపించాలి. ముస్లిం సమాజంలోని ఒక పెద్ద భాగం (విద్యార్థులు) మన అసోసియేట్‌లు కావాలి. వారిలో దాగిఉన్న ప్రతిభాపాటవాలను పసిగట్టి, అవి వికసించేలా చూడాల్సిన బాధ్యత కూడా మనదే (సభ్యులదే).

అసోసియేట్‌లను "సంస్థాగత స్ఫూర్తి" కనుగుణంగా తీర్చిదిద్దితే... మన సంస్థ అధికమంది అసోసియేట్‌లను కలిగిన సంస్థగా మారితే, భారతదేశంలో ప్రసిద్ధికెక్కే విద్యార్థిసంస్థలకు కావలసిన అర్హతలను సంపాదించినట్లే అవుతుంది.

15

ప్రతిభను ప్రోత్సహించటం

ఎస్.ఐ.ఓ ఒక విద్యార్థి సంస్థ. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చి దిద్దటం దీని ముఖ్య ఉద్దేశ్యం. రేపటి ఇస్లామీయ ఉద్యమ ఉజ్వల భవిష్యత్తుకోసం నేడు ఈ యువతరాన్ని, విద్యార్థిలోకాన్ని సుశిక్షితుల్ని చేయాలి. వారికి సరైన రీతిలో శిక్షణ ఇవ్వాలి. దైవభక్తి, ధర్మపరాయణత, సత్యసంధతలాంటి సుగుణాలతో పాటు వారిని ప్రతిభా నైపుణ్యాలలో అగ్రగాములైన విద్యార్థులుగా తీర్చిదిద్దాలి. ఎందుకంటే ఇలాంటివారే (మానవ) జీవనవ్యవస్థలో దాగి ఉన్న చీకటి కోణాలను తేజోవంతం చేయగలరు. ఇస్లామీయ ఉద్యమానికి సారథ్యం వహించగలరు. విద్యార్థులలో ఉండే ప్రతిభానైపుణ్యాలు, అనేక రకాలు. ఉదాహరణకు బాగా వ్రాయటం, ఉపన్యసించటం, సత్సంబంధాలను ఏర్పరచుకోవటం, కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించటం, కార్టూన్‌లు వేయటం, డిజైన్‌లు వేయటం, పెయింటింగ్ వేయటం...మొదలగునవి. ఇవి కాకుండా విద్యారంగంలో మన విద్యార్థులు ఎన్నుకున్న సబ్జెక్టులలో (అర్థశాస్త్రం, చరిత్ర, సాహిత్యం, భౌతికశాస్త్రం, ఇంజనీరింగ్, వైద్యశాస్త్రం...) నిపుణులుగా తీర్చిదిద్దటం. ఇలాంటి విద్యార్థుల అవసరం మనకూ, ఇస్లామీ ఉద్యమాలకూ ఉంది. ఒకవేళ ఎస్.ఐ.ఓ. జాతీయస్థాయిలో పనిచేస్తూ, ఎన్నో ఉద్యమాలను చేపడుతూ, లక్షలాది మందిని ప్రభావితం చేస్తూ ఉండి, ప్రతిభావంతులైన విద్యార్థుల తయారీలో అశ్రద్ధ వహిస్తే (ఎన్ని పనులు చేసినప్పటికీ) ఇది ఒక విధంగా వైఫల్యమే. పైగా దీని వల్ల ఇస్లామీయ ఉద్యమానికి కూడా నష్టం వాటిల్లుతుంది. ఈ విషయం పట్ల కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలి. ఆశయసాధనలో ఉపకరించే కారకాలన్నింటినీ అభివృద్ధి పరచాలి. ప్రతిభావ్యుత్పత్తులను సరైన దిశలో సద్వినియోగం చేసుకునేందుకు ఉపకరించే కొన్ని

సకారాత్మక ప్రతిపాదనలతో పాటు అభివృద్ధి దిశలో అవరోధం కలిగించే ప్రతిపాద నలను కూడా పరిశీలించాలి. ప్రగతి పథంలో అవరోధాన్ని కలిగించే కొన్ని అంశాలను క్రింద ప్రస్తావించడం జరిగింది.

● పరిమితంగా వ్యక్తుల తయారీ

అసోసియేట్‌లు కావడానికి మనం కఠినమైన నిబంధనలను పెడితే ప్రతిభావంతులెందరినో మనం కోల్పోతాము. ప్రతిభానైపుణ్యాలలో ఉన్నతస్థానాల నదిరోహించినవారు ధర్మపారాయణతలో అంతగా రాణించారనేది వాస్తవం. పైగా పాశ్చాత్య సమాజపు నీలినీడలు, మతవిరోధ బోధనావ్యవస్థ ప్రభావాల వల్ల వారిలో అనేక లోపాలు చోటుచేసుకుంటాయి. ఇలాంటి వారిని చేరదీయటం ఎంతైనా అవసరం. వారికి ఆత్మీయతను పంచిపెట్టాలి. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగిం చుకుంటూ వారిలో ఉన్న బలహీనతలను నెమ్మదిగా దూరం చేయాలి. దీనికి బదులు మనం అసోసియేట్ కాబోయే వ్యక్తి నూరు శాతం సంస్కారవంతుడై ఉండాలన్న గట్టి షరతును పెట్టినట్టయితే... ఆదిలోనే మనం ప్రతిభావంతులనేకులను కోల్పోతాము. ఇస్లామీ ఉద్యమంకోసం ఎవరు ఏ విధంగా ఉపయోగపడతారో వారిని ఆ విధంగానే ఉపయోగించుకోవాలి. ఈ పద్ధతి మహాప్రవక్త (సఅసం) సంప్రదాయానికి అనుగుణమైనదే. వివేచనతోకూడుకున్నది కూడానూ. వ్యక్తుల తయారీ ఆశయాలను కూడా పరిమితం చేసేస్తుంది. ఒకవేళ మీరు వంద అసోసియేట్‌లు తయారుచేయాలను కుంటే అందులో మీకు ఎనిమిది మంది ప్రతిభావంతులు లభిస్తారు. కాని మీరు వెయ్యిమంది అసోసియేట్‌లను తయారు చేయదలచుకుంటే అందులో మీకు ఎనభైమంది కాకపోయినా యాభైమంది ప్రతిభావంతులైనా తప్పక లభిస్తారు.

● అందరిపై ఒకే రకమైన ఆశలు పెట్టుకోవటం

ప్రతిభావంతుల్ని తయారుచేయటం కోసం ఒకవైపు మనతో సంబంధ మేర్పరచుకున్న వారిని తీర్చిదిద్దటంతో పాటు మరోవైపు సమాజంలో ఉన్న ప్రతిభావంతులను మనలో ఇముడ్చుకోవాలి. ప్రతిభావంతులను మనం, మన సంస్థలో ఇముడ్చుకొనేటప్పుడే వారికోసం సంస్థద్వారాలు తెరచి ఉంచాలి. ఎక్కువ మందిని మనతోపాటు కలుపుకోవాలి.

అసోసియేట్, మెంబర్‌ను పరికించేందుకు మనం క్రియాశీలతనే కొలబద్ధగా భావిస్తే, ప్రతి అసోసియేట్ నుంచి మనం ఒక విధమైన పురోగతిని ఆశిస్తే ఇది కూడా ఆశయసాధనలో అవరోధంగా పరిణమిస్తుంది. దేవుడు ఈ ప్రపంచంలో అందరికీ ఒకే విధమైన ప్రతిభానైపుణ్యాలు ప్రసాదించలేదు. కొందరిది కష్టపడి పనిచేసే స్వభావం అయి ఉంటుంది. చదువూ సంధ్యలపట్ల వారికి అంతగా ఆసక్తి ఉండదు. మరొకడు చదువులో ముందుంటాడు కాని క్రియాజీవితంలో సోమరి అయి ఉంటాడు. ఇంకొక వ్యక్తి పుస్తక పఠనంలోను, క్రియాత్మకంగానూ ఆసక్తి కనబరుస్తాడు. ఒకడు కేవలం సందేశ ప్రధానమైన పనులలో తలమునకలై ఉంటాడు గాని వేరితర విషయాల్లో అంతగా రాణించలేడు. మానవ మనస్తత్వాల్లో ఉన్న వైవిధ్యం సహజమైనది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సడలింపుల వైఖరిని అవలంబించటం ఎంతైనా అవసరం.

చదువూ సంధ్యలపై ఆసక్తి కనబరుస్తూ అందులోనే రాత్రింబవళ్ళు నిమగ్నమై ఉండేవ్యక్తికి మీరు కొన్ని పనులు అప్పగించండి. కాని ఫలానా వ్యక్తిలాగా ఇతను కూడా పనిని సజావుగా చేస్తాడనీ మాత్రం మీరు ఆశించకండి. అలాగే ఇతడు క్రమశిక్షణకు కట్టుబడి ఉంటాడనీ, సమావేశాల్లో క్రమం తప్పకుండా వస్తాడనీ, ప్రోగ్రాములలో పాల్గొంటాడనీ, మీరు ఆశిస్తే, మీ ఆశలకనుగుణంగా అతడు రాణించలేకపోవచ్చు లేదా అతని అభిరుచికి విరుద్ధమైన పనులు ఇవ్వటం వల్ల అతడు సంస్థ నుండి దూరమయిపోయే అవకాశమూ ఉంది.

"లా యుకల్లిఫుల్లాహు నఫ్‌సన్ ఇల్లా వుస్‌అహా"

" ఏ ప్రాణిపైనా అల్లాహ్ దాని శక్తిసామర్థ్యాలకు మించిన
బరువుబాధ్యతలనుమోపడు." (అల్ బఖర:286)

ఇది ఖురానీ సూత్రం. ఒక వ్యక్తి మానసిక స్థితిని బట్టి వారికి పనులప్ప జెయ్యా లన్నది మహాప్రవక్త (సఅసం) బోధనల సారాంశం కూడానూ. అహ్జాబ్ యుద్ధం సందర్భంగా కోటలో బంధింపబడి ఉన్న స్త్రీలను చెరనుండి విడిపించటానికి, శత్రువులతో యుద్ధం చేసేందుకు హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ (రజి)ను వెళ్ళమని హజ్రత్ సఫియా (ర.అన్హా) కోరగా, ఆయన ఆమె కోరికను నిర్మొహమాటంగా తిరస్కరించారు. (ఆయన ఒక సైనికుడు కాదన్న విషయం గమనార్హం)

అయినప్పటికీ ఆయన ప్రవక్త సహచరులలో గౌరవింపబడేవారు. మెరుపుదాడుల్లో ప్రావీణ్యం ఉన్న సైనికులు ఈ ప్రతిపాదనను తిరస్కరించి ఉంటే నిస్సందేహంగా వారి ఈ చేష్ట క్షమార్హం కానిది. మనం వ్యక్తుల మనస్తత్వాలను, అభిరుచులను పసిగట్టి తదనుగుణంగా మెలగాలి, దాని కనుగుణంగానే వారు ముందంజ వేసే అవకాశాలు కల్పించాలి.

● పొసగని పనులు - బాధ్యతలు

వ్యక్తులకు తమ ప్రతిభాపాటవాలకనుగుణంగా పనులు ఇవ్వకుంటే వారి సహజనైపుణ్యాత క్రమంగా నిర్జీవమైపోతుంది. ఇలాంటి నష్టాల నుండి మనం బయట పడాలంటే మనం దూరదృష్టితో ఆలోచించాలి. దీర్ఘకాలిక పనులు చేపట్టాలి. స్వల్పకాలిక పనుల ద్వారా త్వరగా ఫలితాలను సాధించే ఉత్సుకత మనలో ఉండకూడదు. ఉదాహరణకు మీకొక ఫుల్‌టైం ఆఫీస్ సెక్రెటరీ కావాలనుకోండి. ప్రతిభావంతుడైన ఒక కళాకారుడిని (అర్టిస్ట్) మీరు ఆఫీస్ సెక్రెటరీగా నియమించారనుకోండి. ఈ విధంగా మీ అవసరమైతే తీరిపోయింది. కాని నిత్యం ఆఫీసుపనుల్లో నిమగ్నమై ఉండటం వల్ల ఆ ఆఫీసు సెక్రెటరీ కళారంగంలో ఆసక్తిని కనబరచలేకపోతాడు. ఈ విధంగా మీరొక మంచి కళాకారుడిని కోల్పోయిన వారౌతారు. వాస్తవమేమిటంటే మీరు తాత్కాలిక లాభాన్ని పొందేందుకు ఒక శాశ్వత కళాకారుడిని కోల్పోయారు. అల్లాహుతాలా ఎందరికో ప్రతిభానైపుణ్యాలను ప్రసాదించాడు. వారు ఒకే సమయంలో అనేక రంగాలలో రాణిస్తారు. వారిలో కొందరు ప్రసంగకర్తలు, రచయితలూ ఉన్నారు. ఈ రెండు రంగాలలో వారెందరు ఆరితేరినవారో మీరు పరికించాలి. పైగా ఇస్లామీయ ఉద్యమానికి అవసరమయ్యే నైపుణ్యమైతే మీరు కూడా పసిగట్టాలి. 'హిస్టరీ' లో ప్రావీణ్యం గల ఇంకోవ్యక్తి ఉన్నాడనుకోండి. అతనికి కార్యనిర్వాహణలో కూడా అపార అనుభవం ఉందను కోండి. అలాంటివ్యక్తికి మీరు (తాత్కాలికంగా) కార్యనిర్వాహణ పనులు అప్పగిస్తే... మీరు ప్రపంచానికి ఒక చరిత్రకారుడ్ని, మేధావిని దక్కకుండా చేసినట్లే.

● ప్రతిభ కనుగుణంగా పని లేకుండా ఉండటం

వ్యక్తులకు వారి ప్రతిభానైపుణ్యాల ఆధారంగా పనులు అప్పగించాలంటే... మీ వద్ద వారికనుగుణమైన పనులు ఉండాలి. అందుకు మీరు చేపట్టే ప్రోగ్రాములన్నీ

వివిధ రంగాలకు చెందినవై ఉండాలి. మీరు నిర్వహించే ఇజ్తిమాలో ఖుర్‌ఆన్, హదీసు పఠనాలు మాత్రమే అంశాలుగా ఉంటే, మీ వద్ద ఆ అంశాలలో ప్రావీణ్యం గల వ్యక్తులకే పని ఉందని అర్థం. ఒక వ్యక్తికి కంప్యూటర్‌లో మంచి పరిజ్ఞానముంద నుకోండి. అతనికి ప్రసంగాలంటే అబ్బవు. అదేవిధంగా మధురంగా పాడేవారు, క్విజ్ నిర్వహించేవారు, వాణిజ్యరంగంలో అనుభవమున్నవారు అనేకులు ఉంటారు. పైగా కార్టూన్‌లు వేసేవారు, పెయింటింగ్ చేసేవారు, అందరిని నవ్వించేవారు కూడా ఉంటారు. ఇలాంటి వారందరికీ వారి అభిరుచులకనుగుణంగా పని కావాలి. వారి ప్రతిభానైపుణ్యాలు కూడా వ్యక్తంకావాలి. వాటిని వికసింపజేసేందుకు అందరూ సామూహికంగా తోడ్పడాలి. మనం చేపట్టే కార్యక్రమాలలో వారి కోసం కూడా కొంత సమయాన్ని కేటాయించాలి.

● కార్యక్రమాలలో లోపించిన సమతౌల్యం

ఇస్లామీయ ఉద్యమ కార్యకర్తలు ఒక విశాలమైన కుటుంబం వంటివారు. అందులో అనేకమంది సభ్యులు ఉంటారు. అందరికీ వేర్వేరు బాధ్యతలు అప్పగించబడతాయి. విద్యార్థులతో సంబంధాలేర్పరచి వారిని తీర్చిదిద్ది, వారిని ప్రయోజకులైన ఇస్లామీయ కార్యకర్తలుగా తీర్చిదిద్దే బాధ్యత మనకు (ఎస్.ఐ.ఓ) అప్పగించింది. ఈ విధంగా పనుల్ని విభజించి ఇవ్వడంలో దాగి ఉన్న మర్మం ఏమిటంటే ప్రతిఒక్కడు తమకు కేటాయించిన పనులను ఏకాగ్రతతో, ఉత్తమరీతిలో పూర్తిచేయాలన్నమాట! అందుకే **ఎస్.ఐ.ఓ.** కూడా తమకప్పగించబడిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి. విద్యార్థుల శీల నిర్మాణంపై శ్రద్ధవహించాలి. ఎందుకంటే విద్యార్థులది నేర్చుకొనే వయసు. కాబట్టి మనం చేపట్టే కార్యక్రమాలు కూడా శిక్షణ గరిపేవిధంగా ఉండాలి. విద్యారంగంలో మన సభ్యులు ఎన్నుకున్న సబ్జెక్టులు కూడా ఒకరకమైన ప్రతిభయే. అందులో ప్రావీణ్యం పొందటం కూడా ఉద్యమానికి అవసరమే.

మనం పెద్ద-పెద్ద కాన్ఫరెన్సులు నిర్వహించాలని, అనేక ఆందోళనలను చేపట్టాలని, సంస్థ కార్యక్రమాలను ఊరూరా విస్తరింపజేయాలని, కేవలం ఒకే సంవత్సరంలో అనేక పనులు చేయాలనీ, సామాజిక - జాతీయ రంగాలలో పాల్గొనాలని పరితపిస్తూ ఉంటాము. మనం చేపట్టాలనుకునే ఈ కార్యక్రమాలన్నీ

మన స్వల్పకాలిక ఆలోచనలకు అద్దం పడుతున్నాయి. ఆవేశంలో రాత్రింబవళ్లు కష్టపడి మనం ఈ కార్యక్రమాలన్నింటినీ చేపట్టినా, మనకొనగూడే లాభమేమీ ఉండదు. పైగా ప్రతిభావంతులెందరినో వృథా చేసిన వారమవుతాము. అర్థశాస్త్రంలో అగ్రగాములైన విద్యార్థులను మనం డాక్టర్ నజాతుల్లాహ్ సిద్దీఖీ, డాక్టర్ ఫజ్లుర్రహ్మాన్ ఫరీదీ లుగా కావడం నుండి ఆపేస్తాము. పుస్తకపఠనంలో ఆసక్తి కనబరిచే ఒక విద్యార్థి రచయితగా ప్రతికావిలేఖరిగా కాలేకపోతాడు. ఈ విధంగా అనేకుల ప్రతిభావ్యుత్పత్తులు ఆరంభదశలోనే మీ ముందుకు వస్తాయి. మన వైఖరి వల్ల భీతిల్లి మనకు దూరమైపోతాయి. మన నుండి దూరంగా ఉండి వారి ప్రతిభావ్యుత్పత్తులు అభివృద్ధి చెందుతాయి. కాని మనకెంతమాత్రం సహాయపడవు.

● వృథా-వ్యయప్రయాసాలు

విద్యార్థులు చదువుకుంటూ, తమ శక్తిసామర్థ్యాలను మెరుగు పరుచుకునేందుకు మనం సరైన అవకాశాలను కల్పించాలి. మనం చేపట్టే కార్యక్రమాలలో సమతుల్యం ఉండేలా చూడాలి. ఇతర విద్యార్థి సంస్థలవలె మనం కూడా మన కార్యక్రమాలను సులువైన పద్ధతిలో చేపట్టాలి. ఉద్యమాలను సులువైనరీతిలో కూడా చేపట్టవచ్చు. పోస్టర్ అంటించడం, కార్నర్ మీటింగ్‌లు పెట్టడం, కాలేజీ లోపల లెక్చర్లు ఇవ్వడం, ప్రసార సాధనాలను ఉపయోగించుకోవటం, అధిక సంఖ్యలో హ్యాండ్ బిల్స్ పంచిపెట్టడం ద్వారా కూడా ఉద్యమాలు (ఆందోళనలు) చేపట్టవచ్చు. ఒకవేళ మీ కార్యకలాపాలకు విద్యార్థులే కేంద్రబిందువులుగా ఉంటే, ఈ సులువైన పద్ధతి ద్వారా ప్రభావవంతమైన రీతిలో కార్యక్రమం చేపట్టవచ్చు.

ఇది గాక రెండవ పద్ధతి కూడా అనుసరణీయమే. ఒకవేళ మనం నగరాన్నంతటినీ ప్రభావితం చేయదలచుకుంటే బ్యానర్లు కట్టాలి, వాల్ హ్యాంగర్‌లను పెట్టాలి, ఆడిటోరియం బుక్ చేయాలి, ఆహ్వానపత్రాలు ముద్రించాలి, బహిరంగ సభలు నిర్వహించాలి. మనం చేపట్టే కార్యక్రమాలకు విద్యార్థులే కేంద్రబిందువైతే మొదటి పద్ధతి ద్వారానే మనం సులువుగా, ప్రభావవంతంగా ఉద్యమాలు చేపట్టవచ్చు. ఈ పద్ధతిలో మన కార్యకర్తలు తక్కువ సమయాన్ని వెచ్చించి ఫలితాలను సాధించగలుగుతారు. కాగా, రెండవ పద్ధతిలో డబ్బు, సమయాలు, ఎక్కువ మొత్తంలో వెచ్చించాల్సి ఉంటుంది. ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే.

మనం మన భావవేశాలను అదుపులో ఉంచుకొని సరైన నిర్ణయాలు తీసుకుంటే ఎన్నో కార్యక్రమాలను చేపట్టవచ్చు. ఇవి గాకుండా ఈ క్రింది విషయాలలో జాగ్రత్త వహించినట్లయితే, తక్కువ సమయంలో ఎన్నో ఫలితాలను సాధించవచ్చు.

ఆఫీసు పనిభారాన్ని తగ్గించాలి. ఇతర విద్యార్థి సంస్థలవలె సులువైన పద్ధతులను అవలంబించాలి. క్లరికల్‌వర్క్, లిఖితపూర్వక పనులు, ఫైళ్ళు- రికార్డుల భారం......మొదలగునవి ఉద్యమస్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. ఈ అంశాలు ఉద్యమాలకు, విద్యార్థి సంస్థలకూ హానికరం. దీనివల్ల ఆశయసాధనాల కంటే అనవసర కార్యక్రమాలపైనే ఎక్కువ సమయం వృథా అవుతుంది. ఏకాగ్రత లోపిస్తుంది. ప్రగతి పథంలో పయనించే నేటి ఆధునికయుగంలో ఆఫీసు పనిని సాధ్యమైనంత వరకూ కుదించటం జరిగింది. ఆఫీసు, ఇతర కార్యక్రమాల భారం వెనుకబడిన దేశాల లక్షణమని నేడు భావించబడుతోంది. ఆశయ ఉద్దేశ్యాలతో సంబంధముండే పనులపై అశ్రద్ధ, ఇతర పనులపై శ్రద్ధ ఇదే 'ఆఫీసు' లక్షణం. అంటే ఒక ప్రోగ్రాం నిర్వహించటానికి మనం వెచ్చించాల్సిన సమయం కన్నా, దాని రిపోర్టు తయారుచేసేందుకు కేటాయించిన సమయం అధికంగా ఉందన్నమాట! బహిరంగ కార్యక్రమాలైన 'ఇజ్తిమా'ల కంటే, అంతర్గత కార్యక్రమాలైన 'మీటింగ్'లకూ అధిక సమయం కేటాయించ బడుతుంది. కాని వాస్తవమేమిటంటే పెద్ద-పెద్ద మల్టీనేషనల్ కంపెనీల డైరెక్టర్ల సమావేశం ఒక్కరోజులోనే పూర్తయి పోతుంది. 'ఫీల్డ్' పై కేటియించాల్సిన సమయంకంటే అధిక సమయాన్ని మనం 'టేబుల్' పై కేటాయిస్తున్నాం. వాస్తవానికి ఈ పరిస్థితి నెలకొని ఉంటే మనం అనవసర కార్యక్రమాలలో సమయాన్ని వృథా చేస్తున్నామని అర్థం. ఇతర విద్యార్థి సంస్థల పనితీరును జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. వారిలాగే సులువైన పద్ధతులలో కార్యక్రమాలు చేపట్టే అలవాటు చేసుకోవాలి.

● సమయాన్ని వృథా చేసే అలవాటు

శక్తి సామర్థ్యాల్ని పెంపొందించే పనిలో అవరోధాన్ని కలిగించే ఆఖరి కారకం "సమయాన్ని వృథా చేసే అలవాటు." ఆఫీసులో కూర్చొని గంటల తరబడి సంభాషణలు జరుపుకోవడం, పనికి మాలిన కబుర్లతో కాలక్షేపం చేయటం, ఎన్నో యూనిట్లలో కనిపిస్తుంది. పైగా ఇలాంటి నిరుపయోగ కార్యక్రలాపాలను సంస్థాగత

కార్యకలాపాలుగా భావించటం ఎప్పుడైనా మనం కలిసి కూర్చున్నప్పుడు జరిపే సంభాషణ వల్ల మన ప్రతిభాపాటవాలు మెరుగుపడాలి. మన సమావేశాలు ఆహ్లాదకరంగా, నవ్వుతూ-నవ్విస్తూ ఉండాలి. కాని మితిమీరకూడదు. మనం ఇస్లామీయ ఉద్యమానికి క్రియాశీలురైన కార్యకర్తల్ని ఇవ్వదలచుకుంటే ఈ అవరోధాలనన్నింటినీ అధిగమించడానికి తగిన విధంగా కృషి సలపాలి. దైవ చిత్తమయితే రాబోయే వ్యాసంలో ప్రతిభావికాసానికి సంబంధించిన కొన్ని ప్రతిపాదనలు, సలహాలు పొందుపరచబడతాయి.

16

టాలెంట్స్ డెవలప్‌మెంట్

ప్రతిభ దైవం ప్రసాదించిన మహాదానుగ్రహం. దైవనిర్మితమైన ఈ వ్యవస్థను నడిపించే ఎన్నో రకాల ప్రతిభా పాటవాలు అవసరం. కళా- విద్యారంగాల నిపుణులు కావాలి. శ్రామికులు, చేతి పనుల వారూ కావాలి. కార్య నిర్వహణ దక్షత గలవారు కావాలి. ఆలోచించే మేధావుల కావాలి. అనేక రకాల ప్రతిభా నైపుణ్యాలు గలవారు ఈ విశాల ప్రపంచ వ్యవస్థను నడిపించేందుకు కావాలి. అందుకే అల్లాహుతాలా వివిధ వ్యక్తులకు వివిధ రకాల నైపుణ్యం ప్రసాదిస్తాడు. ఒక వ్యక్తి తనలో ఉన్న ప్రతిభను పసిగట్టి, దాన్ని అభివృద్ధి పరచేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేసినప్పుడే అతడు ప్రపంచంలో తన సంపూర్ణ పాత్ర నిర్వర్తించ గలుగుతాడు. తన ప్రతిభపట్ల స్పృహ లేని వ్యక్తి తనకోసం విజయాలూ, అవకాశాల, ద్వారాలను మూసుకోవడమే కాక, తాను కూడా ఒక భాగమయిన ఆ సమాజానికి గొప్ప నష్టం కలిగిస్తాడు. కాబట్టి మనిషి తన ప్రతిభకు సంబంధించిన సరయిన స్పృహ కలిగివుండటమేకాక, దాన్ని పెంపొం దించుకునేందుకు ప్రయత్నించడం ఎంత అవసరమో సమాజం లేదా సామూహికతల కోసం అవతలి వ్యక్తుల కోసం ఆ వ్యక్తుల యోగ్యతలు తెలియవచ్చి, వారికి లభించగల వాతావరణాన్ని కల్పించడమూ అంతే అవసరం. ఇంకా నైతిక సుగుణాల తర్వాత ఏ సమూహానికైనా తమలోని వ్యక్తుల యోగ్యతలను గుర్తెరిగి వాటిని వెలికితీసి వాటి వృద్ధివికాసాలకు అవకాశం కలిగించే సామర్థ్యం సమాజానికి ఎంతమేరకు వుంది? అన్న విషయం పై అన్నింటికంటే ముందు దాని విజయం ఆధారపడి వుంచడం బహుశా అతియోశక్తి కాదు. పాశ్చాత్యసమాజాల విజయానికిగల గొప్ప రహస్యం వారిలోని ఈ సుగుణమే. ఇస్లాం ఆరంభకాలంలో ముస్లింల విజయానికి ఒక ముఖ్య రహస్యము ఇదే. వారు

ఇబ్నెఖత్తాబ్ (రజి) ఇబ్నెవలీద్ (రజి) అబూ ఉబైదా (రజి), అలీ బిన్ అబీతాలిబ్ (రజి), లాంటి అమూల్య రత్నా లను గుర్తించడమేకాక వారి వారి రంగాలలో అత్యున్నత స్థానాలను చేరుకునేందుకు వారికి సంపూర్ణ అవకాశాలను కల్పించారు. మన సంస్థ, సమస్త మానవాళి పునర్నిర్మాణం కోసం ప్రణాళికగల అటువంటి గొప్ప ఉద్యమం కోసం వ్యక్తులను శిక్షణయిచ్చి తయారు చేసే కేంద్రం. అందుకోసం ఉన్నత స్థాయి నడవడిక, ఉన్నత నైతిక సుగుణాలు అవసరం అయినట్లే అన్న స్థాయిలలో అన్ని రకాల యోగ్యతలు, అర్హతలు కూడా అవరసరమే. మన విజయాలు, వ్యక్తుల యోగ్యతలను గుర్తించడంపై వాటిని వికసింప చేయడానికి సంబంధించి మన సంస్థకు గల సామర్థ్యంపై ఎంతో ఆధారపడి ఉంది. ఇందుకోసం నకారాత్మక ఆచారాలు, పోకడలు, అలవాట్లను మానుకోవడం అవసరం. వాటి గురించి వెనుకటి భాగంలో చర్చించబడింది. ఇంకా కొన్ని నకారాత్మక ఆచారాలు, అలవాట్లను జనింపచేయడం అవసరం. ఈ భాగంలో వాటి గురించి ప్రస్తావించబడుతుంది.

● భావన - ప్రత్యేకత

అన్నింటికన్నా మనం మన సంబంధీకుల అందరిలోనూ ప్రతి ఒక్కరూ యోగ్యతలు కలవారే నన్న పరిపూర్ణ విశ్వాసం కలిగించాలి. యోగ్యత అంటే కేవలం చదవటం, వ్రాయడం, ఉపన్యాసందిక్సూచి●151152●దిక్సూచి చేయడం మాత్రమే కాదు. కేవలం స్థానిక అధ్యక్షుడుగానో, జడ్.ఎ.సి. మెంబర్‌గానో, అయిపోవడం యోగ్యతకు చిహ్నం కాదు. యోగ్యతలు వేలాదిగా ఉన్నాయి. దాని ప్రకారం ప్రతి ఒక్కరూ యోగ్యత కలవారే. చేయవలసిందల్లా వారు తమ యోగ్యతను గుర్తెరిగి, దాన్ని వికసింప చేసుకునే వైపు దృష్టి మరల్చి, పూర్తి ఏకాగ్రతతో అందులో ప్రత్యేకత సాధించే దిశలో శ్రద్ధ వహించాలి. గత నాలుగు నెలలలో సహచరులతో సంభాషించినప్పుడల్లా అది ఉపన్యాస రూపంలోగానీ, సంభాషణ, ఇంటర్వ్యూ లేక వ్యాసరూపంలో గానీ వారు తమ యోగ్యతను గుర్తించి భవిష్యత్తులో ఉద్యమ సేవల కోసం ఒక రంగాన్ని ఎన్నుకొని అందులో విశిష్టతను సాధించే ప్రయత్నం చేయాలన్న విషయాన్ని నొక్కి వక్కాణించే ప్రయత్నం చేశాను. ఈ యోగ్యత వారు ఎన్నుకున్న విద్యా విభాగంకు సంబంధించినది కూడా కావచ్చు. మాస్ కమ్యూనికేషన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎకనామిక్స్, సోషల్ సైన్స్ వగైరా..... లేదా ఇంకా వేరే ఇతర సబ్జెక్టు కావచ్చు. ఈ భావన జనింవజేయుడంలో మనం ఎంత తీవ్రంగా విజయవంతమవుతామో, మన ఇతర దశలు అంతే సులభంగా వుండగలవు.

● యోగ్యతల గుర్తింపు

రెండవ ముఖ్య కార్యం, మన సామర్థ్యాలను గుర్తించేందుకు సమర్ధవంతమయిన వ్యవస్థను రూపొందించుకోవాలి. జమాఅత్ ఆరంభకాలంలో వందలాది మందికి వారు జమాఅత్‌లో చేరిన తరువాతే వారికి తమ సామర్థ్యం తెలిసొచ్చింది. వారు సాధారణ జీవితమే గడుపుతూ వచ్చారు. జమాఅత్ సామూహిక వాతావరణం వారిలో నిగూఢమయివున్న సామర్థ్యాన్ని వెలికి తీసింది. వారిని ఎంతో సమర్థులుగా తీర్చిదిద్దింది. యోగ్యతల గుర్తింపుకు ఒక పద్ధతి ఏమంటే నాయకత్వం వ్యక్తుల సామర్థ్యాన్ని గుర్తించేదై వుండాలి. వ్యక్తుల కాలక్షేపాలు, కార్యకలాపాలు, అభిరుచులను గమనించి వారిలో దాగివున్న పాటవాన్ని అంచనా వేసుకోవాలి. అందుకు ఒక పద్ధతి ఏమంటే వారికి వివిధ పనులు అప్పగించాలి. కొన్నింటిలో వారు విఫలమవుతారు. కొన్నింటిలో ఒక మోస్తారు కార్యసాధన వుంటుంది. మరి కొన్నింటిలో అసాధారణ నేర్పు ప్రదర్శించబడుతుంది. ఈ విధంగా నేర్పరితనం తెలిసి వస్తుంది. ఆధునిక యుగంలో ప్రతిభా సామర్థ్యాలను గుర్తించడం కూడా ఒక శాశ్వత కళగా రూపొందించబడింది. ఈ అంశంపై చాలా పుస్తకాలు బజారులో దొరుకుతున్నాయి. రకరకాల ఆప్టిట్యూడ్ టెస్ట్ తయారు చేయబడ్డాయి. ఆ పుస్తకాలు చదవడం వల్ల కూడా చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఈ బాధ్యత కేవలం నాయకత్వానిదే కాదు. మనం ఒకరినొకర్ని దగ్గర నుండి గమనించి వ్యక్తుల్లో దాగి ఉన్న పాటవాలను గుర్తించే సలహాయిచ్చి, వాటి వికాసానికి మనం చేయగలినంత చేసే సామూహిక వాతావరణాన్ని ఏర్పరచాలి.

● ఆచరణాత్మక అప్పగింతలు

ప్రతిభాపాటవాలు గురించి తెలిసి వచ్చినపుడు వాటి వికాసానికి ఆయా వ్యక్తులకు స్పష్టమయిన మార్గదర్శకత్వం లభించాలి. అందుకోసం వివిధ రంగాల వారికి వివిధ పుస్తకాలు చదవమని సలహాయివ్వాలి. వారు తమ ప్రత్యేక విద్యా విభాగానికి చెందిన పుస్తకాలను మరింతగా చదవాలి. ఈ సందర్భంగా ఒకే రంగానికి చెందినవారు స్టడీసర్కిల్స్ నిర్వహించాలి. అంతేగాక వారికి ఆచరణాత్మక కార్యాలు ఇవ్వబడాలి. ఏదయినా పోటీ పరీక్ష వ్రాయడం ఏదయినా లెక్చరివ్వడం, సర్వే చేయించడం ఇంకా ఇటువంటి వందలాది ఆచరణాత్మక పనుల గురించి ఆలోచించవచ్చు. ఈ విషయాలు మన శిక్షణా సమావేశాలు, కాంప్స్‌ల తరువాత భాగం కావాలి.

● ప్రయోజనం పొందే సూత్రం

యోగ్యతల వికాసానికి సంబంధించి ఒక ముఖ్య సూత్రం ప్రయోజనం పొందే సూత్రం. వివరంగా చెప్పాలంటే ఒక యోగ్యతను ఆచరణాత్మతక జీవితంలో వినియోగించే అవకాశం లభించకపోతే, క్రమంగా అది నశించిపోతుంది. ప్రయోజనం కల యోగ్యత వృద్ధి చెందుతుంది. కంపెనీలలో ఈ సూత్రం క్రింది భవిష్యత్తులో పనికొచ్చే ఎన్నో యోగ్యతలు కేవలం పెరిగేందుకు తగిన పనులను అన్వేషించడం జరుగుతుంది. ఒక చిన్న ఉదాహరణ ద్వారా విషయం స్పష్టం కాగలదు. మన వద్ద ఉపన్యాసాలను ఎక్కువగా వినియోగించడం జరుగుతుంది. ఫలితంగా ప్రతి సర్కిల్‌లోనూ, యూనిట్‌లోనూ మనకు ఉపన్యాసకులు లభిస్తారు. ఇతర వనరులు, ఉదాహరణకు ఆర్ట్‌ను వినియోగించడం బహుతక్కువ.. నేనెరిగిన ఆర్టిస్టులు చాలా మంది ఉన్నారు. సంస్థలోకి రాకముందు వారు మంచి ఆర్టిస్టులే కాని సామూహిక వాతావరణంలో పనికొచ్చే ప్రతి యోగ్యతకు పనీ, ప్రయోజనం లభించాలి. ఇందుకోసం అవసరాన్ని, బట్టి మనం మన ఒనరులలో అపూర్వత, విశాలత జనింపచేయాలి. మన దగ్గర కార్టూనిస్టు ఎవరైనా ఉంటే అతనికి వాల్ పేపర్‌లో శాశ్వతంగా కార్టూన్‌లు వేసే పని అప్పగించండి. వ్రాయగల వారుంటే అతనికి వ్రాసే పని శాశ్వతంగా ఒక ఉద్యమ అవసరంగా లభించాలి. మంచి కంప్యూటర్ ప్రోగ్రామర్ వుంటే ఇస్లాం, సంస్థ అవసరాల్ని పరిపూర్తి చేసే సాఫ్ట్‌వేర్‌లు అతడి చేత తయారు చేయించండి. మీ దగ్గర అతడి అవసరం లేకుంటే ఏదయినా పెద్ద యూనిట్ జోన్ హెడ్ క్వార్టర్‌లలో లేదా జమాఅత్‌లో అతడి అవసరాన్ని అన్వేషించండి అయితే అతడికి పని మాత్రం ఇవ్వండి. నాకు ఉద్యమం సంస్థ మరియు ఇస్లాం కోసం పనికి వచ్చే యోగ్యత వుంది అన్న విషయజ్ఞానం అతడికి కలగనీయండి. యోగ్యతల పెంపుదలకోసం వాటికవే ఎన్నో ప్రేరణలు ఉన్నాయి. ఈ పని చేయాలి అన్న భావన ప్రేరణ జనిస్తుంది.

● వెల్లడింపు సూత్రం

అదే విధంగా మరో సూత్రం వెల్లడి చేయడానికి లేక సూత్రం అంటే యోగ్యతను స్వయంగా వెల్లడించడానికి లేక బహిరంగంగా ఎదుటికి రావడానికి అవకాశం లభించినపుడే ఈ యోగ్యత పెంపొందుతుంది. మీ దగ్గర ఉపన్యాసం వినే వారయితే చాలా మంది వున్నారు. కాని వ్యాసాన్ని చదివేవారు ఎవరూ లేరు.

అటువంటప్పుడు వ్యాసాన్ని వ్రాయగల వారు కూడా ఉపన్యాసం వైపు మొగ్గుచూపడమో లేదా కనీసం వ్యాసం వ్రాయడాన్నుండి తప్పక ఏమరిపోతాడు. ఇది తనను తాను ఎక్స్‌పోజ్ చేసుకునే స్పిరిట్. ఇది సహజంగానే అందరిలోనూ ఉంటుంది. సంస్థలో అన్ని రకాల యోగ్యతలను వెల్లడించే అవకాశం లభించాలి. ఇందుకోసం మనం వేదికల స్వరూపంలో అవసరమయిన మార్పులు కూడా జరగాలి. వివరాలు ముందు రాబోతున్నాయి.

● ప్రశంస, ప్రోత్సాహం

యోగ్యతల పెంపుదలకు సకారాత్మక ధోరణిలో ప్రశంస, ప్రోత్సాహం తప్పనిసరి. ఒక హదీసులో ప్రశంసించిన వారినోట మన్నుకొట్టండి అని వుంది. అంటే ముఖస్తుతి కాకాపట్టడం అతిశయోక్తులతో కూడిన పొగడ్త, స్వలాభాపేక్ష బలహీనత లబ్ధి ఆశించడం వంటి నకారాత్మక పోకడల విషయంలో ఇది అన్వయిస్తుంది. ప్రోత్సహించడం, ధైర్యం నూరిపోయండి. ఉత్సాహం రేకెత్తించడం వంటి ధోరణిలో సమతూలనంగల పొగడ్త ఆక్షేపణీయం కాదు. స్వయంగా దైవ ప్రవక్త (సఅసం) ఎన్నో సందర్భాలలో తన సహచరుల ఎదుట వారిని ప్రశంసించారు. పైగా వారు సాధించిన ఘనకార్యాలను వారికి గర్వకారణమయిన బిరుదులు కూడా ఇచ్చారు. మన సంస్థాగత సంస్కృతిలో ప్రతి మంచి పనినీ ప్రశంసించాలి. యోగ్యతలకు సమతూలనంగల పొగడ్త అవసరం. సంతోషం, ఆనందం వ్యక్తీకరించబడాలి. వారికి తమ యోగ్యతలు, ఇష్టకర గౌరవనీయ దృష్టిలో చూడబడుతున్నాయన్న భావం వారిలో జనించాలి. విలువను గుర్తించలేని వాతావరణం ఎంత గొప్ప యోగ్యత నయినా సులభంగా సర్వనాశనం చేసి వేస్తుంది. ఇంకా విలువను గుర్తించే వాతావరణం అతి మామూలు స్థాయి యోగ్యతను ఉన్నత శిఖరాలను చేరుస్తుంది. మన సంస్థాగత వాతావరణం విలువను గుర్తించే వాతావరణం కావాలి. ఇలా చేయడం ఎంతో అవసరం.

● రిస్కు సూత్రం

ఒకని యోగ్యత వృద్ధి చెందటానికి అతడిని విశ్వసించడం ఒక ముఖ్య అవసరం. కొన్ని సందర్భాలలో ఈ విషయంలో రిస్కు తీసుకోవాలి. తమకు పూర్వం గడిచిన వారి సాహసోపేత నిర్ణయాల వల్లనే ప్రస్తుతం మన మధ్య ఎందరో యోగ్యులయిన

వారు వున్నారు. ఇస్లామి ప్రపంచానికి ఉసామా బిన్ జైద్ (రజి), ముహమ్మద్ బిన్ ఖాసిమ్ (రజి) వంటి గర్వించదగ్గ సేనానులు, సాహసవంతులయిన నాయకులు రిస్క్‌తో కూడిన నిర్ణయాలు తీసుకోవడం వల్లనే లభించారు. ఒక వ్యక్తి అనుభవం లేని వాడు. పరీక్షకు గురిచేయడబడలేదు. వయసు తక్కువేగాని యోగ్యతకలవాడు. మనలో వ్యక్తి బాగా ఎదురయినప్పుడు మన ఆలోచనా విధానం, కొత్త వ్యక్తిని పరీక్షించే రిస్కు తీసుకోలేము. అన్నట్లుగావుంటే అంతిమ దినం వరకు క్రొత్త వ్యక్తి ఎవరినీ తయారుచేయలేము. మనం రిస్కు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఒక వ్యక్తి గత పదేండ్లుగా ఫోల్డర్‌లు వ్రాస్తున్నాడు. నేడు కూడా మా య్యూనిట్‌లో ఆయన తప్ప ఫోల్డర్‌లు వ్రాసేవారు ఎవ్వరూ లేరు. అంటే యూనిట్ లో ఫోల్డర్ వ్రాసే సామర్థ్యం ఎవ్వరికీ లేదని ఎంత మాత్రం కాదు. వాస్తవమేమిటంటే మనం ఫోల్డర్ వ్రాసేందుకు వేరే వ్యక్తికి అవకాశం ఇచ్చే రిస్కు తీసుకోలేదన్న మాట. ఒక మనిషిలో యోగ్యత కాస్త అల్పంగా ఉండవచ్చు. క్రియాశీలత అతనిలో తక్కువగా ఉండవచ్చు. కాని అతనిలో సామర్థ్యం వుంటే కాస్త రిస్కు తీసుకోవాలి. అతడ్ని ముందుకు నడిపిస్తే అతడు ఎంతో పనికొచ్చే వాడుగా తయారు కావచ్చు. మరోపద్ధతి కూడా పాటించవచ్చు. ఎప్పుడూ అనుభవజ్ఞులయిన వారివెంట సహకారిగా క్రొత్త వారికి కూడా పని అప్పగించవచ్చు. సభలు, సమావేశాలకు ఒక అనుభవంకల వ్యక్తితో పాటు ఒక క్రొత్త వ్యక్తిని కలిపి బాధ్యత అప్పచెప్పడం మొదలగునవి.....

● శిక్షణా సమావేశాలు - క్యాంప్‌లు

ఈ సైద్ధాంతిక చర్చల తర్వాత కొన్ని ఆచరణాత్మక సూచనల్ని గమనించండి. యోగ్యతలు వృద్ధి పొందేందుకు మన ముఖ్య ప్లాట్ ఫారమ్ శిక్షణా కార్యక్రమాలు, వీక్లీ ఇజ్తిమాలు. ఇంకా వివిధ స్థాయిలలో క్యాంఫ్‌ల ప్లాట్ ఫారాలు కూడా. ఈ ప్లాట్ ఫారమ్‌లను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నా అభిప్రాయంలో సాధారణంగా వేర్వేరు రూపాలలో ఉండవచ్చు. మన ప్లాట్‌ఫారాలు దర్స్, ఉపన్యాసం లేదా లెక్చర్‌ల యోగ్యతని ఉన్నతం చేయడానికి అనువైన మార్గాలు, ఇంకా ధార్మిక విషయపరిజ్ఞాన పెంపుదలకు ఆధారాలు. ఇతర అనేక యోగ్యతల కోసం ఈ ప్లాట్‌ఫారమ్‌లు ప్రయోజనాన్ని చేకూర్చలేవు, యోగ్యతల్ని వెల్లడించలేవు. మన

ప్రోగ్రాములలో సృజనాత్మకత, నూతనా విష్కారం జనించినట్లయితే వాటి ద్వారా మనం అనేక యోగ్యతల్ని అభివృద్ధి చేసుకోగలుగుతాము.

శిక్షణా సమావేశాల్లో 'ఎకనామిక్స్ విద్యార్థి' అర్థశాస్త్ర అంశాలపై వ్యాసాలు తెచ్చి వినిపించాలి. టెలికాం విద్యార్థి టెలికమ్ రంగంలో లేటెస్ట్ డెవలప్‌మెంట్ కు సంబంధించిన విషయాలను గురించి వినిపించాలి. ఒకరు వార్తాపత్రికల కటింగ్‌లను ప్రత్యేకశైలిలో అంటించి ప్రదర్శించాలి. కళా ప్రదర్శన క్యాంప్‌లో సక్రమంగా ఒక భాగం కావాలి. మోనో ఆక్టింగ్, డ్రామా, మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ద్వితీయ శ్రేణి ఖాళీ భర్తీ చేసే హోదా కాకుండా పూర్తి శ్రద్ధతో గౌరవ ప్రథమ స్థానం లభించాలి. ఫోటో ప్రదర్శన ఉండాలి. చేతి పనుల ప్రదర్శన ఉండాలి. ఎవరైనా మంచి కంప్యూటర్ ప్రోగ్రామ్ తయారు చేసుకొని తెచ్చి దాన్ని రన్ చేసి చూపాలి. ఇంకా ఇటు వంటి వేలాది సూచనలు సూచించవచ్చు. తమ వ్యక్తుల సామర్థ్యాన్ని పరిశీలించి మన యూనిట్లు జోన్‌లు సృజనాత్మకత, నూతన ఆవిష్కార ధోరణితో సమావేశాలు మరియు క్యాంప్‌ల ప్రోగ్రాములు తయారు చేయాలి. ఇంకా వాటిని అన్ని రకాల యోగ్యతల వృద్ధి మార్గంలో రూపొందించాలి. ఇవి గాక అనేక క్రొత్త ప్లాట్ ఫారామ్‌లు కూడా స్థాపింపబడవచ్చు. హిస్టరీ విద్యార్థులు గ్రూపుగా ఏర్పడి ఒక మాసపు " ఎక్‌నామిక్ టాపిక్" పై పని చేయాలి. దాని ఫలితాన్ని క్యాంప్‌లో సమర్పించాలి. కేంద్ర స్థాయిలో ఇంజనీరింగ్ ఫోరమ్, ఎక్‌నామిక్స్ క్యాంప్‌లు ఈ నేపథ్యంలో చేసిన కృషియే ఇలాంటి ఎన్నో కొత్త అన్వేషణలు జోన్, స్థానిక స్థాయిలో జరగాలి.

● నేర్చుకునే - నేర్పించే విజ్ఞానదాయక వాతావరణం

ఈ సందర్భంగా ఒక ముఖ్య విషయమేమిటంటే మన వద్ద ఎంతో పనికొచ్చే విజ్ఞానదాయక వాతావరణం పుట్టుకురావాలి. మన సమావేశాలు సార్థకమైన విద్యావిషయక సంభాషణలతో కూడుకున్నవై ఉండాలి. పుస్తకాలకోసం ధార్మిక వాతావరణం కావాలి. కొత్త కొత్త శ్రేష్టమైన గ్రంథాల అన్వేషణకు కృషి జరగాలి. ఇతరులకు ఆ పుస్తకాలను పరిచయం చేయాలన్న ఉత్సుకత ఉండాలి. విద్యావంతులలో మనకు సత్సంబంధాలు ఉండాలి. నగరంలోని ప్రసిద్ధ విద్యా, కళా రంగాల ప్రతినిధులతో వారు ఏ మతస్థులైనా, ఏ ఆచారణ ధోరణి కలవారైనా

వారి నుండి లబ్ధిపొందే మార్గాలను కనిపెట్టుతూ ఉండాలి. మన ఈ సమావేశాలు క్యాంపులకు వారు హాజరు కావాలి. వారి రంగాలకు సంబంధించిన మన వ్యక్తులు వారి వెంట కలసి మెలసి పని చేయాలి. ముఖ్య అవసరాలలో వారితో ప్రయోజనం పొందుతూ ఉండాలి. నగరం వెలుపల దేశవ్యాప్తంగా ఉద్యమానికి సంబంధించిన మరియు ఇతర నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి. ఈ సందర్భంగా సక్రమంగా అసైన్‌మెంట్లు కూడా ఇవ్వవచ్చు. మన చుట్టు పక్కల వారి రాక సందర్భంగా వారిని కలుసుకొని ప్రయోజనం పొందే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. ఈ విషయాలన్నీ కూడా ఒక విద్యార్థి సంస్థ ప్రత్యేకతలు. ఒక విద్యార్థి సంస్థ అయిన దృష్ట్యా మనకు కూడా కొన్ని స్పష్టమైన ప్రత్యేకతలు ఉండాలి.

17

ఫాలో అప్

ఒక మేధావి తన ప్రయాణానుభవమును వివరిస్తున్నాడు. కాస్త మీరుకూడా వినండి. "నేను హైదరాబాదు నుండి బయలుదేరి ఢిల్లీలోని ఎస్.ఐ.ఓ. ప్రధాన కార్యాలయానికి చేరాలి. హైదరాబాదు నుండి ఢిల్లీ వెళ్ళేందుకు రైలు ప్రయాణం అనుకూలమైనదని నాకు చెప్పబడింది. నేను ప్రయాణంకోసం ఏర్పాటు చేసుకున్నాను. వాతావరణానికి తగినట్లుగా బెడ్డింగ్‌ను కూడా వెంట ఉంచుకున్నాను. సమయానికి ముందే ఇంటి నుండి బయలుదేరాను. ఆటోలో ఎక్కి స్టేషన్‌కు చేరుకున్నాను. రైలు ఎంతో బాగుంది. ఎక్కువ స్పీడుతోనే ప్రయాణించింది. కంపార్ట్‌మెంట్‌లోపలి వాతావరణం కూడా ఎంతో ఆహ్లాదకరంగా ఉండింది. ప్రయాణం ఎంతో హాయిగా సాగింది. ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మర్నాడు ఉదయం నేను ఢిల్లీ స్టేషన్‌లో దిగాను."

స్టేషన్ రాగానే కేవలం రైలు ప్రయాణమే చాలదని నాకు తెలిసింది. రైలు ప్రయాణం తరువాత కొంత దూరం కాలినడకన బస్టాండుకు చేరుకోవాలిని, అచటి నుండి బస్సు ఎక్కాలనీ, తరువాత 'ఓఖ్‌లా' స్టాపు పై దిగాలనీ, మరికొంత నడిచి రిక్షా తీసుకొని హెడ్‌క్వార్టర్ ముందు దిగాలనీ, తిరిగి ఇంకొంత నడిచి కొన్ని మెట్లెక్కి హెడ్‌క్వార్టర్ చేరుకోవాలనీ.... వగైరా.

ఇప్పుడిప్పుడే నేను ఇరవైనాలుగు గంటల ప్రయాణం పూర్తిచేసి రైలు దిగాను, బాగా అలసిపోయాను. ఆ తరువాత ఈ బస్సు, రిక్షాలపై ప్రయాణం నా వల్ల సంభవం కావు. అందుకోసం నేను ఢిల్లీ రైల్వేస్టేషన్ నుండి ఒక్కడుగు కూడా ముందుకెళ్ళకూడదని నిశ్చయించుకున్నాను.

ఆహా ! నా ప్రయాణం మాత్రం బాగుండింది. విజయవంతంగా సాగింది. కాని దానిలో ఒక్కటే లోపం ఉండింది.... అంటే ..... రైలు ప్రయాణం తరువాతి దశలు నేను పూర్తి చేయలేకపోయాను. దీనిని విన్నవారు, ఎక్కడి విజయం? నీవు గమ్యాన్నే చేరలేదుకదా? మరి నీ ప్రయాణం ఎలా విజయవంతమైంది? అని అసహనంతో జవాబిచ్చారు. నీవు ఢిల్లీ వెళ్ళక హైదరాబాదులోనే ఉంటే బాగుండేదని నిలదీసి మరీ చెప్పారు.

కాని ఈ విషయం యాత్రికుడిగారికి అర్థం కాలేదు. ఇప్పుడు కాస్త ప్రయాణవిశేషాల వెలుగులో ఈ క్రింది వాక్యాలను గమనించండి.

■ "కాన్ఫరెన్స్ బ్రహ్మాండంగా జరిగింది. ప్రచారం కూడా బాగానే ఉండింది. పెద్ద సంఖ్యలో జనులు హాజరయ్యారు. ఏర్పాట్లు దివ్యంగా ఉన్నాయి. ఉపన్యాసాలూ ప్రభావవంతంగా ఉన్నాయి. కాని ఒక్కలోపం మాత్రం ఉండిపోయింది.... అది 'ఫాలోఅప్' సక్రమంగా జరగలేదు. అందువల్ల ఫలితాలు కూడగట్ట లేకపోవడం జరిగింది."

■ "ఉద్యమం విజయవంతంగా సాగింది. ప్రచారం బాగానే జరిగింది. ప్రోగ్రాములన్నీ బహు చక్కగా జరిగాయి. కాని ఉద్యమం తరువాత ఏ పనీ జరగలేదు. కాబట్టి ఫలితాలతో ప్రయోజనం పొందలేక పోయాము."

■ "క్యాంప్ బహుచక్కగా ఉండింది. ప్రయోజనకరమైన లెక్చర్లు ఇవ్వబడ్డాయి. వాటిని ప్రేక్షకులు ఎంతో ఆసక్తితో విన్నారు. కాని క్యాంఫ్ తరువాత క్యాంప్‌లో హాజరైనవారితో సంబంధాలు నెలకొనబడలేదు."

పై ఉదాహరణల ద్వారా చెప్పదలచుకున్న విషయం మీకు స్పష్టంగా అర్థమై పోయిందనుకుంటాను. ప్రయాణికుని ప్రయాణానుభవగాథకు, ఈ వాక్యాలకు మధ్య దగ్గరిపోలిక ఉంది. ఇంకా బాగా చెప్పాలంటే ఈ రెండు విషయాలు ఒకే విధమైన పరిస్థితిని చిత్రీకరిస్తున్నాయి. ఏదైనా లక్ష్యాలు సాధించాలంటే కొన్ని మార్గాలు అవలంబించాల్సి ఉంటుంది. ఈ మార్గాల జాబితాలో ఒక మార్గం బాగా ప్రస్ఫుటమైనది, బాగా ముఖ్యమైనదీకావచ్చు. (యాత్రికుని ప్రయాణంలో రైలు ప్రయాణం ముఖ్యమైనది) కాని లక్ష్యసాధన కోసం అన్ని దశల్ని సక్రమంగా, సరైన

సమయానికి, విజయవంతంగా పూర్తి చేయాలి. ఏదైనా ముఖ్య విధానాన్ని అవలంబించాల్సి వస్తే ఆ విధానాన్ని అవలంబించడానికి ముందు కొన్ని పనులు చేయవలసి ఉంటుంది. దాన్ని సక్రమంగా నిర్వర్తించిన తరువాత కూడా ఇంకొన్ని పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఆ తరువాతే లక్ష్యం ప్రాప్తమవుతుంది. ఇలా తరచుగా జరుగుతుంది. ఏదైనా ప్రముఖ సాధనాన్ని అవలంబించాలనుకుంటే ఆ సాధన అవలంబనకు మునుపు కొన్ని పనులు చేపట్టాల్సి ఉంటుంది. మరియు ఆ పనిని విజయవంతంగా పూర్తిచేసిన తరువాత కూడా కొన్ని పనులు నిర్వహించాల్సివస్తుంది. ఒక సాధనాన్ని వినియోగించి ప్రయోజనం పొందటం మరియు లక్ష్యసాధనకు మధ్యగల దూరాన్ని 'ఫాలోఅప్' అంటారు.

రైలు ప్రయాణం ఒక ప్రముఖ దశ (సాధనము). బస్సులో, రిక్షాలో ప్రయాణం చేయటం దీని "ఫాలోఅప్". ఈ దశలను విజయవంతంగా పూర్తిచేసిన తరువాతే లక్ష్యం సాధ్యమవుతుంది. రైలు ప్రయాణం చేసిన తరువాత అలసిపోయి కూర్చోవటం, తరువాతి ప్రయాణాలు కొనసాగించకపోవటం ఆశయసాధనలో అపజయం పాలయ్యేందుకు కారణభూతమవుతుంది. సరిగ్గా అదేవిధంగా ఒక కాన్ఫరెన్స్, నిర్వహించిన తరువాత, ఉద్యమం చేపట్టిన తరువాత కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. ఈ పనులను సకాలంలో, సరైనరీతిలో విజయవంతంగా నిర్వహించడం పైనే లక్ష్యసాధన ఆధారపడి ఉంటుంది. ఈ కార్యకలాపాల నిర్వర్తింపులో అపజయం కాన్ఫరెన్స్, ఉద్యమం, క్యాంప్ లక్ష్యాల అపజయమే అవుతుంది. కార్యక్రమాల నిర్వర్తింపులో వైఫల్యం కాన్ఫరెన్స్ లక్ష్యంలో వైఫల్యం అవుతుంది. అదేవిధంగా కాన్ఫరెన్స్, ఉద్యమం, క్యాంప్ విఫలమయిందన్నమాట. "ప్రయాణం విజయవంతంగా సాగింది. ప్రయాణం తరువాతి దశలు (బస్సు, రిక్షా)పూర్తికాలేదు అనడం ఏవిధంగా హస్యాస్పదంగా ఉందో, అదే విధంగా ఉద్యమం విజయవంతమైంది కాని 'ఫాలోఅప్' జరగలేదు" అని అనడం అర్థంలేనిది. హాస్యాస్పదమైనదే. ఇలాంటి అర్థంపర్థం లేని కార్యక్రమాలు కూడా తరచుగా ఎంతోకొంత ప్రయోజనాలను చేకూరుస్తాయి. పైచెప్పబడిన ప్రయాణంలో రైలు ప్రయాణపు అనుభవమైంది. విషయపరిజ్ఞానం కలిగింది. ఎన్నో కొత్త ప్రదేశాలు చూచాము. ఇవన్నీ ఉప ప్రయోజనాలు. ఇదేవిధంగా 'ఫాలోఅప్' లేకుండానే 'కాన్ఫరెన్స్' ద్వారా కొంతమందికి సందేశం చేరవేయగలిగాం. నిర్వాహకులకు శిక్షణ

లభించింది. ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు కలిగాయి. కాని అసలు లక్ష్యం ప్రాప్తం కానంతవరకు నిర్ణీత గమ్యానికి మనం చేరలేము. ఉపప్రయోజనాలు చేకూరినప్పటికీ ప్రయాణం, కాన్ఫరెన్స్, అపజయం పాలయిందనే భావింపబడుతుంది.

'ఫాలోఅప్' యొక్క ఈ లోపాన్ని మనం తరచూ గ్రహిస్తూ ఉంటాము. మన వద్ద పనులు మాత్రం సక్రమంగా జరుగుతాయని, కాని 'ఫాలోఅప్' సరిగా జరగదని షికాయతు చేస్తూ ఉంటాము. విజ్ఞానం, అవగాహన ఉన్నప్పటికీ తగిన 'ఫాలోఅప్' జరగకపోవడానికి కారణాలేమిటి? అందుకు బాధ్యత వహించే బలహీనతలేవి? 'ఫాలోఅప్' కోసం ఏ పద్ధతి అవలంభించాలి? ఇలాంటి కొన్ని ప్రశ్నలు ఈ శీర్షికలో చర్చకు తేబడుతున్నాయి.

(1) సక్రమమైన 'ఫాలోఅప్' కోసం మరియు లక్ష్యసాధన తప్పనిసరిగా జరగాలంటే ఆవేశాలతో కూడిన నిర్ణయాలు తీసుకోకూడదు. సర్వతోముఖ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలి. అవేశాలు నీటిపై పొంగులా ఉబికి వస్తాయి. అంతే త్వరితంగా చల్లబడిపోతాయి. కాబట్టి ఆవేశ పూరిత నిర్ణయాలలో ఎన్నటికీ పటిష్టత ఉండదు. కేవలం ఆవేశపూరిత ప్రాతిపదికన కాన్ఫరెన్స్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటే నిస్సందేహంగా ఆ కాన్ఫరెన్స్ ఆర్భాటంగా జరుగుతుంది. కాని కాన్ఫరెన్స్ తరువాత పనిచేయాలన్న ఆలోచన ఎవరికీ ఉండదు. నిర్ణయం తీసుకోవడమనే కార్యం కేవలం ఆవేశం వల్ల జరగదు. ఇది బుద్ధికి, యుక్తికీ సంబంధించిన పని. పైగా ఇది మానసిక ప్రక్రియ కూడానూ. మనమెల్లప్పుడూ దీక్షతో నిర్ణయాలు తీసుకొనే ప్రయత్నం చేయాలి. అన్ని పరిస్థితూలను, అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరీ నిర్ణయాలు తీసు కోవాలి. ప్రత్యామ్నాయ మార్గాల గురించి కూడా ఆలోచించాలి. ఉత్తమమైన ప్రత్యామ్నాయ లను అవలంబించే ప్రయత్నమూ చేయాలి. మనం ఏదైనా నిర్ణయాలు తీసుకొనేటప్పుడు ఈ నిర్ణయం ఎంత వరకు ప్రయోజనాన్ని చేకూరుస్తుందో కూడా బేరీజు వేసుకోవాలి. ఈ నిర్ణయాలు కార్యరూపం దాల్చడానికి ఎన్ని దశలను పూర్తిచేయవలసి వస్తుందో మనకు స్పష్టంగా తెలిసి ఉండాలి.

2. లక్ష్యసాధన కోసం, సక్రమ ఫాలోఅప్ కోసం మరో ముఖ్య అవసరం మన పనులు లక్ష్యానికి లోబడి నిర్వహించబడాలి. ఆశయాలను ముందుగానే నిర్ధారించుకోవాలి. తరువాత కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయం తీసుకోవాలి.

ముందుగా కార్యక్రమాలు నిర్ణయించబడిన తరువాత దాని లక్ష్యాలపై చర్చకు రావడం చాలా చోట్ల కనిపిస్తుంది. మొదట కాన్ఫరెన్స్ జరగాలని సంభాషణలు సాగుతాయి. అసలు కాన్ఫరెన్స్ ఎందుకు నిర్వహించాలి? అన్న ప్రశ్న ఉత్పన్నమైతే, అప్పుడు దాని నుండి ఫలానా లాభాలున్నాయని చెప్పబడుతుంది. అలాగే మొదట ఉద్యమం చేపట్టాలని నిర్ణయించడం జరుగుతుంది. తరువాత దాని ఆశయాలు ఏమై ఉండాలని ఆలోచించడం జరుగుతుంది. అంటే.... మొదట రైలు ప్రయాణం చేయాలనీ..., తరువాత గమ్యం ఏమై ఉంటుందని అన్న ఆలోచన ఉదయించినట్లు.

పై పరిస్థితి వాస్తవానికి అస్పష్టమే. దీని ఫలితంగా అసలు ప్రాముఖ్యత లక్ష్యానికి బదులు సాధనానికి లభిస్తుంది. సాధానాలు లభించగానే ప్రజలు సంతృప్తి చెందుతుంటారు. కాన్ఫరెన్స్ తరువాత ఫాలోఅప్ కోసం, ఉద్యమం తరువాత కార్యక్రమాలను పటిష్టపరచడం కోసం, క్యాంప్ తరువాత ఫలితాలు సమీకరించడం కోసం ఎలాంటి శ్రద్ధ ఉండదు. ఎందుకంటే 'కాన్ఫరెన్స్, ఉద్యమం, క్యాంప్‌లతో ముడిపడ్డ ఆశయాలకు ఎలాంటి ప్రాముఖ్యత ఇవ్వబడాలో ఆ ప్రాముఖ్యత కాన్ఫరెన్స్, ఉద్యమం, క్యాంప్‌లకు ఇవ్వబడుతుంది. ఈ పని సక్రమంగా జరిగితే అనిర్వచనీయమైన సంతృప్తి కలుగుతుంది.

సరైన పద్ధతేమంటే పరిస్థితులను, అవసరాలను పరిశీలించి లక్ష్యాలేమిటో, సాధనాలేమిటో నిర్ధారించుకోవాలి. ఆ తరువాత ఆశించిన లక్ష్యాలు, టార్గెట్‌లు ఏవిధంగా సాధ్యమవుతాయో, ఆ మార్గాలను అన్వేషించాలి. ప్రత్యామ్నాయ మార్గాలన్నింటినీ అన్వేషించాలి. ఆ తరువాత ఉత్తమమైన సాధనాన్ని అవలంబించాలి.

కనుక మొదట నగరంలోని పదివేల మంది విద్యార్థులను ఎస్.ఐ.ఓ.కు పరిచయం చేయాలని, ఐదు వందల మందిని అసోసియేట్‌లుగా చేయాలని నిర్ణయించమనుకోండి. ఆ తరువాత ఈ లక్ష్యాల సాధనకోసం కాన్ఫరెన్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవచ్చు. ఈ పరిస్థితిలో శ్రద్ధ అంతయూ కేవలం కాన్ఫరెన్స్ పైనే ఉంచక, అసలు లక్ష్యాలు, టార్గెట్‌లు ప్రాప్తమయ్యేంతవరకు కృషికొనసాగుతూ ఉండాలి. ఆశయాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలన్న విషయం ఇంతకు ముందు చర్చించడం జరిగింది. మేనేజ్‌మెంట్ (నిర్వహణ)లో ఇది ఒక ముఖ్య విధానం. దీనికి లోబడి ప్రతి పని ఆశయాలను దృష్టిలో ఉంచుకొని చేయబడుతుంది.

ప్రధమంగా ఆశయాలు, లక్ష్యాలు నిర్ధారించబడతాయి. వాటిని ప్రాతిపదికగా చేసుకొని అన్ని కార్యకలాపాలు, పనులు లక్ష్యాలవైపు శాశ్వతపురోగతి కొనసాగబడే విధంగా నిర్వర్తించబడతాయి.

నిర్ధారించబడిన ఆశయాలు స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలి. "సంస్థ సందేశాన్ని ప్రజలకు చేరవేయటం", "జనులలో ధర్మావగాహన సర్వసామాన్యం చేయటం", "సంస్థ కార్యకలాపాలను పటిష్టపరచటం" ఇలాంటి పదాలు సాధారణంగా లక్ష్యాలుగా చెప్పబడుతూ ఉంటాయి. ఇటువంటి పదాల వల్ల లక్ష్యాల అస్పష్ట రూపం, దిశలు అయితే అర్థమవుతాయి కాని స్పష్టమయిన గమ్యం నిర్ణయించ బడదు. ఆ లక్ష్యాలు స్పష్టంగా బహిర్గతం కావాలి. వాటి ద్వారా మనం ఏ గమ్యం వరకు చేరగోరు తున్నామో, ఏం పొందాలనుకుంటున్నామో కూడా వ్యక్తం కావాలి.

లక్ష్యాలు కొలబద్ధమయినవిగా (Masurable) ఉంటే ఇంకా మంచిది. అంటే ప్రతిదశలో నిర్ణయాత్మకంగా ఎంతశాతం ప్రగతి సాధించామో అంచనా వేయగలిగేం దుకు తగిన కొలమానాలు రూపొందించుకోవాలి. (అంటే...సంఖ్యా రూపంలో టార్గెట్‌లు, స్పష్టమైన రూపం ప్రాతిపదికన వర్గీకరణ, ఇంకా ఇటువంటి విధానాలు) అయితే పరిస్థితులన్నింటినీ సంఖ్యారూపంలో వివరించలేము కాని అందుకోసం వీలయినంతగా ప్రయత్నించాలి.

ఉదాహరణకు ఎస్.ఐ.ఓ. పరిచయ పరిస్థితిని సంఖ్య రూపంలో కొలబద్ధ విధానంలో వివరించడం సాధ్యంకాదు. కాని, ఇన్నివేల మందికి ఎస్.ఐ.ఓ.ను పరిచయం చేయించడం జరుగుతుంది, ఇంతమంది అసోసియేట్‌లను చేర్పించడం జరుగుతుంది వగైరా... నిర్ణయించదలచవచ్చా? ఇప్పుడు ఈ టార్గెట్ కోసం ఒక ఆచరణావిధానం రూపొందించవచ్చు. దానిలోని ఒక భాగం కాన్ఫరెన్సు, కూడా కావచ్చు.

ఇదేవిధంగా, ఇస్లాం సందేశం అందించే ఎటువంటి పరిస్థితినీ కొలబద్ధ రూపంలో వివరించలేము. కాని ఇన్ని వందల విద్యార్థులకు ఇస్లాం మూలసూత్రాల పరిచయం చేయబడుతుంది. ఇన్ని వందల విద్యార్థులకు పరలోకం రుజువులు, స్పష్టం చేయబడతాయి. ఇంత మంది అభిమానులను చేర్పించడం జరుగుతుంది. వగైరాలను తప్పక వివరించగలం. దీని తరువాత ఆ టార్గెట్ల సాధనకోసం ఒక ప్రోగ్రాం ఏర్పాటు చేయవచ్చు దానిలో ఒక భాగం ఉద్యమం (మొహిమ్) కూడా కావచ్చు.

3. ఈ సందర్భంగా మూడవ విషయమేమిటంటే ప్రణాళిక రూపొందించినప్పుడు ప్రథమదశలోనే ముందస్తు కార్యక్రమం, కార్యక్రమం, తరువాతి కార్యక్రమం ఈ మూడు దశలకు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకోవాలి.' ఫాలోఅప్' లో చేపట్టాల్సిన అంశాలకు సంబంధించిన ప్రణాళికను కూడా తొలిదశలోనే రూపొందించుకోవాలి.

సాధారణంగా ఏదైనా ఒక పెద్ద కార్యక్రమం ఎదురైనప్పుడు అందరి శ్రద్ధ యావత్తు ఆ కార్యక్రమం వరకే పరిమితమై ఉంటుంది. ఉదాహరణకు కాన్ఫరెన్స్ చేయాలనుకోండి. దాదాపు ఒక సంవత్సరం ముందే దానికి సంబంధించిన ప్రణాళిక రూపుదిద్దుకుంటుంది. కాని ప్రణాళిక కేవలం కాన్ఫరెన్స్ దశలవరకే పరిమితమై ఉంటుంది. కాన్ఫరెన్స్ తరువాత ఏం చేయాలో స్పష్టంగా ఉండదు. దీని ఫలితంగా కార్యకర్తల దృష్టి కేవలం కాన్ఫరెన్స్ దినాలపైనే కేంద్రీకృతమై ఉంటుంది. ఈ దశలో విజయవంతం కావడమే వారి 'టార్గెట్' అవుతుంది.

కాన్ఫరెన్స్ జరిగిపోయిన తరువాత "ఫాలోఅప్" ఏ విధంగా ఉండాలని ఆలోచించడం జరుగుతుంది. దీర్ఘకాలంగా వారి దృష్టి కేవలం కాన్ఫరెన్స్ విజయంపైనే ఉండడంవల్ల, వారి ఆనందోత్సాహాలు కాన్ఫరెన్స్ ముగింపుతోనే అంతమయిపోయాయి. కాన్ఫరెన్స్ ముగిసిన తరువాత గమ్యాన్ని చేరుకున్నామన్న భావన వారిలో జనించింది. ఈ దశలో ఫాలోఅప్ గురించి నిర్ణయిస్తే మొదట నిర్ణయాలలోనే దీక్ష కొరవడుతుంది. ఒకవేళ నిర్ణయాలు తీసుకున్నా వాటిని విధించడంలో ఆనందోత్సాహాలు వెలువడవు.

ఏదో ఒక దశను కాక లక్ష్యాల ప్రాతిపదికన ప్రణాళికా రచన చేయటం సరైన విధానం. లక్ష్యం ప్రాప్తమయ్యేవరకు అన్ని దశలకు సంబంధించిన సవివరమైన ప్రణాళికారచన జరగాలి. కాబట్టి పదివేల మందిని ఎస్.ఐ.ఓ.కు పరిచయం చేయడం, ఐదువందల మందిని అసోసియేట్‌లుగా చేయడం లక్ష్యం అయితే ఈ లక్ష్యం సాధించబడినంత వరకు ప్రణాళికారచన చేయాలి. ఈ లక్ష్యసాధనలో కాన్ఫరెన్స్ కూడా ఒక ముఖ్య సాధనము, కాబట్టి కాన్ఫరెన్స్ కూడా ప్రణాళికలో భాగమవుతుంది. కాన్ఫరెన్స్ తరువాత నిర్వహించబోయే కార్యకలాపాలు కూడా ఈ ప్రణాళికలో భాగమే. ఇది కూడా కాన్ఫరెన్స్ మొదటి దశలోనే నిర్ణయించబడుతుంది. కాన్ఫరెన్స్‌కు ముందు, కాన్ఫరెన్స్ జరుగుతున్నప్పుడు మరియు

కాన్ఫరెన్స్ తరువాత ఏయే కార్యకలాపాలు చేపట్టాలో అందరికీ స్పష్టంగా తెలిసి ఉండాలి. ఈ పరిస్థితిలో దృష్టి కాన్ఫరెన్స్ ముగింపు (ప్రార్థనా) సమావేశంపై కేంద్రీకరించి ఉండకుండా పదివేల మంది విద్యార్థులు ఎస్.ఐ.ఓ.కు పరిచయమై, ఐదువందల మంది అసోసియేట్‌లు చేరే రోజు వరకూ ఉంటుంది. కాన్ఫరెన్స్ ముగిసిన తరువాత గమ్యాన్ని చేరే లేక ఒక దశను దాటామన్న సంతృప్తికరమైన భావన కలిగే రోజువరకూ కేంద్రీకృతమై ఉంటుంది. కనుక కాన్ఫరెన్స్ తరువాత కూడా కార్యక్రమాలు కొనసాగుతాయి. 'ఫాలోఅప్'కు కావలసిన పనులు జరుగుతాయి. ఈ చర్చవెలుగులో ప్రణాళిక యొక్క సరైన విధానం ఈ క్రింది దశలవారీగా వివరించబడింది.

1. మొదలు ఆశయం, లక్ష్యం నిర్ణయించబడాలి. ఉదాహరణకు వేయి మంది విద్యార్థులకు ఇస్లాం ప్రాథమిక సందేశం గురించి తెలియజేయడం, వందమంది సాధారణ విద్యార్థులను అభిమానులుగా చేయటం.

2. లక్ష్యసాధన కోసం ఆచరణా విధానాన్ని రూపొందించాలి. ఈ ఆచరణా విధానం అన్ని భాగాలను తనలో ఇముడ్చుకొని లక్ష్యం సాధించేవరకూ ఉండాలి.

ఉదాహరణకు ఒక ఆచరణావిధానం ఈ విధంగా ఉండవచ్చు.

- ముస్లిమేతర విద్యార్థులతో సంబంధాలు.
- ఇస్లాం సందేశ ప్రచార ఉద్యమం, ప్రోగ్రాములలో ఐదువందల మంది ముస్లిమేతర విద్యార్థులు పాల్గొనుట.
- ముస్లిమేతర విద్యార్థులతో సవివరమైన సమావేశాలు ఏర్పాటుచేయుట.

3. సందేశ ప్రదాత ఉద్యమంలో పాల్గొన్న యాభైశాతం విద్యార్థులతో శాశ్వత సంబంధాలు ఏర్పరచుట. పదిహేను రోజుల తరువాత వారి కోసం సందేశ ప్రదాత సమావేశాన్ని ఏర్పాటు చేయుట,కాంటాక్ట్‌లో ఉన్న విద్యార్థులపై కృషి రెండు మాసాలలోపు ఈ కృషివల్ల యాభైశాతం మంది విద్యార్థులు ఇస్లాం ప్రాథమిక లిటరేచర్‌ను చదివి అభిమానులు కావాలి.

4. 'ఫాలోఅప్' కార్యక్రమాలలో ఏం చేయాలి? ఈ ప్రశ్న కీలకము మరియు ఆసక్తికరమైనదీ కూడానూ. కాన్ఫరెన్స్ ఫాలోఅప్ కోసం ఇంకో కాన్ఫరెన్స్‌ను చేపట్టిన

వారినెందరినో నేను చూశాను. ఉద్యమానికి ఫాలోఅప్‌గా ఒక పెద్ద ప్రోగ్రాంను నిర్వహించి 'ఫాలోఅప్' హక్కు నెరవేరిందని సంతృప్తి చెందిన వారినీ చూశాను మరియు క్యాంప్ 'ఫాలోఅప్'గా, క్యాంపులో పాల్గొన్నవారికి ఉత్తరాలు వ్రాయాలని నిశ్చయించి చేతులు దులిపి కూర్చున్నవారినీ చూశాను.

పై చర్యవల్ల ఫాలోఅప్ అంటే ఏదో ఒక పెద్ద కార్యక్రమాన్ని, దాని తార్కిక పర్యవసానం వరకు చేర్చడం అని స్పష్టమైపోయింది. కాన్ఫరెన్స్ తరువాత ఇంకొక కాన్ఫరెన్స్‌తో, ఉద్యమం తరువాత ప్రోగ్రాముతో మరియు క్యాంప్ తరువాత కేవలం ఉత్తరాలతో ఆశించిన ఫలితాలు సాధ్యమైతే నిస్సందేహంగా ఈ ప్రోగ్రాములన్నీ, 'ఫాలోఅప్' గానే నిర్ధారించబడతాయి. కాని ఇలా సాధ్యం కాదన్నది స్పష్టం. ఈ ప్రోగ్రాములు 'ఫాలోఅప్' యొక్క వివరమైన స్కీమ్‌లో భాగంగా మాత్రం అవుతాయి, కాని సంపూర్ణ 'ఫాలోఅప్' కాజాలవు. నా దృష్టిలో ఫాలోఅప్ స్కీమ్‌లో కొన్ని సామూహిక కార్యకలాపాలు ఉండవచ్చు. కాని దీనిలోని ఒక పెద్దభాగం వ్యక్తిగత కార్యకలాపాలపైనే ఆధారపడి ఉండాలి. ఒక పెద్ద ప్రోగ్రాం (కాన్ఫరెన్స్, ఉద్యమం, క్యాంప్) తరువాత కొద్దిగా శ్రమపడితే, ప్రణాళికాబద్ధంగా సంబంధాలు కొనసాగితే, స్పష్టమైన టార్గెట్‌లు, డెడ్‌లైన్ లతో పాటు చేయగలిగితే ఈ పెద్ద కార్యక్రమపు ఫలితాలు సరైన విధంగా లభ్యంకాగలవు. అంటే దీని అర్థం సామూహిక కార్యకలాపాలు ఏదీ ఉండనక్కరలేదని కాదు. అవసరం మేరకు సామూహిక కార్యకలాపాలు కూడా ఉండవచ్చు. వాటిలో లాభాలు కూడా ఉండవచ్చు. కాని అసలు ప్రాథమిక ప్రాముఖ్యత వ్యక్తిగత కార్యక్రమాలదే.

5. 'లక్ష్యాల ద్వారా ఏర్పాట్లు' యొక్క ముఖ్య నియమమేమంటే సంస్థ లక్ష్యాలు, టార్గెట్‌లు వ్యక్తులలో విభజింపబడాలి. ప్రతి ఒక్కరి ముందు వారికిచ్చిన పని, లక్ష్యం, డెడ్‌లైన్ తో సహా స్పష్టంగా తెలిసి ఉండాలి.

పై వ్యక్తిగత పనుల ప్రాముఖ్యత దృష్ట్యా దాని అవసరాలు మరింత పెరిగిపోతాయి. కాన్ఫరెన్స్, ఉద్యమం, క్యాంప్‌ల ప్రణాళికను రూపొందించేటప్పుడు ఫలానా, ఫలానా వ్యక్తుల ద్వారా ఫలానా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మరేవిధంగా నిర్ణయించుకుంటారో..., అదేవిధంగా మొదటి దశలోనే కాన్ఫరెన్స్ తరువాత కూడా దీని ఫలితాలను సమీకరించేందుకు ఫలానా వ్యక్తికి, ఫలానా

పనులు చేయాల్సి ఉంటుందని నిర్ణయించుకోవాలి. 'అనస్' ఉద్యమం సందర్భంగా సంస్థతో ముడిపడ్డ పదిహేను మంది విద్యార్థులను 'కాంటాక్ట్'లో కొనసాగిస్తాడు. జనవరి నెలాఖరువరకు వారిని ఐదుసార్లు కలుస్తాడు. రెండు సార్లు వారిని ఇంటికి ఆహ్వానించి 'టీ పార్టీ' ఇస్తాడు. ఐదుగురిని "ఇదియే ఇస్లాం" పుస్తకాన్ని చదివించి, సానుభూతిపరులుగా మార్చుతాడు. 'రఫీ' కాన్ఫరెన్స్‌లో వచ్చిన వి.ఐ.పి. లైదుగురితో సంబంధాలు ఏర్పరచుకుంటాడు. డిసెంబరు నెలాఖరువరకు వారితో రెండుసార్లు సమావేశాలు జరుపుతాడు. జనవరి నెలలో వారు ఇంకొన్ని ప్రోగ్రాములలో పాల్గొనేలా ప్రయత్నిసారు. వారు ఎస్.ఐ.ఓ.ను బాగా అర్థం చేసుకునేలా ప్రయత్నిస్తారు. వారితో సంబంధాలు మెరుగుపడేందుకు తగినంత కృషి సలపుతాడు.

ఈ విధంగా మొదటి దశనుండే ప్రతి వ్యవస్థతో పాటు ప్రతి వ్యక్తి ఎదుట లక్ష్యాలు స్పష్టం కావాలి. ఉద్యమం తరువాత దానిపై దృష్టి ఉంచే, కంట్రోల్ చేసే, విధింపజేసే సరైన ఏర్పాటు ఉంటే... కార్యక్రమాలు వాస్తవంగా ప్రయోజనకరం అవుతాయి. సత్ఫలితాలను ప్రసాదిస్తాయి.

6. ఇస్లామీ చరిత్రలో మనం చదివి ఉన్న ఎందరో ముస్లిం సేనాధిపతుల వ్యూహం ఎలా ఉంటుందంటే వారు తమ సైనిక బలగాలలోని ఒక ముఖ్యభాగాన్ని యుద్ధం తీవ్రదశలో ఉన్నప్పుడు, వినియోగించరు. యుద్ధం నిర్ణయాత్మక దశలో ఉన్నప్పుడు కూడా సైన్యాన్ని సమరభూమిలో దించకుండా ప్రేక్షకపాత్ర వహిస్తారు. యుద్ధం అంతిమదశలో ఉన్నప్పుడు ఈ సైనికభాగం రణరంగంలో దిగి పోరాడుతూ, విజయాన్ని సంపూర్ణవంతం చేసే కార్యంలో నిమగ్నమైపోతుంది. శత్రుసైన్యం సమరభూమి నుండి పలాయనం చిత్తగిస్తున్నా వారిని వెంటాడి పోరాడుతుంది. మిగిలిన శత్రుసైన్యాన్ని కూడా ఎదుర్కొంటుంది. చివరకు విజయాన్ని చేజిక్కించుకుంటుంది. ఈ విధంగా యుద్ధపు చివరి దశలో కూడా సైన్యానికి తాజాశక్తి అపారబలం లభిస్తుంది.

ఒకవేళ మీ యూనిట్ పెద్దదై అంగబలం అధికంగా ఉంటే కాన్ఫరెన్స్ లేదా ఉద్యమాల్లాంటి అలసటకలిగించే కార్యక్రమాల సందర్భంగా ఈ వ్యూహాన్ని అవలంబించవచ్చు. ఎవరైతే హంగామా కార్యకలాపాలు నిర్వహిస్తారో, వారిని పూర్తిగా కాన్ఫరెన్స్ లేదా ఉద్యమకార్యక్రమాల్లో క్రుమ్మరించాలి. కాని ఎవరైతే సుస్థిరస్వభావంతో పాటు, నేర్పుగా పనిచేసేవారుంటారో వారిని కాన్ఫరెన్స్ లేదా

ఉద్యమంలో తేలికపాటి పనులు అప్పగించాలి. కాన్ఫరెన్స్ లేదా ఉద్యమం తరువాత చేయబడే 'ఫాలోఅప్' కార్యక్రమాలలో వారి శక్తియుక్తులను పూర్తిగా వినియోగించాలి.

కాన్ఫరెన్స్, ఉద్యమ సమయ సందర్భంగా సంస్థ కోసం అందరూ తమ సమయాన్ని వినియోగిస్తారు. ఫలితంగా కాన్ఫరెన్స్, ఉద్యమ తరువాత 'ఫాలోఅప్' పనుల కోసం వారు తగినంత సమయాన్ని వినియోగించలేకపోతారు. దీనివల్ల 'ఫాలోఅప్' కార్యక్రమాలు సక్రమంగా కొనసాగబడవు. ఇటువంటి పరిస్థితులలో కూడా ఈ వ్యూహం ఉత్తమంగా రుజువవుతుంది.

చివరి విషయమేమంటే ప్రజలలో ఉద్యమం లేదా కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేసే ఉద్దేశ్యంతో ఉత్సాహాన్ని జనింపచేయకూడదు. కాని ఈ ఉత్సాహము ఖచ్చితమైన లక్ష్యాన్ని సాధించడానికి జనింపజేయాలి.

మన నాయకుల ప్రసంగాలు, వారి ఉత్తరాలు, వారి సర్క్యులర్లు, ఉత్తేజపరిచే వారి మాటల మూటలు.... వగైరా కేవలం కాన్ఫరెన్స్, ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని చేసినట్లయితే సహజంగానే ప్రజల ఉత్సాహం ఉద్యమం, కాన్ఫరెన్స్ ముగింపు వరకు మాత్రమే ఉంటుంది. కాన్ఫరెన్స్ లేదా ఉద్యమం తరువాత వారిని 'ఫాలోఅప్' పనుల కోసం పిలిపిస్తే, ఈ కార్యక్రమం వారికి అధిక భారమనిపిస్తుంది. నాయకత్వమైఖరి ఎలా ఉండాలంటే స్వయంగా దాని దృష్టి కూడా శాశ్వతమైన లక్ష్యాలపై, ఇంకా తాత్కాలిక టార్గెట్‌లపై నిలిచి ఉండాలి. దానితోపాటు కార్యకర్తలందరి దృష్టికూడా లక్ష్యాలు, టార్గెట్‌ల ఫలితాలపై కేంద్రీకృతమై ఉండాలి. కాని ఉత్సాహం కేవలం ఒక దశ పూర్తి అయ్యేవరకు మాత్రమే గాక ఆ దశ ప్రయోజనకరం గావించే తార్కిక ఫలితం సాధించేవరకు ఉండాలి.

సరైన ఫాలోఅప్ లేకపోవడం కేవలం ఒక సాధారణ బలహీనతే కాదు. ఇది మన ప్రయత్నాలనన్నింటినీ సర్వనాశనంచేసే భయంకరమైన బలహీనత. కఠోర శ్రమ, కృషితో జరుపబడే గొప్పపనులను వ్యర్థమైనవిగా, నిష్ఫలమైనవిగా చేసేస్తుంది. మనం శాశ్వత కృషి ప్రయత్నాలు చేస్తూఉన్నా, ముందుకు సాగలేని పరిస్థితిని కల్పిస్తుంది. కనుక ప్రోగ్రామింగ్ కఠిన కృషి ఈ రంగంలో కూడా ఏం చేయాలని దీని అర్థం. ఈ రంగం పట్ల మన ప్రత్యేక శ్రద్ధ అవసరం.